శ్రీరస్తు

చం. గురుండు కుమారుండై సకల కుంభక విద్యలు సాముపాట లై
శరధి యపోశనంబయి విశంకటవృత్తి నేవాని కుండు నా
పరమతపస్వి సిద్ధపతి పావనమూర్తి యగస్త్య నాముండే
ర్పరచెను ద్రావిడంబున నపారము గాంగను నందుం గొన్నిటిన్

ఆ-వెఏరుపఱచి తెలుగుంవారికి నుపయుక్త
పడంగ వచనమునను వ్రాసె మును స్వ
రూపదేశికుండు తాపసు లౌ నన
నదియు ఖర్చు కాంగ మొదలిదాని.

క. సవరణపఱచియు మరలను
భువి నాల్గవకూర్పు గాంగ ముద్రించితి మీ
ప్రవిమలగ్రంథము వైద్యుల
కువైద్యమును నేర్చుదొరలకు నుపకృతి యగున్.

సీ. తలంప "శరీర మాద్యంఖలు ధర్మసాధన"
మను శ్రుతియును దలంచి మీరు
ప్రజలకు నారోగ్యపద మగు వైద్యంబు
నేర్చి సాహాయ్యంబు నెగడం జేసి
కీర్తిని గనందగు కృతి దీనిం జదువుడీ
యిహపరములం బొంద నీడు తెలియు
శాస్త్రంబుం జదువక శాస్త్రచికిత్సల
జేసినవాం డపహాస భూతుం

తే-గీ డగుటయే గాక యగడున కగును వాని
జన్మమే లొక్కొయని బుధుల్ సదువు చదువు
వినియు నీ శాస్త్రపఠనంబు వేడ్కంజేసి
భుక్తి ముక్తులం గనరయ్య బుధులు మీరు.

అగస్త్యప్రోక్త వైద్యశాస్త్రము

విషయసూచిక

ఔషధప్రకరణము

భస్మప్రకరణము

పాషాణములు వంటచేయు విధానములు



శ్రీరస్తు

శ్రీ కృష్ణ పరమాత్మణే నమః

అగస్త్యప్రోక్త వైద్యశాస్త్రము



శ్రీరమణ భక్తపాలన
మురారి ప్రముఖవినుత ✦ మహిమారూఢా
శూరకులోత్తమ మధుహర
నారదసన్నుతపదాబ్జ ✦ నయగుణధుర్యా.

1. పిండోత్పత్తి ప్రకరణము

1. గర్భధారణము

సుదతులకుఁ బ్రతినెలయు రజస్సు వెలువడును, ఈ రజస్సే ... ఋతుకాలంబు నెఱింగించునది యగును, మూత్రకోశము ... సుక భగమార్గములోపలి కొనయందు గర్భకోశ ముండును. ... గర్భకోశమునకు సన్ననిమార్గ మొకటి కలదు. ఈ బిలమువంటి ... భగమార్గము నంటియుండును, గర్భకోశమునందు పై ... ఋస రెండు నాళంబులు కలవు. వాని కొనలయందు గిన్నెల ... దుండును. ఈ గిన్నెలకు జేరికుడి యెడమ ప్రక్కల రెండు ... ములుండును, ఈ బీజములందు నణుమాత్రమైన గ్రుడ్లుం ..., ఈ గ్రుడ్లలోనొకటి ముదిఱి పెద్దదై వెలువడును, అపుడు ... సున్న గర్భనాళము గిన్నెవంటితనకొనను సాచి పట్టు ..., అచట నా గ్రుడ్డు పెరిగినాళ మార్గమున మెల్ల మెల్లగా ... సుప్పుచుండును, గర్భకోశమునందు లోదోలులో రక్త మధి ... బ్రవహించు చుండుటచేత గొంత యుబ్బి పలుచనై

యుండును, గ్రుడ్డు వెలువడు నపుడు లోదోలున నిండియున్న రక్తము స్రవించును, దానిచే రజస్సందురు..

శుక్లము భగముమార్గము లోకొనను బడును, శుక్లములం దుండెడు క్రిములు నేఱుగా బైకి ప్రాఁకుచుఁబోయి గర్భబిలమున దూరి పైఁ జెప్పిన గ్రుడ్డునందు జొరఁబడును, ఇదియ గర్భధార ణము. ఈ క్రిములు గర్భబిలమునందుఁ జేరుట గర్భబిల ముఖమున కుండినట్టి యాకర్షణ శక్తియే కారణంబు. ఇట్టి యాకర్షణ శక్తి యుండుట చేత భగమార్గ మధ్యమున శుక్లంబు పడినను గర్భ కోశమున క్రిములు చేరుచున్నవి. అపుడా గ్రుడ్డు గర్భ కోశంబున నేర్పడి యుండు ముడతల కంటుకొనును, అదియే గర్భమున కాది కారణము, ఇపుడు చెప్పిన విధంబుల రెండు మూడు గ్రుడేర్పడిన పక్షమున రెండు మూడు పిండము లేర్పడును, పిండము వృద్ధియగు కొలది గర్భకోశమును వృద్ధి యగుచు వచ్చును, గర్భకోశరక్త స్పర్శనాళములును విరివింజెందును, గర్భకోశము నందలి పైభాగం మొదటను నడిమి భాగము వెనుకను గడపట బిలమును స్థూలత్వము వహించును. కనుక గర్భదారణకు ముఖ్యమైనవి గ్రుడ్డు శుక్లక్రిములు, నాళశక్తి, బిలశక్తి యనునాలుగు.

2 గర్భచిహ్నములు

స్త్రీలు గర్భవతు లైన వెనుక గనబడు చిహ్నములనేకములు, అయినను వానిలో కొన్ని మాత్రమిట వివరించెదము, స్త్రీల దేహము స్వభావముగా నుండు మాదిరికంటె కొంచెము స్థూలమగును, నాడి యధికరించి వేగము తీవ్రమగును, కనుల యందు రక్తాధిక్యము కానిపించును, గుణము నడవళ్ళు మాఱును, తినుబండములపై ప్రేమ యధిక మగును. మూత్రము వికల్పము చెందెను, శరీరము కాంతి మాఱును. ఈ గుణములు ముఖ్య గుణంబులనరాదు, గర్భవతులు కాని వారలకు కూడ నుండుట గలదు కావున వీనిని దొంగ గుణము లందురు.

[illegible]డు ముఖ్య గుణంబులు వివరించెద, నెలనెలకు తప్పక [illegible] రజస్సు నిలుచును, (కొందఱికి గర్భము ధరించినను రజస్సు [illegible]చునే యుండును,) వాంతి, కనులయందు పసుపు వర్ణము [illegible]దారంగు తోచుట, మైకము, '(తలత్రిప్పుట) కనులజీఁకట్లు [illegible], నోటినీరూరుట, స్తన్యముల పాలు వచ్చుట, స్తన్యములుబ్బి [illegible] గొంత బాధకలుగుట, స్తన్యములు మునుపటికన్న గొంత [illegible]గుట, స్తన్యముల నంటి చూచిన నందుఁగరళ్లు కనఁబడుట [illegible] క్రమక్రమముగా బెద్దదగుట చేతితో కడుపు నదిమి చూడగా [illegible]యము చేతికి ఆయివలె నగుపడుట, పిండి చలనము తల్లికిఁ [illegible]ట, బొడ్డుచుట్టు నిలుకువంటి నొప్పి తోచుట, కడుపు [illegible], కడుపుపైఁ జెవినిడి వినగాఁ పిండహృదయగతి వినుట, [illegible] నాళంబున బాఱడము వినవచ్చుట, యనునవే ఈ [illegible], శరీరతత్వమును పట్టి మాఱి యుండుటయుం గలదు,

3 గర్భాగర్భవివేకము

[illegible] చిహ్నములు సూతక సంబంధమైన రోగములచేఁగన [illegible]యుం గలదు, దీనికే యగర్భ మని వ్యవహరించెదము,

గర్భమై యుండిన యెడల నది గర్భము ధరించినది మొదలు [illegible] నెలలు వఱకు కదులదు, ఆగర్భ మంతకుమునుపే కదుల [illegible]చును, ఆరంభదశయందుఁ బొత్తికడుపు గర్భసంచినిం [illegible]ంటుకొని లోనడంగయుండి పిదప పిండంబు వృద్ధికాను [illegible] గ్రమక్రమంబున వృద్ధియగుచు వచ్చిన యెడలగర్భ [illegible]ము, అటులంగాక యారంభమందే కడుపును వృద్ధిచేసిన [illegible]గుసు, గర్భమును చేతితో నణంచియెడ లోపలనడంగదు, [illegible] డంగినను మఱలఁకొంచె కొంచెముగాఁ పైకివచ్చును, [illegible] నణంచిన తోడనే యడంగి చేతిని దీసిన తోడనే పైకి [illegible], గర్భము పదునొక మాసములకుఁ బైననుండుట, [illegible], నాలుగైదేండ్లో యంతకుబైననోయా గర్భముండును.

రక్తగుల్మము, రక్తవాతము గుల్మము, రక్తగుల్మ వృద్ధిలేక శోణితగడ్డ యివి ఋతు కాలంబునను ప్రథమ ప్రసవ కాలముననుమేహ సంబంధరోగము లుద్భవించు గాలముననుబుట్టును, పిండి వంటలు, మామిడికాయ మొదలగు వస్తువులపైఁ జెప్పిన కాలంబులందు నధికముగాఁ దినుటచేతను వాత మధికరించి, రజస్సును రాకుండ నిలిపి కడుపును వృద్ధిచేసి గర్భ స్త్రీలకు దోచు చిహ్నములం గలిగించును, అపుడు రోమ్మదురు, మసక, స్తనములు పాలు గాఱుట యీ మొదలగు చిహ్నంబులం గలిగించును, రక్తము చక్కగా కరుడు కట్టి మాంసపిండము మాదిఱి యుండుట చేసీ గడ్డ గర్భము వలెనే యటునిటు దిరుగులాడుచుండును, అటులం, దిరుగులాడు చుండినను గరచరణ సహితమైన శిశువువలె నుండదు, బిడ్డ కడుపులో నుండిన నెట్టి శూలను గలిగించునో యట్లు గలిగించుటయే గాక, బిడ్డవలె ప్రక్కలకు వచ్చుట, త్రుళ్లుట మొదలగు చేష్టలం చేయుచుండును, అయిన నది పిండమువలె వృద్ధికాదు. కడుపును వృద్ధిచేయదు, ఔషధసేవనంబుల చేత నది వెలిపడును వెలిపడకయు నుండుట కలదు. దీని చేతఁ గొందఱికి మరణంబు ప్రాప్తించును, మఱికొందఱికిఁ బ్రసవ వేదనవలె కనిపించి మాంసఖండము వెలివచ్చును.

4 గర్భపరీక్ష

స్త్రీ మూత్రమునొక బుడ్డియందు బట్టుకొని నాలుగు దినము లుంచి యటుపై దానిని నడియంగట్టి చూచిన, నందుక్రిములుండె నేని గర్భ మనవచ్చును లేనియెడ గర్భము కాదననగును.

మేలు తేనె, జలము సమభాగంబులుగ తీసికొని యొకటిగాఁ గలిపి పడుకొనుటకు ముందు నిచ్చిన యెడల, తెల్లవారి యా స్త్రీని కడుపునొప్పి యొత్తిన గర్భమున నగును, లేనియెడల నది గర్భము కాదు.

5. గర్భధారణయందు గర్భకోశస్థితి

గర్భము ధరించిన నాలుగు నెలల వరకును గర్భము నడుమున నుండును, అటువెనుక మర్మస్థానాస్థలకుఁ బైవచ్చును, స్త్రీ దేహము కొంచెము చిక్కియుండిన యెడల చేతివ్రేళ్ళ కది తెలియును, అయిదవ నెలకు పై యెముకలకును బొడ్డుకును మధ్యస్థానము నకు వచ్చును, అపుడు పొత్తికడుపు విరివియగును, ఆరవనెల బొడ్డునకు సూటిగా వచ్చును, అపుడు బొడ్డు ముందరికి వచ్చును, ఏడవనెల బొడ్డునకును గుండెకును నడుమవచ్చును, ఎనిమిదవ నెల గుండెవరకు పొడిగి కడుపును బూర్తిచేయును, ప్రేవులు గర్భాన యవమునకు మీదను వెనుక నుండును, తొమ్మిదవనెల గర్భ సంచి పెద్దదై యుండినను కడుపునందలి మాంసపేశీలు సడలిపోవుట వలన గర్భము కొంచెము తగ్గును.

గర్భాశయము వృద్ధి యగుకాలంబున, సంచిగొంతు రూపమున వికారమంది యుండును, సంచియందుండు వాయువును రూప భేదమునంది దానిని తెరపించు శక్తిగలదియగును, సంచిగొంతున నుండు ద్వార మొక విధమైన పదార్థముతోఁ గూడియుండును, మొదటి మూడు నెలల వరకు గర్భసంచినోరు యదాస్థానంబును వదలి కొంచెము తగ్గి ముందుకు వచ్చియుండును, అయినను గర్భసంచి, నడుము వదలి పయికింబోవం బోవ వెనుకతట్టు పోవును, అయిదవనెల గొంతు తగ్గ నారంభించి, యారవనెల పాతిక భాగమును, ఏడవనెల యర్థభాగమును, నెనిమిదవనెల ముప్పాతిక భాగమును, తొమ్మిదవనెల పూర్ణముగను దరికి పోవును.

6. జరాయువు(మావి)

గర్భాశయంబునంబిండ ముందునపుడు రెండు జవ్వలవలన నేర్పడిన యొక సంచి యందుండును, ఆ జవ్వ కోడిగ్రుడ్డు

నందుండెడి జవ్వనుబోలి యుండును, ఆ సంచిలో జల ముండును, దానినే యుదజయజల మందురు, ఆ జలమునందే పిండము తేలుచుండును, పైఁజెప్పిన జవ్వసంచితోఁ జేరియుండు తావున నుండెడి జవ్వ వలన జరాయు పుట్టుచున్నది, ఇది మృదువైన రక్తనరములచే నేర్పడి గర్భాశయమునకు లోపల నంటుకొని యుండును, సాధారణముగా నిది నడుములో నుండును, దీని కనేక వ్యాధులు వచ్చుట కలదు, ఈ వ్యాధులచే పిండము భిన్నమగును.

7. నాభినాళము (బొడ్డుతీఁగ)

ఈ బొడ్డుతీఁగ బిడ్డ బొడ్డునకును సంచికిని సంబంధ పడి యుండును, ఇవి సంచిమధ్య నంటుకొని యుండుట సాధారణము అయినను గొందరికి యొక ప్రక్క నంటుకొని యుండుటయుఁ గలదు, సాధారణముగ నందరికి నిది 18 అంగుళముల నిడివి గలిగి యుండును, కొందరికి కిది వ్యత్యస్త పడుట కలదు, ఎవరికైనను 12 అంగుళములకుఁతక్కువగను 54 అంగుళముల కెక్కువగ నుండదు, శిశువు జనించిన సుమారు 20 నిమిషముల కందుండెడి నాడి వేగము నిలుచును, బొడ్డుతీఁగను ఖండించిన వెనుక అయిదారు దినముల కంతయు నెండియూడి పడిపోవును, ఈ తీఁగ బిడ్డ తలమీదుగా వ్రేలాడు చుండును, కొన్ని వేళల నిది బిడ్డ గొంతునకు జుట్టుకొని యుండును.

8 ఉదయజలము(ఉమ్మినీరు)

ఈ జలము సంచిలోపలనుండెడి జవ్వనుండి పుట్టుచున్నది. దానియందు నీళ్ళునుప్పును జేరియుండును, తక్కువ నెలలయందు నుప్పు నధికముగా నుండును, ఈ జలము కొందరికి తగ్గి కొందరికి హెచ్చి యుండును, ఇది సాధారణముగా 15 పలముల యెత్తుం దును, ఈ జలము మొదట గర్భవృద్ధి యారంభంబున

శిశుపోషణార్థంబై యుండును ఉష్ణమును సమరసంబు చేయును, బిడ్డకు దెబ్బలు మొదలైనవి తగులకుండు నటుల జేయును, ప్రసవకాలంబున జవ్వలను ముందుకు ద్రోసి, సంచివలె నయి గర్భాశయ ముఖమున విశాలంబు చేయుచున్నది, ఇదియే దీని ముఖ్యోపయోగము.

9 పిండోద్భవస్థితి

మొదటి నెల

గర్భధారణమైన కొన్ని దినంబులకు వెనుక పిండము పిండాశయంబున దిగును పిండాశయంబునందు గుండ్రని యణు వొకటి కనఁబడును, అది రూపంబు లేక యుండును, మొదటి నెల కడపట పిండము నిడుపై గర్భాశయంబునకు జేరిన యొక విధమైన జవ్వకు దిగువ ప్రక్క నొక చిన్న తీఁగచే సంబంధ పఱుపఁబడి యుండును, జలాశయము చుక్కిన గుండె యివి మాత్రము కొంచెము పెద్దవై యుండును, నోరొక పల్లమైన గీతగా తోఁచును, కనులు రెండు నల్ల చుక్కలవలె నుండును, పిండము సుమారు 1/2 అంగుళము నిడివి యుండును.

రెండవనెల

పిండము కొంత పెరిగి తల కనఁబడును, కొంతేర్పరింపజాల కుండును, ముఖంబునఁబంచేంద్రియముల గుర్తింప జాలినదిగను, కాళ్ళుచేతులు మొదలగు వానిరూప మేర్పడియు నుండును, అయిదవ వారంబున బొడ్డు బటాణిగింజంతయు, బొడ్డుతీఁగ స్పష్టముగను నరములు రక్తనాళములతోఁ జేర్పఁబడి యుండును, బొడ్డుతీఁగ యొక్క రెండురక్తనాళములు నరములు బొడ్డుగుండా బిడ్డపేగులకుఁబోవును, బొడ్డుతీఁగ వృద్ధి యగుట కారంభించును, బొమ్మ, స్త్రీ పురుష చిహ్నములు కనబడును, రెండవనెల కడపట పిండము సుమారు 1 1/2 అంగుళముండును.

మూడవనెల

ఈ నెల కడపట నవయవములు ప్రత్యేక ప్రత్యేకముగా తెలియును, జననేంద్రియములు తెలియును, గుండె, ముక్కెన గుండె, యహారకోశము, ప్రేవులు మొదలగునవయము లేర్పడును, హృదయమందున నుండెడియఅలు విభజింపcబడును, కను తెప్పలు, నోరు, గుదము మొదలగు ద్వారములు మూయcబడి యుండును, ముక్కు చెవులు కనcబడును. పిండము సుమారు 2 1/2 అంగుళ ఉండును.

నాల్గవనెల

ఈ నెల కడపట మగవాcడాడుదియను వ్యత్యాసంబులు జక్కcగా గనవచ్చును, నోరు గుద్ద మొదలైనవి తెఱువంబడును, గోళ్ళుకొంచెము తెలియును, పిత్తాశయము గలిగి, పైప్రేవులయందు మల మేర్పడును, పిండము నిడివి సుమారు 5 అంగుళము, బరువు 2 పలము.

అయిదవనెల

తోలుమృదువై యుండును, గోళ్ళు, వెంట్రుకలు చక్కగా కనcబడును, తల,హృదయము, గుండె యివి పెద్దవై యుండును, పిత్తాశయము చక్కగా నుండును, మూలుగలో నుండు తెల్లని పదార్థము ఏర్పడును సుమారు 6 అంగుళముల నిడివి 5 పలములు బరువు గలిగి యుండును, ఈ నెలయందు విశేషంబుగాc దల్లికి గర్భచలనము తెలియును, ఈ నెలకడపట పిండరూప మొక విధంబున పూర్ణదశ నందును.

ఆఱవ నెల

ఆఱవ నెలయందు ముక్కెనగుండె పెద్దదిగను నెఱ్ఱగ నుండును. పిత్తసంచియందుc గొంచెము జలముండును, అయిన నది చేదుగా నుండదు, బీజములు గుండెలకు దగ్గఱ నుండును, మలము పెద్ద ప్రేవుల నుండును, వెంట్రుక లుండును, కంటి రెప్పలు మూసి యుండును, పైతోలును తెల్లజిగటయంటి యుండును. సుమారు 9 అంగుళముల నిడివియు 13 పలముల బరువును గలిగి యుండును.

ఏడవనెల

ఈ నెల కడపట మూలగలు గట్టిగను నెఱ్ఱగ నుండును, గోళ్ళు స్పష్టముగ దెలియును, పిత్తసంచియందు పిత్తమును గుండెలు గట్టిగను బీజములు దిగియు నుండును, 13 అంగుళములు నిడివియు 40 పలమల బరువు గలిగి యుండును.

ఎనిమిదవ నెల

ఈ నెల కడపట మెదడునందు నొకవిధమైన గీరలు కానcబడును, తోలుపై తెల్లపాచి పట్టినట్లుండును, వ్రేళ్ళ కొనలయందు గోళ్ళుగట్టిగ నుండును. బీలములు మునుపటికన్న గొంచెము దిగువకు దిగియుండును సుమారు 15 అంగుళముల నిడివి 58 పలముల బరువు గలిగి యుండును.

తొమ్మిదవ నెల

మెదడు తెల్లగను బూడిద వర్ణముగను తోcచును, రేఖలు స్పష్టమునగును, గోళ్ళు తెలుపురంగుగను వ్రేళ్ళు, పొడువుగను వుండును, దేహమంతయు నెఱ్ఱగను పాచి పట్టినట్లుండును, బీజములు దిగువకు దిగియుండును. దేహమున వెంట్రుకలుండును, మల మాసనంబున నుండును, బొడ్డుతీcగ తలకు పాదములకు మధ్య నుండును, 18 లేక 20 అంగుళముల నిడివియు 80 లేక 100 పలముల బరువును గలిగి యుండును, ఇదే ప్రసవ మాసంబు.

9. అస్థ్యుత్పత్తి

మొట్ట మొదట భుజముల యెముకలును, క్రింద దవడ ఎముకయును. వెన్నెముకలు, తొడయెముకలు, వెనుక తల యెముకలు

పుట్టును, మూడవ నెల మొదట నుదు రెముకలు, పైదవడ యెముకలు, ముంజేతి యెముకలు, క్రీగాలి యెముకలు కలుగును, ఆ నెల కడపట ముంజేయి మీగాలు యెముకలు తల యెముక లుత్పత్తి యగును, నాల్గవ నెలయందు నడుయెముకలు, చెవి యెముకలు వెన్నెముక యందలి క్రింది భాగములును నొకటితో నొకటిచేత నారంభించును, అయిదవ నెలయందు నేత్రమధ్య కూపకాస్థియుత్పత్తి యగుటకు నారంభించును, ఆఱవ, యేడవ నెలలందు గుదాస్థు లేర్పడును, ఎనిమిదవ నెలయందు త్రిక స్థానాస్థులు, నాలుక యెముకలు, యేర్పడఁజొచ్చును. తొమ్మిదవ నెలయందు వెనుక తలయెముకలు నాలుగుగా విభజించినట్లు తోచును, వెన్నెముకకు కడపటి భాగమైన పుచ్ఛాస్థి మోకాలు చిప్పలు కాళ్ళుచేతులు వ్రేళ్లు యెముక లవి చిగురెముకలు గానేయుండును.

10 పిండరక్త ప్రసారము

తల్లి యొక్క రక్తము గర్భసంచి యందున్న నాళమున కెక్కి యందుండి బొడ్డుతీగె మార్గమున కడుపులోనఁ బ్రవేశించి గుండెను జేరును, అచట నుండి యొక నాళము గుండా దిగువకు మరియొక నాళమునకు బోయి కాళ్ళుకడుపు దేహమున నుండు చెడు నెత్తురుతోజేరి కుడి చెవికి బోయి వెనుక యెడమ చెవి వచ్చును, అచటనుండి యెడమ జఠరంబున దిగి పెద్దనాడి మూలమున తలకును, చేతులకును బోయి వ్యాపించి, మఱలపై కెక్కి నాళ మార్గమున కుడి చెవికి వచ్చును, అచటనుండి కుడి జఠరంబున దిగును, పుప్పసము గట్టిగను గాలి పోవుటకు నెడము లేకుండుట చేత కుడి జఠరంబున నున్న రక్తములో కొంచెము. పుప్పసంబున కేగును కడపట యొక గొట్టముగుండా పెద్దనాడిలో దిగి కాళ్ళకు బోయి మిగిలిన కడుపునకు వచ్చును, దానిని బొడ్డుతీఁగ నాడులు తీఁగకు తీసికొని పోగాతీఁగ తల్లి గర్భాశయంబున చేరును.

గర్భాశయమున బోవు చెడు నెత్తురు తల్లి దేహంబున వ్యాపించు నపుడు దానియందుండెడి దోషములు పోయి శుద్ధ రక్తమై ముందు చెప్పినట్లే గర్భమును బోషించును.

11 పిండస్థితి

శిశువు గర్భమున నున్నపుడు కూర్చొనియుండు ననియు, నాహారాదులు తలగుండా పోవుననియు, కనుప్రొద్దు లగునపుడు ప్రసూతవాయువు తలక్రిందుగ ద్రిప్పు ననియు గొందఱు చెప్పు దురు, అది యనుభవంబునకు విరోధము, పిండ మెపుడును తల క్రిందులు గానే యుండును, చేతులు కట్టికొని రొమ్ముతోచేర్చి పట్టు కొని యుండును, మోకాళ్ళుపైకి తూకి పాదము లొకటిపై నొకటిగ పద్మాసనంబు వేసికొని యుండును, గర్భము ధరించిన యాఱు నెలలకు మీద పిండస్థితిని కనవచ్చునే గాని యంతకు లోపల చక్కగా దెలియదు.

12 పిండలింగ నిర్ణయము

గర్భవతి కూర్చొను నపుడును లేచునపుడును నెడమచేతికన్న కుడి చేతినే మాటి మాటికి నూపుచుండిన మగబిడ్డ యనియు, నటగాని యెడల నాడు దనియు జెప్పవచ్చును. మగబిడ్డగా నుండిన యెడల గర్భము పొడవుగాను కూఱుగ నుండును, ఆడుదైన ఎడల మట్టుముగను సరిగ యుండును, మగదైన గర్భమునకు కుడిప్రక్కన నాడుదైన నెడమ ప్రక్క యున్నటుల తల్లికి దోఁచును, మగ బిడ్డ యైన యెడల చులకనగను బాధగా నుండును, ఆడుదైన యెడల భారముగను నధిక బాధగ యుండును, మగబిడ్డయైన యెడల ఎడమ స్తనముకన్న కుడి స్తనము మిగుల నల్లనై యుబ్బియుండును ఆడుదైన యెడల నెడమది యిట్లు లుండును, కంటియందు నిట్టిభేదమే తోచును. చనుపాలును నీళ్ళలో పిండినపు డాపాలు ప్రసరించిన మగబిడ్డ,లోనికి బోయిన నాడు బిడ్డ యిదియే నిజమైన గుఱుతు.

13 ప్రసవనిర్ణయము

కడపట బహిష్టయైన కాలంబు నుండి వెనుకకు మూడు నెలలు త్రోసి, దానితోడ ఏడుదినములు చేర్చిన యెడల ప్రసవదిన మేర్పడును.

ఉదాహరణము:–

అక్టోబరు నెల 20–వ తేది కడపటి బహిష్టకాలమైన యెడల, దాని నుండి వెనుక మూడు నెలలు, జూలై నెల 20–వ తేది యగును, 20 తోడ 7 చేర్చినయెడల 27 యగును, కనుక ప్రసనకాలము 27–న తేది యని చెప్పవచ్చును. ఇది కొన్ని సమయంబుల యందు రెండు మూడు దినములు ముందు వెనుక లగుట కలదు. కావున ప్రసవ కాలము జూలై 24 మొదలు 30 తేది లోపల జరుగు నని ఖండితముగా జెప్పనగును.

ప్రమాణములు

పైవిషయముల గురించి సుశ్రుతాది గ్రంథంబులం జెప్పంబడి నవి వివరించెదము.

శుక్రం చ్యుతిం యోని మభిప్రతిపద్యేతే సంసృజ్య తేచార్త వేన (రేతస్సు యోనియందు బడి వ్యాపించి యార్తవంబుతో గలియును) అని సుశ్రుతము.

తత్ర సద్యో గృహీతి గర్భాయాం లింగాని శ్రమోగ్లాని: పిపాసాసక్తి సదనం శుక్ర శోణతయో రస బంధస్ఫురణం చయోనే (గర్భము ధరించిన తోడనే కనఁబడు లక్షణములు–శ్రమము బడలిక, దప్పి, తొడలందు బలము లేకుండుట, శుక్లశోణితంబులు వెలిపడదు, యోని స్ఫురణత్రాస్తనయో: కృష్ణముఖతా రోమరా జ్యద్గమస్తధా! అక్షిపక్ష్మాణి చాప్యస్యా సంమీల్యంతతే విశేషత:!

...పుత్రశ్ఛర్ధయతి గంధాదు ద్విజత్‌శుభాత్! ప్రసేక స్సదనం చాపి ...ణ్యాలింగ ముచ్యతే (స్తపంబుల నలుపువర్ణము, నూగారు ...శము, కనురెప్ప లొకటితో నొకటి కూడుట, కారణంబులేక ...ంతియగుట, ఉత్తమ గంధసేవనచే భయంబు చెందుట, నోరు ...స్రూరుట, దేహము చిక్కుట యివి గర్భిణి లక్షణములు) సుశ్రుతమ్.

తత్ర ప్రథమ మాసికబల పాయతే (మొదటి నెలయందు మాంసపిండమై యుండును) *ద్వితీయే ఘనస్సంజాయతే (రెండవ నెలను ఘనీభావంబు చెందును.)

తృతీయే హస్తపాద శిరసాం పంచ పిండకా! నిర్వర్తం తేంగ ప్రత్యంగ విభిగశ్చ సూక్ష్మీభవతి (మూడవ నెలలో చేతులు కాళ్ళు తలకు గారణంబు లగు నైదు పిండంబు లేర్పడును, అంగ ప్రత్యంగ విభాగంబులు సూక్ష్మంబులై యుండును.

చతుర్ధే సర్వాంగ ప్రత్యంగ విభాగ: ప్రవ్యక్తతరోభవతి (నాల్గవ నెలలోసర్వాంగ ప్రత్యంగ విభాగములుస్పష్టముగ నేర్పడును,

పంచమే ప్రతిబుద్ధతరం భవతి షష్టే బుద్ధి: సప్తమే సర్వాంగ ప్రత్యంగ విభాగ: ప్రవక్తతర: అష్టమే స్థిరో భవత్యోజ: (సుగమము)

---

* యది పిండ: పుమార్గా స్త్రీచేత్ పేశీనపుంసకంచే దర్బుమితి (పిండమైన పురుషుఁడు పేశయైన స్త్రీ అద్భుదమైన నపుంసకుడు పుట్టును) సుశ్రుతుడు చతుర శాభావేత్పశజవృత్తి పిండో: ఘనస్మృతం శాల్మలీముకు హోకారమర్బుదం సంప్రచక్షతే ప్రేశి చచ్చౌకమై యుండును. పిండము కఠినముగ గుండ్రమైయుండును. అర్బుదము, బూరుగ మొగ్గవలె నుండును) అని భోజుఁడు.

తత్రయస్యాదక్షిణే స్తనేప్రాప్తయో దర్శనం భవతి దక్షిణాక్షి మహత్వంచ దక్షిణం సక్త్యుత్కర్షితి ప్రసన్నముఖ వర్ణాచభవతితాం బ్రూయాతు త్రమియం జనయిష్యతీతి తద్వి వర్ణ్యయే కన్యాం॥ కుడి. స్తనముల పాలువచ్చుట కుడికన్ను తప్ప దగ్గుట కుడిమెడ పెద్దదై యుండుట యీ లక్షణంబు లుండిన యెడల మగబిడ్డను గనుననియు వ్యత్యస్థమైన నాడు బిడ్డయని యెఱుంగ వలయును.

మూత్రస్తుఖలు రసవహాయాం నాడ్యాం గర్భనాభినాడీ ప్రతి బద్ధానాస్యమా తురాహార రసవీర్య మభివహతి తేనోవన్నే హేనాస్యాభివృద్ధిగ్భవతి, అసంగ తాంగ తాంగ ప్రత్యంగ విభాగమానిషే కాత్రభృతి సర్వశరీరావయహను సారిణీనాం రసవానాం తిర్యగర్గతానాం ధమనీకాముపస్నేహో జీశయతి. (గర్భాధానము మొదలు పిండమునకు నంగ ప్రత్యంగ విభాగ కాలమగు నాల్గవ నెల వరకు గర్భవతి సకల శరీరావయవములందు నడ్డముగ వంకరగ వ్యాపించి సన్నముగ లావుగ నుండునట్టి రసవహధమనులయందలి యున్న రసము పిండమును వృద్ధి చేయుచుండును అవల తల్లివలన భక్షింపబడిన యాహార రసము తల్లి యొక్క రసవహనాడియందు గట్టల యందు బొడ్డుతీఁగగుండా పిండమును జెంది పోషించును). అని సుశ్రుతుఁడు.

2. నాడీప్రకరణము

1. నాడీవివరము

శరీరంబున మూలాధార మధ్యంబున సుషుమ్నయను నాడి యొక్కటి కలదు. ఆనాడిని జుట్టుకొని మూడు కోట్లు యేబదిలక్షలు నాడులు స్థూలసూక్ష్మరూపంబుల నున్నవి. ఆనాడులందు గొనియూర్ధ్వంబును గొన్ని నధంబును మరికొన్ని తిర్యగ్భాగమునుబొంది యుండును, ఈ నాడులందు డెబ్బదిరెండు వేల నాడులు వాయుసంచార యోగ్యంబులై యుండు, వానిలో

..యియు డెబ్బదిరెండు నాడులు స్థూలంబులు వీనిలో ప్రధానంబు ..డునూర్లు వీనితో ముఖ్యములైనవి పదునాలుగు.

అవి. యిడా, పింగళ, సుషుమ్న, సరస్వతి, వారుణి, పూష, హస్తి, జిహ్వ, యశస్విని, విశ్వోదరి, కుహూ, శంఖని, పయస్విని, అలంబుస, గాంధారి,యననామంబులం జెల్లు, వీనిలో పదినాడులు మాత్రము దశవాయువులకు వాహినులయి యుండుటచే నివిముఖ్యములు.

శరీరమున నిన్ని నాడు లున్నను వైద్యునకుఁ గావలసిన నాడులు మూడు అవియన్ని నాడులసార మనందగు, అవి వాతపిత్త శ్లేష్మములని మూడు విధములై యుండును, వీనినే సూర్యచంద్రాగ్ను లందురు, వీనిం జూచు క్రమం బిట వివరింపంబడును.

2. స్త్రీ పురుష నాడిభేదము

*నాభికూర్మము స్త్రీల కూర్ధ్వముఖంబుగను బురుషుల కదో ముఖముగ యుండుటం జేసి స్త్రీ పురుషులకు నాడులు వ్యత్యస్తము

* నాభికూర్మము

కడుపునందు ముప్పదిరెండు మూరలుగల విశ్వోదరినాడి యున్నది. అందొక్క మూర కంఠము నాశ్రయించి యుండును, కంఠాశ్రయమై యుండెడి యా నాడికి దిగువ పదిమూరలందు నామాశయము కలదు. దానికి పదిమూరలలో పచ్యమానాశయ మును దానికి పదిమూరలలో బక్వాశయ ముండును, తక్కినయొక మూర గుదమునయుండు, ఆహారము కంఠ మార్గమున నామా శయము చేరు నందుండి పచ్యమానాశయము చేరి పక్వమగును పిదప పక్వాశయము చేరి గుద మార్గముగా వెలికివచ్చును, పచ్య మానాశయంబున పక్వమైన సారము నాభిని ప్రవేశించి దేహ మందంతట వాయుప్రేరితమై ప్రసరించును. సారము ప్రవేశించునని కూర్మాకార మగుటచే నది నాభికూర్మమనం జెల్లెను.

లగును గనుక స్త్రీలకు నెడమ చేతియందును బురుషులకుఁ కుడిచేతి యందును నాడీపరీక్ష చేయ వలయును.

3. నాడీజ్ఞానము

పురుషుల కుడి చేతిని బట్టుకొని పిసికి మొటికలువిరిచి, పెద్దవ్రేలి దిగువనొక యంగుళమువదలి, * తర్జని, మధ్యమ, అనామికలను మూడు వ్రేళ్ళ నదిమినపుడు తర్జనికి వాతనాడి మధ్యమగు పిత్తనాడి అనామకకు శ్లేష్మనాడి తెలియును.

4. పురుషనాడి

పురుషులకు వాతనాడి నెమలి, హంస, కోడివలె నడచును, పిత్తనాడి తాఁబేలు, జలగవలెను శ్లేష్మనాడి పాము, కప్పవలె నుండును.

5. స్త్రీనాడి

స్త్రీలకు నెడమచేతి యందు వాతనాడి పాముపలెను, పిత్తనాడి కప్పమాదిరిగను, శేష్మనాడి హంసవలె నడచును.

6. నాడులు క్రిందుమీదులుగ మీరి నడచు క్రమము

వాత వాడి చంద్రుcడు, పిత్త నాడి సూర్యుcడు, శేష్మనాడి అగ్ని, గురువారంబున అగ్ని మీరి నడచును, శని మంగళ యాది వారంబుల సూర్యుండు మీరును, సోమ,బుధ,శుక్ర, వారంబులు జంద్రుcడు మీటి యుండును.

* తర్జని-చూపుడువ్రేలు, మధ్యమ-నడిమివ్రేలు, అనామిక ఉంగరంవ్రేలు.

7.వ్యాధుల నెఱుంగుట

ఆదివారమున వాతము పఱువెత్తిన దగ్గు శ్వాసమును, మంగళవారమున జ్వరమును, శనివారమున శీతలమును జన్నియు, గురువారము నందు ప్రక్కశూల, దేహమునందు నొప్పులను గలిగించును.

సోమవారమున పిత్తము నడచిన తోడనే జలదోషమును, బుధవారమున తలకు నీరెక్కి తలనొప్పి యెత్తును, శుక్రవారమున కంటినొప్పి చెవులనొప్పియును, గురువారమున తాపజ్వరము తలనొప్పిని పుట్టించును.

8. గురునాడీ స్థానము

గురునాడి పంచనాడులకు నడుమ నుండును, ఇది పిత్తనాడికి ముందును పదినాడుల యందును నిలుచును, దీనినే మూఢులు వాతనాడి యని యందురు, అచటనే యదిమి చూచుచుంటిమేని వేరుగా నుండుటను గననగును, పెద్దవ్రేలియందు భూతనాడి, తర్జనియందు వాతనాడి, మధ్యమయందు పిత్తము, అనామికను శ్లేష్మనాడి, కనిష్టికయందు భూతనాడి యని నాడు లైదు విధములు ఈ యైదింటి యందును గుడినాడి చేరియుండును, గురునాడి గుణములెవ్వియన:-

వాతనాడియందు నిది జలగవలె నడచిన యెడలవాయు నధిక రించును, 'దగ్గుకనిపించును, గజ్జి దురద పుట్టును, దేహమెండును.

పిత్తమునందు తాబేలువలె నడచిన యెడల, జ్వరమువచ్చును, నోరు నీరూరును. చెమట పట్టును, నీరు కట్టును, శ్లేష్మ ముండును.

ఈ గురునాడి శ్లేష్మమునంజేరి సింహమువలె నడచిన యెడల సన్నిపాతము వచ్చును. అధికరించి నడచినయెడల మరణ చిహ్న

(3)

మనుటకు నందియము లేదు, గురునాడి తగ్గిన యెడల బేదియగును, కడుపునొప్పి యెత్తును, కాళ్ళు చేతులు వాచును.

ఈ గురునాడి ప్రక్కలలో నడచినే శ్లేష్మము నెదుట మోదును సూటిగా నిలిచిన యెడల వాతపిత్తములు రెండును జేరును, ఈ గురునాడి వెనుకకుఁదీసిన యెడల సాధ్యము ఉత్పత్తి యగును, ఇది వాత పిత్తములకు నడుమ నిలుచును, దీని కధికరింపును శూన్యమును లేదు.

9. నాడీసంకరము

పిత్త మొకపాలు శ్లేష్మము పాతిక పాలుగా చేరినయెడల నాడి జలగవలె నడుచును. అపుడు వాంతి, కడుపు మంట, జ్వరము, కండ్లుమంట, మూలము అసనమున పుండు కలుగును, అను పానము నసాధ్యమగును.

పిత్తము మాత్ర ముండిన చెవులడపు, దృష్టిమాంద్యము కలుగును, దేహముష్ణముగ యుండును, ఏవరితోడను మాటరాడక పిచ్చి వలె యుండును, దేహమున వణకు పుట్టును, నీరు ధారాళముగా వచ్చును ఇది యసాధ్యం బని యెరుంగుము.

వాతము మాత్రము తగ్గినయెడ నాడి హంసవలె నడుచును కాళ్లు పట్టుకొనును, మంట లుండదు, దాహ మెత్తును అది సన్నిపాతం బని యెరుంగవలయును.

వాతము ముప్పాతిక పాలు పిత్త మఱపాలు శ్లేష్మము పాతిక పాలు చేరిన యెడ పామువలె నాడి నడచును, చెమట పట్టును శీతలము కలుగును, మేహోత్పత్తియగును, దేహము స్తంభించును, కాళ్ళుపగులును.

పిత్తమఱపాలు వాతము పాతిక పాలు చేరినపుడు నాడి చుట్టి చుట్టి నిలుచును, నోట నీరూరును, నోరెండును, తల త్రిప్పును దగ్గు కలుగును. కాళ్లు పగులును, నల్లకుష్టువు ప్రారంభించును.

వాత మొకపాలు శ్లేష్మ మొకటి పిత్తమొకటి యుండిన యెడల ...ములేక యుండవచ్చును.

శ్లేష్మమొకటి, పిత్తము పాతిక, వాతము పాతిక చేరిన యెడల ...లడంచును, దగ్గువచ్చును, తలయందు చెమటపట్టును, కంటి ...ందును ముక్కునందు నీరుకారును. ఉన్నట్టుండి మైకము వచ్చి ...రుసు. ఇట్టి గుణము లున్న యెడల వారికి మందపశ్యము లేదు.

3. పండిత లక్షణాది ప్రకరణము

ఔషధమియ్యఁ దగనివారలు

పరదారగమనంబు సేయువాఁడు, వంచకుడు సురాపాని, ...డుబోతు చేయువాఁడు, కలహకారి, లోభి,

దొంగ, దుర్మార్గుండు, నిద్రబోతు, మతిలేనివాఁడు, మనహీనుఁ ...డు, చెవిటివాఁడు, మూగ వీరికి మందివ్వఁగూడదు.

వైద్యలక్షణము

జ్యోతిషము, వ్యవహారము, ప్రాయశ్చిత్తము వైద్యమను నీ నాలుగింటి నెరింగినవాఁడే వైద్యుండగు లేనివాఁడు బ్రహ్మహత్యా దోషము నొందును వైద్యులకుఁగనులు మూడు, తలలు నాలుగు, ముఖము లైదు, చేతులాఱు, దేహము లెనిమిది కాళ్లు పదియుండ వలయును వీని క్రమం బెఱింగిన వారే వ్యాధులం దీర్పశక్తి గలవారలగుదురు.

ద్రవ్యశుద్ధి, ద్రవ్యగుణము, నిఘంటువు లను నీమూడు వైద్యులకుఁగనులు, వాతపిత్తశ్లేష్మ ద్వంద్వనాడులను నీ నాలుగు తలలు, దేశకాల ఔషధ అనుపాన పథ్యము లీయైదును ముఖములు, షడ్ర సంబులాఱును చేతులు, అష్టస్థానపరీక్షయే దేహములు, దశనాడి దశవాయువులు కాళ్లు.

వైద్యుఁడు రోగసాధ్యా సాధ్యము లెఱింగి దేహగుణచిహ్న ములం బరీక్షించి, మందు నొసంగవలయును, ఔషధశుద్ధింగనిరోగి శరీరతత్వము చూచి నాడిపరికించి యోచించి తగిన మందు నియ్య వలయును.

నాడిచూచుటకుఁదగిన కాలములు

మేష వృషభ మాసములందుఁ దెల్లవారియు, మిధున కటక తులా వృశ్చికముల మధ్యాహ్నమునను, ధనుర్మకర కుంభముల సప్తమయమునను, కన్య సింహ మీనమాసముల నర్ధరాత్రియందును నాడి చూడనగును.

నాడి చూడఁదగని కాలములు

నూనె నంటి తలకుపోసుకొని యుండునపుడును, తడితో నిల్చినపుడును, భుజించిన వెనుకను, నాకలితో నుండునపుడును, నడచునపుడును, సంభోగించిన వెనుకను, నాడి చూచినఁ బ్రయోజనము లేదు.

నాడీ విశేష లక్షణములు

స్వచ్ఛనాడి

ఇది సర్పమువలె స్థిరముగ బలిష్టముగ నడచును, ఎట్టి వ్యాధియు లేదని యెఱుంగనగు. తెల్లవాఱీ స్నిగ్ధముగను, మధ్యాహ్న ముష్ణముగను, సాయంత్రము తీవ్రమగను నడచును.

దోషనాడి

వాతరోగమునందు వక్రగతి గలిగియు, పిత్తరోగమునఁ జపల కతి గలిగియు, శ్లేష్మరోగమున స్థిరగతిగలిగియు, ద్వంద్వ రోగమున మిత్రముగ యుండును.

వాతపిత్తశ్లేష్మరోగనాడి

వాతపిత్తశ్లేష్మనాడి సర్పము రాజహంస భంగి నడచును.

పిత్తశ్లేష్మనాడి

పిత్తశ్లేష్మనాడి కప్ప, నెమలి, యివి మొదలగు వానివలె నడచుటయు గాక సూక్ష్మముగను శీతలంబుగా నుండును.

వాతపిత్తక ఫసన్నిపాతనాడి

వాత పిత్త కఫసన్నిపాతనాడి లావుక పిట్టరీతిని, తిత్తిరపక్షి భంగిని, వల్లంకి పిట్ట సంచున నడుచుటయే గాక యొకానొక సమయమున మండముగ, నొక సమయమున శీఘ్రముగ నడచును.

అసాధ్యరోగనాడి

అసాధ్య సన్నిపాతకమునందు నాడి యతిమందముగ మిగుల శిధిలముగ వ్యాకులముగ నిలచి నిలచియు సూక్ష్మముగను నశించి నట్టును మాటి మాటికి స్థానంబు వదల పలుమారు వ్రేళ్లయందు నిట్టు అనేక విధముల నడచును, అతి వేగముగ నెగురుచు మిగుల స్థిరముగను మాంసవాహినియై యతిసూక్ష్మముగ మిగుల వంకరగా నుండును అత్యుష్ణముగా నుండునపుడు అతి శీలముగను శీతల ముగ నుండు నపుడు, నతితాపముగను నుండుటయే గాక నానా విధములైనగతిం గలిగియుండును, ఇవి యసాధ్యము అని యెరుంగుము.

మృత్యునాడి

చేతులందలి నాడులు తమ తావును వదలి వేరొక స్థలమున తిరుగుచు నైనను దిరుగకనైనను యుండుటయే గాక రొమ్మునందు సహింపని మంట తోచిన యెడల వాడామంట యుండు నంతవరకు సజీవుడై యుండును, అంగుష్ట మూలమునందలి నాడు లాతావును వదలి రెండంగుళముల దిగువగా మధ్యమయందు ననామికలయందు నడచుచు నుండు నేని వాడర్థజాము నఱకు బ్రతుకును, మరియు సంగుష్టమూలము నందలి నాడు లాతావును

వదలి రెండున్నర యంగు ళములకు దిగువ యనామిక యందలి నరమునందు జేరినడచు చుండినను నర్ధజాము వఱకే బ్రతుకును, నాడి తర్జనికి మధ్యమను వదలి యనామిక యందు మాత్రము తిరుగుచు, దానికి దిగువ రేఖాకారముగ దాగుచుండు నేని నట్టివాఁ డొకటిన్నరజాము బ్రతుకును, అంగుష్టమూలమున యుండెడు నాడులన్ని యు మధ్యమనుజేరి సూక్ష్మములై చలింపక యుండునేని వాడాఱుజాములకు యమ సదనమునకు 'విందగును, ముఖము నందు నాడి నిలిచితిలిచి మెరుపువలెఁతీవ్రగతి నొందిన యెడల నెనిమిది జాములు బ్రతుకును, నాడిగిఱ్ఱుమని భ్రమరము పగిలి బలువిడుచు భుజములందుఁజలింపుచు వ్రేళ్ళను జలింపక యుండె నేని వాఁడు పంద్రేండు జాములు జీవించును, మిగుల క్రూరమగు జ్వరము కలిగియుండు నపుడు నాడి మంచువలె శీతలముగ యుండుటయే గాక త్రిదోషస్పర్శ సంబంధమును గ్గలిగియుండిన యెడల వాడు మూడవ దినమున మిత్తింజెందును. కాళ్లువ్రేళ్ళ యందలినాడులతిచంచలముగ నడచు చుండిన యెడల వాడును మూడు దినములలోఁ జచ్చును. కాలివ్రేళ్ళ యందుండి కొంచె ముడుకుతోఁ జేరి మిగుల వేగముగా నడచుచుండిన యెడల వానికి నాలుగు దినములలో మరణము కుడికాలియం దొకనాడి మిగుల తీవ్రముగా నడచు చుండుటయే గాక ముఖము నందును నడచు చుండిన యెడల నాల్గవ దినమున పెద్ద నిద్దుర పోవును. కాలివ్రేలికి పోయిన నాడి మందముగా నడచినయెడ వాఁడై దుదినములే బ్రదుకును, శరీరము శోభవర్జితమైయుండునపుడు నాడి నిజగతిం దప్పి క్షణకాలము శాంతముగ నడచుచుండిన యెడల వాఁడేడు దినములలో మరణించును, సర్వాకారమగుస్వచ్ఛ నాడి దేహ సంక్రమముచే శిథిలమైనను జీర్ణమైనను వాడొక్కనెల బ్రతుకును.

ధాతుప్రాప్తనాడి

వాత పిత్త శ్లేష్మ ధాతువులయందు నేధాతువును నాడియే కాలమున నాశ్రయించి యుండునో యా కాలగతియే వానికిని గలిగి యుండును గాన యా నాడిజ్ఞానముచే నాయారోగాను సారములగు చికిత్సలం జేయవలయును వాతాది రోగములందు నాడి ప్రకోపమయ్యు నిరోగమున శాంతత్వమును బొంది యుండును వాతాది దోషముచే రోగసహితమై ప్రకోపముగ పాశాదిబద్ధ నందు స్థూలముగ సల్పముగ నడచును.

నూనె త్రాగినవానికి నాడి పుష్టిగ నడచును

బెల్లము, మినుములు తినినవారికి దుద్దుకణ్ణవలె నిడుపుగా నడచును.

పాలు త్రాగినవానికి స్థిమితముగ నిలిచి నిలిచి మందముగా నడచును.

తేనె త్రాగినవానికి కప్పవలె నడచును

తీపుపదార్థములు తినినివానికి నెమలివలె నడచును

చేదుపదార్థములు తినినవానికి స్తబ్ధముగపడచును

కొంచెముడుకైన పులుపు పదార్థములు తినినవానికి తెప్పవలె నడచును.

వగరుపదార్థములు తినినవానికి భ్రమరమువలె నడచును,

కారముగల పదార్థముల భుజించిన వానికి నాడి కఠినమైవాడినటుల యుండును.

ఉప్పుపదార్థముల తినినవానికిబుజువుగ తేలికగ వేగమున యుండును,

రెండు పదార్థములు లేక మూడు పదార్థములు కలిపి తినిన వానికి పలువిధములుగ యుండును, ద్రవపదార్థముల భుజించు

వాని నాడి కఠినమై యుండును. ఘనపదార్థముల తినినవాని నాడి కోమలంబై యుండును. ఘనద్రవపదార్థముల రెంటిని సేవించిన వానికి నాడి కోమల కఠినమైయుండును. పుల్లని తియ్యపుల్లని పదార్థముల సేవించిన నాడి శీతలంబగు, అటుకులు, పగులగొట్టిన వస్తువుల సేవించిన నాడి స్థిరముగ మందముగ నడచును. గుమ్మడి కాయ గడ్డదినుసులు తినినవానికి నాడి మందమగును, కాయ గూరలు అరటికాయలు తినువాని నాడి రక్తపుష్టిగలవాని నాడివలె నుండును, మాంసమును దినిన స్థిరముగను, పాలుత్రాగిన మిగుల శీతలముగను, పాలు బెల్లముతో జేరిన పిండివంటలు తినిన స్థిరముగ మందముగా నడచును, బెల్లము అరటిపండ్లు మాంసము రూక్ష పదార్థములు ఎండిన వస్తువుల మొదలగుతీక్ష్ణద్రవ్యముల దినినవాని నాడి వాతపిత్తరోగము గలవాని నాడివలె నుండును.

నాడి తెల్లవారి కోమలముగను; మధ్యాహ్నమున నుష్ణము గను, సాయంకాలము ఫేగముగను, రాత్రులందు వేగములేకయు నడచును. ఇది స్వభావలక్షణము. ఇట్టి స్వభావయుక్తుండగువాడు త్రాళ్ళు మొదలగు వానిచేఁగట్టబడి నపుడు వాని నాడి స్థూలాల్ప మండూక గతులం బొందురు.

అధిక తాపముతో గూడిన జ్వరముగల రోగికి నధికముగా చెమట పట్టకుండుట యేగాక నాడియు సన్నిపాతము వలె నడచు చుండును, ఈ లక్షణములు సన్నిపాతమున నుండిన యెడల ననేక వేదనల గలిగించును, జ్వర ప్రకాశమునందు నాడి వేడిమిగను మిగుల వేగముగ నడచును.

జ్వరము, వాతరోగములందు నాడి వంకరగ నుండును స్త్రీ సంభోగాంతరమున రాత్రులందు నరుణోదయ కాలమున నాడి యుష్ణ సహితమై రోమాకారముగ నడచును, పిత్త జ్వరమున నాడి

సరళమై ద్రుతిగతితోఁచేరి దీర్ఘముగ శీఘ్రముగ నడచును. కఠిన ద్రవ్యములను సేవించినపుడు వేగముగ నడచును.

మాలాధిక్యమున సజీర్ణమున నాడి తంతువువలె చలించును. శ్లేష్మాధిక్యమున నాడి శీతలముగ మందముగ నడచును. వాత పిత్తదోషమున నాడి చంచలముగను ప్రకాశముగను స్థూలముగను కొంచె ముష్ణముగను మందముగను నడచును. అల్పశ్లేష్మదోషమున ప్రబలవాత దోషమున నాడి యెల్లపుడు తీక్ష్ణముగనుష్ణముగ యుం డును, ఉష్ణవాతమునందు నాడి పిండమువలె నుండును, సహజ వాతమున నాడి సామ్యమై సూక్ష్మమై స్థిరమై మందమై నడచును, తీవ్రవాతమున నాడి స్థూలమై కఠినమై శీఘ్రమై నడచును.

కామ క్రోధ వేగ రోధ చింతాభిఘాతములచే జ్వరము ప్రకోపిం చిన యెడల నట్టికాలమున నాడి యుష్ణముగను నతివేగముగ నడ చును. దుష్టరక్తము దేహమున వృద్ధిజెందిన యెడల నారక్తము పచ్యమానాశయము నందలి ములముతోఁజేరును. అపుడు నాడి తాపముతోఁగూడినదై చేతికినడుమఁజలింపుచు నుండును.

సముద్రమునందుఁ బడఁగల నదులు ప్రవహించు విధమున ఘాత జ్వరపాన నాడి వేగముగ నడుచును. ఏకాహికము విషమ జ్వరములయందుఁ గొంతకాల మతివేగముగను కొంతకాలము విశ్రాంతి జెందియు నడచుచుండును.

ద్వ్యాహిక త్ర్యాహిక చాతుర్థిక జ్వరము లందు నాడి మిగుల ఉష్ణముతోఁ గూడి భ్రమరము పగిది నడుచును, క్రోధ జ్వరమున నాడి పరస్పర శిష్టమై యుండును. కామజ్వరమున నాడి యొకటి యొకటి మిగుల గలిగినట్లు నడుచును. స్త్రీకి పురుష విరహము పుట్టిన జ్వరమును రమణ జ్వరమందురు. ఆ రమణ జ్వరమున నాడి క్షీణించియు మందముగ యుండును. పురుషునికి స్త్రీ

విరహముచే జనించిన జ్వరము కామార్తజ్వరము. దీనియందు నాడి శిథిలమై యుండును.

ద్వంద్వనాడి విశేష గుణములు

వాతము

వాతమునందు వాతమైనయెడల దేహము నొప్పి యెత్తుచు శ్రమతోఁజిక్కును, దేహము వణకును, అన్నము సహించదు.

వాతమున పిత్తమైన, యెడల నోరు తడబడును, కాళ్ళు చల్లనగును, వాపు వచ్చును.

వాతమున శ్లేష్మమైన యెడల దేహము పాచును, నొప్పి యెత్తును, తలపోటు గుణములు వేఱు వేఱుగా దోచును, దేహము తెల్లబారును, అన్నము సహించదు, నానాటికి వా పధికరించును.

పిత్తము

పిత్తమునఁబిత్తమైన యెడల తబ్బిబ్బులగును, తిలతిరుగుచు, చెవుల శబ్దము వినును, బడలిక కలుగును, దేహమెండి తెల్లనగును, పిదప వాపువచ్చును.

పిత్తమున వాతమైన యెడల నడుము కాళ్ళు చేతులయందు పోట్లు, దేహము అదఱును ఎండును, జ్వరముకాయును, బుద్ధి స్థిరమై యుండదు, శాంతి లేక కోపము వచ్చును.

పిత్తమున శ్లేష్మమైన యెడల నోరు తడఁబడును, నోట నీరూరును, తల త్రిప్పును, కడుపు నొప్పి యెత్తును, పిత్తము వాంతి యగును నడుము నొప్పిపట్టును.

శ్లేష్మము

శ్లేష్మమున వాతమైన యెడల నరము లన్నియు నొప్పియెత్తి నిలుచును, నడుము అధిక బాధయెత్తును, చూపులు మీదికిఁ బోవును నోరు తడబడును.

శ్లేష్మమున పిత్తమైన యెడల తినుబండములన్నియు చేదై యుండును, నోరు చేదుగా యుండును, తీపుగా యుండును, మాటలు తడబడును, కఫము కట్టును, గొంతు వేఱుగును, కంటియందు పుసిత్రోయును.

శ్లేష్మమున శ్లేష్మమైనయెడల దృష్టి తిరిగి జీవమెరుగును,

ద్వంద్వనాడులచే జనించు రోగములు.

వాతశ్లేష్మము - జన్నిదోషము, దేహమును మఱచుట, శోఫమూర్ఛ, సోగ, పాండువులఁగలిగించును,

పిత్తవాతము - పీనసము, కపాలపోటు, నొప్పి, పవిత్రము,అరాపు గడ్డ, నవమూలములఁబుట్టించును.

వాతపిత్తము - పాండు, కామిల, మహోదరము మొదలైనవి కలుగును.

పిత్తశ్లేష్మము - నోటనీరూరుట, జ్వరము, బేది, వాంతి కలుగును,

వాతము రెండు పాళ్ళుపిత్త మొకపాలు వాతపిత్త ద్వంద్వ రోగం బనంబడును. ఇందు వాయువధికమై కడుపుబ్బును, కడుపు నొప్పి యెత్తును, స్త్రీలపై నిచ్చ యధికరించును.

పిత్తము రెండుపాళ్ళు వాత మొకపాలు పిత్తవాత ద్వంద్వ రోగ మనంబడు. ఇందు నుష్ణమధికమై దేహము కండ్లుమంట ఆకలి దప్పులెత్తుట, నోరు చేఁదగుట సంభవించు.

పిత్తము రెండుపాళ్లు శ్లేష్మ మొకపాలు పిత్తశ్లేష్మ ద్వంద్వ రోగము, ఇందు తలయందుష్ణ మెక్కి నడుము నొప్పి యెత్తును దేహమంతము జిలపుట్టును, కడుపున మండును, కడుపు మందగించి యుబ్బును.

వాతము రెండుపాళ్ళు శ్లేష్మమొకపాలు వాత శ్లేష్మ ద్వంద్వ రోగము, కడుపుబ్బి యెత్తును, ఆకలెత్తదు.

శ్లేష్మము రెండుపాళ్ళు వాత మొకపాలు శ్లేష్మవాత ద్వంద్వ రోగము, సన్నిపాతకము కలుగును, తలనొప్పి యెత్తును, నోరు తీపగును, అన్నమఱుగదు.

శ్లేష్మము రెండుపాళ్లు పిత్త మొకపాలు శ్లేష్మపిత్త ద్వంద్వ రోగము దేహము చల్లనై యుండును, దాహ మెత్తును, సంకోచ మగును.

రోగి దేహాదిచిహ్నములు

వాతరోగి దేహము చల్లనై ముఖము, దృష్టి, పండ్లు, మలము నలుపుగా యుండును, కండ్ల యందు నీరుగారును, నాలుక నల్లనై యుండి ముల్లుముల్లుగా యుండును, మూత్రము దారాళముగా రాక యుండి యుండి వచ్చును.

పిత్తరోగి దేహము ఉష్ణమై ముఖము, దృష్టి, నాలుక పండ్లు, మలము పసుపుగ యుండును.

శ్లేష్మరోగి దేహము చెమ్మగిల్లును, ముఖము, దృష్టి, పండ్లు, నాలుక, మలము, మూత్రము తెల్లనై యుండును, కనుల పుసి కట్టును.

ద్వంద్వరోగి దేహము, ముఖము, దృష్టి, పండ్లు, నాలుక మూత్రము పలువిధములcగ నంబడును.

చూడామణి సూత్రము

మణిబంధమునకు మీద నాలుగు వ్రేళ్ళు త్రోసి చేతిచుట్టు కొలcతను దారముతో కొలిచి యైననిడుపు వారిచేతితో పది వ్రేళ్ళుం డిన యెడల దేహముడుకును. వాయువుచే రొమ్ము కాలుచేతులు పోట్లుండును. కడుపున గుల్మము గలుగును.

9 1/2 ఉండిన యెడల వొడిసెగెడ్డ, శూల, నోరెండుట, దగ్గు కల్గును,

9 1/2 ఉండిన దేహమెండి వాచును; ఉష్ణము కలుగును, లోజ్వరము, మేహము కలుగును, అన్నము సహించదు.

9 1/2 ఉండిన కనుల మంట, మూత్రము కొంచముగా వెలివడును, నిద్రరాదు, నీరసము కలుగును.

9 ఉండిన చెవులు మందమై యుండును, పొగగప్పి యుండును

ప్రక్కలందు వాయువుదిగి నొప్పి యెత్తును. రెండు తొడ లదరును, బలహీనమై యుండును. నడుమ శక్తి యుండదు.

8 3/4 ఉండిన దేహము కాయును, కుష్టమువలె యుండును, శూలవాయువుచే కడుపుబ్బును, కాసము పీనసము సంభవించును.

8 1/2 ఉండిన కాక, గ్రంధి, కుష్టము, గజ్జి, ప్రేవుల వాతము ధాతు నష్టము.

8 1/4 ఉండిన దేహ మున్నట్లుండినొప్పి యెత్తివదలును, తల నొప్పి, తలకాక, పీనసము, చెమట, పొడిదగ్గులు కలుగును.

8 ఉండిన మేహోష్ణము, కడుపు మందము, కడుపుబ్బు, అన్న ద్వేషము సుఖముండదు.

7 3/4 ఉండిన మూలము ప్రకోపించి, కాళ్ళు సేతులు ఎండి తలనొప్పి యెత్తును, రెండు సంవత్సరములలో కంఠమాల వచ్చును, [illegible]ముల పేరట ముక్కున నెత్తురు పడును.

7 1/2 ఉండిన అస్థిగతము, మేహము, కడుపుబ్బ, కండ్లు [illegible], అరువ దినములలో దేహము కాయును, కాళ్ళు సేతుల [illegible]లు పగులుట మొదలైనవి కలుగును.

7 1/4 ఉండిన నడుమున వాయువుచే పోట్లు, నొప్పి, ఫట్లు, [illegible]యందు పిత్తము, కంటి నొప్పి, పాండు, సోగ, కాళ్ళు సేతు [illegible], అధికనిద్ర గలుగును.

7. ఉండిన పిత్తము తలయం దెక్కును, నోట నెత్తురు పడును క్షయము, కాళ్ళుసేతు లెండుట, చెలిదిపుండు వచ్చును, ఉష్ణ మధిక మగును. మలము, చిక్కును.

6 3/4 ఉండిన అండవాయువు. కండ్లునొప్పి, మైకము, మూడు సంవత్సరములలో నీరడపు, రాయడపు, కాళ్ళు చేతు లెండుట, నొప్పి ముఖమ్మున చెమటయు పుట్టును.

6 1/2 ఉండిన దేహమున నుష్ణము పోటు, దాహము, అన్నద్వేషము ఉష్ణవాతము కలుగును.

6 1/4 ఉండిన మూలగ్రహణి, పులితేపు, తొడగడ్డ, పుట్టును.

6 ఉండిన బడలిక, గొంతుక కపముపుట్టి 20 దినములలో మరణము.

5 3/4 ఉండిన మొదలు 4 వఱకు దేహమున కనిపించిన రోగము లధికమై జీవుఁడు దొలంగును.

ప్రత్యక్షనాడి

బిడ్డ పుట్టినతోడినే నాడి యొక గంటకు 140 మారులు ఒక సంవత్సరము వఱకు 150 సారులు, రెండేండ్ల వఱకు 116 మూడేండ్ల వఱకు 100, అయిదేండ్ల వఱకు, 90, పదునాలుగు వఱకు 35, ముప్పది వఱకు 80, ఏఁబదేండ్ల వఱకు 75, ఎనుబది వఱకు 60 మారులు కదులుచుండును.

4. యంత్రప్రకరణము

1 గౌరీయంత్రము



ఎనిమి దంగుళముల పొడవంతియే వెడల్పుగల యొక యిటికను జేయింపుము. ఆయిటికను నడుమ మూస రూపముగ నొక పల్లము చేయుము దానికి సున్నము పూసి సున్నగరుద్ది యెండించుము. వెండి సత్వము, బంగారు సత్వము


...భ్రకసత్వము వీనినిమారి యామూసలో బోయుము. సత్వప్రమాధ ...ంతయో యందులో నాల్గవ భాగము గంధకము నెత్తుకొని యిటిక ...యి మూస క్రిందుమీదుల యుంచుము ఆగంధకమునకు మధ్య ...రణ చేయదగిన ద్రవ్యముల నుంచుము, మూస ముఖముపై ప్రమిదను మూయుము దానికి చీలమన్ను లేపనంబుచేసి యెండ బెట్టుము, గుఱ్ఱపు గిట్టలంత యుండు నేరుపిడకలపైన చేర్చి పుటము బెట్టునది, ఇదియే గౌరీయంత్రము.

2 విద్యాధరయంత్రము



రెండుకుండల నెత్తికొనుము. ఆ కుండలలో నొకదానియందు రసమును బోయుము. రెండవ కుండను రసముపోసిన కుండపై మూయుము. ఈ రెండు కుండలు చేరుతావున చీలమన్ను బెట్టి పై పాత్రను జలముచే నిండింపుము. పాదరస ముండు పాత్రను పొయ్యి మీద బెట్టుము. ఏడుజాములు (21 గంటలు) పాకంబు జేసి సాంగశీతలంబున రసంబును దీసికొనునది. ఇదియ విద్యాధర యంత్రము.

3 తేజోయంత్రము



పెద్దకుండ నొకటి గ్రహింపుము, దాని కర్ధభాగము వఱకు ఔషధ ద్రవ్యంబులు నుంచుము, ఆ కుండమీద రెండు ప్రక్కల రెండు నాళములు గలిగిన ద్వినళీ యంత్రమును దగిలించుము. ఈ రెండు చేరుతావున చీల మన్ను లేపనంబు జేయుము ద్వినళీ యంత్రము నీళ్ళుబోయుము, మందాగ్నిని పాకంబు చేయ వలయును. ద్వినళీ యంత్రము నందలిజల ముష్ణమైన యెడలనా

జలంబు నెత్తి వేసి వేఱుజలంబును బోయుచుండవలయును, ద్వినళీ యంత్రము నందలి రెండు గొట్టములలో దిగువగొట్టముకడ పాత్రలుంచి యందు గారెడి ద్రవమును గ్రహించునది. ఇది తేజోయంత్రము, దీనినే కొందఱు లంబికంబని తక్కాణింతురు.

4. ద్వినళీ యంత్రము

ఈ యంత్రము దిగువపాత్ర మెట్టిదో యట్టిదై యంత్ర ప్రమాణము గలదై యుండును. ఇది వర్తులాకారము గలిగి యుండును. ఈ వృత్తమునకు సమభాగమున నొక ప్రదేశ ముండును. ఈ ప్రదేశము వృత్తమందుండెడి తావును రెండు భాగములు సేయును, అందొకటి పైభాగమునను మరొకటి క్రింది భాగమున యుండును. ఈ రెంటికి నెట్టి సంబంధము యుండ కూడదు. ఈ వృత్తమును భాగించు ప్రదేశము సమమై యుండక నడుమ మాత్రం ఎత్తుగను ప్రక్కలకు నేటవాలై యుండవలయును. పై భాగముననే నీళ్ళు పోయ వలయును. ఆ నీరు కావలసినపుడు తోడి వేయుట కనుకూలముగ నెడమప్రక్కన రంధ్ర మొకటి చేయ వలయును, ఆ రంధ్రమున తీయుటకు-వేయుటకు ననుకూలమైన బిరడా యొకటి యుండ వలయును. పై భాగము వలెనే దిగువ భాగమునందునురంధ్ర మొకటి యుండవలయును. ఈ రంధ్రము కుడి ప్రక్కన యుండి తీరవలయును. ఈ మార్గము నే ద్రవము వులికివచ్చును. ఈ రంధ్రముల యుండి నీరు ద్రవములు వెలికి వచ్చునపుడు పాత్రపై పడుకుండు నటులను రెండు గొట్టములుంచిన మేలై యుండును.

5. జలయంత్రము



లోహముతో నొక పెద్దకుండను జేసికొనుము. ఆ పెద్దకుండలో బట్టు నంతటి మూసినొకటి చేసి కొనుము. ఆ మూస ముఖముది మూయగలుగు నంతటి యొక మూకుడును జేయుము. (ఈ

యందే రసగంధకాస ద్రవ్యంబులనుంచి జారణము చేయ యును,) లోహ కిట్టమును మేక నెత్తురుతో మూసకుమూసి , మూసముఖమునమూసకడుగు. భాగమున పలుమారు పూసి డబెట్టవలయును, ఆవల, నిదేమాదిరి పాత యిటికిరాయి పొడి, ము వీనిని తుమ్మ చెక్క కషాయముతో నూరి లేపనము చేసి డబెట్టవలయును. ఈ విధమున జేసిన నీరు దానిని భేదింపదు సున్ను, ఉప్పు, లోహ కిట్టము ఈ మూటిని నెనుప పాలతో లేపనము చేసిన యెడల రసము వెలువఢదు, పిదప పెద్ద డను పొయ్యిమీద బెట్టి యందు జలము పోసి యా జలమున డు చెప్పిన రీతిని సిద్ధపరచిమూకుదు నుంచి మంట వేయునది. యే జలయంత్రము.

6. భూధర యంత్రము

ఒక కుండనెత్తి కొమ్ము, దానియందు నిసుక బోయుము. ఒక మూసలో పాదరసమును బోసి, మూస ముఖమును చిక్కగా మూసిపై కుండ యిసుకలో పూర్తిగా పూర్చుము, ఆ యిసుకమీద బిడ కలతో పుటంబు వేయునది. ఇది భూధర యంత్రము.


7. వాలుకా యంత్రము

ఒక జేన నిపుడు అంతియ వెడల్పు గల యొక పాత్రను గ్రహింపుము. ఆ పాత్రకడుగు గమున దబ్బనముతో లావుగరంధ్రము చేసి, పై నౌషధపు బుడ్డినుంచి యాకుప్పె సువరకు నిసుక పోసి పొయ్యి మీద బెట్టి ము జేయునది, ఇది వాలుకా యంత్రము.



(4)

8. పాతాళ యంత్రము




భూమియందు నొక మూరలోతుగల పల్లమును త్రవ్వుము. అందు నోరు వెడల్పయిన యొక కుండను బెట్టుము, వేరొక కుండనెత్తుకొని యందు నౌషధ ముంచి దానిపై రంధ్రములుగల మూకుడు బెట్టి యా మూకుడుతొడ నాకుండను పల్లము నందలి పాత్రమీదబెట్టి సంధి లేపనము చేయుము. ఆ పల్లమును మట్టితో మూయుము. దానిపై మంట వేయుము, మూకుడు రంధ్రము వలన తైలమైనను ద్రవమైననుగారును. దానిని సాంగశీతలమున విధి పూర్వకముగ గ్రహించునది, ఇది పాతాళ యంత్రము, శంకర ప్రోక్తము.

9. కచ్ఛప యంత్రము



వెడల్పు నోరుగల పెద్ద బానసడుమమూడు వ్రేళ్ళ పొడవుగల పాదినిజేసి యందు బిడాలవణము నుంచి దానిపై రసంబుంచి, రసంబుపై మరల బిడాలవణము వేసి యాపాదికి దగినటుల గొంచెము పల్లముగనుండు మూకుడుతోమూసి సంధి లేపనము చేయుము. దానిపై బిడకల నిండించి పుటం బిడునది, ఇది కచ్ఛప యంత్రము.

10. టంక యంత్రము



కుండ కంఠమునరంధ్రము చేసియందు వెదురు గొట్టమును జేర్చుము. ఆ కుండ మూతికి సరియగు మరియొక కుండను జేర్చి సంధి లేపనముచేసి యెండించి పొయ్యి మీద బెట్టి గొట్టము నోటియొద్ద గాజుపాత్ర నుంచి పాకము చేయునది. అపుడు నళికా ముఖమునుండి ద్రవపాకమగును. ఇది టంక యంత్రము, దీనినే యూర్ధ్వనళికా యంత్రంబందురు.

11. తులాయంత్రము



వంకాయ రూపమున రెండు మూసలను జేసికొని, వాని నోటియందు బెత్తెడు ప్రమాణము గల గొట్టమును దగిలించి సంధి లేపనంబు చేయుము, ఒక మూసమందు పాదరసము మరియొక మూసలో గంధకపు పొడి వేసి ముఖముల మూసి వాలుకా యంత్రమున నుంచునది, గంధకముండు మూస క్రింద మంట వేయవలయును ఇది తాళక గంధక లోహజారణోపయోగకారి, దీనిని తులాయంత్ర మందురు.

12 గర్భయంత్రము



పెద్దకుండను పొయ్యిపై బెట్టుము, దాని యందు నిటికరాయిని యుంచుము, ఆ యిటిక రాతిపై గాజుగిన్నె కంఠము వరకు నౌషధ ద్రవ్యముల బెట్టి కుండమూతిని మరియొక కుండ అడుగు భాగముచే మూసి సంధి లేపనము చేసి, కుండపై ఉంచియుందు కుండలో నీళ్ళుపోసి మందాగ్ని చేయవలయును, కుండలోని నీళ్ళు కాగినదేయా నీళ్ళ నెత్తి వేసివేరునీళ్ళుపోయునది, గాజు గిన్నెయందు తైలము స్రవించు, ఇది గర్భయంత్రము.

13. డోలా యంత్రము



ఔషధ సహితమగు పాదరసంబును భూత పత్రంబునం జుట్టి గుడ్డను మూడు మడతలు బెట్టి యందుcజుట్టి దారముతోcగట్టుము, ఆ దారము నొక వెదురుపుల్లనడమగట్టి, కుండలో ఔషధములంబోసి, యా మూటకుండకు మధ్య వ్రేలాడునటుల పుల్లను కుండమూతిని అడ్డముగా నుంచి

పొయ్యిమీఁద బెట్టి పాక.మొనర్చునది, దీనిని డోలాయంత్రమనియు జెప్పుదురు.

14. స్వేదనాయంత్రభేదము


పాత్రనోట్నియందు గుడ్డనుగట్టి దానిమీద ద్రవ్యంబులు నుంచి పైన మూత మూసి పాకంబు చేయునది, దీనిని స్వేదనమని వచింతురు.

15. వజ్రమూష



ఉముక రెండు భాగములు, బూడిద పుట్ట మన్ను ఒక భాగము, లోహకిట్టయొక భాగము, తెల్లరాయిపొడి యొక భాగము. కొంచెము వెంద్రు కలు వీనినంతయు నొకటిగ జేసి మేకపాలుపోసియుడికించి, రెండు జాములు వండిగుండ్రముగను, గోస్తన రూపంబుగను పొడవుగ నొక మూసను పైమూకుడునుజేసి యెండించి యందు రసము బోసిపై మూకుడు మూసి సంధిలేపనము చేయవలయును, ఇది వజ్రమూష రసమారణంబున నుపయోగించునది.

16. కోష్ఠయంత్రము



మత ప్రమాణము గల గొట్టమును జేసికొని, దాని నెనిమిదంగుళముల ప్రమాణముగల సమ ప్రదేశమున మిట్టపల్లముగా బూడ్చునది. ఆ గొట్టమునందుండెడి రెండు ముఖములనుదెఱచి యుంచవలయును. ఒక ముఖము నొద్ద నొక పల్లము చేసి యాపల్లమును మన్నుతో బాగుగా నలుకునది. గొట్టపు పైభాగపు మూతయందు తొలుతిత్తిని తగిల్చి పల్లమునకు తగుమాత్రంబున బొగ్గులు వేసి తిత్తిమారునది. ఇది కోష్ఠయంత్రము.

మహాపుటము

రెండుమూరలునిడుపు రెండుమూరలు వెడల్పు రెండుమూరలు లోతుగా నొక పల్లమును త్రవ్వుము. అందు సగమువరకు ఎఱు పిడక లంబరపుము, దానికి నడుమ మందుపాత్ర నుంచుము. దానిపై నేఱు పిడకల పల్లము నిండువరకుఁబరపుము, అటువెనుక యగ్నినుంచి చల్లారిన వెనుక యౌషధంబును గ్రహించునది.

కుంభపుటము

మట్టికుండను దెచ్చిదాని కడుగుభాగమున ఒక్కొక్క యంగుళము ప్రమాణము గల నలునది ఛిద్రంబులం జేయుము. ఆ కుండకు సగమువరకు బొగ్గులం బోయుము. దానిపై నౌషధబుంచు కుంభముఖమును ప్రమిదతోమూసి సంధి లేపనంబుచేయు నీడయం దెండించి పొయ్యి మీదబెట్టి ప్రమిదపై యగ్నియుంచి మూడు దినంబులు పొయ్యిక్రింద మంట వేయవలయును. అగ్ని చల్లారిన వెనుక యౌషధంబు గ్రహించునది.

గజపుటము

ఒకటిన్నరమూర చదరముఒకటిన్నర మూరలోతుగలపల్లమును ద్రవ్వి యందు సగమువరకు పిడకలనుంచి, దానిపై మందను మరల దానిపై పల్లము నిండువరకు పిడకలను బరచి యగ్నినిడి, చల్లారిన వెనుక యౌషధంబును గ్రహించునది, (ఇదియే మహిావపుటము) అని యందురు.

గోవరపుటము

ఏడుపిడకలం బొడిచేసి భూమిపై నిడిదాని నడుమ మందును బెట్టి చేతితో బాగుగా నదిమి యగ్నినుంచునది.

వరాహపుటము

మూరలోతుగల పల్లంబును ద్రవ్వి యందు గజకుంభమహాపుటంబులవలె జేయునది. దీనియందు నేడుపిడకల నుపయోగింతురు.

కుక్కుటపుటము

జానెడులోతు జానెడు వెడల్పు జానెడు నిడివిగల పల్లమును ద్రవ్వి పైవిధమునఁజేయునది.

కపోతపుటము

కుక్కుటపుటంబువలెనే పల్లమును ద్రవ్వి యందు ఏడు లేక ఎనిమిది పిడకలతో, పుటం బిడవలయును.

శుద్ధిప్రకరణము

రసము

రసమునందు నాగము వంగము, మలము, అగ్ని, చాంచల్యము, విషము, గిరి, యను సప్తకంచుకదోషము లుండుటచేశుద్ధి చేయవలయును. దోషములు లేక శుద్ధిచేసిన రసము జరామరణబుల బోనడంచు గనుక రసమును శుద్ధిచేయవలయును,. రసశుద్ధి చేయువారలు మంచినక్షత్రంబున జేయవలయును. 1,5,12, 25, 50, 100 పలముల ప్రమాణంబుగ నెత్తికొని శుద్ధి జరుపునది.

రసశుద్ధి

1. రసమునకు 16-వ పాలు ఇటికెపొడిని, పసుపుపొడిని జేర్చి నిమ్మపండ్ల రసముతో నొకరోజు, *తప్తఖల్వమున మర్దించవలయును అటువెనుక, కడుగుతో కడుగునది. దీనిచే నాగదోషంబు పోవును.

*ఖల్వము నినుముతో నైనను నల్లజనపరాతితోనైనను చేయవలయును. ఇంటియందు నొకపల్లముచేసి యందు మేక వెంట్రుకలు, ఉముక వేసి యందు నగ్నినుంచి దానిపై ఖల్వమును సెగ తగులునటుల నుంచునది, దీనిని తప్తఖల్వ మందురు.

2. పదియారవపాలుపాపర వేరు, ఊడుగవేరు, వీని చెక్కల చూర్ణమును రసమున జేర్చి నిమ్మపండ్లరసంబు బోసి, యిగిరి పొడియగువరకు మర్దించి కలితో కడుగునది. దీనిచేవంగదోషంబు పోవును.

3. రేల వేరు చెక్క నిమ్మపండ్లరసము వీనితో రసంబును మర్ధించి కలితో గడిగినమలదోషంబు పోవును.

4. చిత్రమూలపు చెక్క చూర్ణము, నిమ్మపండ్ల రసము వీనితో రసమును మర్దించి కలితొ కడుగునది. దీని అగ్నిదోషంబు హతంబగు, పల్లేరువేళ్ళ చూర్నము, నిమ్మపండ్ల రసము వీనితో రసంబును మర్దించి కలితో కడిగిన అసహ్యాగ్ని దోషంబు నివర్తించును.

5. నల్లయుమ్మెత్తవేరు చెక్క నిమ్మపండ్ల, రసము వీనితో రసమును మర్దించి కలితో కలిపిన యెడల చాంచల్యదోషం బేగు.

6. *[1]త్రిఫలచూర్నము, నిమ్మపండ్లరసము వీనితో రసంబును మర్దించి కలితొ గడిగిన విషదోషంబు హతంబగును.

7. [2]త్రికటుక చూర్నము, నిమ్మపండ్లరసము వీనితో రసమును మర్దించి కలితొ కడిగిన గిరిదోషంబు పోవును.

ఇతరశుద్ధులు

1. రసమును ఖల్వమందు బెట్టి మొదట నిటికె పొడితో మర్దించి కడుగునది. ఈ విధంబుననే అతివస, చిత్రమూలము, రేల, పిప్పలి, వీని చూర్నములందు కలబందరసమును గలిపి మర్దించి కలితో కడుగునది. మఱియు, త్రిఫలములు, ఇందుపుగింజలు, పల్లేరు వేళ్ళు అనువానిని ప్రత్యేక ప్రత్యేకముగా పొడిచేసి వేఱువేఱుగ నిమ్మపండ్ల రసము కలబంద రసమును గలిపి మర్దించి నీళ్ళ

1 త్రిఫలములు - కరక, తాడి, ఉసిరికలు
2. త్రికటుకములు - పిప్పలి, సొంటి, మిరియాలు,

యందు గడుగునది, దీనిచే రసంబు శుద్ధియై సర్వకర్మలందుఁ బ్రయోగింపబడును.

2. ఆవాలు వెల్లుల్లి యీరెంటిని నూరి మూస చేయుము. అందు పాదరసంబు పోయుము. దానిపై గుడ్డను గట్టిడోలా యంత్రంబుగ కడుగుతో మూడుదినములు పాకంబు చేయునది. పిమ్మట నారసమును ఖల్వమందుంచి కలబందరసము. చిత్రమూల కషాయము. కాచియాకురసమువీనియందొక్కొక్క దానినినొక్కొక్క దినముతిఫల కషాయంబుచే నొకదినంబును మర్దించి కలితోగడిగి ఖల్వములో బోయుము. ఆరసమునకు సగము భాగము సైంధవ లవణము కలుపుము, నిమ్మపండ్లరసముతో నొకదినము మర్దింపుము. పిదప ఆవాలు వెల్లుల్లి, నవసాగరము ఈ మూటిని రసమునకు సమంబుగ జేర్చి ఉముకనీటితో ముద్ద యగునంత వఱకు మర్దించి బిళ్ళచేసి యెండఁబెట్టుము, ఆ బిళ్ళపైనింగువనునూరి లేపనంబు చేసి కుండ యందుంచి దానిపై నుప్పునుబోసి మఱియొక కుండను బోరగిల మూయుము. దప్పముగ చీలమన్ను చేసి యెండ నెండిం చుము, పొయ్యిమీద బెట్టి పాకంబు చేయుము. పైకుండపై చన్నీళ్ళు బోయుచుండుము, గాఢాగ్నితో 3 జాములు వండుము, చల్లారిన వెనుక చీలమన్ను నుపాయంబున తీసిపైకుండ కంటుకొని యందు రసంబునుదీయునది, దోషరహితమై శుద్ధముగ నుండు.

3 పాదరసంబు అయిదు పలాలు కల్వంబునందుంచి, పటిక రాయి ఒక పలం, పెట్లుప్పు అపలరంచేర్చి, రెండు గడియలు మర్దించి శుద్ధ జలంబుతో కడిగి యెత్తుకొనుట మంచి శుద్ధి సకల ఔషధంబులకును వాడుకొనవచ్చును.

4. పటికారం, పెట్లుప్పు ఇవి రెండును పాదరసంబును మిశ్ర పఱచి రెండు గడియలు మర్దించిన శుద్ధి యగును.

5. పాదరసము కల్వమందుంచి, నల్లవుమ్మెత్తాకు రసముతో మర్దించి కలబంధరసము, చిత్రమూలరసము, కమ్మేరాకులరసము కొణతి ఆకురసము యీరసములతో ఒక్కొక్క జాము మర్దనజేసి కడిగి యెత్తుకొనగా . శుద్ధియగును.

గంధకము

గంధకము, ఎఱుపు, పసుపు, నలుపు, వర్ణముగలది, చిలుక ముక్కువంటి యెఱుపు వర్ణముగల గంధకము హేమక్రియల కుప యుక్తము తెలుపు వర్ణము గలది ఘుటిక లేపన లోహమారణంబుల కుపయుక్తము, నలుపువర్ణము గలది పరామృత్యునాళనంబు దొరు కుట దుర్లభము, దురదగొండి విత్తనముతో సమానమగుఛాయయు, వెన్నకు సమమగు కాంతియుగలిగి మెత్తగను కఠినముగను స్నిగ్ధముగ నుండు గంధకము శ్రేష్టము, శుద్ధియైన గంధకము కుష్టువు జరామరణంబులు మొదలగు వానిం బోకడచి యగ్ని దీపనంబొసంగు, ఉష్ణమును వీర్యవృద్ధిని గలుగంజేయు, అశుద్ధ గంధకము కుష్టువు తాపము, భ్రమ, పిత్తరోగము వీనిం గలిగించి రూప సుఖవీర్య బలమును హరించును. కనుక నౌషధంబులందు గంధకమును శుద్ధి చేసియే చేర్చవలయును.

గంధకశుద్ధి

వేయియుండు కుండయందు పాలుబోసి దాని ముఖంబునకు గుడ్డగట్టి దానిపై గంధక చూర్ణమును బఱపుము దానిపై కుండ మూసి సంధి లేపనంబు చేయు . ఎండిన వెనుక పై మూకుడు మఱియు నటులనొక గుంటలో పాతి పెట్టుము దానిపై లఘుపుటం బిడుము అపుడు గంధకంకరిగి దిగువయుండు పాలలో : బడును ఇదియౌషధం బుల కుపయుక్తం.

ఇంగిలీకము (హింగుళం)

ఇంగిలీక మశుద్ధమైన యెడల కుష్టువు, షండత్వము, శ్రమ, భ్రమ, మోహంబులఁబుట్టించు, శుద్ధమైన యెడల అగ్నిదీపనంబు కలిగించును. సకల రోగముల బోఁగొట్టి రసాయనంబున నుపయోగింప జనునట్టి శక్తి కలదియగును. వీర్యవృద్ధికారి, జారణమున లోహమరణమున నుపయుక్తమగు, వగరు తీపులం గలిగి యుష్ణ వాత కఫంబులుఁబోఁగొట్టు.

ఇంగిలిక శుద్ధి

చనుపాలతోడను నిమ్మపండ్ల రసముతోడను నింగిలీకమును మర్దించిన శుద్ధియగు.

తాళకము

తాళక మిరు తెఅంగులు, పత్రము పిండమని, పిండము శ్రేష్టము కాదు, పత్రమే శ్రేష్టమైనది, ఇది శుద్ధముగ నుండిన యెడల శ్లేష్మవాత విషరక్తదోష భూతదోషముల హరించి యగ్నిదీపనం బిచ్చును. శీతలరోగంబు పోగొట్టును, హరించును.

తాళకశుద్ధి

తాళకమును రేకులుగా నొలిచి యందు పదియారవభాగము పులిగారమును గలిపి నిమ్మపండ్లరసము కలిపి వీనితో గడిగి, గుడ్డను నాలుగు మడతలు బెట్టి యందు తాళకంబును బెట్టి మూట గట్టి డోలాయంత్రము నందు కడుగు సున్నపునీరు పోసి దానిచే నొక దినము, గుమ్మడికాయ రసముతో నొకదినము, నువ్వుల నూనెతో నొకదినము వండి యటు పిదప త్రిఫలరసముతో నొక్కొక్క జాము వంతునమూడుమారులు పంచితముతో నొక జామువంతున మూడు మారులు కలితో నటులనే మూడుమార్లును నూరి భావన

చేసి డోలాయంత్రమున వండునది, ఈ విధమున 12 మారులు చేసిన తాళకంబు శుద్ధియగును.

మనశ్శిలా శుద్ధి

1. గుడ్డను రెండుగా మడిచి యందు మూటగట్టి మేకపంచితముతో మూడుదినములు డోలాయంత్రమున పాకము చేయునది.

2. అవిసాకు, అల్లము, గుంటగలగర యీ రసములతో నేడు మూర్లు వండి యేడేసిమార్లు భావనచేసిన మనశ్శిల శుద్ధియగును.

3. ఒక చట్టితో, సున్నపురాళ్ళు అరపడిబోసి, రెండు మూడు పలాలు మనశ్శిలను పలుకులుగా కొట్టి గుడ్డలో మూటగట్టి, సున్నపు ఱాళ్ళమీద బెట్టి పైన అరపడి సున్నపుఱాళ్ళు బోసి చట్టినిండ నీళ్ళు బోసి ఉడికి చల్లారిన తర్వాత యెత్తుకొని యీ ప్రకారము అయిదు మార్లు, యేడుమార్లు సున్న పురాళ్ళతోపుటము వేసిన శుద్ధియగును.

గౌరీపాషాణ శుద్ధి

గౌరిపాషాణఁబును నిమ్మపండ్లరసముతో మర్దన చేరి ముద్ద చేసి యా వెనుక రెండు మడతలు పెట్టిన గుడ్డ యందు మూటగట్టి సున్నపు నీళ్ళయందు డోలాయంత్రమున రెండుజాములువండిన యెడల శుద్ధియగును.

ఉల్లిపాషాణశుద్ధి

1. ఉల్లి పాషాణమును పొడి చేయుము. దానిని రెండు మడతలు బెట్టిన గుడ్డయందు మూటగట్టుము, డోలాయంత్రమున సున్నపునీళ్ళయం దొకదినము వండిన శుద్ధి యగును.

2. ఉల్లిపాషాణమున తేనెలోవేసి యొకజాము మందాగ్ని యందు మెల్లమెల్లన వండిన శుద్ధి యగును.

దొడ్డి పాషాణ శుద్ధి

దొడ్డిపాషాణమును పొడి చేయుము, రెండు మడతలు పెట్టిన గుడ్డయందు గట్టి గోమూత్రమున మూడు దినములు డోలా యంత్రమున వండిన శుద్ధి యగును.

కర్పూరశిలాజిత్తుశుద్ధి

1. తామరతూండ్లరసము లేక కలువగుడ్డరసముతో నొకజాము మర్ధించిన యెడల శుద్ధి యగును.

2. ఆవుపాలు, త్రిఫలకషాయము, గుంటగలిజేరాకు ఈ మూటితో నొక దినము ఖల్వమున మర్దనచేసి యెండలో నెండించిన శుద్ధియగును.

3. కలువగడ్డల రసముతో నేడుగడియలు భావనచేసి యెండలో నెండించిన శుద్ధియగును.

4. శిలాజిత్తునకు పదియారవభాగము ద్రాక్ష, యష్టిమధుకము, చందనము వీనిని గలిపి టెంకాయ నీళ్ళలో డోలాయంత్రమున వండి దానిం దీసి యెండలో నెండించునది.

5. పటిక అరపలము, పెట్లుప్పు అరపలం, సున్నపురాళ్ళు పావు శేరు యీ మూడును కుప్పింటాకురసములోగాని, తుత్తిరి ఆకు రసముతో గాని మైనమురీతిగా మర్దించి అయిదుపలాలు శిలా జిత్తుకు కవచంజేసి నాలుగు పిడకలతో పుటము వేయగా శుద్ధి యగును ఇరువదిపిడకలతో భస్మమగును.

1. మైలుతుత్తమును పెరుగుతో మర్దనచేసి బిళ్ళచేసి పెంకులో నుంచి వెచ్చచేసిన యెడల శుద్ధియగును.

మైలుతు త్తంబునకు నాల్గవభాగము వెలిగారము కలిపి పొడి చేసి తేనె, నేయిచేర్చి కోష్ట యంత్రమున దృఢాగ్నియందు బెట్టి

యూదవలయును, అందుండి సత్త్వము చిలుకముక్కు వన్నెకు సమయంబైనది వెడలును.

పాలతుత్తశుద్ధి

పాలతుత్తమును నూరి చూర్ణము చేసి, రెండుమడతలు వేసిన గుడ్డయందు మూటగట్టి సున్నపు నీళ్ళతో వండిన శుద్ధియగును.

త్రికటుక శుద్ధి

శొంఠిపై బెరడును తీసి క్రొత్తసున్నము పట్టించి జామువరకు నెండలో నెండించిన శుద్ధియగును.

చిత్రమూలరసంబుతో రెండు గడియలు భావనచేసి యెండలో నెండించిన పిప్పలి శుద్ధియగును.

పుల్లమజ్జిగ మూడు గడియలు భావన చేసి పెంకులో బోసి వేయించిన మిరియాలు శుద్ధియగును.

గజపిప్పలిశుద్ధి

కలి లేక మేక పంచితమునందు నొకజాము భావన చేసియెండ నెండించిన గజపిప్పలి శుద్ధియగును.

నేపాళశుద్ధి

(1) నాపాళముల పై పొట్టొలిచి లోపలి యగరుందీసి కలుబంద రసము పానకము, ఆవుపాలు, ఆవు నెయ్యి వీనితో వేఱువేఱుగా నుడికించిన శుద్ధియగును.

(2) ఎనుముపేడను పుల్లనీళ్ళలో కలిపి యందు నేపాళ విత్తనములు వేసి పొయ్యిమీదఁబెట్టి యొకజాము ఉడికించునది, ఆవల దానినెత్తి కడిగి పైపొట్టు నొలిచి లోపలి యగలులం, దీసివేసి, కాడి, మజ్జిగ, నిమ్మపులుసు ఇవి కలిపి యొక పాత్రలోబోసి

నేపాళపప్పుల నందువేసి పొయ్యిమీదబెట్టి రెండుగంటల కాలము ఉడికించి యెత్తుకొనునది.

(3) నేపాళ విత్తుల నెనుపపేడలో వేసి కలిపి రెండుజాము లుడికించి, యందలి పొట్టు, నాలుకల నెత్తివేసి, యెండబెట్టి ఆముదముతో వేయించుకొనునది.

(4) నేపాళములు దెచ్చి ఒక చట్టిలో వేసి, ఎనుము పేడ పుల్ల నీళ్ళలో పిసికి, చట్టినిండాబోసి, పొయ్యిమీదబెట్టి, యొకజాము ఉడికించి దించుకొని కడిగివేసి, పై పక్కులు పోగొట్టి, పప్పులుగా జేసికొని, పప్పులు వొలిచి, అందులో వుండే విషనాలుకలు తీసివేసి కాడి, మజ్జిగ, నిమ్మపులుసు యివి కలిపి వొకపాత్రలో బోసి, వొలిచిన నేపాళపప్పులు యాచట్టిలోవేసి, పొయ్యిమీద బెట్టి రెండుగంటల కాలము ఉడకబెట్టి యెత్తుకొనేది. మంచి శుద్ధి.

నాభిశుద్ధి

నాభిని తునకలుగా గొట్టి, గుడ్డను మూటకట్టి, మేకమూత్ర మునగాని, గోమూత్రమునగాని, మూడు దినములు పూరనిచ్చి యెండలో, యెండించి, యెత్తుకొనగా శుద్ధియగును.

సౌపర్చాది లవణశుద్ధులు

సౌవర్చ లవణము ఒక పాత్రలోనుంచి నిమ్మపులుసుబోసి యెండలో బెట్టి మూడుదినములు యెండించగా శుద్ధమగును.

కాచలవణమును, చింతాకురసములో, అనగా పులిచింతాకు రసములో, వొకదినము యెండబెట్టి యెండించి. యెత్తుకొనేది శుద్ధమగును.

సైంధవ లవణమున, పుల్లనీళ్లుబోసి యెండలో నెండించి యెత్తుకొనేది క్రమము.

బిడా లవణంబును, యెనుము మజ్జిగెలో వేసి యెండించితే శుద్ధమగును.

సాగర లవణము చట్టిలో వేసి మూడుదినములు నిప్పుసెగను బెట్టితే శుద్ధమగును.

యవక్షారము కలితో శుద్ధి జేసుకొనేది అనగా, కలిబోసి పుర్దించి యెండలో బెట్టితే శుద్ధమౌను.

సర్జక్షారము పులిసిన పుల్లనీళ్లతో మర్దించి యెండలో బెట్టి యెండించితే శుద్ధి.

లోహశుద్ధి

లోహము చూర్ణముగ జేసికొని నువ్వుల నూనె బోసిపొయ్యి మీద వండి యెత్తుకొని తెల్లతుమ్మచెక్క కషాయంబున వండితే శుద్ధబగును.

ఇంగువశుద్ధి

ఇంగువను ముందుగా పుల్లనీళ్ళలో వేసి వొకజామయెండలో యెండించి తర్వాత పద్మపత్రరసమున వేచి వొకజాము యెండించి యెత్తుకొనేది.

శిలాజిత్తుశుద్ధి

ఉలవలు గుమ్మడి వేళ్ళరసము ఈ రెండును కుండలో బోసి శిలాజిత్తును డోలా యంత్రముగా గట్టి పొయ్యిమీద యుంచి ఒక జాము వండితే శుద్ధమగును.

హరిదళ శుద్ధి

ఒక కుండలో తాటికల్లుబోసి హరిదళమును గుడ్డలో మూట గట్టి డోలాయంత్రముగా వండితే శుద్ధమగును.

గుగ్గిలముశుద్ధి

గుగ్గిలమును గుడ్డలో మూటగట్టి త్రిఫలరసముతో ఒక జాము వండితే శుద్ధమగును.

వెలిగారశుద్ధి

వెలిగారము పొడిగా నలగకొట్టి చట్టిలోబోసి పొయ్యిమీద బెట్టి పొంగించితే శుద్ధమౌను.

ముష్టివిత్తులశుద్ధి

ముష్టివిత్తులను నెల్లికాయ విత్తులు, చిత్రికూర రసములో వక జాము వూరనిచ్చి మెత్తగా శుద్ధి యగును.

ముష్టివిత్తులను చిత్రికూర వేళ్ళ రసమునందు పలుకులు జేసి వేసి భావనచేయగా విషమణగి శుద్ధి అవును.

చిల్లగింజలుశుద్ధి

చిల్లగింజలు నీళ్ళలో నానబెట్టిన శుద్ధి యౌను.

పుల్లలక్క

మంచినీళ్ళలో వేసి రెండు జాములు వుడకబెట్టి యెత్తుకొనేది. ఈ ప్రకారము మూడుమార్లు వుడకబెట్టి యెత్తుకొనేది, ఆవునేతితో వేయించగా పగులును. ఇది మంచిశుద్ధి.

తామ్రశుద్ధులు

1. తాళకము పలం అరసవాచారము పలం అర కల్లుప్పు పలం అర ఇవి పొడిజేసి నిమ్మపండ్ల రసములో కల్పుకొని రాగిదుడ్లు అందులోవేసి పది దినములు యెండలోయుంచి నీళ్ళతో కడిగివేసి యెత్తుకొనేది, మంచిశుద్ధి.

2. తామ్రదుడ్లు పలచటి రేకులుగాకొట్టించి కొలిమి నిప్పులో యెఱ్ఱగా కాచి కాచి యిరువై యొకసారి జిల్లేడు పాలునందద్దగా శుద్ధియగును.

3. పుల్ల బచ్చలికూర రసము, పుల్లపెరుగు యివి రెండును ... పాత్రలోపోసి రాగిని మూసలో బెట్టి కరిగించి పైదానిలో ...టు, ఈప్రకారం ముప్పైమార్లు పోయగా శుద్ధమౌను.

సహస్రభేదిశుద్ధి

సహస్ర భేదిన నారంజిపండ్ల రసములో యొకదినం నానబెట్టి యెత్తుకుంటె శుద్ధి.

హేమాక్షికశుద్ధి

హేమాక్షికములు నాడిలో వేసి ఒకదినము నిప్పుసెగలో వుంచితే శుద్ధి.

అభ్రకశుద్ధి

అభ్రకాన్ని రేకులుగాయొలిచి పుల్లనీళ్ళలో పదిదినములు నానబెట్టి మగచిన్నవాండ్ర మూత్రములోవేసి కడిగి యెత్తుకొంటే మంచిశుద్ధి.

జీడివిత్తులశుద్ధి

జీడిగింజలు ఒక దినము నీళ్ళలో నానబెట్టి యెండలో యుండించి యెత్తుకొనేది, ముందుగా జీడిగింజలు ముక్కలు తెగగొట్టి నీళ్ళలో నానబెట్టవలయును.

తెగడశుద్ధి

నల్లతెగడగాని తెల్లతెగడగాని ఆవుపాలునం దుడకబెట్టి యెత్తుకొంటేశుద్ధి. లేక పిట్టుబెట్టినట్లు చట్టిలో ఆవుపాలుబోసి, పైన గుడ్డకట్టి తెగడబెట్టి మంట వేసి యెత్తుకొంటే శుద్ధి.

రాపొడిశుద్ధి

రాపొడి మెత్తగానూరి నేరేడి వేళ్ళరసములో నొకజాము వండి, తర్వాత వుసిరిక రసముతో భావనజేసి, తర్వాత పులిచింతాకు

(ñ)

పసరున నొకజామువండేది, గోవుపంచితమున నొకజాము వండేది, యీప్రకారముగ ప్రత్యేకముగా ఒక్కొక్క రసముతో వండేది, యీలాగున శుద్ధిజేసిన లోహమును నూరు గజ పుటములు దీర్చితే సింధూరించును. ఇది ప్రశస్తమైనదని కొందరు ఋషులు జెప్పుచున్నారు.

నాగముశుద్ధి-వంగశుద్ధి

నాగమును, వంగాన్ని కరిగించి, నువ్వులనూనెలో బోసేది, తర్వాత గోపంచితములో కరగించిపోసేది. తిరుగా కరగించి పుల్ల నీళ్ళపోసేది, తర్వాత పులిసిన మజ్జిగలో శుద్ధి జేసేది, మరల కరగించి వులవ కట్టులో పోసేది, మరల మూసలో కఅగించి జిల్లేడు పాలలో యేడుమార్లుపోసేది, ఒక్కొక్కదానిలో యేడేసి మార్లుపోసేది శుద్ధి యగును.

సీసశుద్ధి

సీసముమూసను కరిగించి, అడ్డసరపాకు రసములో యేడు మార్లు బోయగా శుద్ధియగును.

తగరపుశుద్ధి

తరగముమూసను కరగించి యేడుమార్లు వుత్తరేణి పసరును బోసితే శుద్ధి యగును.

ఉమ్మెత్తవిత్తులశుద్ధి

ఉమ్మెత్తవిత్తులు నీళ్ళలో దొకజాము నానబెట్టి యెత్తికొని నిమ్మపండ్లరసములో నాలుగు జాములు నానబెట్టి యెత్తికొనేది.

ఆరుపదినాలుగు పాషాణముల శుద్ధి

మోదుగల ఆకురసము	చక్రికూరాకులరసము
బాడిస ఆకులరసము	కుప్పంటాకులరసము

తెల్లగలిజేరురసము	వామిటాకులరసము
తుమ్మిఆకులరసము	వావిలాకులరసము
...కరాకులరసము	పాయిలాకులరసము
గురిగింజాకులరసము	బూడిదగుమ్మడికాయలరసము
నరమూత్రము	గార్దభమూత్రము
మేకమూత్రము	తాటికల్లు
రాతిసున్నము	పూనీరు

శంఖభస్మము యివి దినుసు వొకటింటికి వొకటిన్నర శేరు ...యివి అన్నియు ఒక పెద్దకుండలో బోసి బాగాకలియబెట్టి అరువై ...నాలుగు పాషాణములలో యేదైనా ఒక పాషాణము గుడ్డలోజుట్టి ...మూటగట్టి కుండను డోలాయంత్రంగా కట్టి పొయ్యిమీదబెట్టి ఈ ...రసములంతా యింకేవఅకు వండేది యాలాగునవండి వడబోసికడిగి ...యెత్తుకొనేది, దివ్యమైన శుద్ధి.

పరంగి చెక్క పెన్నేరుగడ్డ చిత్రమూలము నల్లవుప్పి తెల్లవుప్పి ...మొదలైన సమస్తమూలికలను, ఆవుపాలతొ శుద్ధి, ఆవు పాలు రెండు ...శేర్లు పెద్దవెడల్పు చట్టిలోబోసి చట్టికిగుడ్డను మూతగా కట్టిమూలికల ...నేర్లుగాని గడ్డదుంపలుగాని నలియగొట్టి చట్టికిగట్టి గుడ్డపైన బెట్ట ...మీసి సందులేకుండా చట్టిమూసి పొయ్యి నిదానమైన మంటవేసేది, ...నాలుగు గడియలు మంటవేసి యెత్తుకొని నీడను యెండించి తీసి ...కొనేది, శుద్ధి యగును.

కంచుమాక్షికము రజితమాక్షికము హేమాక్షికము వీటిశుద్ధులు ...పండ్ల ముష్టిరసములో నానవేసి యెండబెట్టి యెత్తుకొంటే శుద్ధి ...యగును.

రాతినారశుద్ధి

రాతినార అవిసాకురసాన నానబెట్టి యెండబెట్టి యెత్తుకొనేది, ...ఉప్పుపునీళ్ళలో నాననిచ్చి యెండలో బెట్టి కడిగి యెత్తుకొనేది ...శుద్ధియగును.

మహిసాక్షి-శుద్ధి

మహిసాక్షిని, పసుపుగలిసిన యెనుము పెరుగులో ఒకదినము నానబెట్టి శుద్ధజలముతో కడిగి యెత్తుకొంటె శుద్ధి యగును.

నవ్వీరపాషాణ-శుద్ధి

ఒక దుత్తలో రెండుపళ్ళు టెంకాయనీళ్ళుబోసి ఒకటింకాలు వరహాయెత్తు హారతి కర్పూరము పొడిచేసి అందులో కలిపి వీరాన్ని గుడ్డలోజుట్టి మూటగట్టి దుత్తకు డోలాయంత్రముగా గట్టి పొయ్యి మీదబెట్టి మూడు గడియలు మంటవేసి యెత్తుకొనేది, నవ్వీరము శుద్ధియగును.

శంఖుపాషాణ -శుద్ధి

మగచిన్నవాండ్ర మూత్రము వొకటిన్నరసేరు చిన్న కుండలో బోసి మిర్యాలును చిత్రికూర వేళ్ళు అయిదేసిపలాలు కాటుకవలె నూరిపైన మూత్రములో కలిపి, శంఖుపాషాణము గుడ్డయందు మూటగట్టి కుండకు డోలాయంత్రంగాగట్టిపొయ్యిమీద బెట్టిమూత్రం యిగురు వఱకు సన్నమంటవేసి యెత్తుకొని నీళ్ళలో కడిగి యెండ బెట్టి యెత్తుకొనేది, మంచిశుద్ధి.

రసకర్పూర-శుద్ధి

తమలపాకులను కాడలతోకూడా తరిగి మిర్యాలున్ను తులసి ఆకును కుండలోవేసి పొయ్యిమీదవుంచి రసకర్పూరాన్ని గుడ్డను మూటగట్టి కుండకు డోలాయంత్రముగా కట్టిఒకజాము మంటవేసి యెత్తుకొనేది.

ముదారుసింగి-శుద్ధి

ముదారు సింగిని నిప్పున యేదుమార్లు కాచి మేక మూత్రముతో వేస్తే శుద్ధి.

కాంత-శుద్ధి

సూదంపొాఅయిని కొలిమిలో కాచి యేదుమార్లు గోపంచిత ములో వేసితే శుద్ధ మగును.

ప్రవాళ-శుద్ధి

పగడములను చిన్నతునకలుగా పగులగొట్టి పింగాణిలో వేసి దాని నిండుగా నిమ్మపండ్ల రసముబోసి మూడు దినములు యెండలో బెట్టి కడిగియెత్తుకొని తర్వాత వాకుడురసముబోసి మూడుదినములు నానబెట్టి యెండలో కడిగి యెత్తుకొనేది.

రజత-శుద్ధి

సరిగె పెండిని రేకులుగా కొట్టించి కొలిమి నిప్పుతో యెఱ్ఱగా కాచి యేదుమార్లు పొగడపూల రసములో నానవేసిన శుద్ధియగును.

స్వర్ణ-శుద్ధి

అపరంజి బంగారును రేకులుగాగొట్టి కావిరాయిని నిమ్మ పులుసుతో నూరి తాటాకు మందముగా బంగారు రేకులకు బూసి బొగ్గు నిప్పులో యెఱ్ఱగా కాచేది, ఈ ప్రకారము నాలుగుమార్లు కాచితే శుద్ధి యగును.

మండూర-శుద్ధి

మండూరమును కొలిమినిప్పులో యేదుమార్లు యెఱ్ఱగా కాచి గోమూత్రములో గాని, లేక మేక మూత్రములో గాని నానవేసిన శుద్ధియగును.

మౌక్తిక-శుద్ధి

మంచి ముత్యములను యెఱ్ఱమన్ను నీరులో రెండు జాములు నానబెట్టిన శుద్ధియగును.

ఔషధప్రకరణము

కృష్ణాభ్రక సింధూరము

కృష్ణాభ్రకము నునవనీతం జేసికొని కల్వమందుంచి జిల్లేడు వేళ్ళ పట్టరసముతో నైనను లేక జిల్లేడుపాలతో నైనను గాని నాలుగు జాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి చానికలోనుంచి శీలమన్ను యేడుమార్లుజేసి గజపుటం వేసేది, తర్వాత యెఱ్ఱగా నుండే ముండ్ల తోటకూరనుదంచి రసమునీసి యీరసముతో నాలుగు జాములు మర్దించి బిళ్ళచేసి యెండబెట్టి చానికలో నుంచి చీలచేసి గజపుటం వేసేది, తిరుగా కల్వమం దుంచి, మఱ్ఱివూడల చిగుళ్ళ రసములో నున్నూ మఱ్ఱి పాలతోనున్నూ నాలుగు జాములు మర్దనజేసి బిళ్ళజేసి యెండబెట్టి చానికలొనుండి చీలజేసి గజపుటం వేసేది, తిరుగా కల్వమం దునిచి స్వర్ణగలగర రసముతో నాలుగు జాములు మర్దించి పైన జెప్పిన ప్రకారము యెండబెట్టి పుటం వేసేది, తదనంతరము, కల్వములో నుంచి ఒకటింకాలు వరహాయెత్తు పూనీరు కలిపినను బాలతొ ఒక జాము మర్దనజేసి బిళ్ళజేసి యెండబెట్టి యిటిక ఆయిని మూసగా ద్వారంజేసి దీనిలోనుంచి పుటం వేసేది యీ ప్రకారము చేయగా, పగడవర్ణముగా సింధూరించును. సర్వ రోగములను హరించును. బిల్వాది లేహ్యములలో పుచ్చుకొంటే పిత్త పాండువులు, పిత్తమైకములు, పిత్తమేహములు తీరును, ఖండాద్రి చూర్ణములోగాని, ఖండాద్రిలేహ్యములోగాని, పుచ్చుకుంటే పిత్త గుల్మములు, శూలరోగములు హరించును. వాకుడుచూర్నముతో సేవిస్తే క్షయరోగములు, ఉబ్బసములు, దగ్గులు హరించును, తేనెలో పుచ్చుకొంటే మేహవాయువులు తీరును. నేతిలొ పుచ్చుకొంటే మధుమేహములు నివారించును. త్రికటుక చూర్నములో జ్వరములు, వాయువులు హరించును, అయస్సింధూరమును, యీ

...భ్రక సిందూరమును మిళిత పఱచి తేనెలోగాని, గుంటగలగర చూర్నములోగాని కలిపి పుచ్చుకుంటే మేహసంజులు, మేహ జ్వరములు, మేహఉష్ణములు, మేహవ్రణములు మానును, ఈ సింధూరము అర్ధగురిగింజ ప్రమాణము కాలుమండలము అర్ధమండలము రోగబలాబలములు గుర్తెరిగి పుచ్చుకొనవలయును..

తాళకసింధూరము

పత్రతాళకము 1 పలం. రక్తమనశిల 1 పలం, గౌరీపాషాణము 1 పలం, శంఖుపాషాణము 1 పలం, మైలుతుత్తము 1పలం నెల్లికాయ గంధకము 1 పలం, ఇంగిలీకము 1పలం, ...దరసము 1 పలం, నవ్వీరము 1 పలం, రసకర్పూరము 1 పలం.

అశ్వరంత పాషాణము ఒక పలము యీ పదునొకండు సరుకులు నిమ్మపండ్ల రసముబోసి ఒకదినము నానబెట్టి యెత్తికొని కల్వమందుంచి నిమ్మపులుసు బోసి మర్దించి తర్వాత బాడిసపూల రసము ఒకసేరు, నగ పూలరస ఒక శేరు, యెఱ్ఱప్రత్తిపూల రసము ఒక శేరు గంగిరాగిపూల రసము ఒకశేరు జిల్లేడుపూలరసం ఒక శేరు, మల్లెపూలరసము ఒకశేరు, నందివర్ధన పూలరసము ఒక సేరు యీ రసము లన్ని ఒక పాత్రలో బోసి పైమందు మర్దించు నపుడు విడచి నూరగా మైనమౌను, యీ రసములన్ని యింకేవరకు మర్దించి బిళ్ళతట్టి యెండలొబెట్టి యెండిన తర్వాత పైప్రమిదెమూసి ఘట్టిగా సీలమన్ను జేసి గజపుటం వేసి యెత్తికొని కల్వమునం దుంచి, గుంటగలగర రసములొ నాలుగుజాములు మర్దించి మునుపటివలెనే పుటమువేయగా భస్మీకరించును, దీని యెత్తుకొని నిమ్మపండ్ల రసముతొ మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలొ నుంచి పుటము వేసేది, యీ ఔషధము కావి మన్నువలె యెఱ్ఱగించి వుండును. యీ సింధూరము పెసలగింజ ప్రమాణము, శొంఠి మిరియాలు, పిప్పళ్ళు చూర్నముజేసి దమ్మిడి యెత్తుచూర్నములొ సింధూరము వేస కొద్దిగా

తేనెబోసి కలిపి పుచ్చుకొనగా ఇందున మానేవ్యాధులు - ఆరుశూల రోగములు, గ్రంథులు, కుష్టురోగ ములు, చెల్దిపుండ్లు, వాయువులు, పవిత్రములు కంఠమాలలు, రాచపుండ్లు, గుల్మరోగములు యిటు వంటి అనేక రోగములు మానును.

పథ్యము

కందిపప్పు, లేతవంకాయ, మునగపిందెలు, పెద్దచిక్కుడు కాయలు, కొయ్యతోటకూర, నెయ్యి, కిచ్చిడి అన్నము, ఆవుపాలు, వేడినీళ్ళదాహము వుపయోగించునది. పులుసు, పొగాకు వుపయో గింపకూడదు.

కాంత సింధూరము

సూది అంటురాయినిపలుకులుగా గొట్టి చట్టిలోవేసి యిది మునిగేటట్టు మేకనెత్తురు పోసిపైన మూత సీలమన్ను ఘట్టిగా జేసి గుంటత్రవ్వి పూడ్చివేసేది, పదునైదు దినములు అయిన తర్వాత యెత్తికొని యీ కాంతము ఒకపలము, నెల్లికాయ గంధకము ఒక పలము, యినుమురాపొడి ఒక పలము, పాదరసము ఒక పలము, యివి అన్ని కల్వమందుంచి నిమ్మపులుసుతో మర్దించి బిళ్ళజేసి యెండ వుంచి పైన మూసి యేడు సీల మన్నులు జేసి ప్రొయ్యిమీద బెట్టి యెనిమిది జాములువంట వేసేది, సింధూరించును, ఈ సింధూరము బియ్యపు గింజ ప్రమాణము మొదలుకొని గురిగింజ ప్రమాణము వఱకు రోగబలాబలము చూచి ఉపయోగింపవలెను, తేనెలో, యింకా అనుపాన చూర్ణములలో, లేహ్యములో, కషాయ వర్గములో పుచ్చుకొనవచ్చును.

ఇందుకుతీరే వ్యాధులు

ఈ సింధూరము మేక పాలతో పుచ్చుకుంటే రొమ్ములో మంట, గ్రహణిబేదులు తీరును, కామాలరోగములు, పాండువులు, శోభలు,

మేహవాయువులు హరించును, నెత్తురు లేకుండ తెల్లగించిన దేహమురక్తవృద్ధి గలిగి బలము గలిగి వీర్యవృద్ధిగలుగును.

ఇందుకు పథ్యము

కందిపప్పు పచ్చపెసలపప్పు తియ్యకంద దురద కందగడ్డ పెద్ద బీరకాయ పొట్లకాయ వంకాయ మునగకాయ లేతబెండకాయ, మునగకూర కొయ్యతోటకూర, దొండవరుగులు వుస్తివరుగులు కాంచినవరుగులు బుడమ దోసవరుగులు పెద్దచిక్కుడికాయలు, కలగూర మెంతికూర పొన్నగొంటి కూర బొధికూర అత్తికాయ మేకమాంసము మేకవుప్పంచులు ఆవు నెయ్యి ఆవుపాలు ఆవుమజ్జిగ పులిచింతాకు పులుసు, నెల్లికాయ యెండు చింతాకుపులుసు ఇవి అను కూలము, చింతపండుపులుసు కూడదు, నిషావస్తువులు స్త్రీల దర్శనము సంగమించుట కూడదు, ఈ ప్రకారము కాంత సింధూరము పుచ్చుకొంటే దేహములోనుండే రోగమును హరించి శరీరమునకు రక్తవృద్ధి కలిగించును.

వేఱు విధము

శుద్ధిజేసిన కాంతము పలము ఒకటి, నెల్లికాయ గంధకము పలము ఒకటి, నిమ్మపండ్లరసముతొ ఒక జాము మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదెలో నుంచి గజపుతము వేసి చల్లార్చి యెత్తికొని కల్వమందుంచి నిమ్మపండ్ల రసముతో ఒక ఝాము మర్దించి బిళ్ళ జేసి యెండబెట్టి గజపుతము వేసేది, యీ విధముగా మూడుమార్లు మర్దించి యెండబెట్టి ప్రమిదెలో బెట్టి ఘట్టి సీలమన్నులు జేసి మూడు పుతములు దీర్చి తర్వాత చిత్ర మూల వేరుపట్టపలము ఒకటి పొడి జేసి దీనికి సమము గంధకము జేర్చి కల్వమందుంచి ఆవుపాలతో నొకజాము మర్దించి ఆవల కోడిగ్రుడ్డు తెల్లకరువుతో మూడు జాములు మర్దనజేసి ప్రమిదెలో నుంచి పైనమూసి ఘట్టిగా సీలమన్నుజేసి గజపుతము వేసేది, యీబిళ్ళ మోదుగా పుష్పము వలె చూర్ణగించి యుండును, ఈ బిళ్ళను కల్వమందుంచి పైన

పుఠములు తీరిన యౌషధమును రెండు ఒకటిగా పొడిజేసి జిల్లేడు పాలతో మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదెలో నుంచి పైన మూత మూసి, సీలమన్ను జేసి పుఠము వేసేది, ఈ సింధూరము నలుపు రంగులో యెఱుపువర్ణము గలిసినదిగా నుండును, అర్ధ గురిగింజ యెత్తు తేనెలో నలువది దినములు పుచ్చుకొనవలయును.

ఇందుకు తీరే వ్యాధులు

పేగులందు గలిగిన వాతము, అండవాతము, వాయువులు, గుల్మవాతము, అనేక దినముల నుంచి కడుపులో గెండెచేపవలె నుండు బల్ల, దీనితో కూడుకొని వుండెడువాపు. ఉదర బల్లతో కూడుకొని దేహము వాచియుండడము, ఉదర వాయువులు, మహోదరము, కడుపు ఉబ్బరములను యీ సింధూరము కరిగించును చండమారుతమువలె నుండు వాయువులను, ఆనంద వాయువును పైకి యెక్కి రాకుండా పటాపంచలుగా, జేయును, పథ్యముగా నుండి ఈ సింధూరము పుచ్చుకొంటే ఘనమైన రోగములును కర్మములను తీరును, ముందుగా కర్మనివర్తికి గాను శాంతి యౌషధము పుచ్చుకొంటె సమస్తరోగ కర్మనివారమై ఆయురారోగ్యములు గలిగి వర్ధిల్లుదురు అని శాస్త్రనిర్ణయము.

నవరత్న సింధూరము

వజ్రం వైడూర్యం మరకతం యెఱ్ఱనిరత్నములు ముత్యం పగడములు నీలమణి గోమేధితం పుష్యరాగం ఇవి యన్నియు దినుసు కోక్కొకటికి ఒకటింకాలు పరహాయెత్తు, వంగం కరిగి రసములో బోసిద్వందించుకొని కల్వములో వేసి నవరత్నములను కల్వములో వేసికొని పొడిజేసి జంబీర రసముతో అనగా నిమ్మపండ్ల రసముతో ఒక జాము మర్దించి స్వర్నగలగర రసముతో ఒక జాము మర్దనజేసి, ఎండబిళ్ళ జేసిబెట్టి దీన్ని కల్వములో నుంచి పొడిజేసి,

దీని యెత్తుకు సమముగా నెల్లికాయ గంధకం చేర్చి మర్ధించి కుప్పెకు ఎక్కించి కుప్పెకు సీలజేసి వాలుకాయంత్రములో వుంచి తొమిది జాములు మంటవేసేది, వాలుకలో వండేటప్పుడు శలాకువేసి చూచేది. శకులా యెఱ్ఱగా అరుణకాంతి గల్గియుంటే కుప్పె చల్లార నిచ్చియెత్తుకొని సుబ్రహ్మణ్యము గణాధిపతికిన్ని అర్చన జేసి కుప్పెను పగలకొట్టి అందులో వుండె సింధూరము యెత్తికొని కల్వములో పొడిగా మర్దనజేసి గ్లాసుబుడ్డిలో భద్రపరచుకొని బియ్యపు గింజ ప్రమాణము తేనెలో పుచ్చుకొంటె నీరుకట్టు, లింగధ్వారమందు రాళ్ళు వరసగా గట్టి మూత్రముబిగించె రోగమున్ను, మూత్రద్వారామందు దుర్వాసనము గలిగిలింగ ద్వార మందు ఒక్కొక బొట్టుగా మూత్రము వచ్చే రోగము, బహు మూత్రము మూత్రకృఛ్రలు, మధుమేహములు, గ్రంధులు, శూల రోగములు, కుష్టురోగములు, వాతముమించి శరీర బలహీనమును, శరీర నొప్పులు, అతివుష్ణములు యింకా అనేక రోగములు హరించి దేహమునకు బలము కలుగజేసి రక్తవృద్ధి వీర్య వృద్ధి దేహమును వజ్రపఱచును.

వీటికి పథ్యము లేదు

అయితే రోగముల వ్యత్యాసములను జూచి అందుకు తగిన పథ్యము జెప్పవలెను, ఈ నవరత్న సింధూరమునకు మిక్కిలి కొవ్వు గలిగిన మాంసాదులు, అనగా పొట్టేలు మాంసము, నెయ్యితో పచనము జేసిన మాంసాదులును, ఉడుము మాంసము, ఉద్దిపప్పు వడలు, మంచి గడ్డలు, కాయలు, పాలు, పెరుగు, నెయ్యి, బాదం పప్పు, అక్రూట్‌పప్పు, సారపప్పు, యిది దేహదృఢమునకు పుచ్చు కొనేది. ధాతువృద్ధికి యీలాటివస్తువులు తక్కిన రోగములకు కాయ కూరలు పప్పువస్తువులు చేర్చుకొనెది. పథ్యం తగినటుల యుండవలెను.

స్వర్ణసింధూరము

బంగారు కాసును పొడి జేసికొని మాదీఫలరసముతో మర్దించేది, మర్దించేటప్పుడు నవాచారము, వెలిగారము రెండును చేర్చి కొని నీలయాకు రసము విడిచి రెండుజాములు మర్దించి వెంబడిగానే బొంతజముడు పాలుబోసి రెండు జాములు బాగు మర్దించి బిళ్ళజేసి యెండ బెట్టి ప్రమిదెలోనుంచి పైన ప్రమిదగా చేసి సీలమన్నులు యేడు జుట్టి యెండబెట్టి గణాధిపతిని పూజించి, నెమలి పుటం బెట్టేది సింధూరమగును. ఈ సింధూరము బియ్యపుగింజ ప్రమాణము నేతి లోపుచ్చు కొంటు పాండువులు, కుష్టువులు, శూలలు, కపాల పోట్లు పీనసరోగములు మానును, తేనెలో పుచ్చుకొంటె బుద్ధిభేదనముతీరును. చక్కెరలో పుచ్చుకొంటె పుండ్లు, పొరలు తామరలు వాంతులు యివి తీరును, వేడినీళ్ళలో పుచ్చుకొంటె రోగము లన్ని తీరును, చల్లటి నీరులో పుచ్చుకొంటే బేదులు, గుల్మరోగములు హరించును, యీ సింధూరముకస్తూరి మిశ్రితముగా పుచ్చు కుంటె శరీరము బంగారు కాంతిగా ప్రకాశించును. వేడినీళ్ళతో జర్వమును హరించును. ఒక సంవత్సరము సేవిస్తే యిదియే కల్పమని తెలిసికొనవచ్చును.

వీటికి పథ్యము

పాలు అన్నము ధాతువృద్ధి శరీరము మిక్కిలి రక్తపూరితము గలిగి యింద్రియపుష్టి గలుగును, ఇందుకు పులుసు వర్జించి పాలు అన్నము, కిచ్చిడి, నెయ్యి, మాంసము, ఉద్ధిపప్పుయివి అనుకూలము. కదుమ వ్యాధులకు కందిపప్పు, గడ్డ కాయదినుసులు, పులుసు మొదలయినవి చేర్చుకొనవచ్చును, లాహిరివస్తువులు కూడదు. స్త్రీ పథ్యము నిలుపవలెను.

వంగసింధూరము

నల్లసీసము మూసలో కరిగించి యిప్పనూనెలో పదునొకండు మార్లు పోసేది, తర్వాత గోమయం గోమూత్రం రెండున్ను ఒకటిగా కలిపి యిందులో పైదినుసున్ను కరిగించి పదునొకండుమార్లు బోసేది శుద్ధియగును.

ఈలాగున శుద్ధియైన వంగము అయిదుపలములు చట్టిలో కరిగించి చిత్రికూర వేళ్ళువేసి కలబందవేరుతో కలియబెట్టుతూ వచ్చేది. నాలుగు జాములవరకు, చిత్రికూర వేళ్ళు వేస్తూ కలియబెట్టితే పసుపు వర్ణముగా బంగారుఛాయగా భస్మమగును.

అభస్మమును యెత్తికల్వమందుంచి మంచి కలబంధపాలుతో నాలుగుజాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి చానికలా బెట్టిపైన చానికమూసి శీలమన్నుయిచ్చి కుక్కుటపుటము బెట్టెది. తిరుగ కల్వంలోనుంచి పైన కలబంద పాలుబోసి మర్దించి బిళ్ళజేసి యెండ బెట్టి పుటము వేసేది, మూడుపుటములు వేయగా సింధూరించును. ఈ సింధూరము వడ్ల గింజప్రమాణము తేనెలో పుచ్చుకొంటె మేహవాయువులు, మేహవ్రణములు తీరును.

మధుమేహములు, బహుమూత్రము తెలుపు పసిమిరోగములకు పైడితంగేడిపూలు పలము 10 తంగేడు వేరుపట్ట పలము 5 సాలామిసిరి పలము 2 సన్నటిలవంగపట్టపలము 1 ముండ్ల బూరగచెక్క పలము 1 మద్ది చెక్క పలము 1 అతిమధురం పలము 1 గసగసాలు పలము 1 గొలిమిడివిత్తులు పలము 3.

ఇవి అన్ని యెండబెట్టి చూర్ణముజేసి వస్త్రగాళితము బఅచి యిందుకు చీనాచక్కెర అయిదుపలాలు పై చూర్ణముతో కలిపి యీచూర్ణము అరతులము, వంగసింధూరము అర్ధగురిగింజ

ప్రమాణము, వెన్న అరుతలము యివి మూడును ఒకటిగా కలిపికొని పుచ్చుకొనేది. రేపుమాపును అరతులమును లేక యొక మండల దినములు పుచ్చుకొనేది.

ఇందుకు తీరే వ్యాధులు

బహుమూత్రములు, మధుమేహము, సురామేహము, ఊయి నిలవడము, మేహదారుణము, శల్యగతమేహము, తైలరూపముగా నుండెడి మూత్రము, మూత్రకృచ్ఛ్రములు, అతిదాహములు మేహ జ్వరములు, యింద్రియస్కలితము మొదలైన వాటిని హరించి యింద్రియపుష్టి రక్తవృద్ధి దేహకాంతిని గలుగజేయును.

మతియు శుక్ల ప్రసాహంబులు, శోణిత రోగంబులు హరించును, మిక్కిలి శరీరంబునకు బలం గలుగ జేయును.

వీటికి పథ్యం

పచ్చ పెసలపప్పు, ఉద్దిపప్పు, చామగడ్డలు, అరటిపూత, బెండకాయ, మునగపిందెలు, పాలు, నెయ్యి, ఆవుపెరుగు, మేక మాంసం, ఇవి అనుకూలం.

అయస్సిందూరం

శుద్ధిజేసిన యినుము పొడి రెండుపలాలు శుద్ధిజేసిన కాంతం రెండుపలాలు, శుద్ధిజేసిన పాదరసం ఒక పలం శుద్ధిజేసిన నెల్లికాయ కాయగంధకము రెండుపలాలు యివి కల్వమందుంచి నిమ్మపండ్ల రసముతో రెండు దినములు మర్ధించి బిళ్ళజేసి సూర్య పుటమున బెట్టి యెండిన తర్వాత ప్రమిదలోనుంచి పైప్రమిదమూసి సీలమన్ను జేసి నూరు పిడకలతో పుటం బెట్టేది, తర్వాత కల్వమందుంచి కల బంద రసముతో నాలుగు జాములు మర్ధించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలోనుంచి సీలమన్ను జేసి నూరుపిడకలతొ పుటముబెట్టి, మరల కలబంద రసముతొ మర్ధించి బిళ్ళజేసి పుటముబెట్టి యీ ప్రకారము కలబందరసముతో నాల్గుపుటములు బెట్టగా సిందూర

మగును, రెండు గురిగింజల ప్రమాణము తేనెలో పుచ్చుకొంటె మేహనcజులు, మేహజ్వరములు, అస్తిగతజ్వరములు హరించును, గుంటగలగర చూర్నములో పుచ్చుకొంటె పిత్తపాండువు, పిత్త గుల్మములు, కడుపులోబల్లలు హరించును. త్రికటుక లేహ్యములో గాని త్రికటుక చూర్నములోగాని అయస్సిందూరము పుచ్చుకొంటె గర్భశూలలు, కడుపుబ్బరములు, అజీర్నమును, వాయువులు హరించును, అల్లం చూర్నములో పుచ్చుకొంటే వాంతులు, అన్న ద్వేషంబులు, శరీరం తెల్లిబాతి యుండడంబును, యింకా కొన్ని వ్యాధులను హరించి శరీరంబునకు రక్త పుష్టినియిచ్చి బలంగలుగc జేయును. ఈ అయస్సింధూరం మండలదినంబులు పుచ్చుకొంటె దేహము యినుమువలె దృఢంగల్గును, యిందుకు యిచ్చాపథ్యం సమయోచిత మెతిగిపులుసు కొద్దిగా వుపయోగించేది.

పంచలోహసింధూరము

బంగారం, వెండి, యినుమురాపొడి, రాగిపొడి వంగం యీ అయిదు సరకులు అయిదు వరహాలయెత్తు, యీలోహంబులను శుద్ధిజేసికొని కల్వమందుబెట్టి దీనితోకూడా పంచపాషాణంబులను శుద్ధిజేసి పైదినుసులతో చేర్చి తర్వాత పూనీరు అనగా చవిటిభూమిలొ పూచినది పూనీరు అయిదుపలాలు, నవాక్షారం అయిదు వరాలు యివి రెండును కల్వంబులొ మర్దంచి పింగాణిలో నుంచి రాత్రికాలమందు మంచులో బెట్టిదే జయనీరు దిగును, యీ జయ నీరుపోసి పైసరకులను మర్ధించి బిళ్ళచేసి యెండబెట్టి ప్రమిదలొ నుంచి ఘట్టిసీలజేసి కుక్కుటపుఠంబున తీర్చి అవుషదం యెత్తుకొని కల్వమందుంచి జయనీరుతొ మర్దనజేసి కుక్కుటపుఠం బెట్టేది, ఇవ్విధంబుగా మూడు పుఠంబులుబెట్టి తదనంతరం గణపతి పూజజేసి బరిణెలో భద్రపఱచుకొనేది.

పిప్పళ్ళు	మిరియాలు	శొంఠి
అతిమధురము	వోమము	
జీలకఱ్ఱ	కురునువ్వులు	
చిత్రమూలము	అశ్వగంధి	

ఇవి దినును ఒకటింటికి ఒక్కొక్క పలమెత్తు రోటిలోకొట్టి చూర్ణముజేసి వస్త్రఘాళితముపఱచి ఈ చూర్ణమునకు సరియెత్తు పరంగిచెక్కచూర్ణము కలుపుకొనునది.

గుంటగలగ రాకురసము ఒక శేరు, సాంబ్రాణిఆకురసము ఒక శేరు, ఆవుపాలు ఒక శేరు యివి మూడును ఒకపాత్రలో బోసి పొయ్యి మీదబెట్టి కాగుసమయము పక్వము జూచి చూర్ణము వేసి కెలికి ఆవు నెయ్యి అర్ధశేరు, తేనె పావుశేరు బోసి మైనపక్వంగా కలియబెట్టి దించుకొని పీంగాణిలోవుంచి పైన సింధూరము గురిగింజ యెత్తు చేర్చి మండల దినములు రేయింబగళ్ళు పుచ్చుకొంటె ప్రభావ మొందన శూలలు పద్దెనిమిదిన్ని తీరును, కుష్టురోగములు, నల్ల మేహములు, తామరలు మొదలైన రోగములు హరించును.

వీటికి పథ్యము

కందిపప్పు వంకాయపిందెలు మునగపిందెలు కొయ్యతోటకూరపొట్లకాయ పెద్దబీరకాయ పొన్నగంటికూర వెలగకాయ పచ్చడి కిచ్చిలికాయ వూరగాయ ప్రాతగావుండే నిమ్మకాయపూరగాయ మేడిపిందెలు వంనవరుగులు కాచిపరుగులు. వుస్తినరుగులు గోధుమరొట్టెలు చీనాచక్కెర ఆవునెయ్యి పొట్టేలు మాంసము దీనికి వుప్పంచులు యివి అనుకూలము, పులుసు చేర్చుకొనవచ్చును.

నవలోహ సింధూరము

స్వర్ణము, రజితము, ఇనుము రాపొడి, తామ్రపొడి. కందిపొడి, పిత్తళపొడి, నాగము, తగరము, సీసము, యివి దినుసు ఒక టింటికి

లు వరహాయెత్తు కల్వమందుంచి స్వర్ణగరగర రసముతో రెండు ములు మర్దించి బిళ్ళ చేసి యెండ బెట్టి ప్రమిదలో నుంచి లమున్ను జేసి వరాహ పుటము వేసి తిరుగా కల్వమందు స్వర్ణ గరగర రసముతో రెండుజాములు మర్దించి బిళ్ళజేసి యెండ బెట్టి మిదలో వుంచి సీలమట్టి గప్పి వరాహ పుటము వేసేది. యీ కారము అయిదు పుటాలు వేయగాపగడవర్ణముగాసింధూర మురించును అర్ధ గురిగింజ ప్రమాణము పుచ్చుకొనేది. రేపుమాపు రువైదినములు పుచ్చుకొంటె స్వస్థమగును.

ఇందున తీరే వ్యాధులు

కరిమేహము, మేహప్రణములు, మేహవాయువులు, అండ తములు, పీనసరోగములు, గుల్మరోగములు, శూలరోగములు, క్షవాయువులు, తిమురువాయువులు, సూతికావాయువులు, పాండు గములు, ప్రక్కశూలలు, నంజురోగములు మొదలైనవి మానును రిన్ని దోషజ్వరములు, జ్వరములు వీటికి కషాయంబులలో, నెలో యిచ్చేది. ఇందుకు కషాయము నేలవేము విష్ణుక్రాంత, రియాలు, అక్కలకఱ్ఱ, ఈశ్వరివేరు, విషబొద్ధి, మునగ చెక్క యివి నుసు ఒకటికి పలము చొప్పున నలియగొట్టి కుండలో వేసి యొక రు నీళ్ళుబోసి పావుశేరుగా కాచిపలిమెదు కషాయంబులో అర్ధ గురిగింజ సింధూరము వేసి పదిచుక్కలు తేనె బోసి యిచ్చేది.

నవరత్న మిశ్రిత అయలోహ సింధూరము

సుమురాపొడి	తామ్రపొడి	ఉక్కుపొడి	కంచుపొడి తండువాలం
త్తడిపొడి	నాగము	తగరము	నల్లసీసము వెండి
ంగారము	రత్నము	ముత్యము	పగడములు
రకతము	వజ్రము	వైఢూర్యము	నీలము

(I)

గోమేధికము, పుష్యరాగము ఇవి దినును ఒకటికి ఒకటింకాలు వరహాయెత్తు వీటిని కల్వములో పొడిచేసి పచ్చపూలు, పూచేగుంట గలగర రసముతో చెయ్యివదలకుండా బాగా రెండు జాములు మర్దించి బిళ్ళ జేసి యెండ బెట్టి యిటికెఖాయిని పల్లముగా జేసి ఈ బిళ్ళను అందులో వుంచి శీలమన్ను ఘటిగాచేసి వారాహపుటము వేసేది, పుటము చల్లారిన వెనుక యోషధము యెత్తుకొని, తిరుగా పచ్చపూలుపూచె గుంటగలగర రసంబుతో మర్దించి పుటము వేసేది, ఈ ప్రకారము అయిదుమార్లు పుటము వేసేది, పగడవర్ణముగా సింధూరించి యుండును. పార్వతీదేవి పూజలు చక్కగా జేసి ఈశ్వరుని ప్రార్థించి గ్లాసుబుడ్డిలో భద్రపరచుకొనేది.. ఎటువంటి వ్యాధులకును ఈ సింధూరము రెండు గురిగింజల ప్రమాణము తేనె అనుపానముతో యిచ్చేది.

ఇందుకు తీరే వ్యాధులు

గుల్మవాతములు, వాయువులు, అష్టాదశకుష్టు రోగంబులు హరించును, నేతిలో పుచ్చుకొంటే ఘనత నొందిన లోగతజ్వరములు అస్తిగత జ్వరంబులు సూర్యుని చూచిన మంచులాగు మరుగును సింధూరం వెన్నతో పుచ్చుకొంటె శరీరం యెండిపోవడం, మన శరీరమందు మాంసము క్రొవ్వు కరగడమును, దేహము నిప్పువలె కాగడమును నివారణమై చల్లబడును. జీలకర కషాయములోపుచ్చు కొంటెరొమ్ము యెండడమును, రొమ్ములో మండుచువుండడమును, పిత్త రోగములను విదళించును, అల్లపు రసముతో పుచ్చుకొంటె వాతజ్వరము పిత్తజ్వరమును తీరును. చలిబాలుతో పుచ్చుకొంటె జన్నిరోగములు తీరును, తెల్లవుల్లి, వెలములో యిచ్చినట్లయి గ్రహణులు నిర్మూలమై తీరును. మిరియాలు కషాయము యిస్తే జ్వరముతో గూడిన దగ్గులు తీరును. శొంఠి కషాయము పుచ్చుకుంటే అజీర్నరోగములు కడుపు వుబ్బరములు తీరును.

...డ్ల ముష్టి వాకుడు కషాయం బెట్టి కాచి. వీటిని పిట్టుబెట్టి ...రసం తీసికొనిగాని యింగువలో యీ సిందూర మిచ్చితే క్షయ ...గ్గులను, కఫజ్వరములను ఖండించును, మేకపాలలో పుచ్చుకొంటె ...పున వుండే నొప్పులు, రోగములన్నిటిని హరించును, సరస్వతి ...ప్పు, ముండ్ల ముష్టి, యీ మూడును కషాయము బెట్టి ...దులో సిందూర మిచ్చితే బిడ్డలకు చిన్నవాంఢ్రకు అస్తిగత ...గములు, పురాణజ్వరములు నివర్తించును తాటిబెల్లములో పుచ్చు ...ంటే ఘనమైన శూలరోగములు తీరును, సంజీవి చూర్ణములో పుచ్చుకొంటే మేహరోగములనును, నీరుకట్టు, నీరుచురుకు ...హములుతీరును. తంగేడిపట్ట చూర్ణములో పుచ్చుకొంటె ...మూత్రములను పోగొట్టును, ఆవుపాలలో పుచ్చుకొంటె కాళ్ల ...ల నొప్పులును, నిస్త్రాణ. మొదలైనవి తీరును. చక్కెరలో పుచ్చుకుంటె గ్రంధులు తీరును. త్రిటుకంత్రిఫలాలు వెచ్చచేసి చూర్ణము జేసి యిందులో తెల్లగడ్డల తైలము కలుపుకొనిపైన సిందూరము మిశ్రపరచి పుచ్చుకొంటె మూత్రకృచ్ఛ్రములు హరిం ...ను స్వర్ణగలగర సమేలము త్రికటుకం చూర్నించి ఈ చూర్నం ...లో కలిపి పై సిందూరము కలిపి పుచ్చుకొంటె పాండురోగములు ...సును, చందనములో సేవించిన వాతపిత్తములను హరించును, ...కాయ చూర్ణములో పుచ్చుకొంటే స్త్రీలకు తెల్లకుసుమ రక్త ...రోగములను హరించును, జాపత్రి, యేలకులు, చలప ...లు, లవంగము, ఇవి చూర్నించి నేతిలో కలుగుకొని ...దులో సిందూరం పుచ్చుకొంటె ఎముకలను కరిగించే మేహ ...లు, అస్తిగతరోగములను హరించును. చనుబాలతో సిందూరము పుచ్చుకొంటె తొంబైయాఱు నేత్రవ్యాధులు తీరును, చిరువెంపలి చూర్ణములోపై సిందూరం పుచ్చుకొంటె భృంగ పురుగు పొడలు, ...సుందు అచ్చుటచ్చుట లేచివుండ పొడలు హరించి పోవును,

నల్లజీలకఱ్ఱ చూర్ణములో సేవించితే, కరప్పాణి రోగములు, సవాయిరోగములు తీరును, శొంఠి, పర్పాటకము, ముండ్లముష్టి, చేదుపొట్ల, వాకుడు, అడ్డసరము, నేలవేము, తుంగ ముస్తెలు, యివి నలియగొట్టి కషాయం బెట్టి యిందులో సిందూరము కలిపి తీసికొంటే జ్వరములు తీరును, అఱువదినాలుగు జ్వరంబులును, కఫజ్వరములును తీరును, అశ్వగంధి, పరంగిచెక్క, చిత్రమూలము, వేరుచెక్క, జీలకఱ్ఱ యివి చూర్ణము జేసి తేనె మిశ్రితపరచి సిందూరము కలుపుకొని సేవించితే చెయ్యి కాళ్ళు పట్లు, నొప్పులు నివర్తించును, భల్లాతకి తైలముతో పుచ్చుకొంటె కఫాలశూల, పీనసరోగంబులను ఖండించును, తెల్లగడ్డను కాటుకవలె నూరి యిందులో సిందూరము బెట్టి పుచ్చుకొంటె బేదికట్టును. శొంఠి, నెల్లికాయలు, కొలిమిడి విత్తులు వీటిని చూర్ణించి సిందూరంబును ఈ చూర్ణంబులో మిశ్రంజేసి సేవించితే అతిసారబేదులు నివర్తియగును.

ఇందుకు పథ్యము

రోగంబులను గుర్తెరిగి సమయోచిత పథ్యము చెప్పవలెను.

సూతసిందూరము

పాదరసం ఒకపలం శుద్ధిజేసి కల్వంబులో వుంచి పూరము రెండు వరహాలయెత్తు, వెలిగారము రెండు వరహాలయెత్తు కస్తూరి పసుపు, మ్రానిపసుపు ఒక్కొకవరహాయెత్తు యివిఅన్ని కల్వంబులో నుంచి తమలపాకు రసంబుతో మూడు జాములు మర్దించి నల్ల వుమ్మెత్త ఆకురసంబుతో మూడుజాములు మర్దించేది. మర్దించే టప్పుడు ఒకవరహాయెత్తు పూనీరుసున్నము వేసి మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి మహేశ్వరుని పూజార్చనలు చేసి ఈ బిళ్ళను ప్రమిదలో నుంచి పైప్రమిదమూసి ఘట్టి సీలమన్ను జేసి యెండబెట్టి కుక్కుట పుతము వేసేది, సిందూరించియుండును. ఈ సిందూరము వెన్నతో పాతిక గురిగింజ ప్రమాణము పుచ్చుకొనవచ్చును.

ఇందుకు తీరే వ్యాధులు

మందారకాసము, మేహవ్రణములు, శ్వాసకాసలు, పిత్తరోగ వాయువులు, చేతులు కాళ్ళుపట్లు హరించును, బెల్లములో సుఖ సన్నితీరును, శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు చూర్ణించి ఈ చూర్ణములో సిందూరము కలుపుకొని తేనె మిశ్రమము జేసి పుచ్చుకొంటె మేహగడ్డలు వడిశగడ్డలు, జ్వరములు, జ్వరవాయు వులు, దోమ జ్వరములు పటాపంచలై పోవును.

వీటికి పథ్యము

జ్వరములు, జ్వరదోషములు, వాయువులకు కందిపప్పు తియ్య చారు, గోధుమ గంజి, కొయ్యతోటకర, మునగకూర, మునగకాయ, వేడినీళ్ళ అన్నము, తియ్యటి కందిపచ్చడితిననగును, కడుమ రోగములకు, యిచ్ఛాపథ్యము, చల్ది, వాతవస్తువులు కూడదు.

భస్మప్రకరణము

స్వర్ణభస్మము

అపరంజియను బంగారును ఫొడిజేసికొని జయనీరుతో మర్దించి యిరువై పిడకలలో పుతమువేస్తే భస్మీకరించును. ఈ భస్మము అర్ధగురిగింజయెత్తు నేతిలో పుచ్చుకొంటే మహామేహ రోగములు, ప్రమేహములు, తెలుపురోగములు, నివర్తించును. తేనెతో పుచ్చుకొంటె వాతరోగంబులు, వాతజ్వరములు, వాయువు నొప్పులు తీరును, అనుపాన లేహ్యములతో పుచ్చుకొంటె ధాతు పృద్ధిగల్గును.

ఇందుకు పమయోచితపథ్యము చెప్పవలెను.

వేఱు విధము

అపరంజిబంగారు రేకుగాతట్టి యెల్లముండ్లతోటకూర రసములో రేకును నిప్పులో యెఱ్ఱగాకాచి ఇరువైయొక్కసారి

పైవసరులో వేసేది. తర్వాత ముల్లుగోరంటాకునూరి కవచంజేసి యెండిన తర్వాత అరువదిపిడకలతో పుతం వేసేది. దాని నెత్తుకొని కల్వమందుంచి పైన రసంవిడిచి రెండు జాములు మర్దించి బిళ్ళజేసి ప్రమిదలో నుంచి పుటం వేసేది. తిరుగా యీ ప్రకారము పుటంవేసేది. భస్మమౌను. ఈ భస్మము బియ్యపుగింజ ప్రమాణము నేతిలోగాని తేనెలో గాని పుచ్చు కొంటె ప్రమేహములు, మేహ వుష్ణములు, మేహవాయువులు మేహ ప్రణములు మొదలైనవాటిని హరించి శరీరమునకు బలము గలుగ జేయును, ఇందుకు ఇచ్చాపథ్యము.

రజితభస్మము

మంచి వెండిసరిగె ఒకతులము లేక 2-4-6 తులములు గాని కల్వములోవుంచి పెట్లుప్పు జయనీరుబోసి నాలుగుజాములుమర్దించి బిళ్ళచేసి యెండబెట్టి యెండిన తర్వాత ప్రమిదలోవుంచి సీలమన్ను చేసి ముప్పై పిడకలతో పుటము వేసేది, భస్మీకరించును ఈ భస్మము నేతిలో పుచ్చుకొంటె ప్రమేహములు, మేహనీరు, వెన్నెలోపుచ్చు కొంటె తెలుపురోగములు మానును.

పరంగిచెక్క పలము ఒకటి	భూచక్రగడ్డ పలము ఒకటి
నేలతాటిగడ్డ ఒకటి	అత్తివిత్తులు
రేలచెక్క	నీరుగొబ్బివిత్తులు
గసగసాలు	ప్రత్తివిత్తులపప్పు
ఇస్కోలువిత్తులు	జాజికాయ
జాపత్రి	

ఇవి చూర్ణము చేసికొని వస్త్రగాళితం చేసి ఒక పాత్రలో అర పడి ఆవుపాలుబోసి అందులో పదిపలాలు చీనాచక్కెర బోసి పాకం

...వరకు కలియబెట్టుచు వచ్చేది. ఆపాకం సమయముతో వరహా ...యెత్తు కుంకుమపువ్వు ఒక వరహాయెత్తు పచ్చకర్పూరము పొడి వేసి ...న చూర్ణమును పాలలో వేసి కలియబెట్టుచు నెయ్యి, తేనె రెండున్న ...పలము పోసి లేహ్యాపాకము చేసికొనేది. ఈ లేహ్యము నెల్లికాయ ...మాణము యెత్తికొని రజితభస్మము గురుగింజ ప్రమాణము మిశ్ర ...ము చేసి పుచ్చుకొనేది, యిరుపూటలు యిరువై దినములు లేక ...లువదిదినములు పుచ్చుకొనవలయును.

ఇందున తీరేవ్యాధులు

పసిమి తెలుపురోగములు హరించును, ఇంద్రియనష్టము దుర్బల... లింగ లేపనము లేక వుండడము, చల్దిపుండ్లు, అతి ...ష్ణములు మొదలైన వాటిని హరించి మిక్కిలి ఇంద్రియపుష్టి గలిగి ...రములకు బలము గలుగును, మరియు, నీరజతభస్మము అను ...న విశేషములలో పుచ్చుకొనిన మేహవాయువులు మేహదగ్గులు ...రును.

వీటికి పత్యము

కందులు పెసలు ఉద్దిపప్పు చేమగడ్డలు పెండలముగడ్డలు నెయ్యి పాలు చక్కెర పొట్లేలు మాంసము కాయకూరలు అన్ని అనుకూలము స్త్రీ సుఖము వర్జింపవలెను.

వేఱువిధము

మంచి వెండిసరిగె మూడుతులాలు కుంపటి నిప్పులోయెఱ్ఱగా కాచి మిరపగంధ్ర ఆకురసములో పదిమార్లు వేసేది, వెట్టయౌను, దీనిని కల్వములో వేసి దుష్టపాకురసంతొ మర్దించి బిళ్ళచేసి యెండబెట్టి ప్రమిదలోనుంచి ప్రమిదమూసి సీలమన్ను కవచముచేసి విఘ్నేశ్వరుని పూజించి దూపదీపనై వేద్యము లిచ్చి ముప్పది పిడకలతో పుటంబెట్టేది భస్మీకరించును. ఈ భస్మమును పాతిక గురిగింజ యెత్తు వెన్నలో పుచ్చుకొంటె దేహవుష్ణములు హరిం

చును, తేనెలో పుష్ప వాయువులు ఖండించును, మరిన్ని చలువ మిరియాలు రెండుపలాలు, లవంగ చెక్క ఒక పలం, రుద్రజడం విత్తులు పలం, నీరుగొబ్బివిత్తులు అరపలం, తులసివిత్తులు ఒక పలం వీటిని చూర్ణం చేసి చీనాకలుకండ యీ చూర్ణానికి సమముగా కలుపుకొని పూటకు ఒక తులము చొప్పున పుచ్చుకొనేది. ఇరుపూటలును అయిదుదినములు పుచ్చుకొంటే తీరే వ్యాధులు నీరుచురుకులు, నీరుద్వారమందు మంటలు తెలుపు రోగములు, యింద్రియస్థలితరోగము, నాభియందు పుండు మేహ దారుణము మొదలయినవి తీరును. ఈ చూర్ణములో రజతభస్మము ఒక గురిగింజ ప్రమాణము కల్పుకొని పుచ్చుకొనేది దేహారోగ్యము గలిగి శుక్లస్తంభన మౌను. చల్దివస్తువులు కూడదు యిచ్చాపథ్యము.

తామ్రభస్మము

రాగిదుడ్డును పలచటిరేకుగా తట్టి తాళకము కాలుపలము నవాచారము కాలుపలము, సముద్రలవణము కాలుపలము నిమ్మపులుసు కాయలు ఒక శేరు పులిమజ్జిగ కాలు శేరు ఒక పాత్రలో బోసి యిందులో తాళకము వుప్పును పొడిజేసి కలిపి రాగిరేకులు కొలిమి నిప్పులలో యెఱ్ఱగా కాచి కాచి నిమ్మపులుసులో వేసేది, ఈ ప్రకారము పదునొకండుమార్లు చేయగా నిది శుద్ధియగును.

శుద్ధిజేసిన రాగిరేకు పలము ఒకటికి గంధకము అరపలము బొక్కినవేళ్ళు వామిటివేళ్ళు యీ రెండును కాటుకవలెనూతామ్రరేకునకు కవచమిచ్చి యెండబెట్టిపైన యెఱ్ఱనుట్టిగుడ్డను పెంకులోపెట్టి గజపుటము వేసేది భస్మమగును.

శుద్ధిజేసిన తామ్రరేకును చింతాకు మందముగా పలచగా రేకుతట్టి నెల్లికాయ గంధకము రెండుపలాలు జిల్లేడుపాలతో బాగా మర్దించి రేకునకు కవచమిచ్చి యెండనిచ్చి ప్రమిదలోబెట్టి సీలజేసి గజపుటము వేసేది, భస్మమగును, యీ భస్మమును కల్వములోవేసి

నిమ్మపండ్ల రసముతో నాలుగుజాములు మర్దించి, బిళ్ళ జేసియెండబెట్టి ప్రమిదలో వుంచి నూరు పిడకలతో పుటము బెట్టేది. తిరుగా నిమ్మపండ్లరసముతో మర్దించి నూరు పిదకలతో పుటం వేయగా భస్మమగును, ఈ భస్మము నేతిలో పుచ్చుకొంటే, గర్భములో గెండె చేపవలె వుండేబట్ట, మాంసబల్ల, నెత్తురుబల్ల, నీరుబల్ల, మహోదరము, శోభ, పాండువులు, నీరుపాండవులు శూలలు గుల్మ రోగములు కుష్టురోగములు మొదలైనవి పటాపంచలై పారిపోవును..

ఇందుకు పథ్యము

పెసలగంజి కిచ్చిడిఅన్నము నెయ్యి పాలు పెరుగు సొరకాయ బీరకాయ మాంసము చేమగడ్డలు కాశినికూర యివి పుచ్చుకొనేది, పులుసు కూడదు. చక్కెర తీపుపదార్థములు ఉపయోగించుకొనేది. ఈ భస్మము బియ్యపుగింజ ప్రమాణము నేతిలో గాని వెన్నలోగాని చక్కెర మిశ్రముజేసి పుచ్చుకొనేది.

వేరువిధము

తామ్రతూండ్లు కాచి శుద్ధిచేసి ఒక పిడతలో వేసి అపామార్గం పసరుతో చురుకిచ్చేది. పసరు ఒక శేరు పుద్దు యెత్తు వెలిగారం వేసి ముఖము, ముద్రవేసి మూడగంటల యేరుపిడకలతో పుటంవేసేది, శ్వేతముగా భస్మమగును, వైద్యులు వ్యాధి తెలిసి వాడవలెను. పథ్యమును తగుబాటుగా చేయవలెను.

అయభస్మము

ఇనుమురాపొడి శుద్ధిచేసినది అయిదుపలాలు ఒక కల్వములో వేసి నిమ్మపండ్ల రసంబున యెనిమిదిజాములు మర్దించి బిళ్ళ చేసియెండ బెట్టి చానికలోవుంచి పైన చానిక మూమారుపిడకలతో పుటము వేసి తీసికొని కల్వంబులో వేసిపొడిచేసి నేరేడుపట్ట రసంబుతో యెనిమిదిజాములు మర్దనజేసి బిళ్ళతట్టి యెండబెట్టి చానికలో నుంచి నూరు పిడకలతో పుటము వేసేది, తర్వాత

కలబందరసముతో ఎనిమిదిజాములు మర్దించి నూరుపిడకలతో పుటము వేసేది, ఈప్రకారం కలబందరసముతో మూడు పుటములు వేయగా భస్మమగును.

ఈ భస్మము, అర్ధగురిగింజ లేక ఒక గురిగింజ ప్రమాణము తేనెలో పుచ్చుకొంటే పాండురోగములు, మేహనంజురోగములు, బిళ్ళలు, గుల్మరోగములు, క్షయపాండువులు, శ్వాసకాసలు, దేహము వాచియుండే రోగములును తీరును, ఈ భస్మమును చూర్ణములలో గాని, లేక కషాయములతోగాని లేక లేహ్యములో మిళితపరచి క్షయరోగములకు ప్రయోగింపవలెను, ఘనీభవించి యుండెడు రోగములకు రెండు మూడు నాలుగు గురిగింజల యెత్తు ప్రయోగింపవలెను.

అనుపానము- దురదగొండివేళ్ళు వాకుడు వేళ్ళు అడ్డసరపు వేళ్ళు, మిర్యాలు శొంఠి వెచ్చజేసిన పిప్పళ్ళు యివి నలియగొట్టి కషాయం పెట్టి యీ కషాయములో అగ్ని కుమారకం చాది పుచ్చుకొంటె వుబ్బసదగ్గులు శ్వాసకాసరోగములు శాంతించును.

దీనికి పథ్యము

కందులు, వంగపరుగు వంగపిందెలు మునగపిందెలు కొయ్యతోటకూర గోధుమరవ్వ ఆవు నెయ్యి చక్కెర యిట్టిపదార్థములు చేర్చుకోవచ్చును. శీతలపదార్థములు కూడదు, ఇచ్చా పథ్యము.

ఉక్కుభస్మము

ఉక్కె ఆకుఱాయిని కొలిమిలో యెఱ్ఱగాకాచి మేక మూత్రములో పదకొండుమార్లు శుద్ధిజేసిన తర్వాత రాపొడిగా జేసి కల్వమందుంచి పులి చిరాకురసములో నాలుగు జాములు మర్దించి బిళ్ళ జేసి యెండబెట్టి ప్రమిదలో బెట్టి శీలమన్ను జేసి యెండబెట్టి పిడకలతో మూరేడుపుటం వేసేది, వేసి యెత్తికొని తిరుగా యీ పులి చింతాకురసముతొ మర్ధించి పుటము వేసేది, తర్వాత మొగిలిపండ్ల

రసముతో రెండు జాములు మర్దించి బిళ్ళ చేసి యెండబెట్టి ప్రమిదలో నుంచి సీలచేసి నూరుపిడకలతొ పుటము వేసేది, తిరుగాకల్వమందుంచి నిమ్మపండ్లరసముతొ రెండు జాములు మర్దించి బిళ్ళచేసి యెండబెట్టి ప్రమిదలొ నుంచి సీలమన్ను చేసి యెండపెట్టి నూరుపిడకలతొపుటం వేసేది భస్మీకరించును, యీ భస్మము గురిగింజ ప్రమాణము తేనెలొ పుచ్చుకోనేది. ఈ భస్మము వలన సకల మేహ నీరును హరించి దేహమును ముందువలె ధృఢశక్తి గలిగి ఇంద్రియ పుష్టని నరములకు బలమును గలుగ చేయును, ఈ భస్మమును భృంగ రాజచూర్ణములొ పుచ్చుకొంటె మేహపాండవులు ఫిత్తపాండువులు మేహనంజులు తెల్లగించి పండుబారినదేహము రక్తవృద్ధిగల్గి మంచి బలము గలుగ చేయును, మఱిన్ని యీ వుక్కు భస్మము త్రికటుక చూర్ణములోగురిగింజ ప్రమాణము కలిపి పది చుక్కలు తేనెబోసి పుచ్చుకొంటె శూలనొప్పులు తీరును, ఈ వుక్కుభస్మముతొకూడ గంధక భస్మము చేర్చి నేతిలొ పుచ్చుకొంటె మేహ వ్రణములు మానును కోఱుకు జాడ్యము శుక్లమేహములు తీరును.

దీనికి పథ్యము

పాండువులు నంజురోగములకు పులుసు కూడదు, వాయు పదార్థములును కూడదు, మేహవ్రణము సవాయి చెల్దిజాడ్యములకు పంకాయ పెసలు సెనగలు చేపలు కూడదు. ఇచ్చా పథ్యము.

వేఱువిధము

ఉక్కు ఆకురాయి కొనివచ్చి నాలుగుతేపలు కాచి దాని రాపొడిగా చేసికొని ఒక పింగానిలొ నుంచి పులుసు దానిమ్మరసము వుక్కుపొడి మునిగేటట్టు పోసి యందులొ పూనీరు సున్నము అర వరహాయెత్తు వేసి యేడుదినములు వుంచి యెండలొ పెట్టేది, భస్మము సిద్ధము, ఈ భస్మము అర్ధగురిగింజ ప్రమాణమ తేనెలో

పుచ్చుకొంటె మేహపాండువులు, మేహనంజులు, పిత్తపాండువులు, మేహజ్వరములు మొదలైనవి హరించును, మేహవాయువులు, గర్భములోనుండె బల్లలు, గుల్మములు హరించి రక్తవృద్ధిజేయును, ఇచ్ఛాపథ్యము.

కాంస్యభస్మము

కాంస్యము పొడిజేసికొని మూసలోవేసి కాచికాచి పుల్ల పెరుగులో పదునొకండుమార్లు శుద్ధిచేసికొని ఒకపలము కాంస్య పొడి కల్వములో యుంచికొని దీనితొకూడా పూనీరు సున్నము ఒక వరహా యెత్తుచేర్చి జిల్లెడుపాలతో నాల్గుజాములు మర్దనచేసి యెండపెట్టి బాగా యెండిన తర్వాత ప్రమిదలో వుంచి పై ప్రమిదమూసి సీలమన్ను చేసి నలువది పిడకలతో పుటము వేసేది, భస్మీకరించును, అర్ధగురిగింజప్రమాణం నేతిలో పుచ్చుకొంటె మేహక్షయము, రాచపుండ్లు, శ్వాసకాసములు, ఉబ్బసరోగములు, రొమ్ముశూలలు మొదలయినవి తీరును.

వీటికి పథ్యము

తియ్యకందికట్టుచారు తియ్యతోటకూర వంకాయపిందెలుపెద్ద చిక్కుడుకాయలు ఇవి అనుకూలము.

కరివంగభస్మము

నల్లసీసమును యిరువదియొక్కమారు మూసలో కరిగించియిరువదియొక సారి కలబందరసములో పోసేది, తర్వాత నల్లవావిలి చెక్క రసంబులో యేడుమార్లు పోసేది. అవల విప్పనూనెలో కరిగించి పోయగా శుద్ధియగును.

శుద్ధిచేసిన వంగంబును తాటాకు మందముగా బిళ్ళతట్టి ఒక చట్టిలొ అర్ధశేరు వుప్పుబోసి యీవుప్పుమీద వంగం బిళ్ళతట్టి దీని పైన వుప్పుబోసిపైన మూతమూసి ఘట్టి సీలమన్ను జేసి కమలాగ్ని

నాలుగుజాములు మంటవేసేది. సాంగశీతలమైన తర్వాత యెత్తికొని కల్వములోవుంచి వీరము పూరమును, పెట్లుప్పు జయనీరుతో ఒక జాము మర్దించి చిన్న చిన్న బిళ్ళలుజేసి తీక్ష్ణమైన యెండలో యెండించి, ప్రమిదలో బెట్టి సీలమట్టి జేసితిరుగాయెండించినలు పదిపిడకలతో పుటము బెట్టగా భస్మమగును.

ఈ భస్మము వడ్ల గింజప్రమాణము వెన్నలో పుచ్చుకొంటె తెలుపురోగములు, వృష్ణములు వీటిని హరించును. లేహ్యములు, చూర్ణములు, కషాయంబులు వీటిలో మిశ్రముచేసి పుచ్చుకొంటె గుల్మరోగములు, మూత్రకృఛ్రములు, పాండు, కామాలలు తీరును.

వీటికి పథ్యము

ఘనమైన రోగంబులకు కందిపప్పు మునగకాయలువంకాయలు లేతబెండకాయలు అరటిపూత అత్తికాయలువంగణరుగులు మేకమాంసం నెయ్యి పాలు యివి అనుకూలం, రోగ బలాబలం కొలది పథ్యం పెట్టవలెను.

త్రిలోహభస్మము

కాంతముఒక పలము, ఇనుమురాపొడి ఒక పలము. ఇనుప చిట్టెము ఒకపలం ఇవి మూడును కల్వమందుంచి గుంటగలరాకు రసంతో నాలుగు జాములు మర్దించి బిళ్ళచేసి యెండబెట్టి చానికలో బెట్టి పైనచానికమూసి సీలమన్నుజేసి యెండనిచ్చి గుంట త్రవ్వీమూరెడు పుటంవేసి యెత్తికొనీ కల్వమందుంచి దొండాకు రసముతొ నాలుగు జాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి చానికలోబెట్టి సీలమన్ను లిచ్చినూరుపిడకలతొ పుటంబెట్టేది. తిరుగా కల్వమందుంచికలబంధ రసమ్ముతో నాలుగుజాములు మర్దించి బిళ్ళజేసి ప్రమిదలో బెట్టిపై ప్రమిదమూసి సీలమన్నులిచ్చి నూరు పిడకలతో పుటంబెట్టేది భస్మీకరించును. ఈ భస్మము గురిగింజ

యెత్తు తేనెతో పుచ్చుకొంటే మేహజ్వరములు, మేహవాయువులు మేహవృష్ణములు హరించును, వాకుడుచూర్ణములో పుచ్చుకొంటె క్షయదగ్గులు మానును, భృంగ రాజచూర్ణములో పుచ్చుకొంటె నంజులు, పిత్తపాండువులు హరించును. ఖండాద్రి చూర్ణములో కలుపుకొని తేనెచుక్కలు వేసిపుచ్చు కొంటె రొమ్ముశూలలు, వాంతులు, మైకము, యెక్కిళ్లు మానును, బిల్వాది లేహ్యములో పుచ్చుకొంటె అన్న ద్వేషములు అగ్నిమాంద్యము, దేహము తెల్లబారిన రోగము, నోటినీరు కారడము ఒళ్లుతిరుగుచు నిద్రగావుండడము కడుపుబ్బరములు కండ్లుపచ్చన కామిలా రోగము మొదలైనవి తీరును, త్రికటుక చూర్ణములో జ్వరమును హరించును, బలము గలుగును, రక్తవృద్ధి గలుగును, దేహకాంతి గలుగును.

వీటికి పధ్యము

కందిపప్పు వంగవరుగు వంగపిందులు మునగపిందెలు చిక్కుడిపిందెలు కొద్దిగా పులుసువేసినచారు. తియ్యకందిపచ్చడి రేగుపచ్చడి నెల్లికాయవడియం లేతబెండకాయ కొయ్యతోటకూర పొట్టేలు మాంసము పిత్తరోగులకు పులుసు మజ్జిగ పాలు నెయ్యి చక్కెర మొదలైనవి చేర్చవలెను.

గంధకభస్మము

శుద్ధిజేసిన నెల్లికాయగంధకము రెండుపలాలు కల్వములో వుంచి నేలవుసిరికరసముతొ నాలుగుజాములు మర్దించి బిళ్ళజేసి నేలవుసిరిక ఆకు గవ్వసున్నంనూరి కవచమిచ్చి ఎండిపెట్టి ప్రమిదెలో వుంచి ఘనముగా శీలమన్నులిచ్చి కుక్కుటపుటము పెట్టగా భస్మమగును. ఈ భస్మము గురిగింజ ప్రమాణము నేతిలో మండలముదినములు పుచ్చుకొనవలయును.

ఇందుకు తీరేవ్యాధులు

మూలరోగము, మొల్లలు, పవిత్రములు తీరును సన్నపిప్పళ్లు పచ్చచేసి చూర్ణముజేసి యీ చూర్ణమును చక్కెరయున్ను నెయ్యిన్ని మిళితపరచి పుచ్చుకొంటె కఠినమైన కుష్టరోగము, మేహవ్రణములు తీరును. తేనెలోపుచ్చుకొంటె శరీరమువాపు, నొప్పులు, క్షయరోగములు ఉబ్బసము దగ్గులు నీరు చురుకులు మండ్లపొరలు మొదలైనరోగములను హరించును.

రోగములకు అనుపానములు

లేహ్యములు ఘృతములు రసాయనములు చూర్ణములు కషాయములు యీ అనుపానములతో గంధకభస్మము పుచ్చు కొంటె కఠిన వ్యాధులన్ని తీరును.

వీటికి పధ్యము

కందిపప్పు పెసరపప్పు బీరకాయ సొరకాయ అరటికాయ అరటిపువ్వు మెంతికూర చిక్కుడుకాయ, సెందలంగడ్డ, కాచికూర పొన్నగంటికూర వంకాయ మునగకాయ బెండకాయ ముల్లంగి మేక మాంసము పెరుగు పులుసు నిమ్మకాయపులుసు పులిచి తాకుపులుసు నెయ్యి మజ్జిగ ఉద్దిపప్పువడలు యివి చేర్చుకొనేది చింతపండు పులుసు కూడదు మూలపవిత్రము రోగులకు నీరుచురుకు మేహరోగులకు యేయేపదార్థములు వాడ వలెనో ఆపదార్థములు చెప్పవలెను.

తాళకభస్మము

సున్నపురాళ్ళలో యేడుమార్లు శుద్ధిజేసి తాళకం ఒక పలము పెట్లుప్పు జయనీరుతో రెండు జాములు మర్దించి బిళ్ళజేసికొని యెండ బెట్టి కుప్పుంటాకు రసమునందు మారి ముద్దజేసి యీ ముద్దలో బిళ్ళ బెట్టిన తర్వాత యెర్రమట్టని గట్టిగా కవచముతొ యేడుసీలలు జేసి యెండించి కుక్కుటపుటము వేసి యెత్తుకొని

కల్వమందుంచి తిరుగా జయసీరుతో మర్దించి బిళ్ళజేసి యెండించి ప్రమిదలోబెట్టి సీలమన్ను జేసి పుటంబెట్టేది. ఈ ప్రకారము మూడు పుటములు వేయగా భస్మమగును. ఈ భస్మము తేనెతొ అను పానముగా పుచ్చుకొంటె క్షయదగ్గులు, మేహక్షయములు, శ్వాసకాస క్షయములు, ఉబ్బసక్షయములు, రక్తక్షయములు, ఎగరోజు తీరును, మరిన్ని ఇందుకు అనుపానము వాకుడుసమూలముదంచి చూర్ణం చేసి. ఈ చూర్ణం పదిపలములు.

	తాళీశపత్రి ఒక పలము
శొంఠి ఒక పలము	కరక్కాయలు ఒక పలము
సన్నపిప్పళ్ళు ఒక పలము	నెల్లికాయలు ఒక పలము
మిర్యాలు ఒక పలము	తానికాయ ఒక పలము
లవంగాలు ఒక పలము	అతిమధురము ఒక పలము
అడ్డసరపు వేళ్ళు ఒక పలము	యేలకులు ఒక పలము

ఈ దినుసులు వేయించి చూర్ణంబుగా గొట్టి వస్త్రఘాళితం చేసి యిందుకు సమం చీనాచెక్కర చేర్చి చూర్ణము కాలు రూపాయ యెత్తు తాళకభస్మము వడ్లగింజ ప్రమాణము తేనె పది పండ్రెండు చుక్కలు బోసి యీ మూడున్ను మిళితపరచి పుచ్చు కొనేది. రేపుమాపు కాలు మండలము లేక అర్ధమండలము పుచ్చుకొనేది.

ఇందుకు తీరే వ్యాధులు

మేహక్షయము మేహజ్వరము మహనంజులు కఫక్షయం మొదలైనవి తీరును.

ఇందుకు పథ్యము

తియ్యకందిపప్పుచారు తియ్యతోటకూర పిందెవంకాయ పెద్దచి క్కుడుకాయ ఆవుపాలు వేనీళ్ళఅన్నము గాని పాలన్నము గాని పుచ్చు

కొనవచ్చును, మేక వుప్పంచులు, గోధుమరవ్వచేర్చుకొనవచ్చును, పులుసు, పొగాకు కూడదు, వేంచినవుప్పు చేర్చుకోనవలెను.

వేఱువిధము

పత్రతాళకం ఒకపలం రేకులుగా కొట్టి గుడ్డలో మూటగట్టి ఒక కుండలో సున్నపునీళ్ళను అరపడిబోసి తాళకం మూటబెట్టి పైన అరపడిరాళ్ళను బోసి నీళ్ళుబోసేది. తాళకంశుద్ధియౌను ఈ ప్రకారము యేడుమార్లు సున్నపుఊళ్ళలో శుద్ధిజేసి కడిగి యెత్తుకొని కల్వమందుంచి తేలుకొండె ఆకురసములో నాలుగు జాములు మర్దించి బిళ్ళతట్టి యెండలోబెట్టి ప్రమిదలో వుంచి నాలుగు పిడకలతో పుటంబెట్టేది భస్మీకరించును. ఈ భస్మము పాతిక గురిగింజ యెత్తుతేనెలొ పుచ్చుకొంటే జ్వరములు, చలిజ్వరములు సకల జ్వరములు నివర్తించును. మిరియాల కషాయములో సేవించిన వాత జ్వరములు మానును అల్లపురసములొ సేవించిన పిత్త జ్వరములు మానును, మునగ వేరుపట్ట రసము, వావిలి చెక్కరసము ముగలింగ చెక్కరసము, యివి వొక టిగా కలుపుకొని పొంగించి యిందులొ తేనెమిశ్రమముగా కలిపి అర్ధ గురిగింజ ప్రమాణము భస్మము కలిపి పుచ్చుకొంటే దోషజ్వరము ద్వంద్వజ్వరము మొదలైనవి మానును, ఇందుకు పథ్యము పులుసు కూడదు. ఈ తాళకభస్మము వాకుడు లేహ్యములొ యిరువది దనములు రెండు తియ్యపు గింజల ప్రమాణము పుచ్చుకొంటెక్షయ దగ్గులు మేహదగ్గులు మేహజ్వరములు మేహపిత్తపాండువులు మొదలైనవి హరించును.

పథ్యము:- కందిపప్పు లేతవంకాయ కందగడ్డ పెద్దచిక్కుడు కాయలు పొట్లకాయ కాచినరుగులు తియ్యతోటకూర, వుస్తి సరుగులు, దొండవరుగులు, వేడినీళ్ళదాహం యివి అనుకూలము పులుసు కూడదు, పొగాకు కూడదు.

వాయువులు గండజల్లలును శోణితరోగంబులు హరించును.

వీటికి పథ్యం

కందిపప్పు పంగపిందెలు మునగపిందెలు లేతగా నుండె పెద్ద చిక్కుడు పొట్లకాయ పెద్దబీరకాయ కొయ్యతోటకూర కాచిన వరుగులు వుస్తివరుగులు నెయ్యి ఆవుపాలు కొద్దిగా పులుసును చేర్చుకొనునది, మందు కాక జేసిన ఆవుమజ్జిగ చేర్చుకొనునది.

కఫరిభస్మం

శుద్ధిజేసిన పాల్‌తుత్తం ఒక పలం, మంచితుమ్మ కుప్పెంటాకు కారము నవాసారం అన్ని కల్వమందుంచి రుద్రజడాకు రసంబుతో మర్దించి ఒకదినము బాగా మైన మయ్యేవఱకు మర్దించి బిళ్ళ చేసి యెండబెట్టి ప్రమిదలో నుంచి పైప్రమిదమూసి ఘట్టిసీలలు చేసి పది పిడకలతొ పుతము బెట్టగా భస్మమగును. ఈ భస్మం బియ్యపుగింజ ప్రమాణం చేతిలో పుచ్చుకొంటే పదునెనిమిది శూలరోగములు పటాపంచలగును. వ్రణరోగములు తీరును, నంజ రోగములు మహోదరములు తీరును.

ఛిన్న బిడ్డలకు చిన్న వాండ్రకు ఒక గురిగింజప్రమాణము పెద్దవాండ్రకు పెద్ద గురిగింజయెత్తు రెండు గురిగింజల యెత్తు వాడవలెను.

వేఱువిధము

ఉలాంద ఇంగ్లీకము మూడుపలాలు చానికలో యుంచి పొయ్యి మీద బెట్టి దీపాగ్నిగా మంటవేస్తూ చనుబాలుతో రెండు జాములు చురుకిచ్చేది తర్వాత నిమ్మపులుసుతో రెండుజాముల చురుకిచ్చేది, అరోండాకు రసముతో రెండుజాములు చురుకిచ్చేది. బొంతజముడు పాలతో రెండుజాములు చురుకిచ్చేది. కలబంధ పాలతో రెండు జాములు చురుకిచ్చి అవల కల్లురివి ఆకునూరి ఇంగ్లీకమునకు కవచమిచ్చి ఆరనిచ్చి పైన సీలమట్టి గట్టిగాజేసి యెండబెట్టి కుక్కుట పుటంబెట్టేది. ఈ భస్మము తేనెలో బియ్యపుగింజ యెత్తు పుచ్చు కొంటె జ్వరములు, వాయువులు నివర్తించును. చనుపాలతో జన్ని దోషములు నివర్తించును. కషాయములు యితరమైన అనుపానము లతో అనేక రోగములు హరించును. నేతిలో ప్రమేహములు మానును. ఇచ్ఛాపథ్యము, యౌషధములకు ప్రయోగించుకొనేది.

అభ్రకభస్మము

అభ్రకభస్మము రేకులుగా యెత్తి పుల్లనీళ్ళలో నలువది దినం లూరనిచ్చి కడిగి యెత్తికొని అగిసాకురసాన మూడుజాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలో నుంచి పుటంవేయగా భస్మీకరించును. మరల యెత్తుకొని కల్వములో వుంచి జిల్లేడివేళ్ళ పట్ట రసముతో మూడుమార్లుఅరగజపుటములు వేసేది. ఈభస్మము సకల మందులకును ప్రయోగించుకొనేది. వైద్యులు వ్యాధి తెలిసి పథ్యము చెప్పవలెను.

రాతినారభస్మము

పెట్లుప్పు ఒక పలము, పూనీరు అయిదుపలాలు, సున్నపుతాళ్లు అయిదుపలాలు యివి మూడున్ను పొడిచేసి ఒక పాత్రలోబోసి నీళ్లు రెండుపళ్లు పోసి మూడు దినములు వూరనిచ్చి తర్వాత తేట వంచి కొని ఒక గ్లాసుబుడ్డిలో పోసి మూత వేయునది.

రాతినారఒకపలము కల్వమందుంచి పెట్లుప్పునీరుబోసి నాలుగు జాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి యెండిన తర్వాత ప్రమిదలో నుంచిసీలమన్ను జేసి యేబై పిడకలతో పుటముబెట్టెది. తిరుగా కల్వమందుంచి పైన పెట్లుప్పు నీరుతో మర్దించి ముప్పది పిడకలతో పుటముబెట్టెది. ఈ ప్రకారముమూడుపుటాలు వేయగా భస్మమగును. ఈ భస్మము గురిగింజయెత్తు లేక రెండు గురిగింజల యెత్తు తేనెతో పుచ్చుకొంటె వృష్ణవాయువులు హరించును.

వీటికి పథ్యము - వ్యాధి తెలిసి పథ్యము చెప్పవలెను

శృంగిభస్మము

ఒక వీసె దుప్పికొమ్మును దెచ్చి చిన్న చిన్నతునకలుగా జేసి కొని గోమూత్రములో ఒకదినమువూర నిచ్చి వుత్తరేణి ఆకు నూరిపెద్దముద్దగాజేసి దీనిలో పైతునుకలను బెట్టికవచముజేసి యెండబెట్టి యెండిన తర్వాత యెఱ్ఱమట్టిగడ్డలను కవముజేసి యెండబెట్టి యెబదిపిడకలతో పుటము వేయగా భస్మమగును.

ఈ భస్మము నాలుగు గురిగింజల యెత్తు తేనెలో పుచ్చు కుంటె గుండెనొప్పులు, కడుపునొప్పులు, యివి తీరును, త్రికటుకం వెచ్చజేసి, చూర్ణించి యీ చూర్ణము కాలుతులం, శృంగిభస్మం నాలుగు గురిగింజలయెత్తు రెండును ఒకటిగా కల్పుకొని పుచ్చు కొనేది. ఈ ప్రకారము రేపు మాపు అయిదు దినములు లేక పది

దినములుగాని పుచ్చుకొంటె యిందుకు తీరే వ్యాధులు - రొమ్ము నొప్పి, కడుపునొప్పులు, గుండెలోనెప్పి, నడుము నొప్పులు, వాయువులు హరించునుప.

వీటికి పథ్యము

కందిచారు, అన్నము, కందిపచ్చడి, మిర్యాలుచారు, వంగ వరుగులు, మేక పుప్పంచులు, సొరచేప కొరవచేప యివియను కూలము పాతవస్తువులు కూడదు. పులుసు జేర్చుకోనేది.

వేఱు విధము

వెన్నముద్దాకు తుత్తిరాకు రెండు సమముగా నూరి పెద్దముద్ద జేసి దుప్పికొమ్మును పొడిగా చివ్వి గాని తునుకలు జేసి గాని దీనికి పైన ముద్దకవచంజేసి యెండనిచ్చి సీలమన్నుజేసి యెండపెట్టి మూరెడుపుటం వేసేది, భస్మమౌను, ఉత్తరేణాకుతో పుటం వేసినా సరే భస్మమౌను, ఈ భస్మము అకుపాలు బోసి కల్వములో మర్ధించి మర్ధించే టప్పుడు కాలుపలం సాంబ్రాణిపువ్వు కూడ జేర్చి ఒక జాము మర్దించిబిళ్ళజేసి యెండనిచ్చి ప్రమిదలో నుంచి సీలజేసి పదిపిడకలలో పుటంవేసేది, భస్మం దివ్యతరముగా నుండును ఈ భస్మం గురుగింజయెత్తు రోగబలాబలముజూచి రెండుమూడు నాలుగు గురుగింజలయెత్తుకు పైగా తేనెలోగాని కషాయములలో గాని పుచ్చుకొంటె శూలలు, కడుపునొప్పులు, పిత్తవాయువులు మొదలైనవి తీరును. ఇందుకు ఇచ్ఛాపత్యము.

వెలిగార భస్మము

వెలిగారము అయిదుపలాలు కల్వంలో వుంచి దుష్టపాకు రసముతో మూడుజాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలో నుంచి పైన ప్రమిద మూసి సీలమన్ను జేసి పదిహేనుపిడకలతో పుటంవేయగా భస్మికరించును.

ఈ భస్మము నాలుగు గురిగింజల యెత్తు తేనెలో పుచ్చుకొంటె గు కట్టుకొన్న వాయువును హరించును, టెంకాయనీళ్ళలో పుచ్చుకొంటె నీరుచురుకు, శుద్ధకట్టు లింగస్థానములో మంట, కడుపు సెగ తీరును.

వీటికి పథ్యము లేదు. ఇచ్ఛాపథ్యము వాత వస్తువులు కూడదు.

రసకర్పూరభస్మము

కోపురసకర్పూరం ఒకటింకాలుపలము పెద్దచట్టి రెండు అంగుళాలు మందముగా యిసుకబోసి పొయ్యిమీద బెట్టి సన్నగా మంటవేస్తూ యిసుక బాగా వెచ్చనైన తర్వాత చిన్నదిగా వెండితట్ట పింగాణి యిసుకమీద బెట్టి పింగాణిలో కోపురసకర్పూరము నుంచి నసుబాలుతో చురుకు యిచ్చేది, ఒక్కొక్క బొట్టుగా నాల్గు జాములు చురుకు యిచ్చేది. తర్వాత దొండాకురసముతో రెండు జాములు చురుకిచ్చేది. నల్లతులసి యాకురసముతో రెండు జాములు చురుకిచ్చేది. ఈ ప్రకారం చురుకిచ్చియెత్తికొని నల్లవుమ్మెత్తయాకు నూరి కవచమిచ్చి యెండనుబెట్టియెండిన తర్వాత పిడకలలో బెట్టి అయిదుపిడకలతో పుటంబెట్టగా భస్మమగును. ఈ భస్మము పెసలబేడయెత్తు చిన్నవాండ్రకు, మందబేడయెత్తుపెద్దవాండ్రకు అనుపానములలో యిచ్చేది. చనుపాలలో యిచ్చినట్లైతే జని జ్వరములు, దోషములును హరించును. తేనెలో పుచ్చుకొంటే పిత్తవాయువులు హరించును అల్లపురసములో పుచ్చుకొంటే పిత్తజ్వరములుహరించును. నేలవేముకషాయములో పుచ్చుకొంటే విడువని నంతతజ్వరములు హరించును. తెల్లగడ్డలతైలము కోడి గుడ్లతైలము మునగ చెక్కరసము మొగలి చెక్కరసము జిల్లేడి వేళ్ళరసము యీ అనుపానములలో ఒకటి రెండు మూడు చేర్చి అందులో తేనె కొద్దిగా చేర్చి పూరభస్మము కలిపి ఇచ్చినట్లైతే జన్ని,

విష దోషములు హరించును. జన్ని, జ్వరము వాయువులు మించి నప్పుడు రెండు మూడు నాల్గుపర్యాయములు యిచ్చేది. రాత్రి పగలు నాలుగు మార్లు ఎనిమిది మార్లు ఔషధం వాడవలెను. రోగనివారణ మౌను. ఇందుకు సమయోచితపథ్యము చేయించవలెను. గోధుమ గంజి, తియ్యకంధిపప్పు, తియ్యతోటకూర తియ్యగాపండిన వంగ పిందెలు, తియ్యగాపండిన చిక్కుడు పిందెలు యివి అనుకూలము, వాయువులు ఆజీర్ణము మొదలైనవి హరించును జాడ్యముమించినట్ట యితే దీనితోకూడ మహాభైరవముగా, మిశ్రముగా జేర్చి యిచ్చేది. ఆరోగ్యమగును.

ఉప్పుభస్మము

సముద్రలవణం ఒక ఫలము	సురాకారం ఒక పలము
వెలిగారము ఒక పలము	పటికారం ఒకపలము
సవ్యక్షారం ఒకపలము	కర్పూరశిలాజిత్తు ఒకపలము

వీటిని నిమ్మపండ్లరసాన మర్ధించి బిళ్ళజేసి యెండబెట్టి పెద్దప్రమిదలో నుంచి పైన ప్రమిదమూసి సీలమట్టి జేసి పది పిడకలతో పుటము వేసేది. తర్వాత పాపరకాయలరసముతో నాల్గుజాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలో యుంచి సీలలు జేసి కుక్కుట పుటము వేసెది. తిరుగ కల్వములోవేసి గచ్చాకురసముతో రెండు జాములు మర్ధించి బిళ్ళజేసి యెండబెట్టి పదిపిడకలతో పుటమువేసేది. ఈప్రకారం తీరిన ఉప్పుభస్మము యెనిమిది గురిగింజల యెత్తుఅనుపానముతో పుచ్చుకొంటే నీరు కట్టు, నీరుచురుకు, ప్రక్కశూల, సూతికావాయువులు మొదలయినవి తీరును.

ఈ వుప్పుభస్మము చ్లలటినీళ్ళతో పుచ్చుకొంటే నీరు చురుకు హరించును. అరిటిగడ్డరసముతో నీరుకట్టునివర్తియౌను. అల్లపు రసము తేనె కలిపి పుచ్చుకొంటే ప్రక్కశూలతీరును.. మునగ చెక్క రసము బాడిసచెక్క రెండున్ను కలిపి యిందులో ఉప్పుభస్మం

కలుపుకొని పుచ్చుకుంటే సూతికావాయువులు మానును. తేనెలో పుచ్చుకుంటే కంఠమందు కఫముహరించును.

వీటికిపథ్యము

వాయువుపదార్థములు కూడదు. కందిపప్పు, వంకాయ పిందెలు, తియ్యతోటకూర, మునగకూర, మునగకాయ, కలువ కూర, పెద్దచిక్కుడుకాయలు, దురదకందగడ్డ, వేడినీళ్ళదాహము, నెయ్యి, ఆవుమజ్జిగ యివి అనుకూలము, పులుసు చక్కెర పాలు చేర్చుకొనునది.

శంఖభస్మము

శంఖమును కాల్చితీసికొని కల్వములో నుంచి దుష్టపాకు రసముతో రెండుజాములు మర్ధించి బిళ్ళజేసి యెండబెట్టియెండిన తర్వాత ప్రమిదలోనుంచి పై ప్రమిద మూసిసీలమన్ను జేసి ముప్పైపిడకలతో, పుటముబెట్టగా భస్మమగును. ఈభస్మములో, అయిదు పలాలు భస్మము కల్వములో నుంచి పలుకు సాంబ్రాణి ఒకపలము వేసి మాచిపత్రిరసముతో రెండుజాములు మర్ధించి బిళ్ళజేసి యెండబెట్టి పెంకులో యుంచిపైన పెంకును మూసి సీలమన్ను జేసి యిరువది పిడకలతో పుటము వేయగా దివ్యముగా భస్మీకరించును. ఈ భస్మము గురిగింజయెత్తు, రెండుగురిగింజల యెత్తు, నాలుగు గిరుగింజలయెత్తు తేనెలో పుచ్చుకుంటే కడుపు నొప్పి, శూలవాయువు నివర్తించును. అల్లపురసముపొంగించి తేనె బోసి యీ భస్మము కల్పుకొని పుచ్చుకుంటే గర్భశూల, పిత్త వాయువు, రొమ్ములో మంట, కడుపుమంట హరించును. నిమ్మ పులుసులో మిళితపరచి పుచ్చుకుంటే పైత్యము హరించును. మంచి నీళ్ళుగాని తేనెలోగాని పుచ్చుకుంటె జ్వరము ఆజీర్ణము, మాంద్యము నివర్తించును. వీటికి పథ్యము వ్యాధి తెలిసికొని ఔషధము యిచ్చున పుడు తగుపాటి పథ్యముంచవలెను.

మౌక్తిక భస్మము

ఒక తులము మంచిముత్యములు గాని ముత్యపుచూర్ణం గాని కల్వములో వేసి నల్లతులసి ఆకురసముతో ఒకజాము మర్ధించి బిళ్ళ చేసి యెండబెట్టిపైన ప్రమిదమూసి సీలమన్నుజేసి పదిపిడకలతో పుటమువేసేది. భస్మీకరించును. ఈ భస్మము వాకుడు చూర్ణములో పుచ్చుకొంటె మేహదగ్గులు, కాకదగ్గులు కఫమునుహరించును. మతిన్ని వాశాది లేహ్యములో గాని, వాకుడులేహ్యములో గాని, పిప్పల్యాది రసాయనములో గానిపుచ్చుకొంటె మేహరోగములు, ఉబ్బసములు, మేహవాయువులు హరించును. ఆస్తిగతజ్వరములను హరించును. ఇందుకు వాయువుపదార్థములు కూడదు. ఇచ్చా పథ్యము.

ప్రవాళభస్మము

మంచిముదిరిన పగడములు రెండుపలాలు పలుకులుగా కొట్టి పీంగాణిలో యుంచినిమ్మపులుసు నిండుగా బోసి మూడుదినములు పూరనిచ్చి నాలుగవదినం కడిగివేసికల్వయందుంచి వాకుడుసమూలం దంచి రసము తీసికొని కల్వములోబోసి మర్ధన జేసేది నాలుగు జాములు మర్ధించి బిళ్లజేసి యెండబెట్టి ప్రమిదలోనుంచి పదిహేను పిడకలతో పుటంవేసేది ఔషదము యెత్తుకొని కల్వమందుంచి పై వాకుడు రసముతో రెండు జాములు మర్ధించి బిళ్ళజేసి యెండ బెట్టి ప్రమిదలో పెట్టి పైరీతిగా పుటం వేసేది. పుటం చల్లారిన తర్వాత కల్వమందుంచి పై వాకుడు రసముతో ఒకజాము మర్ధించి బిళ్ళ జేసి యెండనిచ్చి ప్రమిదలో నుంచి సీలజేసిపదిపిడకలతో పుటము పెట్టేది. భస్మీకరించును. ఈ భస్మము, నేతిలో పుచ్చుకొంటె వాతక్షయములు వృష్ణదగ్గులు హరించును, తేనెలో పుచ్చుకొంటే కఫక్షయములు, పుబ్బసములు, శ్వాసకాసములు, వాయువులు హరించును. ఇందుకు పథ్యము పులుసుకూడదు. సమయోచిత పథ్యములు చెప్పవలెను.

వేఱువిధము

పగడములుగాని పగడపుచూర్ణముగాని వకపలము కల్వములో వేసి తెల్లజిల్లేడుపాలుతో నాలుగుజాములు మర్దించి బిళ్ళజేసి యెండపెట్టి ప్రమిదలోనుంచి సీలమన్ను జేసి నలువదిపిడకలతో పుటంపెట్టేది, భస్మీకరించును. ఈ భస్మము రెండుగురిగింజల ప్రమాణమునేతిలో పుచ్చుకొంటె క్షయదగ్గులు హరించును, శొంఠి, మిర్యాలు, సన్న పిప్పళ్లు, అతిమధురం, తాళిసపత్రి, లవంగం, సన్న రాష్ట్రం, యేలకులు, నాగ కేసరాలు యివి దినుసు ఒకటింటికి ఒక తులంవెచ్చజేసిచూర్ణించి ఈ చూర్ణములో సగం చీనాచక్కెర కలిపి పూటకు రెండు దమ్మిడీలయెత్తుచూర్ణములో యీ పగడ భస్మము కలపుకొని పదిచుక్కలు తేనెవిడిచి పుచ్చుకొనవలెను. ఉష్ణవ్యాధులు హరించును. వైద్యులు వ్యాధి తెలిసికొని పథ్యము చెప్పవలెను.

వేఱువిధము

పగడములను సన్నపొళ్ళుగాజేసికొని పీంగాణిలోనుంచి మూడు దినములు పూరనిచ్చి కడిగివేసి ముండ్లవంకాయ ఆకునూరి పగడముల కవచమిచ్చి యెండలో యెండించి ప్రమిదలో పెట్టి పై ప్రమిద మూసి సీలమన్ను జేసి కుక్కుటపుటముపెట్టగా భస్మమౌను.

ఈ భస్మమును కల్వమందుంచి వాకుడు చెట్టుసమూలందంచి రసముతీసికొని రసముతో నాలుగు జాములు బాగా మర్ధించి బిళ్ళ జేసి యెండబెట్టి ప్రమిదలో బెట్టి కుక్కుట పుటముపెట్టెది. దివ్యతరముగా భస్మీకరించును. ఈ భస్మము నేతిలో గురిగింజ ప్రమాణము పుచ్చుకుంటే వృష్ణముమీద గలిగినదగ్గులను హరించును. తేనెతో పుచ్చుకొంటే వాతము మీద కలిగిన దగ్గులనుహరించును. మతిన్ని యిందుకు అనుపానము, వాకుడు సమూలము దంచిన రసము సేరు ఒకటి అడ్డసరపాకు రసము, గుంటగలగరాకు

రసము, ముండ్ల సమూలము దంచిన రసము బిల్వఆకురసము యివి దినుసు ఒకటి కొక్కొకఫలము చొప్పున పెద్దచట్టిలోబోసి పొయ్యి మీద పెట్టి అర్ధసేరుగా యింకేటట్టుకాచి అందులో చీనాచక్కెర అయిదుపలాలు వేసి కరిగించిపాకంవచ్చే సమయములో వెచ్చజేసిన పిప్పళ్ళ చూర్ణము అరఫలము, శొంఠి మిర్యాలు లవంగము తాళిస పత్రి అతి మధురము యేలకులు సన్నరాష్ట్రము దుంప రాష్ట్రము యివిఅన్ని ధినుసు వొక్కక్కటి ఆరఫలము చూర్ణముజేసి వస్త్రగాళితం జేసి పైన పాత్రలోబోసినెయ్యిమూడుపలాల, తేనె రెండు పలాలుబోసి కెలికి లేహ్యముపాకము చూచుకొని దించిగణాధిపతిని పూజించి, ఈ లేహ్యమునెల్లికాయ ప్రమాణము యెత్తుకొని పగడభస్మము గురి గింజ యెత్తు కల్పుకొని పుచ్చుకునేది. ఈప్రకారం కాలుమండలము అర్ధమండలము, మండలము దినములురోగము బలాబలముజూచి పుచ్చుకొనునది.

ఇందుకు తీరేవ్యాధులు

మేహదగ్గులు, అత్యుష్ణము మీద గలిగిన దగ్గులు, కఫక్షయ ములు, రక్తక్షయములు, జ్వరములమీద వచ్చిన క్షయములు, ఉబ్బస రోగములు, శ్వాసకాసలు మెదలైనవి హరించి దేహమారోగ్య మగును.

వీటికి పథ్యము

వేంచిన కందులు, దురదకంద, లేతవంకాయ, మునగకాయ, కొయ్యతోటకూర, పెద్దచిక్కుడుకాయ యివి అనుకూలము ఆవుపాలు, గోధుమ గంజి, వేనీళ్ళఅన్నము, పులుసుకూడదు. పిత్త దేహముగా నుండిన చింతాకు, యెండు చింతాకుకూరలలోగాని చారులోగాని వేసికునేది.

కాకిచిప్పభస్మము

మంచినీళ్ళలో వుండే కాకిచిప్పలను దెచ్చి కాల్చిబూడిదజేసి యీ బూడిద పదిపలాలు, నవాచారము మంచికలబందవేళ్లు వెలి

గారము యీ మూడును పై కాకిచిప్ప భస్మమునకుసరిగా తూచు కొని కలబందరసముతో బాగామర్దించి బిళ్ళజేసి యెండపెట్టి చానికలోనుంచిపైన చానికమూసి ఘట్టిగా యెఱ్ఱమట్టిగుడ్డచుట్టి అనగా యేదుసీలమన్నులుజేసి నలువదిపిడకలతో పుటము బెట్టేది, భస్మీకరించును, యీ భస్మముతేనెలో అర్ధగురిగింజ ప్రమాణము పుచ్చుకుంటె వాతజ్వరము, శీతజ్వరము, కంఠం గట్టిగా మూసుకునే వాయువు తీరును నేతిలో పుచ్చుకుంటె కడుపులో గెండెచేపవలెను, కప్పరీతి గాను యుండేబల్లలు, మహోదరములు నివర్తించును. వీటికిపథ్యము, వ్యాధి యెరిగి వైద్యులు వథ్యముంచవలెను.

తెల్లవంగభస్మము

ఘాటుగా వుండే పొగాకు చూర్నముగా చేసికొనునది. గంజాయి విత్తులుపలం ఒకటి, పచ్చిజీలకఱ్ఱ, ఒకపలము యీ మూడింటిని గోచిపాతవలె చింపుడు లేకుండావుండే ముతక గుడ్డను క్రింద పరచి దీనిపైన గంజాయివిత్తులుపరచి దీనిపైన ఆరపలం జీలకఱ్ఱ పరచి తర్వాత ఆరపలం పొగాకుపొడిమీదవుంచి తెల్లవంగము పెట్టి పొగాకు పొడి బోసి తర్వాత జీలకఱ్ఱపొడి ఆవల బంగివిత్తులు పరచి గుడ్డనులెస్సగావైపుగామడిచి ఒక పిడకమీద బెట్టి దాని మీద యిరువది పిడకలుతో పుటముబెట్టేది. తెల్లవంగము బిళ్ళగా భస్మమవును. యీ భస్మము వడ్లగింజ ప్రమాణముచక్కెరతో గూడ ఒకతులం వెన్నకలిపి యీ భస్మము మిళితపరచుకొని రేపుమాపు పుచ్చుకుంటే తెలుపురోగములు, పసిమిరోగము, కారక రోగము, మేహప్రణములు, లూటీలు, సవాయిరోగము మొదలయి నవి తీరును అనుపానములలో కొన్ని రోగములు హరించును. చలవ మిరియాలు రెండుపలాలు, చీనాచక్కెర రెండపలాలు, లవంగచెక్క ఒక పలంపైడి తంగేడువేరుపట్ట రెండుపలాలు, పైడితంగేడుపూలు నాలుగు పలాలు ఇవి అన్నియు చూర్నముజేసి వస్త్రగాలితంచేసి యిందులో చీనా చక్కెర మిళితపరచి తెల్లవంగభస్మము అరగురిగింజ

యెత్తు అరతులము చూర్నములో కల్పుకొని పుచ్చుకుంటే నీరు చురుకులు, బహుమూత్రములు హరించును. ఈ భస్మమును కాంతసింధూరము పై చూర్ణమును మిశ్రమము జేసి 20-40 దినములు పుచ్చుకుంటే మధుమేహము,ముత్రకృచ్ఛ్రములు తీరును.

వీటికి పథ్యము

కందిపప్పు పచ్చపెసలపప్పు లేతవంకాయ మునగపిందెలు పెద్దచిక్కుడుకాయ కందగడ్డలు మేకపప్పంచులు పథ్యములను ఆలోచించిపెట్టవలెను.

గరుడపచ్చ భస్మము

గరుడ పచ్చులుకల్వములో వేసి జయనీరు పోసి మర్దించి బిళ్ళ జేసి యెండనిచ్చిప్రమిదలో నుంచి సీలమన్ను చేసి వరాహపుటం వేసేది. గురుభస్మమగును. యీ భస్మము గరుడపక్షిగ్రుడ్డులోపల నుండె కరువుతో పుచ్చుకునేది. గురుధ్యానముచేసి ఒకమండలము దినములు పుచ్చుకుంటే కాయసిద్ధి కలుగును. దేహమందువుండే కుష్ఠురోగములును, విషరోగములును, నివారణమగును, ఆరణ్యముల యందు సంచరించేటప్పుడు సర్పములును, సకలజంతువులునుభయపడి కనబడకుండా అదరి వెళ్లును. సమస్తవిషసర్పములు భయపడి దాగును. ఈయౌషధము పుచ్చుకొన్నవారు వూరిలో నుంటే ఆవూరిలో యేవిషములుండవు. గరుడపక్షీ గ్రుడ్డువలన నాగముసిద్ధి యౌను కట్టును.

పరంగ్యాదిలేహ్యము

ఆవుపాలుతో శుద్ధిచేసిన పరంగిచెక్కచూర్ణము	5	పలాలు
యెండనీరులో చేసిన కల్వారుభస్మము	2	పలాలు
గుహనీర్రు అడవి యెనుముపాలు	1	పలాము
ఏలంకులు	1	పలము
నేతిలో వేయించిన జాజికాయలు	3	పలాలు

చీనాకలకండ 13పలాలు
(తన్నివిట్టాన్‌కిళంగు) అనగా చన్నచర్లగడ్డరసము
అరపడి కుంకుమపువ్వు రెండున్నరవరహాయెత్తు

పై వస్తువులన్నియు చూర్నము చేసి కలకండపాకముచేసి ఈ పాకములో చూర్నమువేసి ఆవునెయ్యి వేసి. నాల్గుపలాలు బోసి లేహ్యపక్వముగా జేసికొని పూటకు గచ్చకాయప్రమాణము ఇరుపూటలున్ను పుచ్చుకునేది. ఇచ్ఛాపథ్యము. ఇందుకు మేహవెట్ట, అస్థికాక మొదలైనవి తీరును. ఇంద్రియపుష్టి . గలుగును.

సంజీవినిలేహ్యము

తిప్పతీగ శుద్ధిజేసిన చూర్నము	10 పలం	పరంగిచెక్క	6పలాలు		
పన్నేరుగడ్డ	2 ఫలం	శొంఠి	1 పలం		
మిరియాలు	1 పలం	పిప్పళ్లు	1 పలం		
తాళిసపత్రి	1 పలం	ఏలకులు	1 పలం		
అతిమధురం	1 పలం	జటామాంసి	1 పలం		
లవంగచెక్క	1 పలం	జాజికాయ	1 పలం		
జాపత్రి	1 పలం	ఖర్జూరపుక్కాయ	1 పలం		

ఇవి అన్ని చూర్నించి వస్త్రగాళితం జేసి 15 - పలాలు చీనా చక్కెర యొకపాత్రలో బోసి ఆవుపాలు ముక్కాలపడి బోసి పొయ్యిమీదబెట్టి మంటవేసి పాకము వచ్చే సమయము జూచి చూర్నముబోసి కలియబెట్టుచు నెయ్యి 10 పలాలు పోసి కెలుకుచు తేనె కొద్దిగా 4 - పలాలు బోసి లేహ్యపక్వముగా వండి దించుకొని యీలేహ్యము, పూటకు నెల్లికాయ ప్రమాణము పుచ్చుకొంటె వృష్ణములు, గణకాకలు, వృష్ణవాయువులు, అజీర్నములు దేహము యెప్పుడు జూచినా వేడిగా యుండడము, నోరు పొక్కి పుండుగా ఉండడము, నాభి మంటగా వుండడము ఇట్టి వ్యాధులను హరించి దేహారోగ్యము గలుగును. ఇందుకు ఇచ్ఛాపథ్యము.

ధాతువృద్ధికి లేహ్యము

భూచక్రగడ్డ	లవంగములు	జాజికాయ
నేలతాటిగడ్డలు	ఏలకులు	జాపత్రి
సాలామిసిరి	నీరుగొబ్బివిత్తులు	ఇన్‌కోలువిత్తులు
లవంగపట్ట	వెండిభస్మము	స్వర్ణభస్మము

ఇవి యన్నియు ఒక వరహాయెత్తు తూచియెత్తుకొని చూర్ణములుగా జేసి సరియెత్తు చక్కెర గలిపి నెయ్యి విడిచి పాకపద ముగదించుకొని పూటకు కాల్ తులం 20-దినములు పుచ్చుకొనేది. పుచ్చుకొనునప్పుడు ఆవుపాలు ఆళాకు పుచ్చుకొనేది. మిక్కిలి ధాతు వృద్ధి గలుగును.

అండ వాయువులకు లేహ్యము

ఇంగువ	ఇందుప్పు	కటుకరోహిణి
పాదరసం	వెలిగారం	నెరివిసం
మనశ్శిల	తాళకం	నల్లజీలకఱ్ఱ
సన్నపిప్పళ్ళు	పిప్పళ్ళు	ఇవి దినుసు1 - 1వరహాయెత్తు

శుద్ధి చేసిన నేపాళపప్పు 10 వరహాలయెత్తు

పై దినుసులు కాటుకవలె చూర్ణముచేసినేపాళములు కల్వమందుంచి వకజాముచెయ్యివదలకుండా కాటుకవలె మర్దించి పై చూర్ణము బోసి అరపలము అల్లపురసముబోసి రెండుజాములు బాగా మర్దించిమిరపగింజ ప్రమాణముబెల్లములో బెట్టిమ్రింగవలెను. లేదా, చక్కెరలో బెట్టిమ్రింగవలెను, 5 - 6 మార్లు విరేచనమగును. గట్టికడుపు గలవారలకు 12 - పర్యాయములు విరేచనమగును.

ఇందుకు తీరే వ్యాధులు

వాయువులు, పాండువులు, గుల్మరోగములు, నంజులు, జ్వరములు, కడుపు వుబ్బసములు, కడుపునొప్పులు, శూలలు తీరును. శరీరమందు మేహవాయువు ప్రకాశించి నట్టి నీరు గలిగి శరీరం వుబ్బుకొని వున్న వారలకు శొంఠి కషాయములో యిచ్చినట్లయితే దినానికి వుదయకాలమందు ఒకసారి యిచ్చి తె బేదులౌను, యీ ప్రకారము రెండు దినముల కొకసారి, మూడు నాలుగు దినముల కొకసారి యిచ్చేది యీ ప్రకారం పదునైదు పర్యాయములు యిస్తే పై చెప్పిన వ్యాధి తీరును. అండవాయువు గలవారు, ఈ ప్రకారము పుచ్చుకొంటె పై బాధలు యావత్తు తీరును. ఇందుకు ఇచ్చా పథ్యము. సమయోచిత పథ్యమును చెప్పవలెను.

కుక్కుటలేహ్యము

చిత్రమూలంవేరుపట్ట	అటికమామిడి వేళ్ళు
నల్లేరు సమూలము	తెల్లతెగడవేళ్ళు
అడవికందగడ్డ	తెల్లగంటెనవేళ్ళు
తెల్లగలిజేరువేళ్ళు	దినుసు 1-కి 10- పలాలు

ఇవి అన్ని నలియగొట్టి కుండలో వేసి పదునైదుసార్లు నీళ్ళు బోసి పొయ్యి మీద బెట్టి యొకసేరు కషాయము కాచి ఇందులో నల్ల కోడి మాంసముమూడవ భాగము బాగ నూరికషాయములో కలిపి దీనిలో పంచలవణముల, సవ్యక్షారము, త్రికటుకము, మోడి, యింగువ, మెంతులు, చిత్రమూలపువేరు, తెగడ వేరు ఒకటింటికి కాల్‌పలంచొప్పున నూరి కలిపి నువ్వుల నూనె ఒక సేరుపోసి లేహ్యపక్వముగా వండి నెల్లికాయ ప్రమాణము పుచ్చుకొంటె తీరేవ్యాధులు, వాయువులు, శూలలు, పవిత్రము, మూలరోగములు, చేతులు కాళ్ళుపట్లు, రొమ్మునొప్పులు మొదలైన రోగములు హరించును.

శీటికి పథ్యము

మేకమాంసము, కందిపప్పు, లేత వంగపిందెలు, దురద కందగడ్డ, లేత బెండకాయ, ఆవుపాలు, నెయ్యి, మెంతికూర, పొన్న గంటికూర, కొద్దిగా పులుసు యివి పుచ్చుకొనేది.

తాడికాయలేహ్యము

తాడికాయలు రెండు వీసెలు దెచ్చి పగల గొట్టి అందులో వుండే విత్తనములు తీసివేసి రోటిలోవేసి బాగా నలియదంచి కుండలోవేసి యేనిమిదిసేర్లు నీళ్ళు బోసి యొక సేరు కషాయముగా కాచి అరవీసె చీనాచక్కెర బోసి పాకములో శొంఠి, మిరియాలు, అతిమధురం, తాళిసపత్రి, జటామాంసి యివి దినుసుకొక్కొక్కటి ఒక పలం చొప్పున వెచ్చగా నుంచి వస్త్రగాళితం జేసి పాకములో తేనెబోసి లేహ్యపాకముగా వండి పూటకు గచ్చకాయ ప్రమాణం రేపుమాపు పుచ్చుకొంటే మేహ వెట్టలు నీరుచురుకులు ప్రమేహ ములు, మేహవ్రణములుతీరును. ఇందుకు యిచ్చాపథ్యము.

గుంటగలగరలేహ్యము

గుంటగలగ రాకు రసము రెండు సేర్లు ఒక కుండలో బోసి విత్తనములు తీసివేసిన కరక్కాయలుపొడిజేసినది రెండున్నర పలం పైరసములోబోసి తాటిబెల్లము 24 పలాలు రసములో వేసి పొయ్యి మీద వుంచి కాచేది పాకంవచ్చే సమయమందు శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, శుద్ధి జేసిన యినుము రాపొడి ఒకంటింటికి ఒక పలం చొప్పున కాటుకవలె చూర్ణించి వస్త్రగాళితం జేసి పాకంలోవేసి నెయ్యి పావుసేరు తేనెపావుశేరు బోసి లేహ పక్వముగా వండి దించుకొని పూటకు గొంటువక్క ప్రమాణము పుచ్చుకొంటే పాండువులు, వాతములు, కడుపు పుబ్బరము బల్లలు, పిత్త వాయువులు ఇవి తీరును ఇచ్చాపథ్యము. పులుసు వర్జ్యము, ముడి కందిపప్పు, చారు తియ్యగాపొరిటిన కొయ్య తోటకూర లేత

[illegible]గాయ పిందెలు, మునగ పిందెలు, పెద్దచిక్కుడు కాయలు యివి [illegible]చ్చుకొనేది. వ్యాధి తీరిన తర్వాత సకలమును పుచ్చుకొనేది. [illegible]గపుప్పంచులు పుచ్చుకొనవచ్చును.

మేహము, మేహపుష్ఠములకు లేహ్యము

కాచియాకురసము 1-శేరు యెల్లిగడ్డలరసము 1-సేరు

ఆవుపాలు పావుసేరు తెల్లతెగడవేరుపట్ట

కాటుకవలెనూరి యివి యంతయు ఒక పాత్రలోవేసి తెగడ [illegible]గు ముద్ద అంచులో కలిపి త్రిటుకం, త్రిఫలాలు, యేలకులు [illegible]సంగం, లవంగపట్ట, నల్లజీలకర్ర, యిందుప్పు, కటుక రోహిణి [illegible]సు వొకటింటికి అరపలం కలిపి తాటిబెల్లము సమముగా కలిపి [illegible]య్యిమీదబెట్టి నెయ్యితేనె విడిచి పాకపదంబుగా వండించు కొని [illegible]టకు పొన్నకాయ ప్రమాణము తినవలెను. వైద్యులు వ్యాధి తెలిసి [illegible]డవలెను.

శ్వాసకాసగుల్లరోగములకు లేహ్యము

[illegible]డ్డసరముసమూలం	100-పలాలు	పెన్నేరు గడ్డ	50-పలాలు
[illegible]సదారు	25- పలాలు	కర్కాటశృంగి	10- పలాలు
[illegible]డి	10- పలాలు	గంటుబారంగి	10- పలాలు

ఇవి అన్ని దంచికుండలో వేసి 29 సేర్లు శుద్ధజలముపోసి [illegible]య్యిమీద బెట్టి అష్ట భాగముగా కషాయముకాచి దీనిలో [illegible]యబోసే రసములు

[illegible]ండ్లముష్టిరసము	తొళసియాకు రసము
[illegible]కుడు రసము	తెల్లవుప్పియాకు రసము
[illegible]టగలగరాకు రసము	అడ్డసరపాకు రసము
[illegible]ల్లప్రత్తియాకు రసము	గొలిమిడియాకురసము

ఇవి దినుసు ఒకటింటికి మూడుసేర్ల రసము యీరసము లన్ని పై కషాయములో పోసి తాటిబెల్లం నూరుపలాలు కషాయములోవేసి కలిపి పొయ్యిమీద బెట్టిమంట వేసేది. రసములన్ని ఇంకుడు వచ్చే సమయము పాకము చూసుకొని.

సన్నపిప్పళ్ళు -12 పలాలు

జటామాంసి	నల్లజీలకఱ్ఱ	అతిమధురము
జాజికాయలు	లవంగము	సన్నరాష్ట్రము
వాయువిళంగము	ఏలకులు	నాగకేసరములు
మంచిజీలకఱ్ఱ		

ఇవి దినుసు 1 -కి ఒక పలము చొప్పునచేర్చుకొని

ఈ దినుసులన్ని దంచి వస్త్రఘాళితముజేసి పాకము వచ్చిన పదనులోవేసి లేహ్యపక్వముగా కెలికి తేనె ఆరుశేర్లు బోసి కలియ బెట్టిదించుకొని నెల్లికాయప్రమాణము పుచ్చుకొంటె క్షయము, శ్వాసకాసము గుల్మరోగములు, ఆస్తిజ్వరములు యివితీరును. యిచ్చా పత్యము.

భల్లాతక లేహ్యము

శుద్ధి జేసిన జీడివిత్తులు	10 పలాలు	చిత్రమూలం	1 పలం
పరంగిచక్క	1 పలం	తెల్లవుప్పి	1 ,,
పెన్నేరు గడ్డ	1 ,,	సిరివెంపలి	1 ,,
పురిమిచెక్క	1 ,,	నల్లజిలకఱ్ఱ	1 ,,
కస్తూరిపసుపు	1 ,,	వక్కపిప్పళ్ళు	1 ,,
సన్నపిప్పళ్ళు	1 ,,	కరక్కాయ	1 ,,
భారంగి	1 ,,	చంగల్వకోస్టు	1 ,,

పండిన టెంకాయ గొబ్బెరచిప్పలు 2 నువ్వులు ముక్కాల్ సేరు తాటిబెల్లం 5పలలు రసకర్పూరం 5వరాహాయెత్తు ఈ దినుసులన్ని

చూర్ణము జేసి శుద్ధజేసిన జీడి విత్తనాలురోటి యందుంచి గడ్డ పారతో కాటుకవలెదంచి దానిలో గొబ్బెర చిప్పలువేసి జీడివిత్తులతో కూడా కాటుకవలె దంచి దానివెంబడి నువ్వులు వేసి గడ్డపారతో బాగాదంచి దీనివెంబడి జూర్ణము వేసి దంచి తర్వాత తాటిబెల్లం వేసి దంచి వెంటనే రసకర్పూరము వేసి బాగాదంచిభల్లాతిచేసికొని ఒక మండలము దినములు రెండుపూటలును పుచ్చుకుంటె యిందుకుతీరే వ్యాధులు కుష్టరోగము గ్రంథులు వడిశగడ్డలు శూల రోగము, గుల్మ రోగము, కడుపునొప్పులు, వాయువులు, మేహ రోగములు, మేహ శూలలు, సూతికా వాయువులు, తెలుపు మేహము మొదలయినవి తీరును.

ఇందుకు పులుసు పొగాకు స్త్రీ సంభోగం వర్జింపవలెను, ఇచ్చా పత్యము వాత పదార్థములు, పులుసు వస్తువులు కూడదు.

వీటికి పథ్యము

కందిపప్పు, మునగకాయ, పెద్ద చిక్కుడుకాయ, కొయ్యతోట కూర,కంద, లేతబెండకాయలు, వుస్తి వరుగులు, నెయ్యి, ఆవుపాలు, యెండుచింతాకు, మేకమాంసము, వుప్పంచులు, నెయ్యితిరుగబోతు, వేనీళ్ళ దాహము ఇవి అనుకూలము మతియేమిన్ని ఇతరవస్తువులు లాహిరి వస్తువులు, కూడదు.

శొంఠి లేహ్యము

శొంఠి పదిపలాలు దెచ్చిపై తోలు చివ్వివేస్తి శొంఠికొమ్ముల కన్నిటికి సున్నము బూసి యెండలో బాగుగా యెండబెట్టి చూర్ణము జేసి వస్త్రఘాళితము జేసి వుంచుకుని పిప్పళ్ళు అరపలం, మిర్యాలు అరపలం, యేలకులు అరపలం, ధనియాలు అరపలం,జీలకఱ్ఱ అరపలం, అతిమధురము అరపలము, యివియన్నియు రోటిలో వేసిదంచి చూర్ణము జేసి వస్త్రగాళితముజేసి శొంఠి చూర్ణమందు కలుపుకొని ఒక పాత్రలో చీనాచక్కెర పదిపలాలు వేసినీళ్ళుపోసి పొయ్యిమీద మంచి మంటవేస్తూ కలియబెట్టుతూ వచ్చేది. పాకము

పడనుచూచుకొని పాకములో పైచూర్ణము వేసి లెస్సగాకలిబె నెయ్యి అయిదుపలాలు పోసి బాగా కలియబెట్టుచు తేనె మూ పలాలుపోసి లేహ్యపక్వముగా జేసి యెత్తుకునేది. ఈ లేహ్య ము నెల్లికాయ ప్రమాణము రేపుమాపు పుచ్చుకునేది ఇందుకు తీ వ్యాధులు అజీర్ణమువలన గలుగు భేదులు, కడుపుబ్బరము మాంద్యము మొదలగునవి బోగొట్టి శరీరారోగ్యమగును.

తాళిసపత్రిలేహ్యము

మిరియాలు 5 పలాలు, సన్న పిప్పళ్ళు 2 పలాలు, శొంఠి 3 పలాలు, తాళిసపత్రి 1 పలం యేలకులు, అరపలం జీలకఱ్ఱ అరపలం సన్నరాష్టం అరపలం తాడికాయలు అరపలం, ఇవి యన్నియు వెచ్చ చేసి చూర్ణముజేసి అయిదు పలాలు తాటికలకండ పాకము జేసి యీ చూర్ణం పాకములోబోసి 3 పలాలు తేనె, 5 పలాలు నెయ్యి బోసి లేహ్యపక్వముగా వండి పూటకుకుంకుడు కాయప్రమాణము పుచ్చు కొనగా వుష్ణవాయువులు, కడుపునొప్పులు పక్కశూల, అజీర్ణము, కడుపువుబ్బరములు మలబంధకము తేనుపులు యివి మొదలైనని మానును ఇచ్ఛాపథ్యము.

కరక్కాయలేహ్యము

ముదిరిన పండుకరక్కాయలు బోరగిలవేసి పగులగొట్టి విత్తన ములు తీసివేసి చూర్ణము జేసేది.

తెల్లగడ్డలవేళ్ళు 10 పలాలు, కటుకరోహిణి 3 పలాలు, పిప్పళ్ళు 1 వరాయెత్తు, లవంగము 1 వరా యెత్తు లవంగపట్ట 1 వరా యెత్తు రోజా మొగ్గలు 5 పలాలు, శొంఠి 1 వరాయెత్తు, మిర్యాలు 1 వరాయెత్తు, యేలకులు 1 వరాయెత్తు, సోపు 1 వరాయెత్తు, అతి మధురము 1 వరాయెత్తు, చేకొణతివేరు 1వరాయెత్తు ఇవి అన్నియు చూర్ణముజేసి పై చూర్ణములో కలిపి పదిపలాలు తాటి బెల్లము ఒక చట్టిలో వేసి నీళ్లుబోసి కరగబెట్టి పొయ్యిమీదబెట్టిపాకం వచ్చేవరకు

కలియబెట్టేది. పాకము సమయములో పైచూర్ణముపోసి లేహ్యపక్వముగా జేసికొని ఈలేహ్యము గచ్చకాయ ప్రమాణము పుచ్చుకుంటే రెండుమూడు పర్యాలు భేదులౌను ఇందుకు పక్క శూలలు, కడుపునొప్పులు, వాయువులు మూలవాయువులు వృష్ణ వాయువులు, దగ్గులు, రొమ్ము నొప్పులు,పిత్తవాయువులు, అసనం పోట్లు, మలబద్ధక వాయువులు హరించును. దీపాగ్ని గలుగును. అన్నహితవు గలుగును యిచ్ఛాపథ్యము.

అమలకలేహ్యము

నెల్లికాయరసము 1 సేరు, మ్రూగు దోసాకురసము 1 సేరు, అరు దొండరసము 1 సేరు, మంచి కలబంద రసము 1 సేరు గుంట గలగరాకు రసము 1 సేరు, వీటిని ఒక పాత్రలో బోసి పొయ్యిమీద నుంచి మంటవేసేది. తర్వాత సన్న పిప్పళ్ళు, మిర్యాలు, లవంగములు, తక్కోలములు, బారంగి, మోడి యివి దినుసు 1-కి ఒకపలము చూర్ణము జేసి పదిపలాలు తేనెపోసి లేహ్యపక్వముగా వండిపూటకు గచ్చకాయ ప్రమాణము పుచ్చుకుంటే పైత్య వాయు వులు, పిత్తరోగములు హరించును.

బిల్వాదిలేహ్యము

బిల్వపువేళ్ళు దెచ్చి పైతోలు చిప్పివేసి రోటియందు నలగ గొట్టి చూర్ణముజేసి వస్త్రగాళితము చేసిన చూర్ణము 30 పలాలు పండ్రెడు శేరుల శుద్ధజలము కుండలో బోసి చూర్ణము వేసి బాగా కలిపి పొయ్యిమీద వకటిన్నర సేరు కషాయముగా కాచి దీనిలో మాదీ ఫలరసము అర్థశేరు పోసి పుల్ల దానిమ్మపండ్లరసము అర్థసేరుబోసి యిందులో తాటిబెల్లము ముప్పధివరాలు వేసి కరిగించి పాక పదముగా కాచేది. ఆ పాకము వచ్చే సమయములో, శొంఠి 2 పలాలు మోడి 3 పలాలు, పిప్పళ్ళు ఒకటిన్నర పలము, చవ్యము ఒకటింకాలు పలము, తాలిసపత్రి ఒకటిన్నర పలము, నాగ కేసర

ములు 5 పలములు, మిరియాలు 4 పలాలు, చిత్రమూలము 1 పలము, యేలకులు కాలుపలము, లవంగపత్రి కాలుపలము, జీలకఱ్ఱ రెండున్నర పలము ఇవి అన్ని దంచి చూర్ణముజేసి వస్త్రగాళితంజేసి పైపాకములో బోసి కలియబెట్టుచు అయిదుపలాలు నెయ్యిబోసి కలియబెట్టి దించుకొని తేనె పావుసేరుబోసి కలియబెట్టుచు అయిదు పలాలు నెయ్యి బోసి కలియబెట్టిదించుకొని తేనె పావుసేరు పోసి లేహ్యపక్వముగా చేసికొని పెద్దనెల్లికాయ ప్రమాణము రేపుమాపు పుచ్చుకుంటే ఇందుకు తీరే వ్యాధులు కామెర్లు, పాండు రోగము, మేహపైత్యము, కడుపు వుబ్బరము, వాంతి, యెక్కిళ్ళు, దేహము తెల్లబారి వుండడము, శ్వాసకాసలు, రొమ్ములో వుండే రోగము కడుపునొప్పులు, పీనసరోగము, గ్రహిణిభేదులు, అన్నద్వేషము, నోట నీరు కారడము, అరోచకము, కడుపులోమంట, పేగులు అరవడము, రొమ్ములోమంట, ఒళ్ళుతరగడము ఈ రోగములను హరించి దేహమునకు బలమిచ్చును. ఈ లేహ్యముతో కూడ అయస్సింధూరము గాని కాంతసింధూరముగాని చేర్చి పుచ్చుకుంటే మిక్కిలి ఇంద్రియ వృద్ధి కలిగించి బలము గలుగజేయును. ఇందుకు ఇచ్చా పథ్యము.

గంధకామృతలేహ్యము

శుద్ధిజేసిన నెల్లికాయ గంధకము 8-పలాలు, నెల్లి కాయలు 1-తులము, చిత్రమూల వేరుపట్ట 1-తులము, శొంఠి 1-తులము మిరియాలు 1-తులము, పెన్నేరుగడ్డ 1-పలము తామరవిత్తుల పప్పు 1-పలము, కరక్కాయతోలు 1-తులము, తానికాయలు 1-తులం, తగర విత్తనములు 1-తులము, పిప్పళ్ళు 1-తులము, పరంగిచెక్క 1- పలము, నేలతాటిగడ్డ 1-పలము ఇవి యన్నియు చూర్ణించి చట్టిలో వకసేరు పాలుబోసి 16 - పలాలు చీనాచక్కెర

...ర్చి పొయ్యి మీద బెట్టి మంటవేస్తూ పాకము వచ్చే సమయంబున గంధక చూర్ణమును పాకములో వేసి తేనె బోసి 10 పలాలు నెయ్యి ...సి లేహ్యపక్వముగా వండించుకొని పింగాణిపాత్రలో భద్ర ...రచుకునేది. ఈగంధకామృతము పూటకు గచ్చకాయ ప్రమాణము ...పుమాపుఇరువది దినములు పుచ్చుకుంటే పుండ్లు, మేహవృష్ణము, ...ళ్ళు, మేహవ్రణముల, లింగకొరుకు, జాడ్యము, యోనిపుట్ట కుష్ఠ ...గము, మేహపొడలు, కరిమేహము, మేహవాయువు మొదలైన ...టిని హరించి ధాతువృద్ధి కలుగును.

వీటికి పథ్యము

నెయ్యి, పాలు, ఆవుపెరుగు, పెసరపప్పు, కందిపప్పు, మెంతి ...కూర, పొట్టేలు మాంసము, ఉద్దిపప్పు, పొట్లకాయ, సొరకాయ, బీర ...యి, నిమ్మకాయ పులుసు, పులుసు, పులుచింతాకు పులుసు, ఇవి ...సుకూలము, మరియేమిన్ని కూడదు. చింతపండు పులుసు, ...ర్జించవలెను. స్త్రీ సంభోగము కూడదు గోధుమలు, చక్కెర ద్రాక్ష, ...ర్జూరపండు, పరమాన్నము నేతిలో కాల్చిన అతిరసము పుచ్చు ...నవచ్చును.

పిప్పల్యాదిరసాయనము

పిప్పళ్ళు 2 పలములు, వాయు విలంగము 1 పలము, శొంఠి 1 పలము, చవ్యము ముక్కాల్ పలం, మిరియాలు ముక్కాల్ పలం ...డి ముక్కాలుపలం, వట్టివేరు, యేలకులు, జటామాంసి, జాపత్రి, ...వంగాలు, తెల్లకరక్కాయ, నెల్లికాయలు, తానికాయ, జాజికాయ, ...పంగపత్రి, దినుసు 1-కి మూడుముక్కాలు వరహాయెత్తు, గుంట ...గలగర చూర్ణము ముక్కాలుపడి, యినుము రాపొడి 2 పలములు, ... దినుసులన్నిటిని చూర్ణముగా కొట్టి వస్త్రగాళితంచేసి యినుము ...పొడిని గుంటగలగర రసముతో కాటుకవలె నూరి పొడిజేసి

చూర్ణములో కలిపి తర్వాత ఒక పాత్రలో రెండు శేర్ల తేనెపోసి దీనిలో చీనాచక్కెర పదియారు పలములు వేసి పొయ్యి మీద బెట్టి మంటవేస్తూ కలియబెట్టుచూ వస్తే పొంగుతూ వచ్చును. పొంగు సమయములో పై చూర్ణము వేసి పాగుపదముగా లేహ్యపక్వము వచ్చేవరకు కలియబెట్టుచు పక్వమైన తక్షణము దించుకొని జాడిలో భద్రపరచుకొనేది.

ఈ లేహ్యము నెల్లికాయప్రమాణము రేపుమాపు యిరు పూటలున్ను పుచ్చుకుంటే జ్వరములు, వాయువులు అగ్ని మాంద్యము, పాండువులు, దగ్గులు, పైత్యరోగము, ఉబ్బసములు, శ్వాసకాసలు, క్షయరోగములు నివర్తించి దేహారోగ్యముజేసి రక్త వృద్ధియగును.

నాగేశ్వరమాత్రలు

శొంఠి 30 - వరాలయెత్తు, యేలకులు 5- వరాలయెత్తు, లవంగములు 5- వరాలయెత్తు, లవంగపత్రి 5 - వరాలయెత్తు, నాగ కేసరములు 5-వరాలయెత్తు పులుగుడువేరు 5-వరాల యెత్తు.

ఇవి అన్ని చూర్ణించి వస్త్రగాళితంజేసి చక్కెర సమముగా కలిపి పాలతో పుట్టుబెట్టి గొంటుక్క ప్రమాణము వంట జేసి ఇచ్చి నట్లయితే క్షయరోగము, పిత్తవాయువు నివర్తించును. వ్యాధిచూచి పథ్యము చెప్పవలెను.

రసభూపతి మాత్రలు

శుద్ధిజేసిన పాదరసము 2 పలాలు, రస సింధూరము 1 పలం తాళకభస్మము 1 పలము, మన శిలభస్మము 1 పలము, నెల్లికాయ గంధకము 4 పలాలు, తామ్రభస్మము 1 పలము, ఇంగిలీక భస్మము 2 పలాలు వీటిని కల్వములో వుంచి చిత్రమూలము సమూలము

దంచి రసము తీసుకొని ఈ రసముతో రెండుజాములు మర్థనజేసి యెండనిచ్చిపొడిచేసి కాశీకుప్పెకు యెక్కించి గట్టిగా కార్కు వేసి యేడు సీలమన్నులు చేసి నోరు వెడల్పు గలిగిన కుండలో ఇసుక పోసి కుప్పె కంఠము దెలిసేటట్టుగా ఇసుకలో బెట్టి పొయ్యిమీద నుంచి మూడుజాములు కమలాగ్నిగా మంటవేసేది. సాంగశీతల మున కుప్పెను దీసుకొని పగలగొట్టి చూడగా అందులో ఔషధము గట్టి పడి వుండును. భద్రపరచుకునేది. యీ రసభూపతి కాల గురుగింజ ప్రమాణము గాని అర్థగురిగింజ ప్రమాణముగాని చనుబాలులో పుచ్చుకుంటే సర్వజ్వరములు మానును తేనెలో పుచ్చు కుంటే పిత్త జ్వరములు తీరును చిత్రమూల కషాయములో పుచ్చు కుంటే వాయువులు, వాతనొప్పులు, పక్షవాయువు మొదలయి నవి మానును. త్రికటుక చూర్ణములో రొమ్ముశూల, కడుపు నొప్పులు మానును, అతవసకషాయములో గ్రహణభేదులు మానును. కమ్మేరాకులు వాడ్చి రసము పిండికొని ఈ రసములో రసభూపతి చాది పుచ్చుకుంటే కంఠములో కఫం కట్టుకొని పైశ్వాసము కలిగియుండిన రోగమును హరించును. త్రిఫల కషాయములో చాది పుచ్చుకుంటే తాప జ్వరములు హరించును, ఓమకషాయములో పుచ్చుకుంటే దాహము తాపము నాలుక గరుక హరించును. సమ యోచితము గుర్తెరిగి పథ్యముచెప్పవలెను.

గ్రహణి కవాట మాత్రలు

ఇంగిలీకము, వెలిగారము, నెల్లికాయ గంధకము, నాభి, మిరియాలు, వుమ్మెత్త విత్తనములు ఈ దినుసులు సమముగా తూచుకొని కల్వములో వుంచి బంగీరసముతో నాలుగుజాములు మర్థించి గురిగింజ ప్రమాణము మాత్రలు జేసి నీడను యెండించు కొని యొక మాత్రను పొడిజేసి అతివసను వెచ్చజేసుకొని పొడిజేసి

ఈ పొడికాలుతులము మాత్ర పొడి కల్పుకొని నాలుగు అయిదు బొట్లు తేనె బోసి పుచ్చుకొనేది గ్రహణిభేది నివర్తించును.

వీటికి పథ్యము

అరటిపూత, అరటిపిందెలు, లేత చిక్కుడుపిందెలు, మెంతులు పులుసు, అత్తిపిందెలు, లేతవంగ పిందెలు, వేపపూత, యెనుము పెరుగు, పచ్చపెసలపప్పు, కందగడ్డ, లేతబెండకాయ ఇవి పుచ్చుకొనేది.

గ్రహణీ కవాటము

జాజికాయ, వోమము, శొంఠి బూరగబంక, ఇవి ఒక్కొక్క పలము గంజాయాకు రసమున పకజాము మర్ధించి సెనగగింజ ప్రమాణములో మాత్రలుచేసి పెరుగులో లేక మంచినీళ్ళ గానిపుచ్చుకుంటే గ్రహణిభేదులు తీరును, ఇందుకు యిచ్చా పథ్యము బహు దినములు నుంచి వున్న గ్రహణి భేదులు నివర్తించును.

తాళిశపత్రి మాత్రలు

తాళిశపత్రి, అతివస, జాపత్రి, శొంఠి, కస్తూరిపసుపు, లవంగాలు, పిప్పళ్ళు, గొలిమిడివిత్తులు, బూరగబంక, కరక్కాయలు అత్తివిత్తులు, మామిడి పప్పు, నెల్లికాయలు, ప్రత్తివిత్తులపప్పు, బిల్వముపప్పు, తాడికాయలు, పోస్తుకాయలు, అభిని, కుంకుమ పువ్వు.

ఈ వస్తువులన్నియు సమముగా తూచుకొని చూర్ణించి కల్వములో వుంచి 6 పలాలు మెంతులు కుండలోవేసి మూడుసేర్ల నీళ్ళుబోసి బొయ్యిమీద బెట్టి అర్ధసేరుగా యింక గాచి ఈ కషాయమూ చూర్ణములో బోసి రెండుజాములు బాగా మర్ధించి గచ్చకాయ ప్రమాణము మాత్రలుజేసినీడను యెండబెట్టి ఒకమాత్ర పొడిజేసి నోటిలో వేసుకొని జలము పుచ్చుకొనేది. ఇందుకు అను

పానములు పోస్తు ఒక పలము. మిర్యాలు ఒకపలం, అతివస ఒకపలం శొంఠి ఒక పలము, మెంతులు ఒక పలము, ఇవి యన్నియును నలియకొట్టి పూట యొకటింటికి ఒక పలిమెడు యెత్తుకొని ఒక పాత్రలో వేసి పావుసేరు నీళ్ళు బోసి రెండు పలములయ్యేటట్లు కషాయము దించుకొని పూటకు పలిమెడు కషాయములో గ్రహణి కవాటమాత్రనుబొడిజేసి కలుపుకొని పుచ్చుకొనేది. ఈ ప్రకారము రేపుమాపు అయిదుదినములు పుచ్చుకుంటే అతిసార గ్రహణి, రక్త గ్రహణి, మాంసగ్రహిణి, భేదులు మానును.

వీటికి పథ్యము

కందిపప్పు, లేతవంకాయ, అత్తికాయ, అరిటిపిందెలు, మామిడి పిందెలు, మామిడిముట్టెల పులుసు, పచ్చిపెసలు, లవంగపట్ట, అల్లము వేసి నెయ్యిపోసివండిన కిచ్చిడి అన్నము, పెరుగు పులుసు కాచివరుగులు, వుస్తివరుగులు, యెండుచింతాకు, కరివేపాకుపొడి, ఇవి చేర్చుకొనేది. మిరపకాయల కారము తగ్గించి మిరియాలు చేర్చుకొనేది.

ఆనందభైరవి మాత్రలు

శుద్ధిజేసిన పాదరసము, వుమ్మెత్త విత్తనాలు నెల్లికాయగంధకము, లవంగము, నాభి, కాల్చినవస, యింగిలీకము, సహస్రభేది ఈ దినుసులు సమపాళ్ళు బంగి ఆకు కషాయముతో నాలుగుజాములు మర్ధన జేసి గురిగింజ ప్రమాణము లేక మిరపగింజ ప్రమాణము మాత్రలుజేసి నీడలో యెండించి భద్రపఱచుకొని దాడింబకాయ పెంకులుజీలకఱ్ఱ, బూరగబంక, జాజికాయలు ఇవి సమభాగములు తెచ్చి వేయించుకొని చూర్ణము జేసి అరతులము చూర్ణమును ఆనంధభైరవ మాత్రలు జేసి వుంచుకొని మనిషియొకటికి ఒక మాత్ర ప్రకారము పెరుగులో కలిపిపుచ్చుకొనేది.

ఇందుకు తీరే వ్యాధులు

గ్రహణిభేదులు, అతిసార భేదులు, మూలగ్రహిణి, జ్వర భేదులు, జన్నివాతము, పిత్తాతిసారము శ్లేష్మాతిసారము మొదలైనవి హరించును. ఇందుకు పైజెప్పిన పథ్యప్రకారము వస్తువులు చేర్చు కొనునది. జ్వరములమీద వచ్చిన గ్రహణిభేదులు గలవారికి పెరుగు, మజ్జిగ, నెయ్యి, పులుసు, చలవ పదార్థములు ఎంత మాత్రము కూడదు.

సుగంధ పాల మాత్రలు

పాదరసము 1 1/4 వరహాయెత్తు, నెల్లికాయ గంధకము 1 1/4 వరహాయెత్తు, నాగము రెండున్నరవరహా ఎత్తు లోహము 10 వరహాలయెత్తు రాగిపొడి 5 వరహాలయెత్తు ఇవి అన్నియు కల్వములో నుంచి కలబంధరసముతో నాలుగుజాములు మర్ధించి రాగిగిన్నెలో వుంచి సూర్యపుతములో బెట్టితే భస్మ మౌను తీక్ష్ణమైన యెండలో వుంచేది. ఈ భస్మము గురుగింజ ప్రమాణ తేనెలో రేపుమాపు పుచ్చుకంటే జ్వరములు హరించును. పాండు వులు శోఫలు, కామెర్లు, గుల్మరోగములు, తీరును. కషాయములు, చూర్ణములు, లేహ్యములు వీటిలో పుచ్చుకొంటే ఏ మేహవాయు వులు, వాతములు, నొప్పులు, పైత్యవాయువులు, రొమ్ముశూలలు, శిరోవాయువులు నివారణమౌను.

పరంగిచెక్క 10 ఫలములు బిల్వవేళ్ళు 2 పలాలు సుగంధపాల వేళ్లు 4 పలములు నల్లవుప్పివేళ్లు 2 పలములు పెన్నేరుగడ్డ 2 పలములు, తెల్లవుప్పివేళ్ళు 2 పలములు, చిత్రమూలము వేరు పట్ట2 1/2 పలముల, మంగవేళ్ళు 2 పలములు, శొంఠి 1 పలము, యేలకులు 1/2 పలములు, మిరియాలు, 1 పలము, లవంగాలు 1/2 పలము, పిప్పళ్ళు 1 పలము, లవంగపు చెక్క ఆరపలము, ఇవి అన్నియు చూర్ణించి వస్త్రగాళితము చేసి ఈ చూర్ణము అరతుల ముపై భస్మము రెండు గురుగింజయెత్తు కొద్దిగా తేనె వేసుకొని

పుచ్చుకొంటే యిందున తీరే వ్యాధులూ అహికజ్వరములు, నంజగత జ్వరములు, వాయువులు, నడుము నొప్పులు, కఫ జ్వరములు తీరును.

వీటికి పథ్యము

ఆవుమజ్జిగ ఆవుపాలు కందులు వంగపిందెలు మునగకాయలు చిక్కుడుపిందెలు పొట్లకాయ పెద్దబీరకాయకొద్దిగా పులుసు వేసు కొనేది. ఇచ్ఛాపథ్యము మేకమాంసము వుప్పాంచులు చేర్చుకొనునది.

జ్వరవాయువులకు భైరవి మాత్రలు

నాభి, యింగ్లీకం, వెలిగారం, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, లవం గం, శుద్ధిచేసిన నేపాళము యివి యన్ని సమయెత్తు ఈ దినుసులు కల్వములోవుంచి నిమ్మపండ్ల రసముతో నాలుగు జాములు మర్ధించి మిరపగింజ ప్రమాణము మాత్రలు జేసి నీడలో యెండబెట్టివక మాత్ర తేనెలో గాని మిరియాల కషాయములో గానిపుచ్చుకొంటే ఒకసారి భేది యౌను. మూడు పూటలకు జ్వరము హరించును. యిచ్ఛాపథ్యము.

అగ్ని కుమారకము

పాదరసం, నాభి, గంధకం, వెలిగారం, యింగ్లీకము యివి సమముగా తూచుకొని జిల్లేడి ఆకురసమున రెండుఝాములు సీలలు మర్దించి బిళ్ళజేసి మూసలో వుంచి పైన మూత మూసి మూతకు చేసి పై యంత్రములో వుంచి నాలుగు జాములు మంటవేసి సాంగ శీతలమైన తర్వాత యెత్తుకొని అల్లపురసముతో మర్దించి గురుగింజ ప్రమాణము మాత్రలు గట్టి అల్లపురసము తేనెతో యిచ్చినట్లయితే జ్వరము, వాతము, వాయువు, మందము, అజర్నము, కడుపుబ్బ రము, గ్రహణిభేదులును హరించును. ఇందుకు యిచ్ఛాపథ్యము.

కోడావలి మాత్రలు

శొంఠి 1-వరాయెత్తు, మిర్యాలు 1-వరా, నెల్లికాయ 1-వ అక్కల కఱ్ఱ 1-వరా, కటుక రోహిణి 1-వరా, యిందుప్పు 1వరా, వెలిగారం 1-వరా, తాళకం 1-వరా, యింగిలికం 1-వ హారతికర్పూరము 1-వరా, నేపాళపప్పు అరఫలము, పిప్పళ్లు 1వ కరక్కాయలు 1-వరా, తాడికాయలు 1-వరా, వాకుడు కాయ 1-వరా, నెల్లికాయ గంధకం 1-వరా మనశీల 1-వరా, 1-వరా, పాదరసము 1-వరా, చిట్టాముదము పప్పు అరఫలము

పై దినుసులన్ని ఒక్కొక్క వరాహాయెత్తు శుద్ధిజేసిన నేపా ములు చూర్ణముజేసి రసగంధక తాళకములను కల్వములో కాటు వలె నూరి కడమ వస్తువుల చూర్ణము చేసి అన్నిటిని వొకటి కల్వములో మిశ్రమముగా కలిపి గుంటగలగరాకు రసముతో జాములు నిమ్మపండ్లు రసముతో మూడు జాములు మర్దిం మిరియాలు ప్రమాణము మాత్రలు జేసి ఒక మాత్ర పుచ్చుకొన అన్నపానాది వస్తువులు జీర్ణముకాకుండా శూలించు గుల్మరోగుల ఈ మాత్ర మజ్జిగలో యిచ్చేది. శీత జ్వరమునకు వుమ్మెత్తరసము యిచ్చేది. శ్రోణితవాత రోగమునకు శొంటి కషాయములో యిచ్చేది రక్తభేదికి జాజికాయపొడిలో ఆవునెయ్యిలో యిచ్చేది: కడుపుబ్బరమ నకు నెయ్యిలో యిచ్చేది. ప్రమేహములకు వావిలాకు రసము యిచ్చేది. శ్వాసదీపనమునకు తగరపాకురసముతో యిచ్చేది ఉష్ణానికి చింత విత్తురసముతో యిచ్చేది. శరీరము చిక్కిపోవడమ నకు తేనెలో పుచ్చుకొనునది జలుబు వాతశీతలము వలన గొంతు మూసుకొన్నందుకు శొంఠీ పిప్పళ్లు మిరియాలు యీ మూడును వెచ్చజేసి చూర్ణముచేసి యీ చూర్ణముతో వొకమాత్ర పొడిజే నలుపుకొని పదిచుక్కలుతేనె బోసి పుచ్చుకొనునది. ముఖవశీకరమ నకు ప్రత్తి ఆకురసములోగాని తాంబూలముగాని ఇచ్చునది గుల్మములు శూలరోగములకు మునగరసముతోచేర్చి ఇచ్చేది

రోగములకు కొత్తమెరరసములో గాని నెయ్యిలోగాని యిచ్చేది, నకు చక్కెరలో నిచ్చేది దాహా నికి జీలకఱ్ఱ చూర్ణములో , దగ్గులకు త్రికటుక చూర్ణములో నిచ్చేది, పిత్తభ్రమలకు లో నిచ్చేది. నీరుదురోగానికి జాజి కాయ, లవంగచెక్క డివిత్తులు ఈ మూడును చూర్ణించి ఈ చూర్ణములో మాత్ర పొడిజేసి కలిపి ఇందులో వెన్న గచ్చకాయ ప్రమాణము ంటే జ్వరవాయువు జన్ని శీతలములను హరించును, పానకషాయములో పుచ్చుకొంటే అగ్నిరోగములు మానును, దుకు యిచ్ఛాపథ్యము.

నాలుగవ వరుస జ్వరంబునకు మహారసగుళిక

కఫరిభస్మము 12 వరహాల యెత్తు గంధకము 1 వరా శంఖు ణము కాలువరా మైలుతుత్తము 1 వరా పాదరసము 1 వరా ఈ దినుసులను కల్వమందుంచి పొట్టికాంర పండ్ల రసమున లుగు జాములు మర్దించి పెసలగింజ ప్రమాణము మాత్రలు జేసి టి బెల్లములో పొదిగి యిచ్చునది నాలుగవ వరుస జ్వరము వర్తించును.

దీనికి పథ్యము

పాలు అన్నం గోధుమగంజి గోధుమపొట్టు మతియేమిన్ని కూడదు.

జ్వరములు వాయువులకు హేమరసగుళిక

యింగిలీకము మిరియాలు గవ్వలు కాల్చినభస్మము నాభిశొంఠి యిందుప్పు సన్నపిప్పళ్ళు చిత్రమూలము వేరుపట్టయివి సమముగా చుకొని కల్వమందు బెట్టి నిమ్మపండ్ల రసముతొ నాలుగు జాములు మర్దించి గురిగింజ ప్రమాణము మిరియాలు ప్రమాణము మాత్రలు గట్టినీడను యెండబెట్టి ఒక మాత్ర మిర్యాల కషాయ ములో గాని తేనెలో గాని చాది పుచ్చుకొంటే జ్వరత్రిదోషములు

హరించును, జలుబు జేసినను వాయువు గల్గినను ఒక మాత్రను రెండు మూడు లవంగ మొగ్గలతో పంటితో కొరికి మింగునది జలుబుజ్వరం వాయువు వాతజ్వరము హరించును, ఇచ్ఛాపథ్యం వాతవస్తువులు జలుబు పదార్థములు కూడదు.

మహాజ్వరాంకుశము

శుద్ధిజేసిన శంఖపాషాణము రెండు పలాలుకల్వమందుంచి కాకర రసముతో నాలుగు జాములు మర్దించి చిట్టీకూర రసముతొ నాలుగు జాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలో వుంచి పై నప్రమిద మూసి సీలమన్ను జేసి రెండు పిడకలతొ పుటముబెట్టి యెత్తుకొని కల్వములొ వుంచి శొంఠి పిప్పళ్ళు మిర్యాలు కషాయము బెట్టి యీ కషాయముతొ నాలుగు జాములు మర్దించి పెసర గింజ ప్రమాణము మాత్రలు జేసి జీలకఱ్ఱ చూర్నములో ఒక మాత్ర పొడిజేసి కలిపి తేనె బొట్టు విడిచి పుచ్చుకొనేది. ఈ ప్రకారము మూడుపూటలు మూడు మాత్రలు పుచ్చుకొంటే సకల జ్వరములు నివర్తించును, పులుసు కూడదు, పాలుఅన్నము గోధుమగంజి వంగపిందెలు కందిపచ్చడి మునగపిందెలు పుచ్చుకొనేది మరిన్ని సుగంధపాల వేళ్ళు కషాయము బెట్టి యిందులో ఒక మాత్ర పుచ్చుకొనేది వాతజ్వరానికి చావిలాకు రసములో పుచ్చుకొనేది. పిత్త జ్వరానికి శొంఠికషాయములో పుచ్చుకొనేది శ్లేష్మజ్వరాలకు త్రికటుక అల్లపురసములో యిచ్చేదితాప జ్వరానికి దనియాల కషాయములో యిచ్చేది గ్రహణిభేదులకు పెరుగులో యిచ్చేది జ్వరనొప్పులకు గుంటగలగర రసములో యిచ్చేది కలికము వేసేది భేదులకు కిట్టిగడ్డల రసములో యిచ్చేది అండవాత జ్వరానికి గచ్ఛాకురసములో యిచ్చేది వాయువులకు చక్కెరలో యిచ్చేది భోగానికి సాంబ్రాణి ఆకురసములో యిచ్చేది జన్నికి వుమ్మెత్త

రసములో యిచ్చేది దీపనానికి వేడినీరులో పుచ్చుకొనేది. మూల వాయువుకు ముల్లంగి రసములో ఇచ్చేది. వాపులకువనకరుకు నీళ్ళలో యిచ్చేది, పురుగుకాటుకు నిమ్మపండ్ల రసములొ యిచ్చేది, సకల కాటులకు గోమయ వేపనూనె నెమలిరెక్కకరుకు వీటిలో పై మాత్ర చాది కాటుకపట్టించేది. సకల విషములు హరించును, అల్ల పురసముతో కలికము జేసి చూచితే పాతాళాంజనము పారును, మంచినూనెలో మాత్రచాది కంటికి కలికంవేస్తే పిచాచి వెళ్ళును, మూలానికి ఆసనములో చరిమేది, బిడ్డలు కలుగడమునకు మఱ్ఱి విత్తుల చూర్నములో గాని కషాయములోగాని యిచ్చేది, పాము విషమునకు వేపనూనెలో చాది కాటునకు రాచేది, తేలుకాటుకు రాచినిప్పు సెగ చూపించేది. యఱ్ఱజలగకు నిమ్మపండ్ల రసములో యిచ్చునది. యివ్విధమైన అనుపానములన్నియు తెలుసుకొని యిచ్చితే దేవునికృపవలన సుగుణమగును.

జన్నంపకుశము

నాభి 1 పలం యింగిలీకము 2 పలం సన్నపిప్పళ్ళు 1 పలంయివి మూడున్ను నిమ్మపులుసుతో నాలుగు జాములు మర్దనజేసి ముల్లంగి విత్తులు ప్రమాణము మాత్రలు జేసి నీడయందు యెండించి అల్లపు రసమున ఒక మాత్ర చాది యిస్తే జన్నివాతము దోషము జ్వరములు హరించును. మూడు పూటలు గాని ఆరు పూటలు గాని రోగ బలము జూచుకొని ప్రయోగించవలెను, పైన జెప్పిన పథ్యం బెట్టవలెను.

మృతసంజీవినీరసము

శుద్ధిజేసిన పాదరసం నెల్లికాయగంధకం నాభియివిమూడును సమభాగములు ఈమూడింటికి సమము ఉమ్మెత్త విత్తనములు ఈ నాలుగు సమము త్రికటుకములు ఇవి అన్ని నిమ్మపండ్లరసముతొ

రెండుదినములు మర్దించి అల్లపురసంబున పుచ్చుకొంటే వరుస జ్వరం చలిజ్వరము శీతపైత్యజ్వరము అస్థిజ్వరము దోషజ్వరములు తీరును, మిరియాలకషాయములో పుచ్చుకొనవచ్చును. లేక తేనెలో పుచ్చుకొనవచ్చును.

పులుసు లేక ముడికందులచారు తియ్యగా కొయ్యతోటకూర వంగపిందెలు గోధుమరొట్టె గోధుమనూకలగంజి వేనీళ్ళయన్నము యివి యనుకూలము పులుసుకూడదు పొగాకుకూడదు మూడు మాత్రలు మూడుపూటలు యిచ్చేది, లేదా అల్లపురసము నందు మూడుదినములు ఆరుపూటలు యిచ్చేది.

జ్వరములకు వాయువులకు మహేంద్రరసము

పాదరసం శుద్ధిచేసినది 1 పలం, శుద్ధిచేసిన నెల్లికాయ గంధకం 1 పలం, శుద్ధిచేసిన నాభి 1 పలం, వేలిగారం 1 పలం శుద్ధి జేసిన తాళకం 1 పలం, తామ్రభస్మం 1 పలం, శుద్ధిజేసిన నేపాళము 1 పలం, శొంఠి 1 పలం, పిప్పళ్ళు 1 పలం, మిరియాలు 1 పలం కరక్కాయ 1 పలం, నెల్లికాయ 1 పలం, తానికాయ 1 పలం, యీ దినుసులన్నియు కల్వమందుంచి గుంటగలగరాకు రసముతో నాలుగు జాములు మర్దించి తర్వాత అల్లపురసముతో ఒక జాము మర్దించి మిర్యాల ప్రమాణము కందిగింజ ప్రమాణము మాత్రలు జేసి నీడను యెండబెట్టి ఒకమాత్ర తేనెలో పుచ్చుకొంటే జ్వరములు హరించును.

విష్ణుక్రాంత నెలవేము చేదుపొట్ల చిత్రమూలము తిప్పతీగ వాకుడు వేళ్ళు భారంగి శొంఠి మిర్యాలు నేలతాటిగడ్డలు సీమదురధ గొంటివిత్తులు గసగసాలు నల్లతుమ్మవిత్తులు సన్నలవంగపట్ట అభినయివి అన్నిసమయెత్తు తూచుకొని చూర్ణముజేసి యీ చూర్ణమునకు సమము చీనాకలకండపొడి కలుపుకొని పూటకు

అరతులము చూర్ణము యెత్తుకొని రజితభూపతి పాతికె గురిగింజ యెత్తుకలుపు కొని పుచ్చుకొనేది, వెంటనే ఆళాకు ఆవుపాలు పుచ్చుకునేది, ధాతు వృద్ధి గలుగును, రక్తపుష్టియౌను.

కర్పూరాది మాత్రలు

కర్పూరము 1-వరా, ఏలకులు 1-వరా, జాజికాయ 1-వరా లవంగము 1-వరా మిరియాలు 1-వరా యీదినుసులన్నియు చక్కగాపొడిజేసుకొని తేనెవిడిచి నూరి యిరువైయొక మాత్రలుచేసి వొకమాత్రనుదవడయందణచి పెట్టుకొనియున్న యెడల శ్లేష్మము క్షయం తీరును, వ్యాధియెఱిగి పథ్యముంచవలెను.

శంకారిమాత్రలు

శంకు కట్టునీరైనది 1-పలం, మలాకా చందనము 1-పలం ఈ రెండుదినుసులను కల్వమంధుంచి యేటినీరు వడచి మైనము లాగుననూరి సెనగ ప్రమాణము మాత్రలుచేసి నీడయం దారబెట్టి సీసాయందు బద్రపరచవలెను.

అనుపానము

ఈ మాత్రవొకటియెత్తి వొకచిటిక చక్కెర లేక కలకండవాటితో జీలకఱ్ఱజేర్చి యియ్యవలెను, ఈలాగున యిరువైదినములు యియ్య వలెను.

తీరువ్యాధులు

మేహము తెలుపురక్త తెలుపు నీరుమంట నీరుకట్టు మొదలైన వ్యాధులును తీరును, వ్యాధియెఱిగి పథ్యము. చెప్పవలెను.

జ్వరములకు గోరోజన మాత్రలు

సూదులంటే స్కాంతము 1-పలం తాంద్రకాయతోలు 1-పలం, ఉసిరిక కాయతోలు 1-పలం కుమ్మపూవు 1-పలం గోరోజనము 1-పలం గోష్టము 1-పలం మనోశిల పరకపం చిత్రమూలమువేరు

1-పలం, పూరముపరకపలం, యీమందులన్నియు కల్వ మందుంచి చక్కగా పొడిగొట్టి మొదట గళి జరు రసమువిడిచి 11 దినంబులు నూరి, పిమ్మట కుప్పింటాకు రసమువలన రెండుదినంబులు నూరి పెసరగింజ ప్రమాణము మాత్రలు చేసి భద్రపరచవలెను.

అనుపానము

మాందకషాయము తేనె చన్నుపాలు వీటియందు ఒక మాత్ర పెట్టి యియ్యగా జన్ని మొదలైన మాంద దోషంబులును శీతలమును తీరును. వ్యాధి తెలుసుకొని పథ్యముంచవలెను. ఇవి అనుభవమైన ఔషధము తప్పక వాడవచ్చును.

లవంగాదిమాత్రలు

లవంగము రెండున్నరపలం, పూరము 1-వరా నేర్వాళము 1-పలం యీ సరుకులంతయు శుద్ధి ప్రకారము శుద్ధిబరచి అటుపిమ్మట ఈ సరకులను కల్వమందుంచి చక్కగా పొడిచేసి కాగిననీళ్ళు విడిచి మైనములాగు నూరి మిరియా ప్రమాణము మాత్రలు చేసి పెట్టుకొనవలెను.

అనుపానము

యీ మాత్ర 1-2 యెత్తి తేనె చన్నుపాలు వీటియందు యియ్యగానే జ్వరము మాంద్యము వాయువు శీతలము యివిహతమై పోవును, యిచ్చాపథ్యము.

పూరమాత్రలు

పూరము 1-పలం పిప్పళ్ళు 1-పలం, శొంఠి 1-పలం మిరియాలు 1-పలం పైచెప్పిన పూరమును ఆకుజెముడుపాలు అరపడి కొనివచ్చి చురుకు యిచ్చి యటుపిమ్మట నీళ్ళువిడచి నూరిమిరియాలు ప్రమాణము మాత్ర జేసి పెట్టుకొనవలెను.

అనుపానము

ఈ మాత్ర 1-2 తేనె, చనుపాలు వీటిని కలిపి యియ్యగా మేహవాయువు తీరును, బిడ్డలకును యియ్యవచ్చును, వాయువు పదార్థములు త్రోయుము, అనుభవమైనది.

ఇందుప్పుమాత్రలు

శొంఠి 1-పలం, ఓమము 1-పలం, యిందుప్పు 1-పలం కూటి వుప్పు 1-పలం, యివి యంతయు కల్వమందుంచి చక్కగా పొడిజేసి అల్లపురసమువలన రెండుజాములు నూరి పిమ్మట నిమ్మపండ్లరసము వలన రెండుజాములు సెనిగ ప్రమాణము మాత్రలు చేసి పెట్టుకొనవలెను.

అనుపానము

యీ మాత్రలు వైద్యుల యొక్క చమత్కారము వలన తగుబాటి అనుపానములచే వాడినయెడల ఉష్ణభేది అజీర్ణము వాంతి బేదియివి యన్నియు తీరును, ఇచ్చాపథ్యము.

కస్తూరి మాత్రలు

కస్తూరి 2-వరా గోరోజనము 1-వరా లవంగాలు 1-వరా ఏలకులు 1-వరా కుంకుమపువ్వు 1-వరా పచ్చకర్పూరం 1-వరా తోకమిరియాలు 1-వరా కర్పూరము 1-వరా జాజికాయ 1-వరా మిరియాలు 1-వరా జాపత్రి 1-వరా పిప్పళ్ళు 1-వరా లవంగాలు 1-పలము గొనివచ్చి తవ్వ నీళ్ళుపోసి యెనిమిదింట నొకభాగముగా దించి ఈ కషాయమునందు పై చెప్పిన సరకులన్నియుకల్వమందు నుంచి ఈ కషాయముతో నూరి మైనము పదనుగా మర్ధించి పెసర గింజప్రమాణము మాత్రలు చేసి భద్రపరచవలెను.

వేఱు విధము

కస్తూరి ముక్కాల తులము, పచ్చకర్పూరము 1-తులము

జాజికాయ కాలుపలం, చలువమిరియాలు కాలుపలం, లవంగాలు కాలుపలం, గోరోజనము కాలుతులము, కుంకుమపూవు కాలుపలం జాపత్రి కాలుపలం, మరాటిమొగ్గ కాలుపలం రసకర్పూరము కాలు పలం, యింగిలీకము అరవరాయెత్తు ఏలకలు 1-పలం రస సింధూరము కాలవరాయెత్తు మిరియాలు 1 పలము ఈ వస్తువు లన్నియు కల్వమందుంచి చక్కగా పొడిజేసుకొని యటుపిమ్మట చన్నుపాలు విడచి మూడుజాములు నూరి మరియును సుగంధపాలు వేళ్ళు మోదుగవేళ్ళు యీ రెండును యొక చట్టియందుంచి ఒక పడిజలము బోసి పరకపడి జలమువరకు నుండనిచ్చి రెండు జాములు నూరి పెసరగింజ ప్రమాణం మాత్రలు చేసి యెత్తి ఈ కషాయం నీడయం దెండబెట్టి యెత్తి ఈ కషాయం నీడయం దెండబెట్టి యెత్తిభద్రపరచవలెను.

అనుపానము

చన్నుపాలు కమ్మేరాకుల రసము తమలపాకునందు బెట్టి మడచి తినగా జ్వరములు జన్నిదోషములుయిటువంటి జాడ్యంబు లెల్లమానును, ఈ యౌషధములు పెద్దవారికిని బాలురకును యియ్యవచ్చును, ఇచ్ఛాపథ్యముగా నుండవలెను.

అనుపానము

చనుపాలునందు ఈ మాత్రను ఒకటి రెండు యివ్వగా సకల జ్వరములు జ్వరదోషములు జలుబును తీరును, ఇచ్ఛాపథ్యము.

వాంతిబేది మాత్రలు

గాడిదగడపాకు తీసుకవచ్చి మైనమువలె నూరి చింతగింజంత మాత్రలు జేసి పెట్టుకొనవలెను.

అనుపానము

ఈ మాత్రయందు ఒకటి యెత్తి నోటియందు వేసి నీళ్ళు త్రాగించగా ఒకసారి వాంతిగలిగి ఆవాంతి కట్టిపోవును. రెండవ

జామున ఒక మాత్రయిదే ప్రకారము యివ్వగానే ఒకసారి బేదిగలిగి నిలచి బోవును, నీరు జాస్తిబోవును, మూడవ మాత్ర యివ్వగానే దేహము సౌఖ్యంబగును.

సకలమైన వ్యాధులకు పుచ్చకాయ మాత్రలు

మిరియాలు 1-తులం రసకర్పూరం 2-తులాలు తుమ్మబంక 2-తలం నేలగులిమిడి 2-తులం పిప్పళ్ళు 20-తులం లవంగాలు 2-తులం సాంబ్రాణి 2-తులం ముక్రగుంటవిత్తులు 2-తులం నేపాళము 1-తులం సరిక్కివిత్తనాలు 1-తులం ఈదినుసులంతయు కల్వమందుంచి చక్కగా పొడిచేసి నూటయాభై యేటిపుచ్చకాయలు రసము విడిచి చక్కగా మైనములాగు నూరి పెసరగింజ ప్రమాణము మాత్రలు చేసి నీడయందు ఆరబెట్టి వ్యాధినిజూచి మనిషిదృఢమును వయస్సును వ్యాధి లక్షణము నెరింగి నొకమాత్ర రెండుమాత్రలు మూడు మాత్రలు అరమాత్ర యియ్యగా బేదిచక్కగా అవును.

వీనివలన తీరేవ్యాధులు

పార్శ్వవాయువు సకలమైన మేహరోగాలు మేహజ్వరముకీలు కట్టువాయువులు వరుసజ్వరాలు పొక్కుకొరుకు తెలుపు యిటు వంటి సకలమైన వ్యాధులు తీరును గుల్మము పక్కశూల బిడ్డలకు మాంద్యము మొదలగు వ్యాధులును తీరును.

వీటికి పథ్యము

మాంసము పులుసు చెలిదివస్తువులు కూడదు ఈ భాగమును నమ్మి చేయవచ్చును, నమ్మికయైన భాగము.

జ్వరమాత్రలు

శుద్ధిచేసిన రసకర్పూరము 1-పలం, నేలగుమ్మిడి ఆకు ½-పలం ఈ రెండు దినుసులును కల్వమందుంచి చక్కగా పొడి చేసుకొనియటు పిమ్మట బ్రహ్మదండి ఆకురసము విడిచి

మైనమువలె నూరి గురిగింజ ప్రమాణము మాత్రలు చేసి నీడలో యెండబెట్టి భద్రముగా పెట్టుకొనవలెను.

అనుపానము

ఈ మాత్ర ఒకటి రెండు యెత్తి వైద్యుల ప్రభావము వలన తగుబాటి అనుపానము చేర్చి యియ్యగా మేహపొడల రణములు, వాయువులు, జ్వరములు తీరును, ఇచ్ఛాపథ్యముగా నుండవలెను.

ఏటిపుచ్చకాయ మాత్రలు

మూసాంబ్రాణి 1-పలం ముక్కల కాండవిత్తనాలు అరపలం తుమ్మబంక అరపలం యేటిపుచ్చకాయ కొని తెచ్చిపై పెంకు చివ్వి వేసి విత్తనాలును త్రోసి బిళ్ళలుగా గోసి యెండబెట్టిన వరుగుల పలములు రెండును పైజెప్పిన దినుసులును యొకటిగా చేర్చి యినుపరోటియందు దంచి వస్త్రకాయము చేసి యటు పిమ్మట కల్వమందుంచి తేనె విడిచి మైనమువలె నూరి శనగగింజ ప్రమాణము మాత్రలు చేసిభద్రపరచవలెను.

అనుపానము

ఈ మందు రెండు మాత్రలు యెత్తి రాత్రిభోజనము అయిన తర్వాత నిద్రించు సమయంబున యీ మాత్ర నోటిలో వేసికొని కొంచెము తేనె లేక మంచినీళ్ళు త్రాగి నిద్రించిన పిమ్మట ఉదయము నాలుగు గంటలకు చక్కగా బేది యగును, జ్వరము వున్న యెడల నెయ్యి చేర్చగూడదు.

తీరు వ్యాధులు

కీళ్ళవాయువు, అళ్లుమాంద్యము, మాంద్యవాయువు, అయిదు ఎనిమిది దినములు వంతుజ్వరము, ఉబ్బసము యివి యన్ని యతీరును, అనుభవమైనది.

తీరనివాయువులకు మాత్రలు

రసకర్పూరము 1-పలమును గుడ్డయందు మూటకట్టుకొని నడితరముగా పచ్చివెదురు కొనివచ్చిపైగా నుండునట్టి బెరడు చివ్వుకొని నొక కాగునందు సగము నీళ్లుబోసి యీ మూట తులాయంత్రముగా గట్టిపైన పెంకు మూసి మట్టి చీలచేసి రెండు జాములు మంట వేసి ఆరిన తర్వాత మూటయెత్తి మొగలిపూవు లేక తమలపాకుల రసము విడిచి నూరి ఆవగింజంత ప్రమాణము మాత్రలు చేసి పెట్టుకొనవలెను.

అనుపానము

వైద్యులు వ్యాధిని చూచి ఒకటి రెండు యియ్యగా అన్ని వాయువులును తీరును, నెయ్యి మాంసపు అన్నము మొదలగు గట్టి పదార్థములు తినవలెను.

మాంద్యములకు మాత్రలు

శరపాకు 1-పలం వాయులవంగాలు కాలుపలం కురాసాని వోమం కాలుపలం నల్లజీలకర కాలుపలం సన్నరాష్ట్రకము కాలు పలం బారంగి కాలుపలం విషబొద్ది కాలుపలం వోమం కాలుపలం గబ్బుకొమ్ము కాలుపలం శుద్ధి చేసిన రసకర్పూరం కాలుపలం శుద్ధిచేసిన ఇంగిలీకము కాలుపలం గోరోజనము కాలుపలం కుంకుమపూవు కాలుపలం కస్తూరి కాలుపలం ఇవి యన్నియు చేర్చి కల్వమందుంచి కమ్మేరాకు రసంబున రెండు జాములను, గాడిదపాలు నందు ఒక జామును మైనమువలె నూరి పెసరగింజ ప్రమాణము మాత్రలు చేసి నీడను యెండబెట్టి భద్రపరచవలెను.

అనుపానము

బిడ్డలకు స్నానము చేయించిన తర్వాత నొక మాత్రను ఎత్తి చన్నుపాలునందు చాది ఇవ్వగా మాంద్యములు తీరును, చారు అన్నము తినవలెను, స్త్రీ పురుషుల సాంగత్యములు చేయరాదు.

సుదర్శన రసము

పాదరసము నెల్లికాయగంధకము రక్తమనశిల నాభి యింగ్లీకము అభ్రకభస్మము తాళకము హేమాక్షికము ఇది ,దినుసుకు ఒక్కొక్కటి కాలుపలము కల్వమందుంచి పులిచింతాకు రసముతో వకదినము మర్దించి జంబీరఫల రసమున నొకదినము మర్దించి వావిలాకు రసమున నాలుగు జాములు గుంటగలగర రసమున నాలుగు జాములు మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదెలో వుంచి పైన ప్రమిదె మూసి శీలమన్ను జేసి యెండించి అరగజము పుటము వేసి సాంగశీతలమైన తర్వాత యెత్తుకొని కల్వమందుంచి చిత్రమూల కషాయముతో రెండు దినములు మర్దించి ఉద్దుల ప్రమాణము మాత్రలు జేసి నీడను యెండించి ఇంగువ శొంఠి పిప్పళ్ళు మిరియాలు కర్పూరము యివి పొడిజేసి యీ చూర్ణములో ఒక మాత్ర కలిపి తేనె పదిచుక్కలు విడిచి పుచ్చుకొనునది.

ఇందుకు తీరేవ్యాధులు

జన్నిదోషము వాతరోగము వాతమూర్ఛలు చేతులు కాళ్ళు పట్లు శ్వాసలు కాసలు ఉబ్బసరోగము మందారకాసము రక్తక్షయ వాత క్షయ కఫక్షయ మొదలగు క్షయరోగములు జ్వరములు శూల నొప్పులు పక్షవాయువులు కంఠవాయువులుడమర వాయువు శిరోవాపు మొదలైనవి హరించును.

ఇందుకు పథ్యము

ఆవుపాలు అన్నము మఱి యేమియు కూడదు.

బిడ్డలు లేనివారికి నూనె

ఆముదము 1-వీశె అత్తికల్లు 2-పళ్ళు యీతపావునీళ్లు 2-పళ్ళు ఆవుపాలు 2-పళ్ళు ఎలనీరుకాయనీళ్ళు 2-పళ్ళు, ఆరు నెలల పుల్లనీళ్ళు 2-పళ్ళు.

నేలతులసి 3-పలం కృష్ణతులసి 3-పలం బొక్కిసాకు 3-పలం కాంచాకు 3-పలం నేలగులిమిడి ఆకు 3-పలం బుడ్డకాక రాకు 3-పలం గంగిరేణిపూవు 3-పలం భూతులసి 3-పలంపల్లారాకు 3-పలం పెద్ద చెప్పుతట్టాకు 3-పలం, నేలగుమ్మిడి ఆకు 3-పలం కర్పూరవళ్ళి 3-పలములు.

అంగటిసరకులు

మిరియాలు 3-వరా పచ్చిపరంగిచెక్క 3-వరా సొంటి 3-వరాజాపత్రి 3-వరా కుంకుమపూవు 3-వరా కస్తూరి 3-వరా ఇంగిలీకము 3-వరా గసగసాలు 3-వరా ఏలకులు 3-వరా జాజికాయ 3-వరా మాసికాయ 3-వరా గోరోజనము 3-వరా రసకర్పూరము 3-వరా.

పండ్లదినుసులు

చీనిపండ్లు 2 పచ్చద్రాక్షపండ్లు 2 పలాలు యెర్ర అరటిపండు దానిమ్మపండ్లు 2 పచ్చఖర్జూర కాయలు 3.

వనమూలిక లన్నియు బాగా యెండనిచ్చ రోటదంచి పొడి చేసుకొని (ఇవి పదనొకండు దినములు యెండ నుంచిన తర్వాత పొడియగును) మిగతయంగటి వస్తువులను యెండబెట్టి పొడిగొట్టి వస్త్రగాలితము జేసిపెట్టుకొనవలెను. వీటిలో గోరోజనము కస్తూరి రస కర్పూరము, ఇంగిలీకము తప్ప మిగతదినుసులకు వస్త్రగాళతము జేయవలెను పైఆముదమును యొక పెద్దచట్టియందు బోసి వాటిలో మొదట చెప్పిన వన్నియు కలిపి పొయ్యిమీదబెట్టి నూనెకాచి పదనుగా దించిన తర్వాత ఈ చూర్ణములన్నియు వేసి రెండు మూడు పొంగులు రానించి బాగా ఆరినతర్వాత గోరోజనము కస్తూరి రసకర్పూరము ఇంగిలీకము, ఈ నాలుగు దినుసులను పొడిజేసి ఆనూనె యందు వేసి బాగా కలియబెట్టి యెత్తిపెట్టుకొన వలెను.

అనుపానము

చిన్నగరిటె ప్రమాణము పుచ్చుకొనవలెను. అయితే సతి పురుషులు యిద్దరును త్రాగవలెను. ఇచ్ఛాపథ్యము 20-30-40 రోజులు ఇయ్యగా సకల వ్యాధులును తీరి గర్భము ధరించును. అనుభవమైన భాగము.

మాంద్యపునూనె

బొంతజెముడుపాలు అరపడి తెచ్చి పొయ్యిమీదబెట్టి కాగు సమయంబున వడ్ల గింజలు పదునైదు నిమ్మకాయల రసము జిలకఱ్ఱ ఒక పలము వుల్లిగడ్డలరసము 5 పలములు యెనపపేడపాలు రెండు పలములు వీటియందు వేసి కాచి వడియగట్టుకొంటే ఈ పాలునకు యిరుపు.

ఆముదము 1-పడి, కురాసానివోమము 1-పలం, కటుక రోహిణి 1-పలం, గబ్బుకొమ్ము 1-పలం, వోమము 1-పలం విషబొద్ది 1-పలం గసగసాలు 1-పలం వాయులవంగాలు 1-పలం నల్లజీలకఱ్ఱ 1-పలం సన్న రాష్టకము 1 పలం బారంగి 1-పలం మిరియాలు 2-పలాలు యీ అంగడిసరకు లన్నియుగొట్టి వస్త్ర గాయం జేసుకొనిపై పాలుతో ఆముదము జేర్చి పొయ్యిమీదబెట్టి కాగుసమయంబున యీ చూర్ణమును వేసి కలిపి పెట్టుకొనవలెను.

అనుపానము

దమ్మిడిప్రమాణము యియ్యగా సకలమైన మాంద్యములు తీరును, బేది అధికమయితే యివ్వగా బేదినిలుచును. ఇదిగాక బొడ్డు నందు నామము పూయవలెను, చారు అన్నముతినవలెను, యివియే పథ్యము.

మాంద్య శాంతి ఆముదము

తులసివేరు 1-పలం, విష్ణుక్రాంతివేరు 1-పలం పేరా ముట్టివేరు 1-పలం పల్లేరు వేరు 1-పలం తెల్లజిల్లెడువేరు 1-పలం

గుంట గల్జెరు వేరు 1-పలం చిట్టా బుట్టివేరు 1-పలం ఆరుదొండ వేరు 1-పలం దుష్టు పాకు వేరు 1-పలం తెల్లగల్జెరు వేరు 1-పలం ఆముదము అరపడి ఈ వేరు దినుసు లంతయు పొడిగొట్టి ఆముదములోవేసి నలువదిరోజులు యెండపుఠముబెట్టి యెత్తి పెట్టుకొనవలెను.

అనుపానము

ఈ ఆముదము మాంద్యనూనెకు ముందుదినంబుబోసి మరు సటి దినమున యీచముతు రెండు వేళ్ళతో యెత్తి నాలుకయందు చరుమగా యిట్లు రెండుమూడు దినములు యివ్వగా మాంద్యము యావత్తును తీరును, చారుఅన్నము తినవలెను, ఇవియే పథ్యము.

పుచ్చకాయనూనె

పుచ్చకాయలు ఇరువదిదంచి గుడ్డలో వేసిపిండినరసము 1-పడి చిట్టాముదము అరపడి పిప్పళ్ళు 1 వరా లవంగాలు 1-వరా శొంఠి 1-వరా మిరియాలు 1-వరా దినుసు లంతయు చూర్ణముగా చేసుకొని ఆముదమును పైరసమును గ్రాగిన తర్వాత యీ-చూర్ణము కలిపి పదనుగా దించుకొనవలయును.

అనుపానము

ఒకవరాయెత్తు యియ్యగా వాయువులు వాతనొప్పులుశూలలు శూలనొప్పులు, పొడలు పొక్కు చరుకు యివి తీరును, జాస్తిబేది అయితే మజ్జిగయన్నము తినగా బేది నిలచును మూడు దినములకు ఒక్కొక్కపూట యివ్వవలెను, కందిపప్పుమాంసము పులుసు లేదు వ్యాధి బలముగా నుండిన వేడినీళ్ళ అన్నము తినవలెను.

మరియొక విధము

పుచ్చకాయ రసము 1 పడి ఆవుపాలు 1 పడి నల్ల గుగ్గిలము 1 పలం సన్ని రాష్టం 1 పలం తెల్లవెంపలివేరు 1 పలంఆరు

దొండాకు 1 పలం యెఱ్ఱయెడనీరు 1 పడి చిట్టాముదము 1 పడి దుంపరాష్టము 1 పలం విషబొద్ది 1 పలం ముండ్ల ముష్టివేరు 1 పలంపై దినుసులన్నియు ఒకటిగా చేర్చి పొయ్యిమీదబెట్టి పదునుగా క్రాగు సమయమున కొదువ సరకులను గొట్టి వేయవలెను.

అనుపానము

చిన్నగరిటె ప్రమాణము త్రాగవలెను కొరకు తెలుపు సురుకుకు అరపులును చేర్చవలెను.

జీడిగింజల నూనె

జీడిగింజలు వీసె ఒకటి తీసుక వచ్చి ముక్కలుగ వేసి యొక కుండయందు బోసి గుంటతైలము దించుకొని యీ తైలమును యినుప బాణలిలో బోసి ముదిరిన వుడుమును దెచ్చి దానితోలు పేగులు యెత్తి వేసి నోటియందుంచి బాగా దంచి యెముకలు యెత్తి వేసి మైనమువలె నూరి పొన్న కాయ ప్రమాణం వుంటలు జేసి బాణలిలో యుండు తైలమున వేసి వడలు కాల్చి నట్లు యీ వుంటలను కాల్చి యెత్తుకొని యీ వుంటలో ఒకటి యెద్దులకై ననుగుఱ్ఱముల కైనను యివ్వగా వ్యాధులు తీరును.

మగతనము లేనివానికి చింతగింజ ప్రమాణము ఈ వుంటను యెత్తి నెయ్యి రెండు గరిటెలు వేసి కాచి అయిదు దినములు యివ్వగా, మగతనము గలుగును, పులుసు వాడరాదు.

ఇదియునుం గాక, పైవుంటలు కాల్చిన నూనె ఒకపడి నూనె వుంటె తాళకము ఒకపలము తెచ్చి పొడిచేసికొని ఆ నూనె యందు వేసి కళకళయని కాచి దించుకొని ఒక దుత్తయందైనను లేకచట్టి లోనైనను బోసి పెట్టుకొని ఆరునెలలు గాలియందు బెట్టి నీడలోనె రాళ్ళవలె యెండిన తర్వాత యెత్తిపెట్టుకొని ఈ మందుయొక గురిగింజ రెండు గురిగింజల ప్రమాణము యెత్తికొంచెము నెయ్యి

విడిచికాచినను రెండును కలిసిపోవును, ఆ నెయ్యి భుజింపగా మోపులు యెత్తి రొమ్ము పట్టుకున్న వారికిని దెబ్బలు తగిలిన వారికిని యియ్యగా తీరును.

రాచకురుపునకునూనె

మగతొండలు రెండు పట్టుకొంవచ్చి తోలునిగ్రేగులు గుండె కాయ యెత్తివేసి అటుపిమ్మట రసకర్పూరము 2-పలములు నల్ల కాంచు 2-పలములు తుంగగడ్డలు 2-పలములు, ఈ మూడు సరకులను పొడిగొట్టుకొని యినుపచట్టి పొయ్యిమీదబెట్టి యీ అంగడి సరకులను పదనుగా వేయించి మంచినూనె అరపడి ఆచట్టిలో బోసి కళపళ యని కాగేటప్పుడు, పైకనుపఱచిన తొండలను నూనె యందువేసి బాగా వేగిన తర్వాత తొండలను యెత్తి పారవేసి ఈ నూనెను యొక దుత్తలో వంచిపెట్టు కొనవలెను, రాచకురుపుకును ఆసనంబున లేచునట్టి కురుపునకును. ఒక కందిపప్పు లేక రెండు కందిపప్పుల ప్రమాణము కడుపునకు యిచ్చి యొక పేలిక తడిపి రణముమీద వేయగా ఆరిపోవును. చింతపండు వాడరాదు, యిచ్చాపథ్యము.

విరేచననూనె

కుప్పంటి వేరు 1-పలం నల్లకాంచు వేరు 1-పలం సిరివేరు 1-పలం చిట్టాముదము అరపడి, ఈ అంగడి సరకు లంతయు గొట్టి ఆముదము బోసి పదనుగా కాచి దించుకొని ఒకరూపాయ యెత్తు యివ్వగా బేది యవును. అధికముగా బేది అయితే వేడినీళ్ళువలన కాళ్ళు కడిగితే బేది నిలుచును.

విరేచన ఆముదము

ఆముదము 1-పడి శుద్ధిచేసిన నేపాళములు 5-పలములు ఈ వాళంబును మెత్తగా నూరి యెత్తి ముదిరిన టెంకాయ యొకటి

తురుముకొని ఈ రెండును ఆముదమున గలిపి మెంతులు ఒక పలంరాయి లేక యేర్పరచుకొని ఆముదంబున వేసి పొయ్యిమీద బెట్టి కాచవలసినది, అట్టి సమయంబున గరిటెతో కలుపుచు రాగా మెంతులు ఎఱ్ఱబారి వేగుపదమును చూచి దించి వడియగట్టుకొని బాలురకు పెద్దవార్లకు కాలణాయెత్తుబిడ్డలకు దమ్మిడియెత్తుయియ్యగా బిడ్డలకు కడుపు వుబ్బడము పక్కలు యెగరవేయడం నాలుక తెల్లగా నుండడము మొదలగు మాంద్యములకును నోటిరణమునకును గర్భవాయువులకును మూలమాంద్యమునకు బిడ్డలమాంద్య దగ్గుల కును యియ్యవచ్చును. సన్న రాష్టకషాయంబు యివ్వవలెను. ఇదిగాక విషబొద్ది వస ఈ రెండున్ను బూడిద చేసికొని మడ్డియాకు లేక గుంట గలగరాకు సమూలము కషాయంబు బెట్టి యీ యాకు ఎఱ్ఱగా వుడుకుసమయమున నల్లజీలకర సన్నరాష్ట బాగా ధంచి వేసి కాచి దించుకొని ఈ కషాయంబులో కస్తూరిమాత్ర యొకటి బెట్టి యియ్యగా జ్వరము నిలుచును. వ్యాధి యెరిగి పథ్యము బెట్టవలెను.

తెల్లఆముదము

ఆముదము ఒకపడి వల్లారిఆకురసము కాలుపడి గుంటగలి జేరాకు రసము కాలుపడి. సాంబ్రాణి ఆకురసము కాలుపడి తెల్లబాడిస ఆకురసము కాలుపడి ఎడనీరు 1/4 పడి ఇవియంతయు మూడుదినములు యెండపుటము బెట్టవలెను. అటు తర్వాత జీడి గింజలు ఎనిమిది యెత్తి బాగా యెండబెట్టి ఆముదము కాచే టప్పుడు తునుకలు చేసి వేసి కాచేది తెల్లవుల్లి గడ్డలు రెండు పలములు కొని పచ్చి సన్నగా తరిగి ఆముదములో వేసి గరిటెతో కలుపుచు రాగా వుల్లిగడ్డలు యెఱ్ఱగా వేగు పక్వంబు చూచి దించి వడికట్టుకొన వలెను. వరాయెత్తును లేక అరవరాయెత్తు ప్రమాణము

మనిషి దృఢము జూచి యివ్వవలెను ఈ మందు యిచ్చునప్పుడు గరిటెతో కలిపి యియ్యవలెను. మాంద్యము జ్వరము కొఱకు తెలుపు సురుకు పరంగిచెట్టలు మేహము మేహకురుపులు పెద్దవాండ్రకు అర్ధణాయెత్తు లగాయితుయియ్యవచ్చును. పులుసు, చల్దివస్తువులు కూడదు.

మాంద్యమునకు తెల్ల ఆముదము

మడ్డిచెట్టువేరుపట్ట 1-పలము చిట్టాముట్టివేరుపట్ట 1-పలం తెల్లగెరిగవేరు 1-పలము విషబొద్దివేరు 1-పలము తెల్లబాడిస వేరు పట్ట 1-పలము పేరాముట్టివేరు 1-పలము తెల్లతెగడవేరు 1-ఫలము ఇవి యంతయు యొకటిగాకలిపి దినమును యెండ పుటము బెట్టుచును రావలెను. దమ్మిడియెత్తు యియ్యగా మాంద్యము హరించును సకల మైన మాంద్యము తీరునుబిడ్డకన్న తల్లులు చల్ది చేర్చకూడదు.

టెంకాయ నూనె

ముదిరిన టెంకాయలు 12 రేవల్ చీని 8-పలం కరక్కాయ 1పలం శుద్ధిజేసిన నేపాళము 2-తులం శుద్ధిచేసిన ముదారుసింగి 1-తులం చోపుచిన్ని అనగా పరంగిచెక్క 3-పలం సొంటి 3-పలం సీమతం గేడూ ఆకు 1-తులం శుద్ధిచేసిన రసకర్పూరము 1-తులం పై టెంకాయను తురిమి దేసాలో రెండుపళ్ళుమంచి నీళ్ళుబోసి తురిమిన టెంకాయను యందులో వేసి దిగువ కనుపఱచిన దినుసు లన్నియు పొడిచేసిపై దేగాసాలో వేసి ఒక రాత్రి వుండనిచ్చి మరునాడుపొయ్యి మీద బెట్టి మంటవేయగా మూడు పొంగులు రాగానే అధికముగ మాడకుండ పదనుచూచి దించి చమురు వంచుకొని సీసాలో పెట్టుకొన వలయును, వ్యాధి గలవారలకు టెంకాయ పుల్లతో రెండు మూడు నాలుగు అయిదు బొట్లు

కూటినీళ్ళలో లేకటెంకాయ నీళ్ళలో నైనా వేసి యివ్వవలెను. భేది అవును, నిండా బేది అయితే వసనుదెచ్చి పచ్చిగా కాచ్చి కొట్టి కషాయముబెట్టి త్రాగినబేదికట్టును. ఆవుపాలు పోసికొని అన్నం తినగా బేది నిలుచును. ఇందుకు పధ్యము చారు అన్నము కందిపప్పు నెయ్యి మాంసము లేతమునగపిందెలు చిక్కుడు పిందెలు, వంకాయపిందెలు ఇవి చేర్చుకొనవలయును తీరువ్యాధులు కొఱకు పొక్కు మేహములు కీలువాయువులు, పుబ్బులు, మేహ జ్వరములు, పార్శ్వవాయువులు, వరుసజ్వరములు, నెలకు ఈనూనె యేడు దినముల వంతున మూడునెలలు యివ్వవలెను. ఇది గాక గొడ్లకు గుఱ్రాలకు యియ్యవచ్చును. యిచ్చేపక్వము లవంగపట్ట ఒక తులం బాగా నూరి నిమ్మకాయంత వుంట చేసి వుడుకు నీళ్ళలో సగము వుంటవేసి కలిపి పోసిన కడుపు నొప్పులు రొమ్ముపట్టు రొమ్ములు వితిగిన దానికి యిటువంటి జాడ్యములకు యివ్వవచ్చును.

బిడ్డలకుమాంద్య నూనె

చిట్టాముదము అరపడి కర్పూరవల్లి ఆకు 4-పలం మునగ చిగురు 3పలం గచ్చకాయయిగురు 3-పలం తెల్లగల్జెరాకు 8-పలం, అరటి మామిడి ఆకు 3-పలం వల్లారాకు 2-పలములు ఇవి యన్నియు పసరు పిండుకొని ఆముదములో కలిపి అటుపిమ్మట అత్తితట్టరసము 1-పడి, మట్టిపట్టరసము 1-పడి యిని యంతయు నూనెలో విడిచిన పిమ్మట జాజికాయ అరవరా జాపత్రి అరవరా మాసికాయ అరవరా కర్కాటక శృంగి అరవరా కోష్టము అరవరా అక్కలకట్ట అరవరా శుద్ధిజేసిన నేపాళము అరవరా ఈ దినును లంతయు బాగా నూరి పై నూనెయందు కలిపి యటుపిమ్మట తెల్ల గడ్డలు 1-పలం వుల్లిగడ్డలు 1-పలం యివి నూరి వేసి ముదర కుండా పదనుగా కాంచి వడి కట్టుకొని ఆ వుడుకుమీదనే

శుద్ధిచేసిన రసకర్పూరము 1-వరా కస్తూరి 1-వరా గోరోజనము 1-వరా కుంకుమ పూవు 1-వరా ఈ దినుసులు బాగా పొడిగొట్టి ఆ నూనె యందు కలిపి పెట్టుకొని యొక వేలు ఆముదము లేక దమ్మిడిఎత్తు రెండు దమ్మిడీలయెత్తు వ్యాధినిజూచి బిడ్డల ధృఢము జూచి వాడవలెను పత్యము కాల్చిన చింతపండు కాల్చినవుప్పు బిడ్డల తల్లులు భుజింపవలెను. పురుషపధ్యము జాగ్రత్త.

మేహనూనె

ఆముదము 1-పడి కలబందరసము 1-పడి నిమ్మకాయ పులుసు 1-పడి కరక్కాయవిత్తులు తీసినది 1 1/4 ఫలం ఇవి యంతయు బాగా నూరి నూనెయందు కలిపి పదనుగా కాచి దంచి, వడి కట్టుకొని పెట్టుకొనవలెను. ఒక గరిటె ప్రమాణముగా పదిరోజులు యిచ్చి వెను తరువాత యీ రీతిగా ఇవ్వవలెను.

తీరేవ్యాధులు

మేహవాయువు వూదుకామాలు తెలుపు కొఱకు మహోదరము పిత్తజ్వరము సూతక వాయువు శ్లేష్మజ్వరము వున్న యెడల సాయం కాలము అందసున్నము చిన్నరూకయెత్తు అనుపాన మెతిగి యియ్యగా తీరును, ఇచ్ఛాపధ్యము.

పాండవులు కామెర్లకు తైలము

నారదబ్బకాయలురసం కాలుశేరు నిమ్మపండ్ల రసం కాలు శేరు గొంతజముడు పాలు కాలుశేరు మునగాకురసం కాలుశేరు గొక్కినాకు రసం పావుశేరు హంసపాదిఆకురసం పావు శేరు గుంట గలగ రాకురసం పావుశేరు ఆముదం ముక్కాలు శేరు కాంతరాయి 1-పలం రాపొడి రెండుపలాలు ఈ రసములన్ని అముదములో పోసి గంతము రాపొడిని నిమ్మపులుసున మర్ధించి ఆముదములో కలిపి తర్వాత సన్నపిప్పళ్ళు యేలకులు జాజికాయ మిరియాలు

ఇవియన్నియు అరతులంచొప్పున చూర్ణముచేసి ఆముదములో కలిపి పాకముగా కాచి దించుకొని పూటకుదమ్మిడియెత్తు పుచ్చు కొనేది ఇందుకు పాండు శోభలు తీరును ఇచ్ఛాపథ్యము పులుసు వర్జించవలయును.

పునర్ణవాది తైలము

తెల్లగలిజేరు వేళ్లు చిత్రమూలము ఆముదము వేళ్ళు త్రిఫల ములు యెఱ్ఱమునగ వేళ్ళు క్రామగువేళ్లు తపసివేళ్లు తక్కిన వేళ్లు వావిలిళ్ళు కురువేరు ఇవి యన్నియు ప్రత్యేకము 100-పలములు జేర్చి 4ద్రోణముల నీళ్లుయందుంచి నాలుగోభాగము మిగులునట్లు కాంచి అందు పాలు ఆధకము నూనె 2-తూనికలువైచి పక్వముగ కాచి పిప్పళ్లు చిత్రమూలము ఓమము యష్టిమధుక ముగలిజేరు వేళ్ళు సదాసవిత్తులు పెన్నేరుగడ్డ గూడపాల చంద్ర వసకొంది సైంధవలవణము లవంగములు ఏలకులు వంగభస్మము కస్తూరి కాంతభస్మము శుద్ధగంధకము పుష్కరమూలము వీటిని సమాంశ ములుగ చూర్ణించి నూనెకు ఆరవభాగముచేర్చి తైలపక్వముగ వండి ఒక పక్షము అభ్యంగనము జేసిన వాతపైత్యపాండువు శోఫలు ఇవి మానును. ఇచ్ఛాపథ్యము.

నెల్లికాయతైలము

నెల్లికాయలరసము 2-శేర్లు గుంటగలగరాకురసము 2-శేర్లు కలబంద రసము 2-శేర్లు బిల్వాఆకురసము 1-శేరు కాచి ఆకురసము 1-శేరు యెఱ్ఱని టెంకాయనీరు 1-శేరు వెలగవేళ్ళ ఆకురసము పావుశేరు నీరు గొబ్బిఆకురసము పావుశేరు ఆవుపాలు 1-శేరు నువ్వుల నూనె 3-వీసెలు ఇవిఅన్ని ఒక కుండలోబోసి పొయ్యిమీద వుంచి రసములన్ని యింకుచు వచ్చే సమయములో శ్రీగంధపుచెక్క పొడి 1-పలం యేలకులు కాలుపలం ఆకుపత్రి

వరాయెత్తు జటామాంసి కాలుపలం చలువమిరియాలు కాలుపలం లవంగం వరాయెత్తు తామరతూండ్లుకాలుపలం తాళిసపత్రి కాలు పలం సన్నపల్లేరు కాయలు కాలుపలం సీమవట్టి వేరు కాలుపలం తుంగగడ్డలు కాలుపలం ఇవిఅన్ని పొడిచేసి పైకాగుచు వుండే నూనెలోవేసి పునుగుచట్టం 3-వరాలయెత్తు వేసిపాకము వచ్చే కఱకు కలియబెట్టుచు తైల పక్వమైన తర్వాత దించుకొని కంబళితో తైలమును వడియగట్టిసీసాయందుపోసి పెట్టేది. ఈ నెల్లికాయ తైలము స్నానముచేస్తూ వస్తే తీరేవ్యాధులు కండ్లు మంటలు కపాల మంటలు పిత్త వాయువు వలస కపాలమున తగిలెశూల పోట్లు కంటి పొరలు కన్ను లెరుపు కన్నులు పుసికట్టడము అతివుష్ణము వలన కన్నులయందు నీరుకారడము కండ్లు మసకలు మబ్బు కంటికురుపులు మొదలైనవి హరించును మఱిన్ని శరీరవుష్ణములు మేహవెట్టలు మేహకారకము నాభిద్రవణము ఆసనమంటలు నాలుక పొక్కులు నోటికురుపులు శరీరమంటలు నీరుచురుకులు మొదలైన వాటిని హరింపజేసి దేహమునకు కాంతి గలిగించి యింద్రియపుష్టి గలుగజేయును.

వీటికి పథ్యము

పచ్చపెసలు ముడికందులు గోధుమలు చిక్కుడుకాయలులేత వంకాయలు లేతబెండకాయలు మునగకాయ అరటిపూత వేపపూత కాచివరుగులు పుస్తివరుగులు ఆరుదొండవరుగులు, బూడిదగుమ్మడి వరుగులు, మేకమాంసము యివి అనుకూలము జలుబు వాతము గలుగజేయు వస్తువులు కూడదు, స్త్రీసంగమము కూడదు.

భృంగామలజ తైలము

గుంటగలగ రాకురసం కలబందరసం నెల్లికాయలరసం నూగు దోసాకురసం పిప్పతీగరసం మొగలిచండ్ల రసం యీరసములు

దినుసుకు ఒక్కొక్కటి ఒక శేరు, నువ్వులనూనె ఒకవీసె ఆవుపాలు మూడు శేర్లు ఇవి యన్నియు బాణలిలో పోసి పొయ్యిమీద బెట్టిమంట వేయునది.

ఇందులో కలియు వస్తువులు

అతిమధురం యేలకులు లవంగపట్ట లవంగపత్రి చంగల్వకోష్టు గంధపుచెక్క జాజికాయ ద్రాక్షపండు శ్రీగంధపు చెక్క పొడిజాపత్రి వెలగ వేరుపట్టతానికాయలు దినుసు ఒక్కొక్కటికి ఒకతులం అన్ని టిని ఆవుపాలతో కాటుకవలె నూరి ముద్దజేసి పైనూనెలో వేసికలియ బెట్టి రసములన్ని యింకిన తరదనంతరం తైలపక్వము చూచుకొని వడియగట్టి స్నానముజేయుచు వచ్చునది.

ఇందునతీరే వ్యాధులు

తలతిరుగడము కంటియందు నీరుకమ్మడము కన్ను లెరుపు కండ్ల పోటు కండ్ల మసకలు కనుమంటలు కపాలంపోటు కపాల వాయువు శిరోవాయువు మొదలైనవి హరించును.

ఇందుకు పథ్యము

కందులు-పచ్చపెసలు మునగపిందెలు కందగడ్డ చిక్కుడు కాయ నెయ్యి ఆవుపాలు కొయ్యతోటకూర మేకమాంసము యివి పుచ్చు కొనునది. వాత వస్తువులు జలుబు పదార్థములుకూడదు స్త్రీవర్జితము.

నేలవుసిరిక తైలము

నువ్వుల నూనె 2-శేర్లు నేలవుసిరికరసం 1-శేరు గుంటగలగ రాకురసం 1-శేరు కాచిఆకురసం 1-శేరు దొండాకురసం 1-శేరు హంసపాదిఆకురసం 1-శేరు ఆవుపాలు 2-శేర్లు నూనె రసము లన్నియును కుండలోబోసి పొయ్యిమీదవుంచి కాచేది. కాచేటప్పుడు అతి మధురం శొంఠి తెల్లమిరియాలు తామరతూండ్లు గసగసాలు

తుంగ ముస్తేలు ఇవి చూర్నము జేసి పైనూనెలోవేసి రసములన్ని యింకే వఅకు కాచి తైలపక్వమయ్యేవఅకు పక్వము చూచుకొని వడియగట్టి జాడిలోవుంచుకొనునది, ఈ తైలము రాచుకొని స్నానం జేయుచు వచ్చునది.

ఇందువలన తీరేవ్యాధులు

నేత్రవాయువులు నేత్రమంటలు కన్ను లెరుపు కఫాల మంట కఫాలంపోట్లు కండ్లుమసకలు కన్నులదురదలు కన్నుల యందు దుర్మాంసము పెరుగుట శిరోవాయువు చేతులు కాళ్ళు మంటలు దాహము నోటయెంగిలి యెండడము యివి తీరును.

ఇందుకు పథ్యము

జలుబు వస్తువులు వాతవస్తువులు కూడదు ఇచ్ఛాపథ్యము.

తామరతైలము

మంచినూనె 1-పడి పూలాంగెడ్డ 5-పలాలు పచ్చాకు -2వరా తామరచారు 1-పడి యిది మాత్రము నూనెయందుకలిపి పొయ్యి మీదపెట్టి పదనుగాకాచి దించుసమయంబున పై కనుపరచిన వస్తువులు పొడిగొట్టి వేసి యొక వుడుకు రానిచ్చి దించి వడియగట్టి పెట్టుకొని. యొకదినము మార్చి యొకదినముస్నానంబు చేయ వలెను, ఇచ్ఛాపథ్యము.

తీరేవ్యాధులు

కాకను సమపరచును, నేత్రములు సుఖకర మగును.

గుంటగలిజేరాకు తైలము

గుంటగలిజేరాకు రసము అరపడి కురువేరు రసము అరపడిపొన్న గంటిరసము అరపడి మంచినూనె అరపడి యీసరకు లన్నియు చారు పిండి ఒకదినమంతయు నూనెలో కలిపి సూర్య పుటము బెట్టి మరుసటి దినము పొయ్యిమీదనుంచి పదనుగా కాంచి

దించుకొనవలెను, దినము మార్చి దినము స్నానము చేయగా కండ్లుమంట చెయ్యి కాళ్ళు మంట తీరును.

కస్తూరి పసుపుతైలము

కస్తూరిపసుపు 1-వరా అల్లరసము కాలుపడి పసుపు గుంటగల్జెరాకురసం అరపడి మంచి నూనె ఒకపడి ఇవి యంతయు నూనె యందుకలిపి సూర్యపుటముబెట్టి మరుసటిదినము యెత్తిపొయ్యి మీద బెట్టి పదనుగాకాచి దించుకొనవలెను. తలనొప్పి కండ్లు మంట ఇవి యంతయు తీరును, యిచ్చాపథ్యము నాలుగు దినములు స్నానము చేయవలెను.

పొన్నగంటి తైలము

పొన్నగంటిరసము కాలుపడి నెల్లికాయరసము కాలుపడి ఆవుపాలు అరపడి చన్నుపాలు పాతికపడి గుంటగల్జెరాకు రసము పాతికపడి మంచినూనె 1-పడి చక్కెర 1-పలం చనుబాలుతొ నల్ల చక్కెరను బాగానూరి కొదువసరకులను పొడిచేసి నూనెయం దుంచి పొయ్యిమీద బెట్టి తైలభాగముగాచూచి దించుకొనవలెను. యీ తైలమువలన నేత్ర వ్యాధులును పిత్తమును తీరును. అయితే దినము మార్చి దినము స్నానంబు చేయవలెను. ఇచ్ఛాపథ్యము స్నానంబు చేసి నింద్రింపకూడదు.

నెల్లికాయ తైలము

నెల్లికాయల రసము కాలుపడి ఆవుపాలు అరపడి మంచినూనె పడి జీలకఱ్ఱ 2-పలాలు ఈ జీలకఱ్ఱను ఆవుపాలతోనూరి నూనె యందు కలిపి కొదవసరుకులను వాటియందుంచి పొయ్యిమీద బెట్టి తైలపదంబుగా చూచి దించుకొనవలెను. ఆతైలమువలన కామాల పిత్తవాంతి పిత్తమైకము జ్వరము ఇవి తీరును. దినం మార్చిదినము స్నానంబు జేయవలయును. ఇచ్ఛాపథ్యము.

ఆదండ తైలము

ఆదండవేరు 10-పలాలు తెల్లవుప్పి 10-పలాలు నిమ్మచారు 10-పలాలు వేపనూనె కాలుపడి యేలకులు కాలపలం వాయింటాకు 10-పలాలు చిట్టాముట్టి 10-పలాలు మంచినూనె 1-పడివసకాలు పలం పసుపు కాలుపలం పైజెప్పిన నాలుగుదినుసులు కుండయందుంచి యెనిమిదిపళ్ళు నీళ్ళుబోసి కాలుభాగము దించి వడియగట్టుక్కొని కొదవ సరకులను నూనెయందుంచి పొయ్యిమీద బెట్టిపదనుగా కాంచి దించుకొనవలెను. ఈ తైలమువలన శూల వాయువు వాతశూల తిమిరి వాయువులు తీరును, అయితే దినముమార్చిదినము స్నానంబు చేయవలెను పథ్యము చింతపండు జేర్చకూడదు.

నేలవంకాయ నెయ్యి

నేలవంకాయ రసముమరు నెల్లికాలువరా వెప్పాలిబియ్యము కాల్ వరా ఆవు నెయ్యి 1-పడి చిన్న తెక్కు కాలువరాతాశ సపత్రి 4-వరా ఈ దినుసు లంతయు కొట్టి నెయ్యియందు వేసి కాలుభాగముగా వచ్చు వరకు కాచి దించుకొనవలెను ఈ నెయ్యివలన ఉష్ణవగై రాలు తీరును. అయితే దమ్మిడియెత్తు పుచ్చుకొనవలెను. వ్యాధి యెటీగి పథ్యము చెప్పవలెను.

శొంఠి నెయ్యి

శొంఠి 10-పలాలు నీళ్లు 1-పడి నెయ్యి 1-పడి చిన్న జీలకఱ్ఱ 4-పలాలు పిప్పళ్లు 2-పలాలు మావిలింగపట్ట 10 పలాలు మజ్జిగ 1-పడి ఇంగువ 3-పలాలు ఓమము 3-పలాలు పిప్పళ్ళ మూలము 3-పలాలు పై చెప్పిన రెండు దినుసులు పొయ్యిమీద బెట్టి కాలుభాగముగా కాంచి దించుకొని మజ్జిగయును నేతిని కలిపి కొదవసరకులను చేర్చి చక్కగా కాంచి పదనుచూచి దించుకొన

వలెను. ఈ నెయ్యి వలన తీరు వ్యాధియేమనగా అతి సారము పాండు రోగంబులు తీరును, అయితే దినమునకు కాలు వరాయెత్తుయియ్య వలెను.

పిప్పళ్ళ నెయ్యి

నెలవేము 1-పలం కురువేరు 1-పలం ఉసిరికాయ 1 1/2 - పలం జీలకఱ్ఱ అరపలం పిప్పళ్లు 1-పలం సుగంధపాల వేరు 1-పలంగంధము అరపలం వెప్పాలబియ్యము 1-పడి కటుక రోహిణి అరపలం నెయ్యి 2-పళ్లు పై జెప్పిన సరకులనుమాత్రము పాలునందు దంచి నాలుగుపళ్లుగా వంచుకొని యీరసమును నెయ్యితో కలిపి పదునుగాకాచి దించుకొనవలెను. ఈ నెయ్యివలన తీరువ్యాధి యేమనగా శ్వాసకాసము జ్వరకాసము పిత్తకాసము యివి తీరును, అయితే మూడుదమ్మిళ్ళయెత్తు పుచ్చుకొనవలెను ఇచ్ఛాపథ్యము.

వజ్రవల్లి నెయ్యి

వరాహానెయ్యి 2-శేర్లు ఎఱ్ఱగడ్డల రసం 1-శేరు వజ్రవల్లి రసం 2-శేర్లు ఇవి దినుసు 1-కి దుగ్గాణియెత్తు ఓమం అత్తి చెక్క నవటాకు శతికుప్పె పాతిక ఆళాకు మిరియాలు పాతిక ఆళాకు ఉత్తరేణి చిగుళ్లు ఒపిడికెడు నూరినముద్దపై నెయ్యిలోఅన్ని వస్తువులు కలియజేసి పొయ్యి మీద వుంచి కాచి పక్వముగా ఘృతము కాచుకొని దినమునకు అర్ధణా ఎత్తు పుచ్చుకొంటూ వస్తే రక్త మూలం చీముమూలం వ్రణమూలం, ఆసనంపోటు లోమూలము యివి తీరును, ఇచ్ఛాపథ్యము.

లఘుచందనాది తైలము

అగరు గంధపుచెక్క 2-పలాలు, బాగుగానలియగొట్టికుండలో యెనిమిది శేర్లనీళ్ళు బోసి ఒక శేరు కషాయముగా కాచి వడియ

గట్టుకొని 1 1/4 వీసె నువ్వులనూనె కషాయములో బోసి ఆవు పాలు ఒక శేరు బిల్వవేళ్ళరసం పావుశేరు నూగుదోసరసం పావు శేరుతక్కెళ్ళాకు రసం పావుశేరు మారేడాకురసం పావుశేరు, మాచీపత్రిరసం పావుశేరు వెలగ వేళ్ళ రసం పావు శేరు సుగంధ పాలరసం పావు శేరు ఈ రసము లన్ని పై నూనెలో వేసి పొయ్యి మీద వుంచిమంట వేసేది. పైరసము లన్నియు యిగురు సమయ ములో అతిమధురం అరతులం జీలకఱ్ఱ అరతులం మ్రానిపసుపు అరతులం కస్తూరి పుసుపు అరతులం లవంగాలు అరతులం జటా మాంస అరతులం కిచ్చిలి గడ్డలు అరతులం పులుగుడు వేళ్లు అరతులం శ్రీగంధపు చెక్కపొడి అరతులం లవంగ పత్రి అరతులం ఈ వస్తువులను చూర్ణించి కాచుచున్న తైలములో వేసి పాలున్ను రసమును యిగిరిన తర్వాత తైలము పాకము అయ్యే పదను చూచు కొని కంబళి వేసి వడియగట్టుకొనునది వడియగట్టిన తక్షణము ఈ తైలములో వరహాయెత్తు కుంకుమపువ్వు పొడిచేసి తైలములో వేసి జాడిలో గాని నూనెలో మాగిన దుత్తలో గాని బోసి మూతమూసి భద్రపఱచుకొనునది.

ఈ చందనాది తైలము దినము మార్చి దినము స్నానము జేయుచువస్తే మేహవ్రష్ణములు నాలుకయందు గొంతునందును రొమ్మునందును పొక్కియుండు పుండ్లు, నాలుకయందు లేచు నంజ గుల్లలు కపాల మంట కండ్లుమంటలు నీరుచుఱుకు అతి దాహము నోరు నాలుక యెండడము చేతులు కాళ్లు మంటలు మొదలైనవి మానును, యిచ్ఛాపథ్యము.

చెవిస్రోత చెవి అరవడమునకు తైలము

వావిలాకురసం 1-శేరు కాడి 1-శేరు గోమూత్రం 1-శేరు నువ్వులనూనె ఒకటిన్నర శేరు దీనిని ఒక కుండలో బోసి యింగువ

అతివస, యిందుప్పు యివి దినుసు ఒక్కొక్కటి రెండుడమ్మిడీలయెత్తు నూరిపై వానిలొ వేసి పొయ్యిమీద బెట్టి మంటవేస్తూ పక్వముగా కాచి యీ తైలము స్నానము చేయగా చెవిలో అరవడం చెవి మందము తీరును, యిచ్చాపథ్యము వాతపదార్థములు చేర్చకూడదు.

చంపకపుష్పతైలము

ఏలకులు దేవదారు శ్రీగంధము చెక్క లవంగం పచ్చాకుతుంగ గడ్డలు అతిమధురం గంటుభారంగి త్రికటుకం కోష్ట శతకుప్పి జీలకర్ర సన్నటి నాగకేసరాలు ద్రాక్ష కస్తూరిపసుపు సన్న రాష్టం ఖర్జూరపుకాయ పొన్నగంటివేళ్ళు దనియాలు వట్టి వేళ్లు చిట్టికూర వేళ్లుమంజిష్ట వెలగవేళ్లు గంటగలగరవేళ్ళు యీ వస్తువులు దినుసుకు ఒకటి చొప్పున దుప్పికొమ్మును గంధం తీసినముద్దపొన్న కాయ ప్రమాణము నువ్వులనూనె ఒకటిన్నరవీసె కుండలో బోసి చంపకపుష్పముల రసం ఒకశేరు నూనెలో బోసి దుప్పికొమ్ము గంధకము నూనెలో కలిపి పొయ్యిమీద బెట్టి కాచేది ఆ సమయములో పై దినుసులుచూర్ణము చేసి కుండలో వేసి తైలపక్వం చూచి దించుకొని కంబళితో వడియ గట్టుకొని భద్రపరచుకొని నిత్యమున్ను లేక దినముమార్చి దినము సూర్యోదయమునకు ముందుగా తైలము రాచుకొని స్నానము జేయుచు వచ్చునది.

యిందుకు తీరే వ్యాధులు

పైత్యరోగములు తలనొప్పులు మెడనరములనొప్పి కండ్లు మంటలు రోగములను హరించును.

యిందుకు పథ్యము

కందులు పెసలు పెద్దచిక్కుడికాయ మునగకాయ కొయ్యతోట కూర పెద్దబీరకాయ ఆవునెయ్యి పాలు మేకమాంసము చారు అన్నము యివన్నియు అనుకూలము.

పంచార్కతైలము

జిల్లేడివేళ్ళు జిల్లేడిపూలు జిల్లెడిమాను జిల్లెడియాకులు జిల్లెడి కాయలు యివి సమూలము ఆరుదొండవేళ్ళు పెన్నేరుగడ్డ చిత్ర మూలంవేళ్ళు గలిజేరువేళ్లు మునగచెక్క పై దినుసు ఒకటింటికి నలువది పలాలు యివి బాగాదంచి రసము తీసికొని కుండలో బోసి ఈరసము యెంతవున్నదో దానికి నాలుగు పాళ్ళు హెచ్చుగానీళ్ళు కలిపినాలుగో భాగముగా కాచి యీ కషాయమునకు సగము అయిదువీసెలునూనె బోసి పొయ్యిమీద బెట్టి తర్వాత యింగువ చెంగల్వకోష్టు కస్తూరి పసుపు వస తెల్ల గడ్డలు వట్టివేళ్ళు వాయులవంగాలు యేలకులు భావంచిత్తులు త్రికటుకం సన్నరాష్టం ఆవాలు త్రిఫలములు యివి దినుసు ఒకటింటికి అరపలం యివి అన్ని దంచి చూర్ణము జేసి పై తైలములో కలిపి జిల్లెడిపాలుపావుసేరు బోసి పక్వముగా కాచి వడిగట్టి లేపనము జేసేది.

యిందుకు నివర్తించే రోగములు

కరప్పాణి పుండ్లు వాతములు తిమురురోగములు జన్నివాతము సవాయిరోగములు మొదలైనవి తీరును.

ఇందుకు పథ్యము

కందులు మునగపిందెలు పెద్దచిక్కుడు పిందెలు ఇవి మొదలైనవి చేర్చుకొనవలెను.

రామబాణతైలము

నల్లతుమ్మాకురసం కలబందరసము గుంటగలగరాకు రసం దినుసు ఒకటింటికి యొకటిన్నర శేరు రసమును తీసి కుండలో బోసి నువ్వులనూనె ఒక శేరు బోసి పొయ్యిమీద బెట్టి మంట వేస్తూ జాజి కాయలు ఏలకులు లవంగం అతిమధురం కోష్టం నాగ కేసరాలుకటుక రోహిణి దేవదారు ఇవి దినుసు ఒకటికి నాలుగు

దమ్మిడీల యెత్తుయివి అన్ని చూర్ణించి తైలములో వేసి పక్వముగా కాచివడియగట్టి స్నానము చేయుచూ వస్తే ముక్కు నుండి నీరు కారడము తలపోటు పీనసరోగము శిరోవాయువులు హరించును, ఇందుకు ఇచ్ఛాపథ్యము చల్ది వస్తువులు కూడదు, వాత వస్తువులు కూడదు.

చంపక పుష్పపు నెయ్యి

ఆవునెయ్యి 1-పడి ఆవుపాలు 1-పడి లేతటెంకాయ నీళ్ళు 4-పళ్ళు ఖర్జూరపుపండు 4-పలం ద్రాక్షపండు 3-పలం దోసవిత్తులు 3-పలం చంపకపుష్పం 7 వరహా నూగుదోసవేళ్ళు 5-పలంచిత్రికూర 3-పలం అతిమధురం 2-పలం చంగల్వ కోష్టు 2-పలం ఏలకులు 2-పలం లవంగాలు 2-పలం జీలకఱ్ఱ 2-పలం అమృతవల్లిగడ్డ 5-పలం నేలతాటిగడ్డలు 5-పలం పొన్నగంటి 3-పలం సుగంధపాలు వేరు 3-పలం ఇవి అన్ని కాటుకవలె మర్దనచేసి 8 పళ్ళ నీళ్లు బోసి అష్టభాగముగా కాచిపై నేతిలోవేసి ఘృతపక్వముగా కాచి దించుకొని వడియగట్టి వినాయకపూజ జేసి గరిటెడు పుచ్చుకొంటే సకల మేహములు తీరును, క్షయరోగములు తీరును, ఇచ్ఛాపథ్యము.

టెంకాయ నెయ్యి

టెంకాయ 5-పలం సురుదుపట్ట 1-పలం కొయ్యగంధకము పలం మైల్‌తుత్తము 2-గురిగింజ యెత్తు పైజెప్పిన టెంకాయ లను తురుముకొని 1-పడి పాలు పిండి యందు కొదువసరకులను పొడి చేసి వేసి పొయ్యిమీద బెట్టి కాచగా చమురు దిగునుఆసమయము చూచి వేరుదుత్తయందు వంచుకొనవలెను. ఆరిన తర్వాత చూడగా నెయ్యివలె యుండును. ఈ నెయ్యివలన తీరు వ్యాధులు గ్రంధిమేహ గజ్జి మేహపొడలు తెలుపు రణకుష్టము తీరును. ఈ మందు తినడ

మెల్లన్నగా చద్దిత్రాగిన తర్వాతవాటిపై యీ మందు దమ్మిడియెత్తు తినవలయును, యిచ్ఛాపథ్యము.

త్రికటుకపలాది నెయ్యి

కొడివేలిపట్ట 3-న్నరవీసె, జముదుపాలు కాలుపడి, అతి మధురము 2-న్నరవీసె, పసుపు 3-న్నరవీసె, నెయ్యి 4 పళ్లు ఎఱుపు ఆముదపుగింజచెట్టు వేరుపట్ట 3-న్నరవీసె, మ్రానిపసుపు 3-వీసె, కటుకరోహిణి 3-న్నరవీసె, వట్టిపిప్పళ్లు 3-న్నరవీసె, ఈ సరుకు లన్నియు గొట్టి వేసి నెయ్యి క్రాగు సమయంబు చూచి జెముదుపాలు బోసి పదునుగా దించుకొనవలెను, గుల్మము, కుష్టము, తెల్లకుష్టము, పాండువు ఇవి తీరును, రెండుదమ్మిడీల యెత్తు ఇయ్యవలెను. ఇచ్ఛాపథ్యము.

కొత్తదాలి నెయ్యి

నెయ్యి 2-పళ్ళు, వుల్లిగడ్డరసము, కాలుపడి, మొలకూర రసము, కాలుపడి, కాంచాకురసము కాలుపడి, జాజికాయ కాలు పలం, లవంగము కాలుపలం, జీలకఱ్ఱ కాలుపలం, చక్కెర కాలు పలం, తేనె కాలుపలం, మాసికాయ కాలుపలం, కలకండ కాలుపలం పై చెప్పిన రసములన్నియు నెయ్యితో గలిపి పొయ్యిమీద బెట్టి కాగుసమయంబున కొదువ సరుకు లన్నియు కొట్టివేసి పదునుగా కాచి దించుకొనవలెను, మూలపండు నోటిగబ్బు యివి తీరును దమ్మిడియెత్తు వాడవలెను, పులుసు త్రోసి పథ్యము చూడవలెను.

జన్నికషాయము

చిన్నవేరు 6-వరా సొంటి 2-వరా తిప్పతీగ 2-వరా ఈ మూడును చక్కగా గొట్టి యెనిమిదిపళ్ళు జలము విడిచి అరపడిగా గాచి దించుకొని యివ్వగా సకలమైన జన్నిదోషములు తీరును, వ్యాధి తెలిసి పథ్యము చెప్పవలెను.

మూలమునకు కషాయము

అతిమధురము గంధము నేలవేము చిన్నకాంచొరి ఈ దినుసులు ఒక్కొక్కటికి ,పాతికె పలముతీసి రోటియందు దంచి యొకపడి జలము విడిచి పాతికపడి జలముగా దించి ఇవ్వగా తీరును.

మొలకమూలమునకు కషాయము

చిన్నలవంగపట్ట వెలగ వేరు ఒక్కొక్కటికి అరపలముయెత్తి కొట్టివేసి యొకపడి జలము విడిచి ఆళాకు జలముగా నింకు వఱకు గాచి యివ్వగా మొలక కరుగును.

వెలగారం 1-పలం పచ్చకర్పూరం 2-వరహోక్షారం 1-పలం. ఇవి యన్నియు సమముగా చేర్చి మర్దించి సన్నగా వుండేపెంకులో బెట్టి చీలమన్ను జేసి లఘుపుతం వేసేది, సున్నమౌను.

ఈ సున్నము పీంగాణిలో రెండు మూరలు వెడల్పు గలిగిన బానలో నుంచి జయనీరు దించుకొని యీ జయనీరులో సకల సరుకుల నద్ది యద్ది ముంచి ముంచి నిప్పులో వాడ్చితే సకల సరుకులు కట్టును, యిందులో సకల సరుకులు సున్నము లగును భస్మములగును.

బిడ్డలకుమాంద్యపుకషాయము

కామాక్షిపచ్చిక నేలతులసి పేమాకు బొక్కినాకు సరస్వతి యాకు ఈయైదును సమముగా జేర్చి భట్టిబెట్టి నలిపి పిండుకొని గోరోజనము ఒక్కొక్కటి కుంకుమపూవు కంధిగింజంత యెత్తు వేసిసాది బిడ్డలకు పోయగా మాంద్యము హరించును.

ఇందుకు పథ్యము

కాల్చిన చింతపండు వేంచిన యుప్పు జేర్చుకొనవలెను.

పిత్తకషాయము

జీలకఱ్ఱ కాలుపలము బంగారు చాయగా వేంచుకొని పచ్చి

దనియాలు కాలుపలం పుదినా పావుపలం ఏలకులు పావుపలం ఇవి యంతయు గొట్టివేసి అరపడిజలము విడిచి ఆళాకు జలముగా కాంచి దించుకొని చీనాకలకండ పావుపలము పొడిచేసివేసి కలిపి యియ్యవలెను.

జ్వరకషాయము

శొంఠి కరక్కాయ తాండ్రకాయ ఉసరిక కాయ మిరియాలు పిప్పళ్ళు సన్నరాష్టకము గంటుభారంగి ఇవి యన్నియు దినుసు 1-కి పావుపలము యెత్తిపొడిగొట్టి పడిజలము విడిచి కాలుపడి జలముగా దించి త్రాగగా జ్వరము తీరును .వ్యాధి తెలిసిపథ్యము చెప్పవలెను.

పిత్తకషాయము

వేప యీనెలు చింతపండుపిప్పి నల్లతుమ్మ యీనెలు యీ మూడున్ను బూడిద చేసికొని ఏలకులుతోలు పర్పాటకము వట్టివేరు శొంఠి మిరియాలు కోరగడ్డ ఈ దినుసులు దినుసు 1-కి పాతిక పలము ఇవి యంతయు గొట్టివేసి యొకపడి జలముబోసి పాతిక పడి జలముగా దించుకొని త్రాగితెపిత్తముతీరును, ఆరోగ్యము గలుగును.

పంచమూలకషాయము

సన్నరాష్టకము శొంఠి చవ్యము చిత్రమూలముగంటు బారంగి ఇవి యంతయు సరియెత్తుగా నెత్తి రోటియందు గొట్టియొక పడిజలము విడిచి కాలుపడిగా కాచిదించుకొని యివ్వగా తీరును.

సకలజ్వరకషాయము

అతిమధురము ఏలకులు మిరియాలు పిప్పళ్ళు సన్న రాష్టకము కరక్కాయ తాండ్రకాయ శొంఠి వాయులవంగము ఉసరిక కాయ దుంపరాష్టకము ఇవి యంతయు దినుసు 1-కి ఒకటిన్నర

వరాయెత్తు కొట్టివేసి యొకపడి జలము విడిచి ఆళాకుజలముగా దించి యివ్వగా దాహము శీతలము తీరును జ్వరము విడుచును.

శంఖద్రావకము

పటికారము 4-పలాలు పెట్లుప్పు 4-పలాలుగంధకము 1-పలం కరియుప్పు 1-పలం ఇంగలీకము 1-పలం సైంధవలవణము 1-పలం సముద్రలవణము 1-పలం గాజుప్పు 1-వలం రసకర్పూరము 1-పలం పూనీరుప్పు 1-పలం ఇవి యన్ని కల్వములో మర్దించి దుత్తలో పిసిపైన బాల మూసిద్రావకము దించుకొనేది ఈ ద్రావకము. పులిసిన చల్లని నీళ్ళలో పదిబొట్లువేసి పుచ్చుకొంటే పిత్తవాయువులు శూల వాయువులు కడుపునొప్పులు మొదలైనవి హరించును మతిన్ని కషాయము మొదలైన అనుపానములో పుచ్చుకొంటే వాయువులు ఉష్ణవాయువులు హరించును, రోగములను గుర్తెరిగి అనుపానములు యందు మిశ్రపఱచి 5-10-20 చుక్కలు వేసి యైదు మార్లుచినగా తర్వాత సురేకారముప్పు 40-పలాలు పటికారము 40-పలాలు పూనీరుప్పు 1-పలము ఇవి పొడి జేసి కుండలో వేసి బాల మూసి ద్రావకము దింపుకొనేది, పాదరసము 5-పలాలు గాని యేమాత్రమైన గాని పింగాణిలోపోసి ఆరసము యింకునట్లు ద్రావకము బోసి తీవ్రమయిన సూర్యపుటమున నుంచేది. అప్పటప్పటికి ద్రావకము చురుకిచ్చేది. పాదరసము కొంగురెక్కవలె భస్మమగును. ఈ ద్రావకము 10-6 చుక్కలు పులిసిన చల్లని నీళ్ళలో వేళ యిచ్చిన కడుపు నొప్పులు రొమ్ము నొప్పులు నీరుచురుకులు నీరుకట్టు శూలలు మొదలైనవి తీరును, అల్లపురసము తేనెమర్దించి యిందులో ద్రావకము వేసి 10-చుక్కలు పుచ్చుకొంటే వాంతి వెక్కిళ్ళు తేనుపులు పిత్తవాయువులు రొమ్ము మంటలు కడుపుమంటలు మొదలైనవి హరించును, ఇచ్ఛాపథ్యం.

భూపతిగుళికలు

శుద్ధిజేసిన పాదరసము 1-పలము శుద్ధిజేసిన నెల్లికాయ గంధకము 2-పలము శుద్ధిజేసిన ఇంగిలీకము 1-పలము రససింధూరము 1-పలము వీరము పలము అర యీసరకులు కల్వములో పొడిజేసి కొని గ్లాసుబుడ్డికి సగమువరకు పోసి బుడ్డికి సీలమున్ను జేసి యెండ నిచ్చి బుడ్డినోటికి రాతికార్కు వేసి చట్టిలోబెట్టి బుడ్డికంఠము వరకు యిసుకలో బోసి దీపాగ్నిగా నాలుగు జాములు మంట వేసేది బుడ్డి మందు వుడికి ఘట్టపడి వుండును మంట చల్లార్చిబుడ్డినియెత్తుకొనిపగల గొట్టి యందులో వున్న యౌషధము భద్రపరచుకొనునది.

ఈ భూపతిని ఒక పలము కల్వములో వేసి గోరోజనము నాలుగు వరహాలయెత్తు కుంకుమపువ్వు ఒక వరహాయెత్తు చేర్చిచను బాలతో ఒకజాము మర్దన కమ్మేరాకులరసముతో ఒక జాము మర్దన తులసియాకురసముతొ ఒకజాము మర్దన చేసి గురిగింజ ప్రమాణముగాను మిరపగింజ ప్రమాణముగాను కందిగింజ ప్రమాణము గాను మాత్రలు కట్టి ఒక మాత్ర తేనెలో పుచ్చుకొనవలయును వ్యాధి తెలిసి పథ్యముంచ వలెను.

వీరద్రావకము

వీరము 1-పలం వెండియుప్పు 1-పలం పటికారం 4-పలం యీ మూడున్ను పొడిచేసి బాలాయంత్రంబున ద్రావకము దించుకొని యెత్తి పెట్టుకొన్నవలెను. నల్ల మేహము మేహపొడలు మేహవాయువు కీళ్ళుపట్లుపార్శ్వ వాయువును తీరును. అయితే యివిపుచ్చుకొనువిధము యెట్లనగా తెల్ల మేకకూర 10-పలాలు వండి సగము కూర తినుమని చెప్పి తినిన తర్వాత 1-ద్రామునీళ్ళయందు మూడు బొట్లు మందు విడిచి త్రాగిన తర్వాత

మిగతకూర తినుమని చెప్పవలెను. కూర తినిన వారికి పుద్దులవడలు 10 కాల్చి 5 వడలు తిన్న తర్వాత మందు యిచ్చి మిగత అయిదు వడలు తినుమని చెప్పవలెను. ఇచ్ఛాపథ్యము.

నవపాషాణద్రావకము

శంకు 1-పలం సవ్వీరము 1-పలం గౌరి 1-పలందొడ్డి 1-పలం యలిక 1-పలం తాళకము 1పలం ఉల్లి 1పలం బిడా లవణము 1 పలం సైంధవలవణము 1 పలం పటికారము 1 పలం వెలిగారము 1 పలం మనశిల 1 పలం సముద్రలవణము 1 పలం సౌవర్చలవణము 1 పలం చవుటి లవణము 1 పలం కాడి కారము 1 పలం ఈ సరుకు లన్నియు కల్వమున నుంచి జుటపాకు రసాన నూరి బిళ్ళ చేసియుంచేది లేక యీ వస్తువులు పాలలో వేసి పసరుబోసి సీల యిచ్చి అయిదు జాములు దీపాగ్ని అనగా నొక దినుసు కట్టెలవలన మంట వేసేది మూడుజాములు మంటవేయగా ద్రావకము దిగునుయావత్తు సరుకులున్ను కట్టును.

క్షయకులాంతకము

తాళకభస్మము మౌక్తికభస్మము సువర్ణభస్మము రజిత భస్మము ఇంగిలీకభస్మము యివి సమము ఇందుకు నాలుగవపాలు పచ్చ కర్పూరము పగడభస్మము యివి అన్నియు కల్వములో నుంచి అడ్డసరము ఆకురసముతో రెండు జాములు వాకుడురసముతో నాలుగు జాములు మర్దించి బిళ్ళజేసి నొకచట్టిలో నుంచి పైనచట్టి మూసి సీలమన్ను జేసి శివభక్తిపూజ జేసి పొయ్యిమీదనుంచి రెండు జాముల్లు దీపాగ్నిగా మంటవేసి సాంగశీతలమైన తర్వాత యెత్తు కొని భద్రపరచేది. ఈ యౌషధము అర్ధగురిగింజ ప్రమాణము తేనెలో పుచ్చుకొనేది రెండుపూటలును యిరువదిదినము లొకమండ లము పుచ్చుకొంటే మేహక్షయము రక్తక్షయము ఉబ్బసక్షయము

శ్వాసకాసలతో గూడిన క్షయములు 96ను మధుమేహము బహు మూత్రము మేహజ్వరము వుష్ణరోగములు మొదలైనవి హరించి దేహారోగ్యమగును శరీరమందు రక్తవృద్ధి కాంతి గలుగును.

వీటికి పథ్యము

కందిపప్పు లేతవంకాయలు కందగడ్డలు పొట్లకాయలు పెద్ద చిక్కుడు కాయలు ఉస్తివరుగులు కాచివరుగులు ఆవుమజ్జిగ ఆవుపాలు వేడినీళ్ళు దాహముయివి యనుకూలముపులుసుపొగ చుట్టలు కూడదు.

స్వయమగ్నిరసము

యినుమురాపొడి నెల్లికాయగంధకము వెలిగారము యింగి లీకము సూదంటుఱాయి యివి దినుసుకు ఒక్కొక్కటి అరపలము చొప్పున కల్వములో నుంచి కలబందరసముతొ నాలుగు జాములు బాగా మర్దించి పొడిచేసి యొకపాత్రలో నుంచి రాగి గిన్నె బాగా శుద్ధిజేసి పైన మూసి తీక్ష్ణమైన యెండలోనుంచేది, పొగలేచును, రెండవదినము యీ మందును కల్వములో నుంచి కలబంద రసముతో నాలుగుజాములు బాగా మర్దించి పొడిచేసి పాత్రలో నుంచి పైన రాగిగిన్నెను మూత మూసి యెండలో బెట్టేది. సన్నగా పొగ లేచును. మూడవదినము యీ ప్రకారముగా కలబంద రసముతో నాలుగు జాములు మర్దించి పొడిచేసి పాత్రలో నుంచి రాగి గిన్నె మూసి తీక్ష్ణమైన యెండలో నుంచేది. మిక్కిలి యెండవేగము చేత వుడికినట్లయితే భస్మీకరించును. ఈ భస్మములో రెండు గురి గింజల ప్రమాణము త్రికటుక చూర్ణము కలుపుకొని తేనె విడిచి పుచ్చుకొంటే జన్నివాయువులు, గుల్మరోగము, మూర్ఛ రోగము, కామిలారోగము, పాండువులు తీరును. ఇందుకు యిచ్ఛా పథ్యము అనుపాన విశేషములలో ననేక రోగములను హరింపc జేయును.

సవీరజయనీరు

రసము 1-వరా, తెల్లవంగము 1-వరా, సవీరము 1-వరా వంగమును కరగించి రసము విడిచిన యెడల భస్మమగును. ఈ భస్మముతో గూడ ఇవి యన్నియు యెత్తుకొని మొదట సవీరము కల్వములో వేసి నూరి ముద్దచేసి, గ్లాసుతట్టలో బెట్టి దిగువ గ్లాసు గిన్నె నుంచగా పెట్లుప్పు జయనీరు దిగును, సకలమైన సరకులకు నుపయోగపరచవచ్చును.

జంబీరలవణము

నిమ్మపండ్లరసము ఆరుశేర్లు, ఇందుప్పు నాలుగుపలాలు పొడి చేసి నిమ్మపండ్లరసములో వేసి మూడు దినములు బైలున నుంచి నాలుగవదినము పొయ్యిమీద బెట్టి కాచేది గుజ్జుగా వచ్చే సమయమున శొంఠి, ఓమం, సజ్జాకారం, పిప్పళ్లు, ఇంగువ, గచ్చపప్పు, మిరియాలు, తెల్లగడ్డలు, గలిజేరేవేరు, ఆవాలు, జీలకఱ్ఱ, వస, నవాచ్చారం, కూరయుప్పు, ఇవి దినుసు ఒకటింటికి ముక్కాలు పలం ఈ దినుసు లన్నియు చూర్ణము జేసి పైన నిమ్మ పండ్లరసములో వేసి కలియ బెట్టుచు వచ్చేది. రసమంతయు నింకి యుప్పయ్యే వరకు కలియబెట్టి దించుకొనునది. ఈ జంబీర లవణము పూటకు నెల్లికాయ ప్రమాణము పుచ్చుకొనునది.

ఇందునతీరే వ్యాధులు

అమ్లపైత్యము, పిత్తవాయువు, వాంతి, కడుపువుబ్బరము, కడుపులో బల్లలు, మాంసబల్ల, గుల్మరోగము, పక్కశూల, పార్శ్వ శూల, కడుపున, బిడ్డ రీతిగా తిరిగేబల్ల, పెద్దకడుపు, అజీర్ణము, సూతికావాయువు. ఉష్ణవాయువు, బద్ధకము మొదలైనవి తీరును. దీపనము గలుగును, శరీరారోగ్యమగును.

ఇందుకు పథ్యము

వాయువు, జలుబు, వస్తువులు తప్ప యిచ్ఛాపథ్యము, కంది పప్పు, వంకాయ, మునగకాయ, కందగడ్డ, చిక్కుడుకాయ, పెసల పప్పు,నెయ్యి, మజ్జిగ, ఆవుపాలు, పొట్లకాయ బీరకాయ లేత బెండకాయ మేకమాంసము మొదలైనవి యనుకూలము.

పిప్పల్యాదిరసాయనము

పిప్పళ్ళు 2-పలం, వాయులవంగాలు 1-పలం శొంఠి 1-పలం చవ్యం ముక్కాలుపలం మిర్యాలు ముక్కాలుపలం మోడిముక్కాలు పలం వట్టివేరు కాలు పలం ఏలకులు జటామాంసి జాపత్రి లవంగాలు తెల్ల తెగడవేళ్లు కరక్కాయ నెల్లికాయలు తాని కాయ జాజికాయ లవంగపత్రి దినము 1-కి మూడుమ్ముక్కాలు వరహా యెత్తు గుంటగలగర చూర్ణము ముక్కాలుపడి ఇనుము రాపొడి 2-పలములు ఈ దినుసు లన్నిటిని చూర్ణముగా కొట్టి వస్త్రఘాళితం చేసి యినుము రాపొడిని గుంటగలగరరసముతో కాటుకవలె నూరి పొడిచేసి చూర్ణములో కలిపి తర్వాత నొక పాత్రలో రెండుసార్లు తేనెబోసి దీనిలో చీనాచక్కెర పదునారు. పలములు వేసి పొయ్యిమీద బెట్టి మంటవేయుచు కలియబెట్టుచు వస్తే పొంగుచు వచ్చును. పొంగు సమయములో పైచూర్ణము వేసి సాగు పదముగా లేహ్య పక్వము వచ్చేవరకు కలియబెట్టుచు పక్వమైన తక్షణము దించుకొని జాడిలో భద్రపఱచుకొనునది.

ఈ లేహ్యము నెల్లికాయ ప్రమాణము రేపుమాపు యిరుపూట లును పుచ్చుకొంటే జ్వరములు వాయువులు అగ్ని మాంద్యము, పాండువులు, దగ్గులు పైత్యరోగములు వుబ్బసములు శ్వాసకాసలు క్షయరోగములు నివర్తించి దేహారోగ్యము గలిగి రక్తవృద్ధిగలుగును.

రజతభూపతి

వెండిభస్మం 1-పలం శుద్ధిజేసిన గంధకం 1-పలం తామ్రభస్మం 1-పలం రక్తమనశ్శిల 1-పలం శుద్ధిజేసిన పాదరసం 1-పలం కాంత అరపలం నాభి అరపలం ఈ వస్తువులు కల్వములో వేసి చిత్ర మూలవేళ్ళ రసముతో రెండుజాములు మర్దనచేసి యెండనిచ్చి కాసెకుప్పెలో బోసి సీలమన్నుజేసి నోరు వెడల్పుగల పెద్దచట్టిలోగాని కుండలో గాని యిసుకపోసి కాసెకుప్పె కంఠము కనబడేటట్లుయిసుక లోగ్రుచ్చి కుప్పెనోటికి ఘట్టిగా బలపము ఊళ్ళు కొరకుగాని గ్లాసు కార్కుగాని వేసి విఘ్నేశ్వరుని పూజించి పొయ్యిమీదబెట్టి దీపాగ్నిగా నాలుగుజాములు మంటవేసి చల్లార్చి కుప్పెను పగలగొట్టి యౌషధము తీసికొనేది. ఈ రజతభూపతిని తేనెలో పాతిక గురిగింజ యెత్తుమొదలు రోగబలాబలము జూచు కొని అర్ధగురిగింజయెత్తు పుచ్చుకొంటే మేహములు యిరువై యొకటిని వాయువులును పిత్తములును నలువదిన్ని శ్లేష్మము యిరువదినాలుగును గుల్మరోగములుయెనిమిదిన్ని హరించును అను పానములు గుర్తెరిగి అందులో మిశ్రితపటచి పుచ్చుకుంటే సకల వ్యాధులు తీరును.

భూచక్రగడ్డ సాలామిసిరి కన్యకుమారిగడ్డ బాదంపప్పు నేలతాటి గడ్డలు సీమదురదగొండివిత్తులు గసగసాలు నల్లతుమ్మవిత్తులు సన్నవంగపట్ట అభిని అవి యన్నియు సమయెత్తు తూచుకొని చూర్ణం జేసి యీ చూర్ణమునకు సమము చీనాకలకండపొడి కలుపు కొని పూటకు అరతులము చూర్ణము యెత్తుకొని రజతభూపతి పాతిక గురిగింజయెత్తు కలుపుకొని పుచ్చుకొనునది. తోడనే ఆకాకు అవుపాలు పుచ్చుకొనునది. ధాతువృద్ధి గలుగును రక్తపుష్టి యగును.

శూల కడుపునొప్పికి పరమాహంసక్రియ

ఆదివారమునందు నల్లవుప్పి వేరుపట్ట దెచ్చి కాటుకవలెనూరి నెల్లికాయ ప్రమాణము చక్కెరతో పుచ్చుకొనునది. ఈ ప్రకారము మూడుదినములు పుచ్చుకొనిన ముట్టుకుట్ట శూలకడుపు నొప్పి మానును.

ఉపరసముల దినుసుల పేర్లు

తురుసు హేమక్షికం కంచుమాక్షికం రజితమాక్షికం లోహ మాక్షికం కాకమాక్షికం హేమాభ్రకం రక్తవర్ణాభ్రకం కృష్ణవర్ణాభ్రకం శ్వేతాభ్రకం ముద్దకాంతం రాతికాంతం రాతి నార సహస్రభేది కర్పూరశిలాసత్తు రాతిమదం అంజనరాయి నల్లరాయిస్ఫటిక వర్ణరాయి సుక్కారాయి సూదంటు కాంతంలక్కవర్ణ కాంతం రాజ వర్తనం గరుడపచ్చరాయి పెంకుయిటిక రాయి యెముక వెంట్రు కలు ఎంద్రకాయ చలవరాయి కురువిందపురాయి పందికొమ్ము దుప్పికొమ్ము ఎద్దుకొమ్ము మేక పాలుపాక పల్లుభూనాగంఆరుద పురువు నాగరవండు (ఇది పాముకు నీళ్ళు తీసుకపోవు జంతువు) గుల్ల (ఇది తెల్లవుప్పి చెట్లలో వుండు నత్తగుల్ల) ఎఱ్ఱజలగ కాకిచిప్ప తాబేలు కోడి గ్రుడ్డుయేనుగ దంతముపగడము ముత్యము గోమేధికము పుష్యరాగము వజ్రము పచ్చనీలము రత్నము వైడూర్యము గంధకశిల కప్ప కోడి ఎలుగు గొడ్డు ముత్యపు చిప్ప శంకు కప్పవర్ణరాయి శిలావంగ ముశిలానాగము అన్నభేది అస్థిభేదిర్వర్ణభేదిమాంసభేది చవిటి మన్ను నల్లయిసుక రావి చిట్టెము చెకుముకి రాళ్ళు బిరుసురాయి తేనె వర్నపురాయి పసుపు వర్నము పందిముల్లు సముద్రపు నురుగు చేపముల్లు ఎలుకముల్లు ముండ్లశం ఖుపేరోజన నాగపచ్చ మంచిపచ్చ పడగపుట్ట తెల్లపలుకు రాయి సూదంటురాయి కాకశిల గందామృతం తగరం ఇసుక స్వర్ణయిసుక

నెమలిరెక్క కాననశిల రజతశిల నాగశిల తగరశిల కంచు శిల ఇత్తిళిశిల ఎఱ్ఱమన్ను శుద్ధమన్ను మేకకాలు నల్లతుమ్మెదకస్తూరి మృగం మేఘవర్ణపురాయి సముద్రపుపాచి సాలగ్రామం మాంసశిల దానిమ్మవర్ణశిల (దానింబపండువర్ణం) మృదురాయి కాశ్మీరస్ఫటిక కావిరాయి రాగియిసుక వంగయిసుక వెండి యిసుక లోహమిసుక నల్లస్ఫటికరాయి కురువిందశిల హేమశిల వంగశిల అయంయిసుక రాగిశిల ఇవి మొదలైనవి యుపరసములు దినుసుల పేళ్ళు.

ఉపరసములు

వాటిసముదాయగుణములు

తురుసుసున్నము-పాదరసమును చంపును. _

హేమాక్షికసత్తువలన-స్వర్ణము సున్నమై గురువగును.

తురుసుసున్నము వలన-రసము మారణ మగును.

రజతమాక్షికమువలన-రజతము సున్నమై గురువగును.

కంచుమాక్షికసత్తు వలన-కంచు సున్నమై గురువగును.

లోహమాక్షికసత్తు వలన-ఇనుము సున్నమై గురువగును.

కాకమాక్షికసత్తు వలన-పంచలోహములు సుందరమగును.

అభ్రకమునత్తు వలన- సూతకకట్టును.

రాతినారసత్తు వలన-రసగుళికకు వేగముగల్గును.

కాంముసత్తు వలన-త్వరలో దేహశుద్ధి గలుగును, ఉపరసములు సున్నమగును.

సహస్రభేదినత్తు వలన-సోరగంధిపాషాణము కట్టును.

రాతిమదముసత్తు వలన-సమస్తసరకులు గట్టి సున్నమగును.

అంజనరాయివలన - ఉపరసము లన్నియు సీనమగును.

నల్లరాయివలన-సకలసిద్ధి యగును.

స్ఫటికరాయివలన - కాయసిద్ధియు సకలసిద్ధియు గలుగును.

సుక్కారాయివలన-త్వరలో కాయసిద్ధి గలుగును.

చలువరాయివలన-శరీరము వేడియై చల్లారును.

నవలోహమువలన-నవలోహములు వేధయగును.

గరుడపచ్చరాయివలన-సకలవిషములు హరణమగును.

చిల్లపెంకువలన-రసగుళిక దోషనివారణమగును.

ఇటిక రాయివలన-రసగుళిక ప్రకాశించును.

ఎముకవలన-దేహము ఇనుమువలె దృఢము గలుగును.

రోమమువలన-గుళిక మహావేగము గలుగును.

నత్తగుల్లవలన-నాలుకమృదువు గలిగి గీతము పాడును.

ఎంద్రకాయవలన-పాదరసము కట్టును.

నాగరవండువలన-గమనమార్గములో దాహ మణచును.

కాకిచిప్పవలన-సోరగంధిపాషాణము నల్లసీసమువచ్చును.

తాబేటివలన-భూమిలో పాగముఅనదు.

కోడిగ్రుడ్డు పెంకువలన-తెల్లతగరము నీరు దీయును.

ఏనుగదంతమువలన-పెట్లుప్పును కట్టును,

పందికొమ్మువలన-పాషాణము యెఱ్రగించును.

మేకకొమ్మువలన-ఉప్పులన్నియు గురువగును.

భూనాగమువలన-రసగుళిక గురువగును.

ఆరుద్రపురుగులవలన-అంతరమార్గములో నిలువవచ్చును.

ఎఱ్ఱజలగవలన-అంతరమార్గములో నడువవచ్చును.

మండూకమువలన-గమనమార్గములో విశేషము మాట్లాడవచ్చును,

కోడివ్వలన-రెండు దవడలకును దృఢము గలుగును,

భల్లూకమువలన-మార్గములో స్తంభనమగును,

శంఖువలన-ఇతరులకు కనుపడడు,

ముత్యపుసత్తువలన-నవాక్షారము ముత్యమువలె కట్టును,

ముత్యమువలన-రసము మణియగును,
ప్రవాళమువలన-రసము వేధ యగును,
గోమేధికమువలన-ఇంద్రజాలవిద్యల నాడవచ్చును.
పుష్యరాగమువలన-భూమిలో మరిగిన వన్నియు దెలియును,
రసవజ్రమువలన-సున్నములన్ని కారమెక్కును,
మరకతపచ్చవలన-సూర్యకిరణము లన్నియు మంచుగా చల్లనగును.
నీలమువలన-మైల్‌తుత్తం గురువగును.
రత్నముకెంపువలన-ధాతు వంతయు తామ్రమగును,
వైడూర్యమువలన-కర్కాటకములు మొదలైనవి యడంగి యుండును.
గండశిలవలన-నాగము తామ్రగును.
చూడారాతివలన-నవలోహములు సిద్ధించును.
బలపఱాయివలన-తాళకము సీసమగును.
బిరుసుఱాయివలన-మనోశిల తామ్రమగును.
మండూకవర్ణపుఱాయివలన-రసగుళికభూమిలో నుండక యెగురును.
శిలావంగమువలన-పాషాణము భస్మమగును.
శిలానాగమువలన-సురాకారము సిందూరించును.
అన్నభేదివలన-నవరత్నములన్నియు నీరగును.
అస్థిభేదివలన-నవరత్నములన్నియు నీరగును.
స్వర్ణభేదివలన-నవలోహములన్నియు నీరగును.
మాంసభేదివలన-ఉపరసములు నీరగును.
చవిటిమన్నువలన-ఉపరసములన్ని నీరగును.
ఊతిచిట్టెమువలన-దేహము ఊతిస్తంభమువలె నగును.

నల్లయిసుకవలన-స్వర్ణము గురువగును.
ఎఱ్ఱమన్నువలన-నల్లసీసము తామ్ర మగును.
శుద్ధమట్టివలన-అయము తామ్రమగును.
మేకపాలువలన-రజతము తామ్రమగును.
నల్లతుమ్మెదవలన-రసగుళికకు గీతముగలుగును.
అడవిపందిముల్లువలన-పాదరసముపాలువలెనై మృదువు గలుగును.
ముండ్లయెలుకవలన-సవ్వీరము తామ్రమగును.
సముద్రపునురుగువలన-పెట్లుప్పుకట్టును.
చేపముల్లువలన-గౌరికట్టి సీసమగును.
ముండ్లశంఖువలన-శంఖుపాషాణము సీసమగును.
పేరోజనవలన-గగనమార్గములో వేగముగల్గునున.
నాగపచ్చవలన-ఉప్పుతామ్రమగును.
మరకతపచ్చవలన-ఇనుము తామ్రమగును.
పగడపుట్టవలన-వెలిగారము పొంగక సిందూరించును.
తెల్లపలుకుఱాయివలన-తెల్లతగరము నీరుతీయును
కదండురాతివలన-పాతాళనిధు లన్నియు దెలియును.
కాకశిలవలన-కాంతము తామ్రమగును.
గాండామృగమువలన-సర్పవిషము లన్నియు నివర్తించును.
కస్తూరిమృగమువలన-దేహకంపు నివారణ మగును.
మందారశిలవలన-హోరతికర్పూరము తామ్రమగును.
సముద్రముపాచివలన-నెరసినవెంద్రుకలు తుమ్మెదవలె నల్లగా నుండును.
సాలగ్రామమువలన-స్వర్ణము తామ్రమగును.
మాంశిలవలన-రసగుళికకు దృఢముగలగును

కాశ్మీరస్ఫటికవలన-కైలాసపతి దర్శనమగును
కావిఱాయివలన-తెల్లతగరము తామ్రమగును
రాగియిసుకవలన-సవ్వీరము తామ్రమగును
నాగమువలన-పాదరసము తామ్రమగును.
నల్లసీసముయిసుకవలన-ఇంగిలీకము తామ్రమగును.
తెల్లతగరము యిసుకవలన-వెలిగారము తామ్రమగును.
రజతయిసుకవలన-గౌరిపాషాణము తామ్రమగును.
స్వర్ణయిసుకవలన తాళకము తామ్రమగును.
తెల్లతగరము యిసుకవలన వెలిగారము తామ్రమగు.
లోహముఇసుకవలన మనోశిల తామ్రమగును.
నెమలిరెక్కవలన చంద్రమండలములో చలిమిరి పోయి వేడిమి గలుగును.
జలపెళునుఱాయివలన అశ్వదండపాషాణము తామ్రమగును,
కాననశిలవలన గమనమార్గము వేగము నిల్వమంటే నిలుచును.
కురువిందంఱాయివలన పదునుగల యాయుధములు గ్రుచ్చుకొనదు.
రజతశిలవలన మైల్‌తుత్తము సిందూరించును.
హేమశిలవలన పాషాణంలన్నియు సిందూరించును.
తెల్లసీసంవలన దేహంబునకు చుఱుకుతగలదు.
నల్లసీసంవలన పచ్చకర్పూరం తామ్రమగును.
అయంవలన దేహమినుపస్తంభంవలె నుండును.
పంచలోహంవలన పటికారం తామ్రమగును.
కంచులోహంవలన సురాకారం తామ్రమగును.
తామ్రమువలన-రాతియుప్పు తామ్రమగును.
ఇత్తడివలన సురాకారం తామ్రమగును.

ఇవి యుపరసముల గుణసముదాయకములు ఇవి యెఱిగిన వైద్యసిద్ధి కాయసిద్ధి కల్పసిద్ధి అనునట్టి యష్టసిద్ధులున్ను యోగసిద్ధి రసగుళికసిద్ధియు కలుగును.

పాషాణములు వివరము

కొండలయందు బుట్టిన పాషాణములు ముప్పది రెండును పరంగియుప్పు పాషాణములు ముప్పది రెండును చేర్చి మొత్తం అరువది నాలుగు పాషాణములు.

పర్వతములయందు బుట్టిన పాషాణములును వాని సముదాయగుణంబులు

కర్కట పాషాణధాతువువలన నల్లసీసము సిందూరించును
గోళకపాషాణధాతువు వలన తెల్లతగరము సిందూరించును
సూతపాషాణధాతువు వలన నాగము హేమవర్తమగును
తాళకధాతువువలన వంగము భస్మమగును,
గంధకధాతువు వలన సవ్వీరము పొక్కును,
వీరపాషాణధాతువు వలన నవలోహములు భస్మీకరించును.
వైక్రాంతధాతువు వలన తాళకము భస్మమగును.
తాళకపాషాణధాతువు వలన తాళకము శుద్ధరజతమగును.
మృతుపాషాణధాతువు వలన నాగము హేమించును.
శీర్‌బంధపాషాణధాతువు వలన రసగుళికకు బహువేగము గలుగును.
తొట్టిపాషాణధాతువువలన గుళికకు ధూమముగలుగును
అశ వంతపాషాణధాతువువలన రసగుళిక కతివేగముగలుగును.
శంఖుపాషాణధాతువు వలన తామ్రము రజతమగును.
తుత్తపాషాణధాతువువలన నాగం తామ్రమగును.
పలందురుపాషాణధాతువు వలన లోహంబులు హేమించును.

కాంతపాషాణధాతువు వలన జాములో కారసిద్ధి యగును.
ఇంగ్లీకపాషాణధాతువువలన -నల్లసీసము తామ్రమగును.
కర్కాండపాషాణధాతువువలన -మైల్‌తుత్తము గురువగును.
హరిదళపాషాణధాతువువలన-సీసముకట్టును.
మణిశిలధాతువువలన-సిందూరములు ధాతువగును.
అటుకులపాషాణధాతువువలన-అష్టసిద్ధిగలుగును.
సలాంగపాషాణధాతువువలన-తాళకము వేధించి హేమించును
ఆతిపాషాణధాతువువలన-నలసీసము కట్టును
కన్విరిపాషాణధాతువువలన-తామ్రము హేమించును.
అంజనపాషాణధాతువువలన-ఆయుము సీసమగును.
కచ్చాలపాషాణధాతువువలన-తెలపలుకుటాయి తామ్రమగును.
సీతాంగపాషాణధాతువువలన-మైల్‌తుత్తము ధవళవర్ణమగును.
కార్‌ముగిల్ పాషాణధాతువువలన-పాదరసమునల్లమగును.
తెల్లపాషాణధాతువువలన కాంతము సీసమగును ఉక్కుసీసమగును
అభ్రకపాషాణధాతువువలన-పాదరసముకట్టును
గౌరీపాషాణధాతువువలన-పాదరసము తామ్రమగును.
ఈ ముప్పదిరెండు పాషాణములు కొండయందు బుట్టును.
ఇక పరంగియుప్పు పాషాణములు ముప్పది రెండును
చెప్పుచున్నాను.
ఈ పరంగివుప్పు పాషాణములు కుప్పెలో కాచి కుప్పెలో
వంటచేసే వివరణము
లొట్టిపాషాణధాతువువలన-మైల్‌తుత్తము గురువైన నవలోహములు
హేమించును.
యెరునాధతొట్టి పాషాణధాతువువలన-గౌరి కట్టును
చెప్పుతొట్టిపాషాణధాతువువలన-నవలోహములు వేధయగును.

అయతొట్టిపాషాణధాతువువలన-గళంకములకు మొదటిదగును.
ముదారుశింగుపాషాణధాతువువలన-పరంగివుప్పునరుకులకు
మొదటి దగును.
రక్తశృంగిపాషాణధాతువువలన-సకలమును తామ్రమగును.
రజతశృంగి పాషాణధాతువువలన-తాళకము మిశ్రమగును.
హేమశృంగివలన-మయిల్‌తుత్తం వేధయగును.
పుల్‌తొట్టిపాషాణధాతువువలన-పాదరసము కట్టును.
తిమురుగల పాషాణధాతువువలన-రసము మారణయగును,
కారుముగిల్ పాషాణధాతువువలన-తాళకము నలుపెక్కి వేధ
యగును.
లింగపాషాణధాతువువలన-తామ్రము శుద్ధియగును
తెల్లపాషాణధాతువువలన-తెల్లసీసము సున్నమగును
గౌరిపాషాణధాతువువలన-నల్లసీసము సున్నమగును.
సవ్వీరపాషాణధాతువువలన-నవలోహములు సున్నమగును.
గంధకపాషాణధాతువువలన-మైల్‌తుత్తము సున్నమగును.
నానగంధిపాషాణధాతువువలన-సరుకులకళంకము నల్లమగును.
తాళకపాషాణధాతువువలన-ఆయము నీరుగా కరుగును.
పగడపుట్టపాషాణధాతువువలన-బంగారము సింధూరించును.
కోడాసురిపాషాణధాతువువలన-మైల్‌తుత్తము గురువగును
పంచపక్షిపాషాణధాతువువలన-బోహము తామ్రాదులు వేధయగును
కుంకుమపాషాణధాతువువలన-నవలోహములు హేమించును
రక్తవర్ణపాషాణధాతువువలన-నవలోహంబులు హేమించును
తుత్తపాషాణధాతువువలన-తాళకము భస్మీకరించును.
తురశిపాషాణంవలన- రసము కట్టును
రజతపాషాణధాతువువలన-నవలోహములు రజితమగును.

సూతపాషాణమువలన - కాయసిద్ధి యోగసిద్ధి కలుగును.
నీలపాషాణధాతువువలన-వెండిభస్మము చేర్చిన తామ్రము వేధయగును.
కోడితల గ్రంధిపాషాణధాతువువలన-రసము సింధూరమగును.
సౌరగ్రంధిపాషాణధాతువువలన-తాళకము నలుపెక్కును,
లవణపాషాణమువలన - పాదరసము కట్టును.
నాగపాషాణమువలన - నాగముతో జేరి స్వర్నము గురువగును.
ఇంద్రపాషాణధాతువువలన-మైల్‌తుత్తము వేధ యగును.

ఈ పరంగి పాషాణములు ముప్పదిరెండును కాళి కుప్పెలో వంటవండి చేసేది.

కారసారములు అనగా 25 ఉప్పులు

వషల పూనీరు నవాచ్చారము సద్యక్షారము యవక్షారము కాచలవణము ఏకంపచ్చారము పటికారము తిలాలవణము వెలిగారము ఆరతికర్పూరము సారవుప్పు అమరివుప్పు కల్లుప్పు సురాకారము ఇందుప్పు గాజుప్పు గంధకలవణము సింధులవణం పొన్నాంబరు సముద్రపునురుగు పచ్చకర్పూరం ఘీనాంబకు బిడాలవణం చవిటివుప్పు ఈ యిరువదయిదు వుప్పులు వైద్యవాదంబులకు ముఖ్యమైనవి గనుక యిరువదయిదు వుప్పులు గుర్తెరిగి వైద్యౌషధంబులకు వుపయోగించుకొనునది.

నవలోహంబులు గుణ సముదాయంబులు

స్వర్ణభస్మంవలన కాయసిద్ధి హేమసిద్ధి
రజతభస్మంవలన సరకులన్ని కట్టి హేమించును.
తామ్రభస్మంవలన సకలసరకులకు గురురాయడు,
వంగసున్నంవలన అనేకలోహములు హేమించును,
తెల్లతగరసున్నంవలన నవాసారం కట్టిదంతమగును,

సత్తుభస్మంవలన తాళకం గురువగును.
పంచలోహభస్మమువలన-మనశ్శిల సింధూరించును,
ఇత్తడిభస్మమువలన-నవలోహములు హేమించును,
అయభస్మమువలన-మహాకాయసిద్ధి గలుగును,
ఉక్కుభస్మమువలన-ఉపరసములన్ని సత్తగును,
నాగసున్నమువలన-తామ్రము వేధయగును.

ఈ ప్రకారము లోహములు గుణములు తెలిసికొని వైద్య శాస్త్రపద్ధతి యౌషధములు చేసికొనేది.

ఉపరసములు 160న్ని సత్తుచేసే వివరములు

పెల్లుప్పు కల్లుప్పు పుల్లటికాయ గాడిదమూత్రము పటికారం ఇందుప్పు బూడిదగుమ్మడికాయ రసము మనుష్యమూత్రము ఇవి అన్ని సమభాగముగా చట్టిలో వేసి కలిపి ఉపరసములలో యేదైన నొకటి పొడిగా నూరుకొని గుడ్డవదలుగా మూటగట్టి డోలాయంత్రముగా యీ రసమంతయు నిమిడే వరకు పొయ్యిమీద వండి తీసికొని కాడిలో వేసి కడిగి యెండబెట్టేది. తర్వాత చవిటిమీద పూత 2 పలములు నవాచ్చార 2 పలములు వెలిగారము 2 పలం సవ్వీరం 2 పలం గురిగింజలు 2 పలం వెన్న 2 పలములు, తేనె 2 పలములు బెల్లము 2 పలములు, అముదపప్పు 2 పలం సురాకారం 1 పలం యివన్నియు సురాకార జయనీరులో మర్దనచేసి పక్వమైన తర్వాత మూడుపాళ్ళు జేసి ఒక పాలు యెండియుండెడు యుపరసంబుతో చేర్చి బాగామర్దించి మూసలోనుంచి కొలిమిలో బెట్టి వూదునదిసత్తుదిగును.

ఈ సత్తంతయు నెత్తికొని మరియొక పాలుతో సత్తు జేర్చినూరి మూసలో బెట్టి కరిగేది తిరుగా సత్తుదిగును. మఱియొక పాలు సత్తుజేర్చి మర్దించి మూసలోబెట్టి కరిగించి యెత్తుకొనునది. ఈ

సత్తును వేరే మూసతొ నుంచి వెలిగారము పొంగించి సత్తుతో వేసి కరిగి పాత్రలో వంచుకొనునది. రసగులికకు చురుకు యిచ్చునది. ఉపసరము లన్నియు నీ ప్రకారము సత్తుగా చేసికొనునది.

శత్రుమిత్రములైన యౌషధములు

మైల్‌తుత్తమునకు శత్రువులు	మైల్‌తుత్తమునకు మిత్రములు
చవుడు-తొట్టిపాషాణము	తాళకము-నవాచారము
సురాకారము-ఆరతికర్పూరము	వెలిగారము - సర్వీరము
అభ్రకము - తెల్లపాషాణము	గంధకము - పాదరసము
కల్లుప్పు - పంచలోహములు	రసకర్పూరము- మనశ్శిల
ముదారుశింగు - కాంతము	గౌరి మాక్షికము
ఇందుప్పు నాగము	ఇంగ్లీకము
వంగము చవుటికారము	ఇవి యన్నియు మిత్రములు
ఇవి యన్నియుమైలుతుత్తముకు	సమస్తమైన వైద్యవాదములు
శత్రువు లని దెలియవలెను.	యిందులోవున్నది
నవాక్షారములకు శత్రువులు	నవాక్షారమునకు మిత్రువులు
కల్లుప్పు ఇందుప్పు	తాళకము మనశ్శిల
పటికారము గాజుప్పు	గంధకము వెలిగారము
ఇనుము కాంతము	సురాకారము
వంగము కోడిగ్రుడ్ల పెంకులు	వీరము యింగిలీకము
స్ఫటికటాయి అతిసున్నము	రాతినార గౌరి
నల్లసీసము సముద్రపునురుగు	నత్తుమాక్షికము
అభ్రకము చవుడు కాకిచిప్పలు	తామ్రము
ఇవి శత్రువులు	ఇవి మిత్రములు
సురాకారమునకు శత్రువులు	సురాకారమునకు మిత్రములు
నల్లసీసము చౌడు	ఇందుప్పు

ఆరతికర్పూరము	కల్లుప్పు వెలిగారము
తెల్లతగరము	ఇంగిలీకము-సర్వీరము
మైల్‌తుత్తము	తుత్తము-తాళకము
తెల్లపాషాణము	నాగము-సముద్రపునురుగు
ఇనుము	రజతమాక్షికము
తామ్రము	కంబడి-ప్రాతచింతపండు
కాంతము	వెంద్రుకలు
మనశ్శిల	ఇవి సురాకారమునకు
తొట్టిపాషాణము	మిత్రములు
గంధకము	
మృదారుశింగు	
తిమురాపాషాణము	
కోడిగ్రుడ్ల పెంకులు	
సొరగ్రంధిపాషాణము	
సురాకారశత్రువులు	
కల్లుప్పు శత్రువులు	కల్లుప్పు మిత్రములు
వీరము-చవుడు	రసకర్పూరము
ఆరతికర్పూరము	ఇనుము
పటికారము	రాగి
కాంతము	వెలిగారము
ఇందుప్పు	గౌరి
మృదారుశింగు	నాగము
పగడపట్ట	గంధకము
మనశ్శిల	తాళకము
ప్రాతచింతపండు	రజతమాక్షికము
ఇవి కల్లుప్పు శత్రువులు	అభ్రకము

	ఇంగిలీకము
	వంగము
	వైద్యవాదము ఇందులో పొక్కి
	నది సూతమునుగట్టి ఇందులో
	సింధూరించవలెను.
వెలిగార శత్రువులు	
శిలాసత్తు	
పులుసు	వెలిగార మిత్రములును పటి
అండము	కార శత్రువులను ఒకటి
ఆరతికర్పూరము	యగును, యివి
సున్నముదినుసులు	పాషాణోపరసములు
యావత్తును	
రసకర్పూరము	లోహములు మొదలయినవి
మిగత యుపరసములు	పటికారమిత్రములు యివి తెలిసి
పాషాణములు	కొనిన వాడేవైద్యుడు
లోహములు మొదలయినవి	ఈ శత్రువులను తెలిసికొని
అన్నియు వెలిగారమునకు	యీ సరకులను కూడ జేర్చి
మిత్రములని యెరుగునది	పుటము వేస్తే సున్నమగును. ఈ
	సున్నములోసత్తు బీజములు,
	నుపరసములు చేర్చి లోహము
	లలో యిచ్చిన గురువగును.

స్వర్ణశత్రువులు

నాగము-మాక్షికముగౌరి-తెల్లపాషాణము మృదారు శింగికము కోడి గ్రుడ్ల పెంకులు పాదరసము గంధకము కాంతము పొన్నాంబరు

వంగము సురాకారము చవిటుప్పు తాళకము కాకిచిప్పులు మన శ్శిల అశ్వదంతపాషాణము గోముఖపాషాణం సవ్వీరము యివి తప్ప మిగత యావత్తు సరుకులన్నియు శత్రువులను ముందు చంపుకొని తర్వాత మిత్రులను జేర్చుకొని మూసలోబెట్టి యూదితే సున్న మగును. ఈ స్వర్ణసున్నమువలన సకలమును కట్టుబలోహాదు లన్నియు గుర్రువగును.

పాదరసశత్రువులు	పాదరసమిత్రములు
ముదారుశింగి	అభ్రకము-నాగము
గౌరి-తెల్లపాషాణము	నల్లసీసము-మనశ్శిల
అశ్వదంతపాషాణము	గంధకము-వీరము
సద్యక్షారము-పెట్లుప్పు	తాళకము-తొట్టిపాషాణము
యినుము-కాంతము	వెండి-తామ్రము
ఆరతికర్పూరము	మైల్‌తుత్తము
పొన్నాంబరు	నవాచారము
పూరము	వెలిగారము
రాతిచవుడు	అంజనరాయి
మాక్షికం	తుత్తం
చౌటిపూత	తిమురుగలపాషాణం
	పగడపుట్టపాషాణం
యినుము శత్రువులు	యినుము మిత్రములు
వెలిగారము-కలంచు	వెండి-నాగం
అభ్రకం-కోడిగ్రుడ్ల పెంకులు	కఫరి-పూర్ణం
మాక్షికం-మనశ్శిల-పంగం	తామ్రం-నవరత్నంబు
కాకిచిప్ప-గంధకము	భూనాగం-సువర్ణం
నవాచారం-శృంగి	గంధకతామ్రం

గౌరి-శంకుపాషాణం	ఆరతికర్పూరం
చవిటిపూత-శిలాసత్తు	మయూరతామ్రం

కాంత శత్రువులు

సూదులంటుకాంతము	లక్కవర్ణపుకాంతము
ముద్దకాంతము	రాతికాంతము

ఈ నాలుగు విధములైన కాంతములకు శత్రువులు మిత్రములు యేవి యనగా అయుమునకు శత్రువులు మిత్రములు యేయే సరకులున్నదో అవి యేకాంతమునకు శత్రువులు మిత్రములని తెలిసికొనవలయును.

నాగమునకు శత్రువులు

గుల్ల అండం పెట్లుప్పు కల్లుప్పు స్ఫటికము సువర్ణము వెండి కంచు ఎంద్రకాయ పెంకులు వీరము మృదారుశింగు మిరియాలు అభిని తెలపాషాణం వస అన్న భేది ఇవి శత్రువులు.

నాగమునకు మిత్రములు

కాంతము బిలాసత్తు గంధకము మయూరాభ్రకము పాదరసము చెఱకు తామ్రము నవాసారము హేమాక్షికము గౌరిభూనాగము నల్లసీసము

నల్లసీసమునకు శత్రువులు	నల్లసీసమునకు మిత్రములు
అయం-కాంతము	మయూరతామ్రము
కాకిచిప్పలు	భూనాగతామ్రము
కోడిగ్రుడ్ల పెంకులు	నాగతామ్రం
సత్తు-గంధకము	తెల్లసీసము
నత్తగులు-గౌరి	తగరము
ఊతిసున్నము	పాదరసము

పై చెప్పుచు వచ్చిన మహోపరసములును మహాపాషాణాదుల గుణములునున్న లోహాది వుప్పులవివరములున్ను వీని శత్రు మిత్రములును ఇవి చేసేపనులును, వీని సముదాయ గుణములును తెలిసినవాడే వైద్యవాదియని తెలిసికొనవలయును.

అరువైనాలుగు పాషాణములు

సత్తుచేయు విధానము

కల్లుప్పు-సున్నము - వీరసున్నము-దినుసు 1-కి 1 పలము చొప్పున యెత్తికొని పెట్లుప్పు జయనీరులోకలిపి మర్దించి యేదైన నొక పాషాణమునకు నాలుగుజాములు చురుకిచ్చునది ఈ జయనీరు చురుకివ్వక ముందు పాషాణమును శుద్ధి జేసికొనునది.

శుద్ధివిధానము

మోదుగ ఆకుల రసము 1-పడి బాడిదపుఆకురసము 1-పడికుప్పింటాకురసము 1-పడి వామిటాకురసము 1-పడి కాక రాకు రసము 1-పడివావిలాకురసము 1-పడి బూడిదగుమ్మడి కాయరసం 1-పడి గాడిద మూత్రము 1 పడిక్కాడి 1 పడి ఊతి సున్నం 1 పడి చిత్రికూరాకు రసం 1 పడి ఎలుకచెవ్వాకుచారు 1 పడి తెల్లగలిజేరు రసం 1 పడి గురిగింజాకు రసం 1 పడి నరమూత్రం 1 పడి మేకమూత్రం 1 పడి తాటికల్లు 1 పడి పూనీరు 1 పడి శంఖభస్మం 1 పడి ఇవి యన్నియు ఒక పెద్ద కుండలో కలిపి పాషాణంబును వస్త్రములో మూటగట్టిడోలా యంత్రంబుగా యీ రసములన్నియు నింతవరకు పొయ్యిమీద వుంచి వండేది ఈలాగువండి కాడిబోసి కడిగి ముందుజెప్పిన సురాకారజయ నీరులో నాలుగుజాములు చురుకిచ్చేది. తర్వాత మైలుతుత్తం పూనీరు క్షాతిసున్నం శంఖుసున్నం సురాకార జయనీరుతో మర్దించి మైనపక్వంబులో పాషాణమునకు కవచమిచ్చి పైన సీలచేసి పుటం వేయగా సత్తుదిగును.

సత్తుకు సరిగా వెలిగారం యిచ్చి వజ్రమూసలో బెట్టి మూసకు సీలయెట్టి యిచ్చి కొలిమిలో కరిగి యెత్తుకొనినసత్తగును.

ఈ ప్రకారము అరువైనాలుగు పాషాణములసత్తు యెత్తుకొనునది, ఈ సత్తు 1-పలము అపరంజి 1-పలము పాదరసము 1-పలము ఇవి యన్నియు గంధకముతో చేర్చి సింధూరించుకొని పుచ్చుకొనునది. దేహము బంగారుచాయగా నుండును.

సరకులు కరిగిపోయుడమునకు మిత్రులు

టెంకాయపాలు మేకపాలు తేనె ఇప్పుపూలు రసము నెయ్యి బొంతజెముదురసము యివి సమముగా కొలిచి పాత్రలో బోసి నల్లగాజులు 3-పలాలు వెలిగారం 2-పలాలు నవాచారము 2-పలాలు యివి పొడిచేసి పై రసములో కలుపుకొని యీ రసములో సరుకులు మూడుమార్లు కరిగి పోసిన యెడల కల్మషములు తెగును. సత్తువర్గములును తామ్రము మొదలయిన లోహవర్గములును మూడుమార్లు కరిగి పోసిన పక్షమున మైనమువలె మృదువై తెల్లగించి తేటగా నుండును.

మూలికవలన తామ్రముచేయు విధానము

సిలిఆకు ఎఱ్ఱతారపువ్వు ఎఱ్ఱఅల్లిపువ్వు ఎఱ్ఱబచ్చలి చేతరాని ఆకుదొండాకు అడవిమల్లె ఎఱ్ఱచిత్రమూలము ఎఱ్ఱచేతరాసి ఎఱ్ఱ గుంటగలగర చిత్రికూర యివి వేరుగా రసముతీసికొని బాండములలో బోసి తర్వాత కోడిగ్రుడ్ల కరువు గురిగింజలపప్పు. పటిక ఈ మూడును పొడిచేసి పై పసరులోపోసి మూడుదినములు వూరబెట్టి తర్వాత పొయ్యిమీద నుంచి కాచేది కాచేటప్పుడు వెలిగారము నవాసారము యిందుప్పు మైనము యీ నాలుగు సరకులు ఒకటిగా మంటవేసి యీ పసురులన్నియు నింకిన తర్వాత బాగా సీలమట్టి యిచ్చిమంట వేసేది బూడిద యౌను యీ బూడిదకు నెనిమిదవ

పాలు ఆవు నెయ్యి వెలిగారము బెల్లము తేనె గురి గింజలుపై బూడిదతోడ కలిపి సురాకారం పదియవపాలు వేసి మూడు దినములు మర్దించి మూస నుంచి కరిగేది తామ్రం దిగును.

మూలికవలన సీసము చేయువిధానము

పొన్నగంటిఆకురసము సొర ఆకురసము తిప్పతీగరసము చెప్పు తట్టాకురసము దొండాకురసము చేకొణితిఆకురసము బొద్దిఆకు రసము తెల్లగలిజేరు ఆకురసము నేలగొలిమిడి ఆకురసము దుష్ట పాకు రసము యీ రసములు మునుపటివలెనే భావనచేసి సత్తు తీసుకొని రసగులికకు చురుకు యిచ్చునది. గులికను పుటము వేయునది, రసము మునుపటి యెత్తే యుండును, ఈ ప్రకారము 21 మార్లుజేసేది, గులికకు సత్తులు యిచ్చేది. స్వరూపమనే గులికెయౌను దీనివలన మూడులోకములు సంచరించి రావచ్చును.

రసవర్గములు పాషాణములు ఉప్పువర్గంలైన కారసారంబులును లోహాదులవర్గంబులును ఉపరసవర్గంబులును వీనియొక్క పంచ భూతములు యేదియో ఆ వివరం తెలుసుకొంటే వైద్యవిధానం నెరుంగవచ్చును.

పంచభూతంబుల యొక్క వర్ణ నిర్ణయంబులు

పృధ్వి-మన్ను పృధ్వివర్ణం-బంగారంఅప్పు-నీరుఅప్పువర్ణం స్పటికం తేజో-అగ్ని తేజోవర్నం-తామ్రం వాయుః- గాలి వాయువు వర్ణం-నలుపు ఆకాశమ్-మిన్ను ఆకాశవర్నం-పొగ పృధివి అంశం-వెండ్రుకలు చర్మం మాంసం నరంబులు అప్పు అంశం తెల్లనీరురక్తం ములగ తెల్లమాంసం జవ్వ తేజోఅంశం ఆహారము నిద్ర భయం క్షోభం భోగం వాయు అంశం దేహం చల్లనగుట బిగుసు కొనుట నడచుట భారమగుట కదలుట ఆకాశ అంశం కామం క్రోధలోభం ఆహం ఆశ్చర్యం.

పృథ్వి-మలము, అప్పు-మూత్రము తేజస్సురక్తము రక్తముతోఁ జేరిన నీరు వాయువు చనుబాలు ఉమీనీరు ఆకాశము బిందువు శుక్ల శోణితములు ఈ అయిదును మహత్తయిన గురువులు.

పృథ్వి అంశము-బంగారము. అప్పుఅంశము-సీసము తేజో అంశము-తామ్రము వాయుఅంశము-యినుము ఆకాశ అంశము నాగము అనగా సత్తు ఈ అయిదును పంచభూతలోహములు పైన చెప్పిన సింధూరములును కళంకములును యీ పంచభూత లోహములు అయిదును శుద్ధిచేసి వీనిమీద ప్రయోగించునది.

పంచభూతలోహములు శుద్ధిజేయు విధానము

అపరంజి బంగారమును రేకులుగా కొట్టించి కావిరాతిని నిమ్మ పండ్ల రసముతో మర్దించి అపరంజి రేకునకు పట్టించి కొలిమి నిప్పులో బాగుగా వాడ్చునది. ఈ ప్రకారము నాలుగుమార్లు రేకు నకుపట్టించి నాలుగుమార్లు నిప్పులో నెఱ్ఱగా గాచేది, అపరంజి శుద్ధియౌను.

తామ్రము రేకుగా కొట్టించి గురిగింజలు పెట్లుప్పు యీ రెంటికి సమ పటికార యీ మూడున్ను నిమ్మపండ్ల రసంబును మర్దించి తామ్రరేకునకు పట్టించి కొలిమినిప్పులో నెఱ్ఱగా గాచి గాడిదమూత్రంబులో వేసేది. ఈ ప్రకారము యేడుమార్లు వేయగా శుద్ధియౌను.

ఇనుము రాపొడి నిమ్మపండ్లరసాన మూడుదినములు నానబెట్టి బాగా కడిగి యెత్తివేసి కల్వములో నుంచి ఎఱ్ఱవుల్లి గడ్డలరసముతో మర్దించి మూసలో నుంచి కడిగి యెత్తుకొనగా శుద్ధియగును.

నల్లసీసము మూసలో కరగించి కలబందరసములో పోసేది ఇట్లు యేడుమారులు కరిగి పోస్తే శుద్ధియవును.

నాగము యేడుమార్లు కరిగించి యిప్పనూనెలో పోస్తే శుద్ధియవును

కారసార పంచభూతములు

కల్లుప్పు శక్తివుప్పు పెట్లుప్పు వెలిగారము కర్పూరము ఇందుప్పు నవాచారము చవిటివుప్పు మైలుతుత్తము నీరుప్పు పృథ్వివి అంశం అప్పు అంశము తేజోఅంశము వాయుఅంశము ఆకాశఅంశము ఈ పంచభూతములు. వుప్పులను తెలుసుకొనిన పక్షంబున యిందులో వైద్యవాదములు యిమిడియున్నది. గురు భస్మములకు యీ అయిదు కావలెను, సింధూరములు గురువులు చేసేయెడల ఈ పంచభూతములు కావలెను, సరకులను కట్టేటప్పుడు కళంకములను మైనములకు యీ అయిదును కావలయును చక్కగా తెలుసుకొనునది.

పంచభూతములు ఒకటితో నొకటి లయమగు విధానములు

పృథ్వివి-అప్పులో లయము,
అప్పు-తేజస్సులో లయము,
తేజస్సు-వాయువులో లయము,
వాయువు-ఆకాశములో లయము,
ఆకాశము-బయలులో లయము.

పాషాణ పంచభూతములు

తొట్టిపాషాణము కార్‌ముగిల్ పాషాణము పగడపుట్టపాషాణము శృంగిపాషాణము తిమురుగలపాషాణము యిదె అగ్ని పాషాణము ఇవి అయిదును పృథ్వివి భూతములు గౌరిపాషాణము శంఖు పాషాణము కుక్కుటపాషాణము అశ్వదంతపాషాణం తెల్లపాషాణం ఇవి అయిదును నప్పుభూతంబులు తాళకం వీరం గంధకం హరిధళంకము హరిదళము సొరగంధిపాషాణము. ఇవి అయిదును తేజోభూతములు పులొట్టిపాషాణము పంచపక్షిపాషాణము సర్కాండ పాషాణము రక్తపాషాణము మనశ్శిల ఇవి అయిదును వాయు

భూతములు లింగపాషాణము కాకపాషాణము కోడిదనవగ్రంధి పాషాణము యింగిలీక పాషాణము రసపాషాణముయివి అయిదును ఆకాశభూతములు.

ఉపరస పంచభూతములు

సిలాజిత్తు భూనాగము శంఖుకాకి చిప్పలు ఎముకలు మాక్షికము సహస్రభేది అన్నభేది అయంకాంతం చుక్కా ఊయి అభ్రకము రాజావర్తనము కోడిగ్రుడ్ల పెంకులు ఎంద్రకాయలు ఆరుద్రపురుగులు కంచు ఊతినార వెంద్రుకలు తుత్తము కాంస్యము పృధ్వి అంశము నాగరపండు అప్పుఅంశం నెమలిరెక్క తోజో అంశము రాతిమదము వాయు అంశము నెమలిరెక్క తోజోఅంశము రాతి మదము వాయుఅంశము మృత పాషాణము ఆకాశ అంశము కారసార పంచభూతములలో పాషాణపంచభూతములు లయమౌను ఉపరసపంచ భూతములలో పాషాణము మిశ్రమము సిందూరములు కళంకములు అవి పంచలోహములో జేర్చికొనవలయును. పంచ భూతములలో నొకటి తప్పిన పక్షమున వైద్యగురువులు సిద్ధికాదు.

పెట్లుప్పు-జయనీరు

దశదీక్షలు జేసిన పెట్లుప్పు పంనెంద్రున్నర పలము, పూనీరు సున్నం ఒక పలం పటికారసున్నము ఒక ఫలం గంధకవుప్పు 2 పలము జేసియుప్పు 2 పలంబులు సముద్రలవణం 2 పలంబులు ఆరతికర్పూరం 2 పలంబులు మైల్‌తుత్తం 2 పలంబులు వృత్త రేణివుప్పు 2 పలములు సవ్వీరపాషాణం 1 పలం మూత్రవుప్పు 1-పలం సైంధవలవణం 2-పలం సముద్రపునురుగు 2-పలం బులు అన్నభేధి 2 పలంబులు వెలిగారం 2 పలంబులు యివి అన్నియు కల్వములోనుంచి మంచునీరుతో ఒకజాము మర్దించి నిమ్మపండ్ల రసముతో ఒకజాము మర్ధనచేసి తెల్లజల్లేడుపాలుతో ఒక

జాము మర్దనచేసి మగబిడ్డల మూత్రముతో నొక జాము మర్ధనచేసి కోడిగ్రుడ్ల తెల్లకరువుతో నాలుగుజాములు మర్ధన చేసి చిన్నచిన్న బిళ్ళలుగాజేసి యెండబెట్టేది, కంచుమ్రోగినట్లు శబ్దమువచ్చేలాగున యెండలోబెట్టి యెండినతర్వాత చానికలొబెట్టిపైన మూసి బలమైన మట్టితో గట్టిగా సీలజేసి అయిదుపిడకలతో పుటము బెట్టి యెత్తు కొని కల్వములోవుంచి దీనికి నాలుగు భాగములు నవాచారము జేర్చి పొడిగా మర్దించి పీంగాణిలోవుంచి మందులో బెట్టేది, జయనరు దిగును యీ జయనీరులొ సవ్వీరము పునుగు కురు వందు వసనాభి ఇవి మనుసు ఒకటింటికి ఒక వరహాయెత్తు పొడిచేసి జయనీరులొవేసి గ్లాసుబుడ్డిలో వుంచుకొనునది.

జయనీరు

పూనీరు 12-పలాలు, నవాచారము 12-పలాలు వీరము 12-పలాలు ఇవి మూడును కల్వములో పొడిజేసి పెద్దపింగాణి యందు పఱచి రాత్రి కాలమందు మంచులొబెట్టి సూర్యోదయము నకు ముందు పింగాణిలొ నీరు దిగియుండును, యీనీరును తేటగా బుడ్డిలో వంచుకొని యందులొ పునుగు పూరము కురువందు పొడిజేసి వేసి కార్కు వేసి యుంచేది. ఈ పింగాణిని పగలు చీకటి యింటిలొవుంచి గాలి తగలకుండా పైనమూతమూసి రాత్రికాల మందు మంచులొబెట్టుచు ప్రతినిత్యమును పింగాణిలొకి దిగిననీటిని బుడ్డిలొ దించుకొనేది, ఇది మిక్కిలి కఠినకారమైన జయనీరు, ఈ జయనీరులొ సమస్తసరుకులు ముంచి ముంచి వాడ్చితే సరకులన్ని కట్టును, కట్టిన సరకుల వలన ఫలముకద్దు అవి తెలుసుకొనేది.

వన్నెకట్టుకుజయనీరు

పెట్లుప్పు 1-పలం, మంచి వుప్పు 1-పలం శుద్ధి గంధకము, 2-న్నరపలం, నవాచారం 1-పలం, సైంధవలవణము 1-పలం

లింగం 1-గురిగింజయెత్తు మొదట నవాచారము మెత్తగానూ పెట్టుకొని, ఆవల పెట్లుప్పు వగైరాలు మెత్తగా నూరుకొని, ఆవ గంధకం వగైరాలు నూరుకొని యివి యన్నియు వొకటిగా కలి సాయంత్రం పూట పింగాణిలో బెట్టి దిగువ పింగాణి యుంచిద్రావ కము దిగడానికి మధ్యను తాటాకు వేసిపైన బెట్టి వుదయాన చూడగా ద్రావకము దిగియుండును. బాగా రాకపోతే మరల నూరితే దిగును. ఈ జయనీరు అనేక సరకులను కట్టును తామ్రమును శుద్ధిపఱచును.

గంధకజయనీరు

అమరసిలగంధకము అయిదుపలాలు దెచ్చిరోటిలో వేసిపం జిల్లేడు ఆకురసము వలన నాలుగుజాములు నూరి పింగాణిలో బె తెల్లవారిచూస్తే నీళ్ళుపైగా తేలియుండును. ఆనీళ్ళు, గా కుప్పెకుయెత్తు కొని మరల ఆరసము బోసి నూరి ఆ రా కల్వమందేవుంచితే నీళ్లు వుండును, అవి యెత్తుకొని లింగము మొదలైన సరకులకు సురుకుయిచ్చి కట్టవచ్చును.

పెట్లుప్పజయనీరు

పెట్లుప్పు 1-పలం, పాతచింతపండు 1-పలం ఈ రెండు కల్వంబున నూరి పెంకులో బెట్టి కొలిమియం దూదితే బొ అవును. దీని యెత్తి మరల కల్వమందు నూరి గ్లాసుతట్టలో బె దిగువ గ్లాసు తట్టనుంచి గాలిలేని జాగాలో బెట్టి గంపమూ తడిగుడ్డ గప్పిమూడు దినంబులు మంచులో రాత్రిపూట పెట్టి జయనీరు దిగును. ఈ జయనీరువలన సకలమైన సరకుల కట్టవచ్చును. వన్నెకు వచ్చును.

సుందర జయనీరు

పెట్లుప్పు 10-పలం-సవ్వీరము 10-పలం, నెల్లికా

గంధకం 10-పలం ముత్యపుచిప్పలసున్నము 10-పలం తాళకము 10-పలం పూనీరు సున్నము 5-వరహాయెత్తు ఇవి అన్నియు పొడిచేసి ఒక పెద్ద దుత్తలో వేసి 12 పళ్ళు నీళ్ళు బోసి పైన బానమూసిసీలజేసి నాలుగు జాములు మంటవేసి ద్రావకము దించుకొనేది. యీ జయనీరు వలన సమస్త సరకులు సున్నమౌను సరకులన్ని కట్టును. ఈ జయనీరులో తురిశిని ముంచి ముంచి పదిదినములు యెండలో బెట్టి తెల్లగంటెన వ్రేళ్ళ నూరి తురిళికి కవచ మిచ్చిసీలమన్ను జేసి యెండబెట్టి 3-పిడకలతో పుటము వేసేది సున్నమౌను.

ఈ జయనీరులో ఇంగ్లీకము తాళకము శంఖుపాషాణము సవ్వీరము గంధకము మొదలైన అరువది నాలుగు సరకులును ముంచి ముంచి యెండలో బెట్టుచు వచ్చిన సరకు లన్నియు కట్టును, సున్నమౌను.

తురిసిసున్నము 1-వరాయెత్తు కలబందపాలలో వేసి ఒక పలము యింగ్లీకము చానికంలో బెట్టి దీపాగ్నిగా, మంట వేస్తూ నాలుగు జాములు చురుకిచ్చి తే ఇంగిలీకము కట్టి మైనమౌను. ఈ మైనము పెసల గింజ ప్రమాణము తేనెలో పుచ్చుకొంటే జన్ని జ్వరములు వాయువులు హరించును.

అరమండలము గాని, కాలుమండలముగాని, మండలము దినములు గాని పుచ్చుకొంటే మేహవ్రణములు మేహవాయువులు కరిమేహములు మేహపిత్తములు గుల్మరోగములు శూలలు ప్రమేహ ములు మొదలైన రోగములు హరించును దేహరోగ్యము కలిగి దేహకాంతి కలుగును.

ఇందుకు పథ్యము

అరటిపువ్వు లేతబెండకాయ వంకాయపిందెలు మేక మాంసం కాచివరుగులు వుస్తివరుగులు ఆవుపాలు ఆవుమజ్జిగ నెల్లికాయ

పులుసు యెందుచింతాకు పులుసు పొన్నగంటికూర కలగూర నెయ్యి ఇవిఅనుకూలము పులుసు పొగాకు కూడదు.

ఆనందజయనీరు

దీక్షజేసిన కళింగి 10-పలం వీరము 1-పలం వెలిగారము 1-పలం క్షారము 1-పలం పునుగు 2-వరహా కురువందు 2-వరహా పచ్చకర్పూరము 2-వరహా యివి అన్ని సమముగా, చేర్చి మర్దించి సన్నగా వుండే పెంకులో బెట్టి చీలమన్ను జేసి లఘుపుటం వేసేది. సున్నమౌను.

ఈ సున్నము పింగాణిలో రెండుమూరలు వెడల్పు గలిగిన బానలో నుంచి జయనీరు దించుకొని యీ జయనీరులో సకల సరుకులు అద్ది అద్ది ముంచి ముంచి నిప్పులో వాడ్చితే సకల సరకుల కట్టును, ఇందులో సకల సరకులు సున్నములగును, భస్మములగును.

సజ్వీరజయనీరు

రసము 1-వరా సవ్వీరము 1-వరా తెల్లవంగము 1-వరా వంగము కరిగించి రసము విడిచిన యెడల భస్మమగును. ఈ భస్మముతో గూడ సవ్వీరము కల్వములో వేసి నూరి ముద్ద చేసి గ్లాసు తట్టలో బెట్టి దిగువ గ్లాసుగిన్నె నుంచగా పెట్లుప్పు జయనీరు దిగును. సకలమైన సరకులను నుపయోగపరచవచ్చును.

ముప్పుసున్నము

వెండియుప్పు 10-పలాలు పటికార 10-పలాలు మంచి నీళ్ళలో నుండు కాకిచిప్పల పొడి పదిపలాలు ఈ సరకులు కల్వములో వుంచి జయనీరు పోసి నాలుగు జాములు బాగా మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ఒక చట్టిలో వుంచి గట్టి సీలమన్ను

చేసి గజపుటం వేసేది. మహత్తయిన కర్పూరకార సున్నమౌను, సమస్త సరకులను సున్నముగా జేయును.

తురిశిసున్నము

పై ముప్పుసున్నము వీరము, ఇవి రెండున్న సరియెత్తు జయనీరుతొ మర్దించి పై సరకులయెత్తు తురిసికి కవచ మిచ్చి సీలమన్ను జేసి లెక్క తెలుసుకొని పుటం వేసేది, తురుసు సున్నమౌను, ఈ తురుసు సున్నము సరకు సన్నిటిని సున్నముగా జేయును.

నవాక్షారసున్నము

గవ్వపూనీరు కలిపిన సున్నము, సురాకారము మైల్‌తుత్త సున్నము వీరము నవాచారము ఇవి అన్నియు కల్వములో వేసి జయ నీరుతో మర్దించి బిళ్ళ జేసిబాగా యెండించి పెంకులో బెట్టిపైన పెంకు మూసి గట్టిగా సీలమన్ను చేసి కుక్కుటపుతము వేయగాసున్నమౌను, ఈ క్షారసున్నము మిక్కిలి కారము గలిగి యుండును, ఈ నవాచార సున్నము విజయ సున్నమని యెరిగేది. సిద్ధులందరును మహావిజయ సున్నమని కొనియాడిరి.

కల్లుప్పుసున్నము

ఆరతికర్పూరము పెట్లుప్పు నవాచారము తురిసిసున్నము సవ్వీరము కల్లుప్పు ఇవి కల్వంబులో వుంచి పైన జయనీరుతో మర్దించి బిళ్ళజేసి యెండించి ప్రమిదలో వుంచి ఘనశీలమన్ను లిచ్చి పుతము వేసేది. వేగమైన కారము గలిగిన సున్నమౌను. యీ కల్లుప్పు సున్నము ఆయుర్వేదశాస్త్రములు యందు మిక్కిలి ప్రసిద్ధి జెందినది.

వెలిగారసున్నము

వెలిగారము వీరము పెట్లుప్పు తురిసిసున్నము వీటిని కల్వ మందుంచి జయనీరుతో మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి

ప్రమిదలోగాని నోరు వెడల్పు గలిగిన పిడతలో గాని వుంచి సీలమన్ను జేసి పుతము వేసేది. ఈ కారసున్నము నవలోహము లను క్షణములొ కరగించును. ఈ వెలిగారసున్నము తెల్లగా వుండును.

పటికార సున్నము

పూనీరు ఆరతికర్పూరము వీరము కమ్మివుప్పు పటికారం పైవస్తువులకు సమముజేర్చి కల్వమందుంచి జయనీరుతో మర్దించి బిళ్ళజేసి యెండలో బాగా యెండించి పెంకులొ నుంచి పుతము బెట్టేది. సున్నమగును, పనులు సాధించుటకు యిది దివ్యమైన సున్నమని తెలిసికొనేది.

నాగసున్నము

నాగము రసము వీరముతురిసి సున్నము ఆరతికర్పూరం పెట్లుప్పు వీటిని కారమైన జయనీరుతో మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి పెంకులొ బెట్టి సీలజేసి మంచిపుతము వేసేది, దివ్యమైన సున్నమౌను.

తెల్లవంగ సున్నము

తగరము పాదరసము తురిశి వీరము ఆరతికర్పూరము పెట్లుప్పు ఇవి జయనీరుతో మర్దించి బిళ్ళ జేసి రవియందుంచి ప్రమిదలొ బెట్టి శీలమన్ను జేసి పుతముబెట్టేది సున్నమౌను వేదాంగం సూత్రములలొ దీనిని దెలుసుకొనడము కఠినము. ఈ సూత్రము నందు వివరించి చెప్పితిని దీనిపాకము గుర్తెరిగితే వైద్యవాతములు త్వరలో సిద్ధించును.

నల్లసీస సున్నము

నల్లసీసము పాదరసము తురిశి వీరము ఆరతికర్పూరము పెట్లుప్పు ఇవి జయనీరుతో మర్దించి బిళ్ళజేసి యెండలో నుంచి

పెంకులో బెట్టిపైన పెంకుమూసి గట్టిగా సీలమన్ను లిచ్చి పుతముబెట్టేది. ఈ సున్నము మహిమను జెప్పుటకు శక్యముగాదు. యీ సున్నమువలన పాదరసము మిడిచి జచ్చును. సమస్త గురువు లకు ఇది గురుపీఠము అని యెరిగేది. వేదములకు యిది మిక్కిలి ప్రసిద్ధి.

రజతసున్నము

వెండిపొడి పాదరసము నల్లసీసము పెట్లుప్పు ఆరతికర్పూరము తురిసిసున్నము వీరము ఇవి కల్వములొ పొడిచేసి జయనీరుతో మర్దించి బిళ్ళజేసి భానుకాంతిలొ వుంచి ప్రమిదలొ బెట్టి రజతాద్రి వాసుండగు మృత్యుంజయుని ధ్యానించి త్రిపురాంబను భైరవిని గురువైన మీననాధుని పూజించి పుతము వేసేది, రజతము సున్న మౌను. ఈ తారవసున్నము మిక్కిలి సకలసిద్ధికరమైనది.

అయసున్నము

వంగము రసము నాగము ఇవి పొడిజేసుకొని ముప్పుసున్నము వీరము తురిశిసున్నము ఆరతికర్పూరము ఇవి చక్కగా చేర్చుకొనేది. వీటిని నిమ్మపండ్ల రసముతొ బాగా మర్దించి తర్వాత జయనీరుతో మైనమువలె మర్దించి తర్వాత బిళ్ళజేసి యెండించి పెంకులొ బెట్టి శీలమన్నులు జేసి పుతము నిదానము చూచి వేసుకునేది. అయము తెల్లగించి దివ్యమైన సున్నమౌను. యిది సకలౌషధంబులకు మహత్తని యెరుంగునది.

కాంతసున్నము

సూదిఅంటుఆయి యినుము యివి రెండును పొడిజేసి పెట్లుప్పు వీరం తురిశిసున్నం ఆరతికర్పూరం యివి కల్వంబులొ నుంచి జయనీరుతో మర్దించి ప్రమిదలో మంచిసీల జేసి పుతము వేసేది. తేటగా తెల్లసున్నమవును. యీ సున్నము పుచ్చుకొంటే

కాయసిద్ధిగలిగి మహాసిద్ధుడౌను. యీ సున్నమువలన సకలరోగములను హరించి పజ్రదేహమవును. సకలసున్నములు భస్మములు అనుపానములను యెరింగి పుచ్చుకొనవలయును.

సువర్ణసున్నము

పాదరసము వంగము యీ రెండున్ను వొకటిగా కరిగి దీనికి సమము అపరంజిబంగారు తూచుకొని కల్వమున మర్దించి సవ్వీరము పెట్లుప్పు ఆరతికర్పూరము తురుసు ఇవి అన్నియు కల్వములో వేసి జయనీరుతో బాగా మర్దించి తర్వాత నిమ్మపండ్ల రసముతో మైనము వలె మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి ప్రమిదలో బెట్టి సీలమట్టి జేసి యిసుకలో బెట్టి లఘువుగా పుటము వేసేది, పిమ్మట కల్వములో వుంచి జయనీరుతోను నిమ్మపండ్లరసముతోను మర్దించి బిళ్ళజేసి యెండబెట్టి గట్టి సీలమన్ను లిచ్చి మునుపువలెనే పుటము వేసేదిసున్న మవును. ఈ సున్నమువలన దేవతలును మునులును కడతేరిరి. ఈ సున్నమును సిద్దుండగు మీననాధుండు మహాఋషులకు . నుపదేశించెను.

పూసీరు సున్నము

మంచి పూసీరు పదిపలాలు కల్వములో వేసి దుష్టపాకు రసముతో రెండు జాములు మర్దనజేసి యెండబెట్టి ప్రమిదలోబెట్టి ఇరువది పిడకలతో పుటం వేసేది. రెండవతూరికల్వములో వుంచి వీరం అర్ధ వరాయెత్తు చేర్చి దుష్టపాకురసముతో వకజాము మర్దించి బిళ్ళజేసి మునుపటివలెనే పుటము వేసి యెత్తుకొనేది. ఈ ప్రకారము అయిదు మార్లువేసి ఆరవసారి తెల్లజిల్లేడుపాలుతో మర్దించి. పదిపిడకలతో పుటమువేసి తీర్మానించేది. యీ పూసీరు సున్నము కందిబేడయెత్తు అర్ధగురిగింజయెత్తు రోగబలాబలములను చూచి తేనెలో పుచ్చుకుంటే శూలలు, రొమ్మునొప్పులు ఆ రసముతో

తేనెజేర్చి పై పూనీరుసున్నము కలిపి పుచ్చుకుంటే వ్యాధి పిత్తరోగము పిత్తవాయువులు కడుపులో మంట కఫములు హరించును, ఇచ్ఛాపథ్యము, సకల ఔషధములలో చేర్చుకొనేది.

పాషాణములు వంటచేయు విధానములు

గౌరిపాషాణవంటకము

పెట్లుప్పు నాగరం పాదరసం తాళకం ఇవి పొడిజేసివరా నెయ్యితో మర్దించి తర్వాత కోడిగ్రుడ్ల పచ్చజెనతో మర్దించిద వుంచి పైన సీలమట్టి గట్టిగాజేసి పొయ్యిమీద వుంచి పదమంట వేసేది, గౌరియౌను.

సవ్వీరపాషాణ వంటకము

పటికారము పెట్లుప్పు నవాచారలం కల్లుప్పు ఇందుప్పు తుత్తం ఇవి సమభాగములుగా గూర్చి అన్నిటికి సమభాగము రసమును చేర్చి చక్కగా మర్దించి పొడిజేసి కాసికుప్పెను వరకు నింపి పైమూత బిరడా వేసి తొమ్మిది గట్టిసీల మన్ను నొక కుండలో యిసుక బోసి ఈ యిసుకలో కాసికుప్పె పైజాము మంటవేసి యెత్తుకొని కుప్పె పగలగొట్టిమందుయెత్తు మనుపటివలెనే కోడిగ్రుడ్డు పచ్చజనను, పై మందును గూర్చి వుప్పు అన్నభేది పొడిచేసి మందుతో గూడ కలియబెట్టికుప్పెకు పూర్వమువలెనే ఆరుజాములు మంట వేసేది. ఇది ఆదివీరవ ఈ సవ్వీరమును యెవ్వ రెరుగుదురు. వీటిని మహాసిద్ధు లందరి వారి శాస్త్రములందు మరుగుగా వ్రాసినారు కొంకణ మహార్షి మాత్రము చక్కగా చెప్పి యున్నారు గాని అతని గ్రంథము కొనుటకు కఠినము మీన నాధుడు తన గ్రంథములు 800లు పైగా చెప్పియున్నారు.

లింగపాషాణ వంటకము

పాదరసము గంధకము ఇవి రెండును ద్వందించుకొని వీటితో గురువుచేర్చి సగము పటికారము చేర్చి పొడిచేసి కుప్పెకెక్కించి ఇసుకలో వుంచి ఒక జాములు మంటవేసేది, జ్యోతివలె సుందరము ప్రకాశించి లింగపాషాణమగును.

వొడ్డిపాషాణ వంటకము

నల్లసీసం నాగం పాదరసం తురుసు నవాచారం ఇవి చేర్చికుప్పె కెక్కించి వాలుక నుంచిన దొడ్డిపాషాణమగును.

చెప్పుతొట్టిపాషాణ వంటకము

నాగం పాదరసం వంగం యింగిలీకం తాళకం యివి పొడిచేసి మూసలో బోసి పొయ్యిమీద వుంచి మంటవేసి పక్వమెఱింగి దించుకొని సరకు లన్నియు ఒకటిగా కరిగియుండును, యిది చెప్పుతొట్టి పాషాణమనబడును.

ఆయుతొట్టిపాషాణ వంటకము

వంగం సత్తు రసం గంధకం యింగిలీకం తాళకం యివి అన్ని పొడిచేసి కాసికుప్పెకు యెక్కించి మంట వేసిన బాగుగా కరగి కుప్పెలో వంగి యుండును. యివి అయతొట్టిపాషాణమగును.

పుల్తొట్టిపాషాణ వంటకము

నాగం తెల్లసీసం యింగిలీకం తాళకం సురాకారం వీటిని చూర్నించి కుప్పె కెక్కించి మంటవేసిన కరగి కట్టును; యిదిపుల్తొట్టి పాషాణమగును.

రక్తశింగిపాషాణ వంటకము

మైల్‌తుత్తం గంధకం తాళకం యింగిలీకం వెలిగారం వీటి కల్వములో చూర్నించి రాగిడబ్బిలో పోసి పైన మూసి సీలమట్టి చేసి

వొక చట్టిలో నాలుగువేళ్ళ మందము యిసుక బోసి యిసుక పైన రాగిడబ్బి పెట్టిపైన యిసుక బోసి మంట వేసేది భాస్యసంపదరీతిగా కరిగిన రక్తసింగి పాషాణమగును.

హేమశింగిపాషాణ వంటకము

తాళకం ఇంగిలీకం గంధకం తురుసు నాగం వీటిని చూర్నించి నొక పిడతలో బోసి గట్టిగా సీలమన్ను జేసి లెక్క ప్రకారము గుర్తెరిగి మంట వేసిన యౌషధము కరిగి హేమ శిలపాషాణమగును.

రజతశింగిపాషాణ వంటకము

తాళకం సవ్వీరం తురుసు మనశిల మృదారుశింగి పాషాణం పూనీరు యివి అన్ని పొడిచేసికంచుపాత్రలో బోసి సీల మట్టిచేసి పొయ్యిమీద వుంచి మంట వేసేది రజతశింగి పాషాణ మగును.

మురివిలాపాషాణ వంటకము

గంధకం మనశిల తాళకం తురుసు వీరం నాగం పాదరసం వీటిని చూర్నించి పిత్తళిపాత్రలో బోసి పైన మూసి సీలమన్నులి తొమ్మెత్తు పుతంవేసేది కరగిన మురివిపాషాణమనబడును.

కార్‌ముగిల్ పాషాణ వంటకము

నాగం వీరం శంఖుపాషాణం యింగిలీకము మయిల్ తుత్తము తాళకం వీటిని చూర్నించి యినుముడబ్బిలో వుంచి పైన మూసి సీలమన్ను పురము వేసిన కరిగి కార్‌ముగిల్ పాషాణమగును.

పాషాణలింగ వంటకము

సవ్వీరపాషాణం మనశ్శిల వంగం గంధకం తురుసు పొడి చేని కాశికుప్పె కెక్కించి అయిదు సీలమన్నులు జేసి వొక పెద్దచట్టిలో ఇసుకబోసి యిసుకపైన కుప్పెనుంచి అయిదుజాములు మంటవేసి కుప్పను పగలగొట్టి యెత్తుకొనేది. హేమవర్ణముగా నుండును. ఇది లింగ పాషాణమనబడును.

శంఖుపాషాణ వంటకము

తెల్లపాషాణం పాదరసం తాళకం సవ్వీరం పుట్లప్పు ఇవిపొడి కుప్పె కెక్కించి చట్టిలో యిసుకబోసి ఇసుకపైన కుప్పె వుంచి నాలుగు జాములు మంటవేసేది, ముత్యమువలె కట్టును, ఇది ఘనమైన పాషాణము ఇది కైలాసవర్ణముగా నుండును. దీని మహిమను అక్కడుగానున్నవానికే తెలుసును.

గౌరిపాషాణ వంటకము

శంఖుపాషాణం సవ్వీరం సత్తుమైల్‌తుత్తం తాళకం ఇవిపొడి చేసి కాశికుప్పె కెక్కించి చట్టిలో యిసుకబోసి యిసుకపైన కుప్పె ఉంచి పొయ్యిమీదవుంచి మంటవేసేది. నువ్వులు బొరుగులయ్యే జ్వరము చూచి దించుకొనునది యిదిగౌరిపాషాణ మనబడును.

వీరపాషాణ వంటకము

శంఖు పాషాణం మనశిల యింగిలీకం మైల్‌తుత్తం గంధక పెట్లుప్పున వాచారం వెలిగారం తాళకం వీనికి సరియెత్తు పాదరసం యివియన్ని పొడిచేసి గంగాజల కుప్పెకు యెక్కించి శీల మట్టి చేసివకకుండలో యిసుకబోసి యిసుకమధ్య కుప్పెవుంచి నాలుగు జాములు మంట వేసేది ఔషధము కరిగి గడ్డగా వుండును. చల్లారిన తదనంతరము కుప్పెను పగలగొట్టిచూచితే తెల్లగానుండును. యిది సమస్తసరకులను ఆదిగురువు దీన్నిపేరు వీరపాషాణము.

కోడితలగంధి పాషాణ వంటకము

తాళకం మనశిల మైల్‌తుత్తం పాల్‌తుత్తం తెల్లపాషాణము యింగిలీకం వీరం నాగం యివి పొడిజేసి కుప్పె కెక్కించి వాలుకా యంత్రములో ఒకజాము వండేది. సరకులన్నియు ఒకటిగా చేరి కట్టును కుప్పెను పగలగొట్టి చూచితే కోడితలగంధి పాషాణ మనబడును.

సొరగంధి పాషాణ వంటకము

తురుశు పాల్‌తుత్తంసత్తు పాదరసం సవ్వీరం ఇంగిలీకం తెల్లపాషాణము తాళకం మనశిల పూనీరు ఇవి అన్నియు పొడిచేసి కాశికుప్పె కెక్కించి మంటవేసేది. అన్ని ఒకటిగా కరిగి కట్టి కనకమయ రూపముగా వుండును. ఇది పరబ్రహ్మాత్మశక్తియగు శివశక్తి సత్తు ఇది సొరకాయగ్రంధి పాషాణమగును.

పగడపుట్ట పాషాణ వంటకము

గంధకం మనశిల తాళకం మైలుతుత్తం పాదరసం నాగం వీరం ఇంగిలీకం నవాచారం ఇవి పొడిచేసి కాశికుప్పె కెక్కించి సీలమన్ను లిచ్చి వాలుకాయంత్రములో వండేది దేవపూజ జేసి మౌనము ధరించి నాలుగుజాములు మంటవేసేది. చల్లార్చి పగల గొట్టిచూచితే నూతన పగడమువలె కాంతి గలిగియుండును. ఇదే పగడపుట్ట పాషాణము.

తారపాషాణశింగి వంటకము

తాళకం తురుశు యింగిలీకము శంఖుపాషాణము సవ్వీరం నాగము మనశ్శిల వెలిగారము నవాచారము పాదరసము యివి అన్ని పొడిజేసి కుప్పెలోబోసి వాలుకలోనుంచి నాలుగుజాములు వండి సాంగశీతల మైన తర్వాత శివుని శివశక్తిని పూజించి కుప్పె పగలగొట్టి దురువైన మీననాథుని పూజించు యీ ఔషధము యెత్తుకునేది తారపాషాణశింగి అనబడును.

కోడాసురిపాషాణ వంటకము

వీరం నాగం తురుసు రసం యింగికము మనశ్శిల తాళకము గంధకము శంఖుపాషాణం యివి అన్ని పొడిజేసి తామ్ర కుప్పెలో పోసి యేడు సీలమన్నులిచ్చి వాలుకాయంత్రమున వుంచి ఆరు

జాములు మంటవేసి సొంగశీతలమైన తర్వాత యెత్తుకొనిచూచితే యెఱ్ఱగించి యుండును వైద్యవాదములకు అన్నిటికి గురువుగా నుండును.

పంచపక్షిపాషాణ వంటకము

భూమినాదము అప్పునాదము అనగా భూరసము అప్పురసము దేవవేద్యమైన మహారసము గురువైనతురును శ్వేతపాషాణము మనశిల వీరం లింగం యివి అన్నియు ఒకటిగా పొడిచేసికుప్పెకు యెక్కించి యేడు సీలమన్నులిచ్చి ఒక బానలో యిసుకబోసి యిసుక మీద కుప్పె వుంచి ఆరుజాములు మంటవేసి చల్లారిన తర్వాత కుప్పెను పగలగొట్టి చూచితే పంచపక్షిపాషాణమై యుండును. రుద్రాగ్ని యే(ప్రకారము నుండునో ఆప్రకారముగా నుండును.

కుంకుమపాషాణ వంటకము

గంధకం మనశిల తాళకం తురుసు యింగిలీకం వీరం శంఖు తుత్తము నవాచారం నాగం నల్లసీసం వీటిని కల్వమందు పొడిచేసి జయనీరుతో మర్దించి కుప్పెలో బోసి అయిదు సీలలుజేసి వాలుకలో వుంచి యిసుకబోసిన బాండ నందు అయిదుజాములు మంట వేసి చల్లార్చి కుప్పెను పగులగొట్టి ఔషధము యెత్తుకునేది. కుంకుమ మనబడును. దీని చాయ పసుపువర్ణముగా వుండును.

రక్తపాషాణ వంటకము

మనశిల ముదారశింగి సూతం వీరం నాగం లింగం గంధకం తురుసు శంఖుపాషాణము యివి జయనీరుతో మర్దించి యినుము కుప్పెలో బోసి యేడు సీలమన్నులిచ్చి నోరు వెడల్పు గలిగిన ఒకకుండ మధ్యమునందుంచి పొయ్యిమీదబెట్టి బాలాంబను

పూజించి మంట వేసిన ఔషధము బాగా కరిగి కట్టును. రెండవ దినము కుప్పె పగులగొట్టి ఔషధము యెత్తుకొనేది. యిది రక్తపాషాణమనబడును.

గోముఖపాషాణ వంటకము

సవ్వీరము మనశిల శంఖు నీలం తాళకం ఇంగిలీకం పాదరసం నాగం గంధకం ఇవి అన్నియు పొడిచేసి తామ్రడబ్బిలో బోసి నిల మట్టిజేసి వాలుకాయంత్రములో వుంచి బాగుగా చూచి మంట వేయవలెను. మృత్యుంజయుడైన సదాశివుని త్రిపురాంబను పూజ జేసిఅగ్ని చల్లార్చి ఔషధడబ్బిని పగులగొట్టి ఔషధము యెత్తుకొనేది యిది గోముఖపాషాణ మనబడును.

తురుసుపాషాణ వంటకము

యింగిలీకము నాగము పాదరసం మైల్‌తుత్తం శంఖుపాషాణం తాళకం వీరం గౌరి అన్ని పొడిజేసి తామ్రకలశమందునుంచి కుండ యందు యిసుకబోసి యిసుకమధ్య తామ్రకలశము నుంచి పైన మూసి నాలుగుజాములు మంటవేసి చల్లార్చి తామ్రకలశము పగుల గొట్టిచూచితే అన్ని వొకటిగా కలుసుకొని కట్టితురుసు వర్ణముగా నుండును, యిది తురుసుపాషాణ మనబడును.

తుత్తపాషాణ వంటకము

తురుసు రసం గంధకం మనశ్శిల తెల్లపాషాణం తాళకం వీరం యింగిలీకము పాల్‌తుత్తం యివి పొడిజేసి సత్తుకుప్పెలో బోసి బాగా య(అమట్టితో. గట్టిసీలలిచ్చి రాగిచట్టిలోవుంచి నాలుగు జాములు మంట వేసేది వడ్లగింజలు పైనచల్లెది తక్షణము అవి పేలాలు అగును అపక్వము చూచుకొని చల్లార్చి చూచితే కుప్పెయును మందును నొకటిగాకరిగి ముద్దగా నుండును. ఈ ఔషధము

మహాగురువు. ఈ విద్య మహావిద్యయని యెఱుంగునది. యిది తుత్తపాషాణమన బడును.

రజతపాషాణ వంటకము

శంఖుపాషాణం పాదరసం సవ్వీరం తాళకపాషాణం మనశ్శిల నీలం తురుసు వెలిగారం అవి కల్వమందు మర్దించి వెండికుప్పెలో బోసి పైన మూసి ఇనుప బాండవలో వుంచి ఇసుక కమ్మిత్రి పురాంబనుపూజించి పం[డెండుజాములు మంటవేసేది. సరకులును వెండికుప్పెయున్ను కలుపుకొని రెండునుమైనమువలెకరిగివొక్కటిగా యుండును. చల్లార్చియెత్తుకొనేది. ఇది రజతపాషాణ మనబడును.

మూతపాషాణ వంటకము

తాళకం వీరం గంధకం మనశ్శిల మైల్‌తుత్తం ఇంగిలీకం శంఖు పాషాణం ఇవి పొడిచేసి నల్లసీసము కుప్పెలో వుంచి వొక పెద్దచట్టిలో వుంచి యిసుక బోసి సదాశివుని పూజించి పం[డెండు జాములు దీపాగ్నిని కమలాగ్నిగామంట వేసి చల్లార్చితే పైవస్తువు లును సీసము కుప్పెయును వొకటిగా కరిగియుండును. ఈ సూతపాషాణము వలన అనేకమైన నూతనవేధలు చూడవచ్చును. యీ సూతపాషాణము మహాసిద్ధుల నిచ్చును.

నీలిపాషాణ వంటకము

గంధకము మనశిల తాళకము పాదరసము నాగము ఇవి అన్నియు కల్వములో పొడిచేసి గాజుకుప్పె కెక్కించి సీలజేసి వొక చట్టిలో యిసుకను బోసి కుప్పె నుంచి రెండున్నరజాము మంట వేసేది. కుప్పెలో సరకులు కరిగికట్టును. ఒక దినమంతా బాగా చల్లార్చి కుప్పెను పగులగొట్టి కట్టివుండు యౌషధము యెత్తుకొనేది, లోహము మందును మనోన్మని యైన గౌరీదేవిని పూజించి యౌషధం యెత్తుకొనేది, నీలవర్ణముగా నుండును గాక నీలి పాషాణమనిపేరు.

కాకపాషాణ వంటకము

వీరం శంఖుపాషాణం తాళకం రసం నాగంమైల్‌తుత్తం ఇవి పొడిచేసి యినుము కుప్పెలో బోసి సీలమన్ను లిచ్చి వాలుకలలో వుంచి పొయ్యిమీద బెట్టి నాలుగుజాములు మంటవేసేది, సరకు లును వొకటిగా కరిగి నల్లగించి యుండును, దీనిని మహాసిద్ధు లందరును కాకాపాషాణమందురు.

కరుణపాషాణ(స్వర్ణపాషాణ) వంటకము

లింగం మనశ్శిల తాళకం పాదరసం, నాగం వీరం వెలిగారము ఇవి అన్నియు కల్వములో పొడిచేసి అపరంజి బంగారుతో కుప్పె జేసి పై పొడిని బంగారుకుప్పెలో బోసి గట్టిగా సీలమన్ను లిచ్చి వాలుక యందుంచి పొయ్యిమీదబెట్టి మంటవేసేది, సరకులును బంగారమును నొకటిగా కరగి ముద్దగా వుండును. మణి ప్రకాశ ముగా నుండును. లోహములన్నియు మందును చిలుము, తెగి జ్యోతిర్మయమై ప్రకాశించును, ఇది కరుణపాషాణ మని పేరు దీనినే స్వర్ణపాషాణం బనిమహాఋషులు వచించిరి.

గంధకపాషాణ వంటకము

శంఖుపాషాణం సవ్వీరం మయిల్‌తుత్తం మనశిల పాల్‌తుత్తం నాగం గంధకం ఇంగిలీకం పాదరసము ఇవి సమముగా పొడిచేసి తామ్రకుప్పెలో బోసి గట్టి శీలమన్ను లిచ్చి పెద్దచట్టిలో ఇసుకపోసి తామ్రకుప్పె యందుంచి శ్రీబాలాంబను ధ్యానించి పొయ్యిమీద వుంచి మిక్కిలిగా మంటవేసేది సరకులు బాగా కరగియుండు ఆరు జాములు మంటవేసేది. ఒకదినమంతా చల్లార నిచ్చి కుప్పెను పగులగొట్టి అందులో మందు యెత్తుకొనేది. ఇది గంధకపాషాణ మనబడును.

లవణపాషాణ వంటకము

వెలిగారం నవాచారం వీరం పూరం మనశ్శిల పాదరసం యింగిలీకం పెట్లుప్పు పొడిచేసి యిది కుప్పెలోబోసి వాలుక యంత్రములో మూడుఝాములు వండి సాంగశీతలమున కుప్పెను పగులగొట్టి కరగికట్టి వుండిన యౌషధమును యెత్తుకొనేది, వైద్యవాదులకు యిది ఆదిసరకు పాషాణము.

నాగపాషాణ వంటకము

పాదరసం యింగిలీకం నల్లసీసం తురుసు తాళకం నురాకారం వెలిగారం యివి పొడిజేసి కుప్పెలో గాని మట్టిపాత్రలో గాని గట్టిగా సీలమన్నుజేసి గజపుటమువేసి చల్లార్చి యెత్తుకొనేది. ఈ దివ్యౌషధము కరిగి సీసమువలె యుండును. ఇది నాగపాషాణము సమస్తలోహములకును గురువు.

పటికార వంటకము

పూనీరువంటకము కల్లుప్పు యివి రెండును నిమ్మపండ్ల రసముతో మర్దించి వొకకుండలో వేసి నిమ్మపండ్ల రసమును పులిసిన పెరుగును కుండనిండాబోసి పైనమూతమూసి సీలమన్ను గట్టిగా జేసి పొయ్యి మీదవుంచి ఆవిరివచ్చువరకు పాకముపదను చూచుకొనివొక మండలము దినములు భూమిలోపూడ్చి యెత్తు కొనేదిపటికారమౌను.

వెలిగారవంటకము

పూనీరుప్పు కల్లుప్పు పటిక వుద్దులు గురిగింజలపప్పు యివి పిండిగా జేసుకొని కోడిగ్రుడ్ల తెల్లజన్నముబోసి పిసికివొక పెద్ద బానలో బోసి చక్కని పాలుబోసి కలియబెట్టి పైన మూతమూసిసీల యిచ్చి ఆవిరిపదము వచ్చువరకు పొయ్యిమీద బెట్టి గట్టి సీలమన్ను జేసి మండలము దినములు యెత్తివుంచునది. వెలిగారము ప్రకాశించును.

పూరము వంటకము

పటికారం పెట్లుప్పు అరటిగడ్డలరసము మర్దించి వొక బాండవలో బోసి సీలమన్ను లిచ్చి ఆవిరిపదము వచ్చువరకు పొయ్యిమీద వుంచి వండి వెనుక నలుబై దినములు భూమిలో పూడ్చి పెట్టియెత్తుకొనేది యిది కర్పూరమువలె ప్రకాశించును.

ఆరతికర్పూరవంటకము

పూరంపెట్లుప్పు పటికారం వెలిగారం యివి అన్నియు సమభాగము చేర్చి శ్రీగంధపుచెక్క కషాయములో అంబలివలె కలిపి వొక పెద్దబానలో పోసి చలువమిరియాలు కలిపి సీలమన్ను జేసి 40 దినములు భూమిలో పూడ్చి యెత్తుకొనునది, ఆరతికర్పూరము గురువై ప్రకాశించును దేవతలు మెచ్చుకొను ఆదిసరకు అని యెఱుంగునది.

సాంబ్రాణి వంటకము

గుగ్గిలం లక్క లవంగచెక్క యివి బాగా దంచి పొడిచేసి నొకబానలో పోసి నెయ్యి బోసి బాగా పిసికి పొయ్యిమీద బెట్టి మంటవేసేది కరగు పదము గుర్తెరిగి బాగా కరిగిన తర్వాత చాపమీద పోసేది, చల్లారిన గట్టిగడ్డలుగా పెళ్ళలుగా నుండును. దీనికి సాంబ్రాణి అని పేరు గలిగినది.

ఆరతికర్పూర వంటకము

పెట్లుప్పు పటికారం నవాచారం కల్లుప్పు చవిటిపూత యివి పొడిచేసి బాండలో పోసి అరటిచెట్టు సొననీరు బోసి బాగా కలిపి పొయ్యిమీద బెట్టి మంటవేసేది. నీరంతాయింకి బాగా కట్టిపూరము లవణవలె నుండును.

గంధకలవణ వంటకము

పెట్లుప్పు నవాచారం కల్లుప్పు నెల్లిగ్రంధి పటికారం యివి చిన్నపిల్లవాండ్ర మూత్రములో బోసి కలియబెట్టి పొయ్యి మీద బెట్టి

మంటవేసేది. బాగా యింకి లవణ మవును దీని పేరుగంధక లవణము. ఈ గంధక లవణమువలన రసము సొక్కును, ఈ రసము వలన మహత్తయిన సిద్ధులు గలుగును.

యిందుప్పుసైంధవలవణము వంటకము

పటికారం కల్లుప్పు పెట్లుప్పు నవాచారం పూనీరుప్పు యివి పొడిచేసి గాడిదమూత్రము కలిపి బాండవలో బోసి పొయ్యి మీద బెట్టి మంటవేసేది. త్వరగా దించుకొని పూనీరు పైసరకుల లెక్కకు సగము వారడి వేసి పొయ్యిమీద బెట్టి మంటవేసితే యిందుప్పగును. వుప్పురోగములను వదలించిఖండించును. ఈ వాక్యం మహాశక్తి యగు పార్వతీదేవి వాక్యము.

సరకులు కట్టుటకును, సరకుల మైనమగుటకును

మతియొక జయనీరు

మంచి దివ్యమైన పూనీరు 20-పలాలు

నవాచారము 20-పలాలు

మైల్‌తుత్తము 20-పలాలు

పూరము 20-పలాలు

ఇవి కల్వములో వుంచి పైంజెప్పిన కఠినకారపు జయనీరు బోసి నాలుగు జాములు మర్దించి నిండా వెడల్పు గలిగిన పెద్దపింగాణిలో వుంచి రాత్రి కాలమందు మందులో బెట్టేది, జయనీరు దిగును. బుడ్డిలోకి యెత్తి వంచుకొని యీ జయనీరులో వీరమువేసి పెట్టవలెను. ఈ జయనీరులో యేసరకు లైననుచురుకిచ్చితే మైన మౌను, సకల చిత్తులు నాదును, లోహకల్మషములన్నియు డెగును.

మహాజయనీరు

కోడిగ్రుడ్ల పెంకులు 9-పలాలు

చెరువులో వుండు కాకిచిప్పలు 9-పలాలు

ఇవి రెండును చూర్ణముగా చేసుకొని 18-పలాలున్ను చక్కగా తూచుకొని వొక కుండలోవేసి తర్వాత సవ్వీరము శంఖుపాషాణము, మైల్‌తుత్తము ఆరతికర్పూరము వెలిగారము నవాచ్చారము పటి కారము అన్నభేది, పాల్‌తుత్త గంధకము తాళకము కార్‌ముగిల్ పాషాణము ఆయతొట్టిపాషాణము పెట్లుప్పు పాదరసము ఈ పది యేను దినుసులు వొకటింటికి అయి దేసి పలాలు చొప్పున పొడిజేసి పై కుండలో వేసి అన్నియు వకటిగా కలియబెట్టును యెండలో బెట్టి చెయ్యి పట్టువదలక మొద్దు కట్టెతో కలియబెట్టుచు మందు యింకేటట్టు ఎండలో వుంకు కలియ బెట్టి యింకిన తర్వాత పొయ్యిమీద బెట్టి పక్వముగా మంటవేసేది. సున్నమౌను, నవా చారము పొడిచేసి ఆ సున్నములో వేసి మంచులో బెట్టేది. జయనీరు దిగును. ఇది మహత్తయిన కారముగల జయనీరువలన సత్తుగా కరుగును. ఈ జయనీరు మహిమ యింతింత యని చెప్పనలవి గాదని తెలియునది ఔషధములు చక్కగా తీరును.

రసకట్టు

ఒక క్రొత్తచట్టియందు అరపడి వుప్పు బోసి వాటిపై ములు రసము బెట్టి మరల అరపడి వుప్పుబోసి పై చట్టి మూసి మూసిన చట్టికి నల్లవుమ్మెత్తఆకు రసము పూసి పిమ్మట మట్టిపేడ కలిపి గుడ్డియందు పూసి యేడు చీలలు చేయవలెను, యిట్లు చీల చేసిన మట్టిని పొయ్యిమీద బెట్టి 12-జాములు మంట వేసి ఆరిన పిమ్మట పతంగము యెత్తి యొకబుడ్డియందు బోసి కార్కు మూత వేసి యింకొక చట్టియందు యిసుక నిండుగా బోసి వాటియందు యీ బుడ్డిని పూడ్చిపెట్టి ఆ చట్టిని పొయ్యి మీదికెక్కించి నాలుగు జాములు మంట వేయగా పై రసము గట్టియ కట్టిపోవును యీ రసకట్టు వాదపనులకును, వైద్యమునకును వుపయోగపడచ వచ్చును.

మఱియొక విధమైన రసకట్టు

ఒక పలము రసము నెత్తికొని కల్వమందుంచి మంచిమునగ అడవిమునగపాలాకు జలపిప్పళ్ళు వీని రసములతో రసముచక్కగా మర్దించి యొక కప్పటెంకాయ గొట్టి అర్ధణాప్రమాణము బిళ్ళ చేసి వాటియందుపై నూరినరసమును వేసి పై పెంకుమూసి రెండు చీలలు గట్టిగాజేసి అడవిపిడకలు చేటెడుయెత్తి పుటము వేయగా కట్టి పోవును. యిది వైద్యులు వారివారియుక్తాను సారంబుగా నుపయోగపఱచు కొనవచ్చును.

లింగకట్టు

హరిదళము అయిదు పలములు యొక చట్టియందుంచి తామ్రము ఒక పలముదానియందు బెట్టింగురబెట్టుగాతామ్రము వెట్టయగును, యోవెట్ట నెత్తి కల్వమందుంచి ఉమ్మెత్తాకు రసము సాంబ్రాణి ఆకురసము యీ రెండురసంబులు విడిచికాటుక వలెమర్దించి లింగమునకు కవచమిచ్చి మట్టిచీలలు చేసి రెండు పిడకలు యందు పుటమువేయగా లింగముకట్టి గట్టిగా నుండును.

మరియొక విధమైన లింగకట్టు

తాళకము రసకర్పూరము లింగము గంధకము ఈ నాలుగు సరకులున్ను ఒక్కొక్కటికి పల మెత్తుకొని కల్వమందుంచి చక్కగా పొడిచేసి తెల్లజిల్లేడుపాలు వలన మర్దించి యొకపలము తామ్రమునకు చక్కగా పూసి ప్రమిదలో బెట్టి పై ప్రమిద మూసి ఎఱ్ఱమట్టితో కవచము చేసి పండ్రెండు చేతుల పిడకలతో పుటము బెట్టి యెత్తుకొని పిమ్మట తెల్లజిల్లేడుపాలునందు నూరి సాంబ్రాణిఆకు కవచమిచ్చి అయిదుపళ్ళ వుదకయందు పుటము వేయగా కట్టును.

నవాచారకట్టు

ఎఱ్ఱనల్లేరు (అనగా పెరండ యని చెప్పుదురు) ఈ మూలిక భూమియందు తీగలు బారి యుండును, అవి కొనివచ్చి యొక దుత్తకు సగము ఈ మూలికవేసి మధ్యలో అయిదు పలములు నవాచారము బెట్టి పైగా మూలిక యుంచి పెంకుమూసి చీలలు అయిదు చేసి మూరెడు పుతము వేయగా నవాచారముకరగి పూనములెనుండును.

మఱియొక విధమైన నవాచారకట్టు

ఎద్దు యెముకలను అయిదుపలాలు తెచ్చి చూర్ణముచేసి కొని యొక దుత్తలో సగము బోసి వాటిపై నవాచారగడ్డబెట్టి మిగత చూర్ణము వేసిపై పెంకు మూసి మట్టి చీల చేసి కుక్కుట పుతము బెట్టిగా పూసవలెకట్టును.

నవాచారకట్టు

(1) నవాచారము 1-పలము (2) అడవియందు యెండిన కొయ్యజెముడు కాల్చిన బూడిద, (3) కూటియుప్పు 3-పలములు, (4) పెట్లుప్పు 4-పలములు, (5) వెడియుప్పు 4-పలములు, (6) సీమసున్నము 4-పలములు నీ మొదలైన వస్తువులను యెత్తికొని రెండవతూరి చెప్పిన బూడిదను యొకదుత్తకు సగమువఱకు బోసి వాటిపై మూడవసరకు నాల్గుపలములు వేసి వాటిపై నాల్గవసరకు రెండుపలములు వేసి మఱల అయిదవసరకు రెండుపలములు బోసి వాటిపై ఆరవసరకు రెండుపలములు వేసి వాటిపై మొదట జెప్పిన నవాచారమును బెట్టి వాటిపై మిగతయున్న సున్నము వెడియుప్పు పెట్లుప్పు కూటియుప్పు కాల్చినబూడిద దుత్తకు నిండుగా బోసిపై పెంకు మూసి మట్టి చీలలు వేసి పొయ్యిమీదబెట్టి అయిదు గంటల పర్యంతము కమలాగ్నిగా రగుల బెట్టిన ఈ నవాచారము

మహాసుందరంబుగా గట్టును, యివి వాదమునకు యుక్తంబని పెద్దలు చెప్పుదురు.

రసకర్పూరకట్టు

శుద్ధి జేసిన రసకర్పూరము ఒక పలము వొకటే గడ్డగా దెచ్చి చానికెలో బెట్టి పొయ్యిమీద నుంచి దీపాగ్నిగా మంట వేయుచు తెల్లగడ్డల తైలము దింపుకొని యీ తైలములో నాలుగు జాములు చురుకిచ్చి యెత్తుకొని మరియొక చానికెలో బెట్టి అయిదు పలాలు పెట్లుప్పు క్రిందు మీదుగా పఱచి ఈ ఉప్పుతో రసకర్పూరమును బాగా కుమ్మి అయిదు కోడిగ్రుడ్ల తెల్లసొనను ఈ వుప్పుపైన బోసి చానికెను పొయ్యిమీద బెట్టి మంటవేయునది. గ్రుడ్డుసొన యొక్క మహిమవలన సరకు కరగి గట్టిగా నుండును, యెత్తుకొని మఱివొక చానికెలో బెట్టి ఆరుదొండరసము నల్లతులసి ఆకురసము యీ రెండు రెండుజాములు చురుకిచ్చి యెత్తుకొనునది, పూరానికి కట్టివున్న మైలను కత్తితొ చివ్విపేసి బాగా శుద్ధపరచుకొని వుంచుకొనునది.

పూరము కట్టువలన తీరువ్యాధులు

తేనెతో పెసలుగింజప్రమాణము పుచ్చుకొంటే జన్ని జ్వరము మాంద్యదోషములును హరించును. చనుబాలలో పుచ్చుకుంటే గర్భమాంద్యములు మొదలైన గర్భవాయువులు చిన్నబిడ్డలకు పాలుదోషమువలన కలుగు అజీర్ణ మాంద్యదోషములు బల్లలు జ్వరముతొ గూడుకొనిన జ్వరబిళ్ళలు, వాపులు ఈడుపురోగములు హరించును, రోగముయొక్క బలాబలము యెరింగి బియ్యపుగింజ ప్రమాణము లేక అర్ధగురిగింజ ప్రమాణము చనుబాలలో గాని, వులిమిడిచెక్కరసములో గాని మునగపట్టరసములో గాని, వావిలి చెక్కరసములోగాని యిచ్చినట్లయితే జన్ని విషజ్వరము శీతలము

పైశ్వాసము కఫము గట్టిన రోగము, నాలుక గరుకులు హరించి శరీరమునకు పుష్టము పుట్టించును.

వ్యాధిలో పడి జ్వరవాయువులు మించి విజృంభించి యుండు సమయమందు ఈ పూరముకట్టుతో కూడా ఇంగిలీకకట్టు ఇంగిలీక సింధూరము స్వచ్ఛందబైరవము సన్నిపాతబైరవము మొదలైనవి మిళితపరచి అనుపానములలో నిచ్చినట్టైతే రోగములను హరించి ఆరోగ్య పరచును చిన్న బిడ్డలకు పెసలగింజ కందిబేడ ప్రమాణములకు మించకూడదు. పెద్దవాండ్రకును సమయోచితములు గుర్తెరింగి జూడవలెను.

యిందుకు పత్యము

జ్వరము జ్వరవాయువు వాతనొప్పులు గలవారికి కందిపప్పు లేతవంకాయ మునగకాయ కొయ్యతోటకూర తియ్యచారుఅన్నమునకు కొద్దిగా పులుసును దోషగతజ్వరము జన్నివాయువు మాంద్య రోగము గలవారలకు గంజి పాలు అన్నము వేనీళ్ళ అన్నము పునర్పాకము చేర్చుకొనునది.

ఇంగిలీక కట్టు

జీడివిత్తులు రోటిటోవేసి గడ్డపారతో బాగా దంచి పెద్ద టెంకాయంత ముద్దజేసి వుంచుకొని శుద్ధిజేసిన యింగిలీకము ఒక పలమునకు ఒకటింకాలు వరహాయెత్తు బంగారు కుందనపురేకు బాగావుండగా చుట్టికట్టి పూనీరుసున్నము వడ్లగింజయెత్తు వుమ్మి నీరుతోకలిపి పూసి అందుమీద పొంగించిన వెలిగారము ఒకవరహాయెత్తు పూసి జీడి ముద్దలో పొదిగి పెద్ద చట్టిలో బెట్టి మంట వేయగాజీడి కాలిబూడిద యగును. ఈ యింగిలీకమును కుందనపుబంగారును వొకటిగా కరిగి గుండుగా వుండును. దీనిని యెత్తుకొని శివశక్తిని పూజించి భద్రపరచుకొనునది. ఈ యింగిలీక

పుట్టు బియ్యపు గింజప్రమాణము చనుబాలుతో పుచ్చుకుంటే సకలజ్వరములుసన్ని పాతములు హరించు తేనెతో పుచ్చుకుంటే పిత్తజన్నిదోషములు తీరును, అనుపానవిశేషములలో అనేక రోగములు మానును. విష్ణుక్రాంతినేలవేము మిరియాలు చేర్చిన కషాయములలో పాతిక గురిగింజ ప్రమాణము యీ యింగిలీకకట్టు యిచ్చినట్టులైతే ఘనజ్వరములు యీ జ్వరముతో గూడిన దోషములు హరించును, నేలవేము అక్కలకఱ్ఱవిష్ణు క్రాంతి చిత్రమూలము అతిమధురము పర్పాటకము చేదుపొట్ల ముండిములు వాకుడు శొంఠి సన్నపిప్పళ్ళు మిరియాలు అడ్డసరపు వేరు మొగలింగ చెక్క చిట్టాముట్టి పేరాముట్టి లవంగచెక్క కరక్కాయలు ద్రాక్ష, ఖర్జూరపుకాయ చవ్యము గంటుభారంగి తాళిశపత్రి ఇవి దినుసు ఒక్కొక్కటి ఒకపలము చొప్పుననలియగొట్టి చూర్ణము జేసి పూటకు మూడుతులాలు చూర్ణము నొక పాత్రలో వేసి మూడు పళ్ళు నీళ్ళుబోసి పలిమెడు కషాయముగా కాచి యీ కషాయములో ఇంగిలీక కట్టును చాది యిచ్చునది. ఈ ప్రకారము అయిదుదినములు గాని పదిదినములు గాని యిచ్చునది.

ఇందుకు తీరు వ్యాధులు

వాతజ్వరము పైత్యజ్వరము శ్లేష్మజ్వరము అజీర్ణజ్వరము అభిఘాతజ్వరము దంద్వజ్వరములు హరించును.

ఇందుకు పథ్యము

కందిపప్పు వంకాయ మునగకాయ పెద్దచిక్కుడు కాయదురదకంద తియ్యతోటకూర మునగకూర కలగూర కాచి వరుగులు పుష్టి వరుగులు ఆరుదొండవరుగులు మేకపప్పంచులు గోధుమరొట్టె గోధుమరవ ఆవుపాలు, వేనీళ్ళ దాహము యివి అనుకూలము పులుసు కూడదు, పొగకూడదు. స్త్రీలసంచారము కూడదు,

పిత్తజ్వరము పైత్యశరీరము గలవారికి యెందు చింతాకు నెల్లికాయ వడియము రేగు పచ్చడి పులిచింతాకు యివి అనుకూలము.

మూలికల ప్రభావము

అక్కలకఱ్ఱ-జ్వరము దాహము దోషము వాతము హరించును,

అగురు-దీని పొగవలన ఆరోచకము జ్వరము దేహముసడలి యుండుట వాంతి తీరును.

అగిసె-దీని పుష్పమువలన అగ్నిపొగలవలన గలిగిన పిత్తమును పుష్టమును పోవును. దీని వేరువలన సర్వాంగమంటలు మేహం తీరును. దీని ఆకువలన పెట్టుడుమందులు నివర్తించును.

అటికమామిడి-గళగ్రహము శీతలము గజ్జి పీనసము, వాతం హరించును.

అడవికంద-జ్వరదోషము మూలము మేహము శ్లేష్మము రక్తస్రావము హరించును. దీపనము కలుగఁజేయును.

అడవిజీలకఱ్ఱ-మేహపొడలు, కీటక వ్యాధులు మానును.

అడవిజ్వరము-జలదోషము జ్వరము శిరోభారము మొదలైన రోగములు సంభవించును.

అడవితులసి-ఉబ్బసము దీర్ఘశ్వాసము హరించును.

అడ్డసరము-పదుమూడు సన్నిపాతములు కఫము వాతము వాతజ్వరాదులగు పలువిధజ్వరములు కాసము శ్వాసబంధము మందము ఇవి తీరును.

అతివస- గ్రహణి బేది వాంతి ఉష్ణము హరించును.

అత్తి-దీని కల్లువలన విశేషమైకము ఉష్ణము మేహము తీరును. దీనికాయలవలన ఉష్ణము శూలకురుపులు మలబద్ధకము దేహము వాతము పోవును. దీనిని పట్టవలన, రక్తశీతబేది కంపెత్తిన వ్రణములు ప్రమేహము తీరును. దీని పండ్ల వలన రక్తకాసము మేహము హరించును. దీని పాలువలన అత్యుష్ణము మూత్రకృచ్ఛ్రము

బహుమూత్రము పిత్తము హరించును. దీని పిండెలవలన అసనమంటలు మూలగ్రహణులు తీరును.

అనుపకాయలు-పిత్తశ్లేష్మమును, వాయురోగములును కలుగఁజేయును, అనపగింజలు త్రిదోషములను గలుగఁజేయును.

అన్నభేది-ఆమగడ్డ, శూల, జలమహోదరము మందము మొలకలెత్తిన వ్రణములు వీనిని హరించును.

అన్నము-అన్నము భిన్నముజేసి భుజించుటవలన బలము గలుగుచున్నది. అన్నముకంటె అష్టభాగములు అటుకులు బలము అటుకులకంటె అష్టభాగములు పిండివంటలు బలము, పిండి వంటలు కంటె అష్టభాగములు పాలుబలము.

అభిని-దీనివలన కొన్నిరోగములు నివర్తించునని చెప్పినను మితిమీరినచో దీనిచేఁగలుగు అపాయములు చెప్ప తరముకాదు.

అయుము-(ఇనుము)అగ్ని మందము అరుచి దేహస్థూలము కామిల గ్రహణి, గుల్మము శోభ ధాతునష్టము పిత్తపాండువు వాయువు కఫము ఇవి తీరును.

అరటి-దీనిపండ్లుసోమరోగముపిత్తరోగముమదమూర్ఛ వీనిని పోగొట్టును, దీనికాయలు కడుపుమంట కాసము పిత్తము బేది వాంతి వాయువు నోటిలో నిళ్లూరటను మాన్పును దీనిగడ్డ అగ్ని దివసము కలుగఁజేయును. దీని బొందెవలన పేగులలో నుండు తోలు రాళ్ళు, వెంద్రుకలు వీటిని హరించును. దీని గడ్డలోని నీరు వలన వ్రణము రక్తబేది ఆయాసము భస్మకరోగము మూత్రకృఛ్రము సోమరోగము మూత్రద్వారమందలి మంటలు పాండువులు తీరును చలవయుబలమును కలుగజేయును. దీని పిందెలు రక్తమూలము రక్తబేది బహుమూత్రము మేహము గర్భవ్రణములు మాన్పును దీనిపువ్వులువుష్ణము కాసము, క్రిములు కాళ్ళుచేతులు మంటలు

పిత్తము గళగ్రహము ప్రమేహము మూలము రక్త మేహము బేది వీనిని పోఁగొట్టును. ధాతుపుష్టిని కలుగఁజేయును. దీని ఆకు అగ్నిమందము దగ్గుకరపాణి మేహవారము ఆయాసం వాతము పోఁ గొట్టును. దేహకాంతియు ,రోగమును గలుగఁజేయును.

అలచందలు-ఆకలి తీరును కఫము బేదిమందము రొమ్ము వణంచుట త్రిదోషము గలుగఁజేయును.

అల్లము-త్రిదోషముదగ్గు కఫముకక్కు వ్యాధి సన్నిపాతము శూల జ్వరదోషము మేహం వాపు యివి తీరును.

అశ్వగంధిగడ్డ-(పెన్నేరుగడ్డ) ఆయాసము దోషముక్షయం చేతులు చల్లగానుండుట కురుపులు వాతం వుష్ణం తీరును కామో ద్రేకంబును మోహంబును కలిగించును.

ఆగాకరకాయ-దద్రు కుష్టం జ్వరం శ్వాసం విషం వీనినినివారింపఁజేయును.

ఆముదనూనె-జంతురోగం సమస్త వుదర శూలలు వాతం కుష్టం గజ్జియివి మొదలైనవి మానును యిది విరేచనంబునకు ప్రసిద్ధం.

ఆవాలు-కఫం కాసం గుల్మం పిత్తమందం హితం మైకం వాతపట్లు త్రిదోషం నోటియందు నీరూరుట వీనిని పోఁగొట్టును దీని నూనెవలన రక్తపిత్తం తఫం కుష్టం సూతికాశూల మూలం కడుపు నొప్పి వాయువు వ్రణం జంతురోగం అనగా కడుపులో పురుగులు శుక్లగతదోషం వీటిని హరించును.

యింగిలీకం-గడ్డలు వ్రణంబులు కురుపులు గ్రంధికుష్టం సన్నిపాతం జ్వరం శూల బేది వాతం హరించును.

యింగువ-అష్ట గుల్మంబులు గర్భశూల గర్భస్థక్రిములు సకల విషంబులు శ్లేష్మం దంతమూలరోగం మహోదరం రొమ్మునొప్పి వీనిని హరించును.

యిప్పనూనె-దుర్బలము పోవును దీని విత్తులపిండివలన వ్రణం బలుకురుపులు మొదలగునవి పోవును నూనెజిడ్డువలన వ్రణములు కురుపులు అండవాతము తీరును దీని పూలవలన దాహము వాతజ్వరము మానును. పైత్యరోగము సంభవించును.

ఈశ్వరవేరు-అన్ని రోగములను విషములను పోఁగొట్టును.

ఉల్లిగడ్డలు-దీని సమూలములు గురుత్వము గలవి యయినను వాతము శ్లేష్మం-అజీర్ణం కాసం సన్నిపాతం వీనిని కలుగఁజేయును. ఉష్ణమురక్తపిత్తం-గ్రంధి-దాహము-నాలుక కురుపులను పోఁ గొట్టును.

ఉసిరికకాయలు-అరోచకం ఉష్ణం ప్రమేహము-పీనసము వ్రణములు త్రిదోషము వాంతి వాయువు మొదలయినవానిని హరించును.

ఊడుగ-శేష్మం కాసం కుష్టం వాయువు విషము హరించును పిత్తమును కలుగఁజేయును దీనివిత్తులు విషములను పోఁగొట్టును.

ఎలుకచెవికూర, జ్వరం దాహం బహుమూత్రం ప్రమేహం హరించును, యింద్రియపటుత్వము గలుగఁజేయును.

ఏనుగుపల్లెరు-తెల్లకుష్టము కడుపుమంట భస్మకరోగము శిలామేహము దాహముపిత్తము మేహము వీనిని పోఁగొట్టును.

ఓమము-అతిసారము ఆమము దగ్గుశీతలము బేది, జ్వరం మాంద్యము మూలరోగము ఇవి మానును.

కందగడ్డ-మూలవ్యాధులు మాన్పును. దేహస్థూలమునేత్ర కాంతి గ్రంధి శూల కలుగఁజేయును.

కటుకరోహిణి-ఆమము కరపాణి జ్వరము త్రిదోషము వ్రణము మలబంధం మందం కడుపునొప్పి వాయువులను, మాన్పును-బేదిని కలుఁగజేయును.

కరక్కాయలు - అతిస్థూలము - మేఢ్రము నొప్పులు - వ్రణము దెబ్బ తగిలిన వ్రణములు - కన్నునొప్పి - నాలుకనొప్పి - విషమును పోగొట్టును.

కర్కాటకశృంగి-ఆసనమంటలు-మలబంధము మాన్పును.

కలబంద-ఉన్మాదము, మంటలు కుష్టము గుల్మము శూల భగమునొప్పులు మూలము మేహము మాన్పును.

కస్తూరి-కఫము సన్నిపాతము తలనొప్పి రూక్ష హరించును.

కస్తూరిపసుపు-కరపాణి క్రిములు వ్రణములు మందాగ్ని వీనిని హరించును, బుద్ధియును శుక్లవృద్ధియును గలుగఁజేయును.

కాంతము-అయమునకుఁజెప్పిన గుణము లెల్లను దీనికిని గలదు బలము అగ్నిదీపనము కలుగఁజేయును.

కాకర ఆకు-క్రిములు పాషాణదోషము హరించును, రసము నకు విరుగుడగును, బేదిని కలుగజేయును, దీనికాయలు పురుగులు శ్లేష్మము హరించును. దీపనము కలుగఁజేయును. దీని పండ్లు కానము క్రియలు జ్వరము శ్వాసము త్రిదోషముమూలము - మేహము వీనిని పోఁగొట్టును.

కారుభోగవిత్తులు-కరపాణి-గజ్జి-వాతముకఫముపోగొట్టును, పిత్తమును కలుగఁజేయును.

కుంకుమపూలు- అండవాతం - శిరోరోగంబులు - కంటి లోని పుష్పము - కఫం - శూల - దాహం - మేహం - బిందు నష్టముఛర్ది జలదోషం జ్వరము చెవినొప్పి - పీనసము - మధుమేహము - స్త్రీగర్భోదరదోషము వీనిని మాన్పును.

కుక్కవాయింట-అండవాతము-కడుపులోని మలబంధబాధలు - శూల-వీనిని మాన్పును.

కుప్పెంట-రక్తమూలం మూలం కఫం గుల్మం సకలవిషములు శ్వాసం శూల గజ్జి కాలినకురుపులు పీనసం వాతం హరించును.

కురువేరు-రక్తపిత్తం శిరోరోగముశోకం మైకమువాయువు దాహం పిత్తం మదమూర్ఛమేహం కంటిమంటలు హరించును.

ఖర్జూరకాయ-శీతలరోగం జ్వరం పిత్తం మూర్ఛమలబంధం దాహం హరించును.

గంజా-శ్లేష్మం కరపాణి బేది గ్రహణివాతం వీనిని మాన్పును నిద్ర బిందువు కాంతి వీనిని కలుగcజేయును ఇదిలాహిరివస్తువు గనుక విశేషము చేర్చదగదు.

గచ్చసమూలం-వాతరోగంబులు విషము అండవాతంశూల గుల్మం వీనిని హరించును.

గంటుభారంగి-కడుపుపాటుట ఆయాసం కఫం శీతల జ్వరం శ్వాసకాసం గొంతునొప్పి బహుమూత్రము పిత్తం పీనసం వాతం వెట్టి వీనిని హరించును.

గన్నేరుపూలు-వ్రణములు కుష్టం తీట కురుపులు తలమంటలు పిత్తముం దాహము గలిగించును.

గరిక-రక్తపిత్తం గళగ్రహం కన్నునొప్పి తలనొప్పిపిత్తం వాతం బుద్ధిమందము హరించును దీని వేరు త్రిదోషములను యౌషధ దోషమును హరించి దేహకాంతిని కలుగcజేయును.

గసగసాలు-అతిసారము గ్రహణి క్రిములు మేద్రపుతీట వీనిని మాన్పును, నిద్ర బిందువు కాంతి వీనిని కలుగcజేయును.

గోరోజనము-ఉన్మాదం లోపలివ్రణములు కఫం రోగంబులు బహుమూత్రం మశూచి మేహజ్వరం హరించును.

చలువమిరియాలు-శీతము దాహము కడుపునొప్పి పిత్తం నివర్తించును. దీపనమును కలుగcజేయును.

చల్లగడ్డలు-ఉష్ణజ్వరము సోమరోగము బహుమూత్రము నివర్తించును.

చవ్యము-అరోచకము దగ్గు గొంతుకమ్మడము సన్నిపాతము శూలస్థావరవిషము తిమ్మిరి పిత్తము మోహజ్వరము నివర్తించును.

చిల్లగింజలు-కంటిమంటలు కడుపుపారుట కృచ్ఛ్రము దీపనం ఉష్ణము శుక్లమేహం మాన్పును మందము కలుగcజేయును దీని పండ్లు బేది వాంతిని కలుగcజేయును కాక శ్వాసం త్రిదోషంబును నివర్తించును దీని ఆకు జ్వరంబులు వాపులు మాన్పును.

చెప్పుతట్ట-శ్లేష్మం శూల మందం మేహం వాతం వాతగుల్మం పోcగొట్టును.

చేదుతుమ్మి-దోషం వాయసకామిలపోగొట్టును.

చేదుపొట్ల-కామిల శీతజ్వరం దాహం పిత్తజ్వరం మసూరి వీనిని మాన్పును.

చేదుబీర ఆకు-బేది పైత్యం మేహం కడుపుపాటుట. పోc గొట్టును. దీనివిత్తులు కాట్లవిషంబును పోcగొట్టును.

చేదుసార ఆకు... విషం మూలయొక్క మొలకయు పోc గొట్టును, దీని వేరు దగ్గు పామువిషం మొదలైన విషములను పోc గొట్టును వాంతిని కలుగcజేయును.

జటామాంసి-దగ్గురక్తపిత్తం శ్వాసం ఉష్ణం కన్నునొపి కుష్టం ఛర్ది విషం పురాణజ్వరం బేది వాయువు వీనిని పోcగొట్టును.

జిల్లేడు-సన్నిపాతము అనేకవిషంబులు వాతం పోcగొట్టును. దీనిపాలు గడ్డలు సన్నిపాతం వాయువు పోcగొట్టును.

దీని ఆకు ఎలుక కాట్లు శ్లేష్మము క్రిములు శూల మందము మలబంధము వాయువు పోcగొట్టును.

జీడిగింజలు-మేహము కాట్లవిషం కరపాణి గడ్డలు ఆరోచకము క్రిములు గ్రంధి కుష్టము శూల తీట గజ్జి తిమ్మిరివాతము తక్కిన వాతములు మానును గర్భమును కలుగcజేయును.

జీలకఱ్ఱ-అరుచి దగ్గు శిలామేహం గ్రహణి గుల్మం వాతం గొంతుకమ్మడం నాసారోగం పిత్తం ప్లీహము వాంతిపోcగొట్టును, నేత్రములకు చలువ కలిగించును.

జెముడు-క్రిములు కుష్టము గజ్జి వ్రణములు పోcగొట్టును విరేచనకారి.

తాంద్రకాయ-భగంధరవ్రణములు రక్తపిత్తము సాలె పురుగు విషం మేహం శ్వాసం పిత్తం మేహవాతం వృష్ణం నివర్తించును.

తామర-నేత్రంబులకు హితంబును కలుగఁజేయును. దీనిగడ్డ వ్రణంబులు కాసం పిత్తంబును హరించి ధాతుపుష్టిని నేత్ర ప్రకాశంబును కలుగఁజేయును, పీనిపూలు దాహం వాంతులు జ్వరం మానును.

తాళకం-వ్రణంబులు శిరోరోగంబులు నేత్రమందము జ్వరంబులు మాన్పును.

తాళిసపత్రి-అస్థిజ్వరం వాయువు అరుచి కాసం చర్ది శ్వాసం శ్లేష్మం మందం పోఁగొట్టును, దీపనము పుట్టించును.

తిప్పతీగ-అతిసారం పిత్తము జ్వరంబులు హరించి దీపనమును కలుగఁజేయును దీనిగడ్డ అతివిషంబులు అతిసారం రక్తపిత్తము జ్వరం మాంద్యం మేహంబులు పోఁగొట్టును.

తీటకసింద-ఉష్ణం కాసం మూత్రకృచం త్రిదోషం పిత్తం వాతం మాన్పును దీని విత్తులు రక్తబేధి కరపాణిని పోఁగొట్టిబిందువును వృద్ధిచేయును.

తుంగముస్తెలు-అతిసారం ఉష్ణం రక్తపిత్తము శీతజ్వరం శోఫదాహం పిత్తం వాతజ్వరం వాంతి నివర్తించును.

తుత్తం-మేఢ్రవ్రణము కన్నునొప్పి కరపాణి జ్వరము శిరోవాతం స్తనవ్రణం నేత్రకాసం మాన్పును, వాంతి కలుగును.

తులసి-అస్థిజ్వరం అరోచకం కఫం కాసం దాహం వ్రణం మాన్పును, ఉష్ణము కలుగఁజేయును, దీని విత్తులు అరుచి కఫం మలబంధకం మాన్పును. కాంతి దీపనము కలిగించును.

తెగడ-ఉదావర్తం పిత్తం బాలురగ్రహదోషములు వాతం మాన్పును. తెల్లతెగడవేరు బేదికి ప్రశస్తము.

తెల్లగలిజేరు-వాతరోగంబులు గ్రంధికురుపులు శ్వాస కాసం పీనసం మాన్పును. దీని వేరు నేత్రరోగములను నివర్తించును.

తెల్లనాభి-కుష్టం సన్నిపాతజ్వరము క్రిములు గుల్మము జ్వరదోషం నివర్తించును. ఇదే మందులకు మంచిదిగానున్నది.

తెల్లబోడతరము-అరోచకము దగ్గుకరపాణి ద్వంద్వరోగములు మాంద్యం పాతం వాంతి మాన్పును. కాంతి పనం శుక్లపుష్టి కలుగఁజేయును.

దోసకాయ-మంటలు కరపాణి మూత్రరోగం పోఁగొట్టును. ఆకలియును వాతము కలుగును, దీని పిందెలు త్రిదోషమును మాన్పును. దీనిపండ్లు శైత్యంబును కలుగఁజేయును, దీనివిత్తులు శిలామేహము మూత్ర బంధము మూత్రద్వారమందుగల రోగంబులు మేహంబులు మాన్పును.

నల్లజీలకఱ్ఱ-కన్నునొప్పి కరపాణి జ్వరం క్రిములు పీనసం తలనొప్పి చిడుములు మాన్పును.

నల్లతమ్మచెక్క-జ్వరం రసంవలన కలిగినపట్లు శోఫవ్రణములు పిత్తము పోఁగొట్టును పల్లును గట్టిచేయును. దీనివేరు బేది వాతం మాంద్యము రక్తం స్రవించుట నివర్తించును.

నల్లవేము-(అనగా కరివేము) అరుచి జ్వరము పిత్తం కడుపులోని సంకటము మాన్పును.

నల్లేరు-అతిసారము రక్తబేదులు కఫం మందం మూలం ఉదర వ్యాధులు వాయువు మాన్పును దీపనము కలుగఁజేయును.

నేరేడు-దీనియొక్క సమూలము అధికచలువను పుట్టించి బేది బహుమూత్రం మాన్పును. దీనివేరు రక్తభేది జ్వరము వ్రణము దీనిని మాన్పును.

నేలతంగేడు-గ్రంధి గుల్మము తీట వ్రణములు తామర మలబంధము మూలలవాయువులు మాన్పును, బేదిని కలుగఁజేయును.

నేలతాటి-భస్మరోగం గ్రంధి శూలం వృష్ణం మేహములు కుష్టం మాన్పును రక్తం అధికభోగం కలుగజేయును.

నెలవేము-జ్వరదోషం పిత్తమైకం వాతం మాన్పును.

పర్పాటకము-ఉన్మతము శీతవాతజ్వరం పిత్తం మాన్పును,

పాముగడ్డ-శూలపట్లు పిత్తం వాతం నివర్తించును.

పొగడ-అరోచకం హరించును దీని విత్తులు నేత్రదోషం మలబద్ధకం విషం ఉష్ణం మాన్పును శీతలం ధాతువృద్ధి ఇంకా కొన్ని రోగంబులను నివర్తించును, దీనిపట్ట పండ్లను గట్టి చేయును.

పొన్నగంటి-ఉష్ణం వాతం పిత్తం ప్లీహం తాపం మాన్పును నేత్రంబులకు హితం చేయును.

బ్రహ్మరాకాశి-నేత్రరోగము నేత్రము యెరుపుకలిగియుండుట కఫం, వాతం మాన్పును.

బిల్వసమూలములు-శీతలమును కలుగఁజేయును, ఉష్ణములను హరించును. దీని ఆకులను కొన్నిదినములు భుజించినయెడల నేత్రదోషము నివర్తియగును. రేచీకటిని త్వరలో మాన్పును.

బుడ్డకాకర-అండవాతం వాతం పట్లు తీటగజ్జి మలబందము మాన్పును.

బొక్కెను-ఒడిసెగడ్డలు ఉష్ణం కాసం గ్రంధి శీతబేది బిడ్డల మందరోగం వాతం కుష్టం శ్వేతమేహం మాన్పును ఉష్ణబేదిని కలుగం జేయును.

బోడతరము-కరపాణి గర్భక్రిములు తీటగజ్జి మేహం మలబంధకం హరించును.

మనోశిల-ఉబ్బసము జ్వరము ఛర్ది మాన్పును.

మాచికాయ-జహ్వరోగము నేత్రరోగం మేహవృష్ణములు మాన్పును.

ముల్లంగిగడ్డ-ఉబ్బసము కరపాణి కాసము పేగులవాతము గుల్మము శూల తలనొప్పి కడుపుమంట వాతముమాన్పును. దీని

ఆకు గుల్మబాధను హరించును. దీని విత్తులు ధాతుపుష్టిని కలుగజేయును.

లవంగపుపుట్ట-ఆసనరోగముదగ్గు ఉబ్బసము సర్పవిషం సర్వ విషములు ధాతునష్టము భేది మాన్పును. లవంగపత్రి అరుచి శీతల జ్వరం శ్వాసకాసము దాహం ధాతునష్టం పిత్తం మేహజ్వరము మేహగడ్డలు వాంతిఉష్ణం మాన్పును లవంగపూలు అతిసారము రక్తబేది నిత్రమందలి పుష్పము సన్ని పాతజ్వరము శుక్లనష్టము తాలు మూలబంధము బేది మైకము పిత్తము మాన్పును.

వస-అగ్నిమందము, పక్షవాతము శూల సన్నిపాతము వ్రణములు బేది వాయువు మాన్పును.

వాకుడుసమూలము-ఉష్ణము సన్నిపాతము క్షయము శ్వాసము కాసము దోషజ్వరము మందము వాతము పీనసము మాన్పును. దీనికాయలు ఆమమి మలబద్ధకం మాన్పును దీపనము కలుగఁ జేయును. దీనిపండ్లు క్షయము కాసము శీతం శ్వాసం తీటదంతాపతాలకం మాన్పును దీపనమును పుట్టించును.

వాయింట-కఫం శైత్యము శోఫతొమ్మునొప్పి కడుపు నొప్పి వాతము మాన్పును ఉష్ణము ఆకలి కలిగించును దీనిపూలు మాం ద్యము జ్వరము వాతము మాన్పును దీని వేరును నూరి పట్టించు టచే తామరలు మాన్పును, దీనివేరు చిత్రమూలము వేరువంటిదీ.

వాయువిళంగము-ఆసనవ్రణం కుష్టం గుల్మము దేహస్థూలము నాభివిషము క్రమివాతమును మాన్పును.

విష్ణుక్రాంతి-ఉష్ణదగ్గు కఫము కాసము తీరనిజ్వరములు వాతము మాన్పును.

వెణుతురు-రక్తమూలరోగములు దాహం మాన్పును. రసవేగ మును మాన్పును.

వేపచెట్టు సమూల తైలము-పక్షవాతము కరపాణి గ్రంధి సన్నిపాతము జ్వరవాతము గుల్మము మలబంధం మూలముకుట్ట

శిరోరోగం అరుచి దగ్గు మూర్ఛ వాంతి ఇవి మొదలయిన రోగములను హరించును, కొంచెము పిత్తముగలుగఁజేయును.

శౌంఠి-సమస్తరోగములను హరించును.

సంబరేణి-శూలపాండువు మేహము వ్రణము వాతము మాన్పును.

సముద్రలవణము-ఉదరరోగములు అష్టగుల్మము అరోచకము ఛర్ది శూల మేహము, వాతము పిత్తము మాన్పును.

సర్జక్షారము-దగ్గు గ్రహణీ గుల్మముమహోదరము మాన్పును.

సాంబ్రాణి-శిరోరోగములు వాతము సన్నిపాతము శరీరమందలి దుర్నీరు వీటిని నివర్తింపఁజేయును.

సారెపప్పు-బహుమూత్రం వీర్యనష్టము మాన్పును రసగంథకాదులు భక్షించినవారి కగును.

సుంకేసరము-వాతహరము విరేచనకారి యగును.

సుగంధపాల-సుఖరోగంబులు త్రిదోషములుజ్వరము మేహం పోఁగొట్టును.

సైంధవలవణము-అషగుల్మం కఫం రక్తమూలము సూతికావాతము మలబంధము నివర్తించును.

సోమెద-శిరోరోగములు వ్రణంబులు పీనసం వాతం మాన్పును.

క్షారం-అష్టగుల్మములు వాతం శీతలం వ్రణంబులు నివర్తించును.

అగస్త్యప్రోక్త వైద్య శాస్త్రము

సంపూర్ణము

శ్రీ ఎల్. వి. ప్రెస్, మదరాసు-79 - 2005


అగస్త్యప్రోక్త
వైద్యశాస్త్రము